'గ్రామం ప్రగతిపథంలో ఉంటే ఎవ్వరూ ముఠా కక్షల జోలికి వెళ్లరు'

సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 14 వెల: ₹ 6.50
సంపుటి: 18 సంచిక: 265

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై మహోద్యమం..

నెల్లూరులో గర్జిస్తున్న మహిళలు

పోటెత్తిన కోట్ల గళాలు

కోటికి పైగా సంతకాల ప్రతులతో జిల్లా కేంద్రాలలో భారీ ర్యాలీలు

పోలీసు ఆంక్షలు, నిర్బంధాలను లెక్క చేయకుండా వెల్లువెత్తిన జనవాహిని

- కదం తొక్కిన విద్యార్థులు, యువత, మహిళలు, మేధావులు, సామాజిక కార్యకర్తలు
- 175 నియోజకవర్గాల నుంచి జిల్లా కేంద్రాల ర్యాలీలకు స్వచ్ఛందంగా తరలివచ్చిన జనం
- కొత్త మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించాలని సర్వత్రా డిమాండ్
- 17 మెడికల్ కాలేజీలు ప్రైవేటుకు ధారాదత్తం చేయడంపై నిలదీత

2లో

- వైఎస్ జగన్ పిలుపు మేరకు రచ్చబండ-కోటి సంతకాల సేకరణకు అపూర్వ స్పందన
- జిల్లా కేంద్రాల నుంచి భారీ ర్యాలీల నడుమ పార్టీ కేంద్ర కార్యాలయానికి సంతకాల ప్రతులు తరలింపు
- ఈ నెల 18న వైఎస్ జగన్ నేతృత్వంలో సంతకాల ప్రతులు గవర్నర్‌కు అందజేత

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ చేపట్టిన ప్రజా ఉద్యమం మహోద్యమంగా మారి ఉవ్వెత్తున ఎగసిపడింది. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో చేపట్టిన రచ్చబండ కోటి సంత కాల సేకరణ కార్యక్రమానికి భారీ స్పందన లభించింది. మారుమూల గిరిజన గూడేల నుంచి జిల్లా కేంద్రాల దాకా సర్వత్రా కోటి సంతకాల సేకరణకు ప్రజా మద్దతు లభించింది. అన్ని వర్గాల ప్రజలు ఇందులో పాల్గొని తమ అభీష్టాన్ని సంతకాల రూపంలో చంద్రబాబు సర్కారుకు చాటి చెప్పారు. జిల్లా కేంద్రాల నుంచి భారీ ర్యాలీల నడుమ వాహనాల్లో సోమవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయానికి సంతకాల ప్రతులను తరలించారు.

అనంతపురంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్న వేలాది మంది ప్రజలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు

కోటి సంతకాల ఉద్యమం
చరిత్రాత్మకం

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ట్వీట్

- సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు
- ఇది ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేసిన ఉద్యమం మాత్రమే కాదు
- చంద్రబాబు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు ఇచ్చిన ఘనమైన తీర్పు
- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

2లో

అడ్డంకులను అధిగమించి.. అణచివేతను ధిక్కరించి

- ఫొటో ఫీచర్ 6,7లో

బ్యాలెట్ పేపర్లతోనే ప్రజాస్వామ్యం పదిలం

- సాంకేతికత పేరుతో మోసం వద్దు.. ఏపీ ఎన్నికల్లో భారీగా అవకతవకలు
- ఫాం 20, 17సీ లెక్కల్లో తేడాలేంటి?
- రాజ్యసభలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి

14లో

పార్లమెంట్ వద్ద వైఎస్సార్‌సీపీ నిరసన

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్లకార్డులతో ఎంపీల ప్రదర్శన

- కూటమి ప్రభుత్వ తీరును ఎండగట్టిన వైఎస్సార్‌సీపీ ఎంపీలు
- ప్రభుత్వ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తోందని ధ్వజం
- ఏపీలో ఏం జరుగుతోందంటూ ఆరా తీసిన ఇతర రాష్ట్రాల ఎంపీలు
- చంద్రబాబు దుర్మార్గాన్ని ఖండించిన ఇతర రాష్ట్రాల ప్రజాప్రతినిధులు.. చంద్రబాబుది ఓర్వలేనితనం: ఎంపీ మిథున్ రెడ్డి


మకర్ ద్వార్ వద్ద ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ ఎంపీలు

2లో

వారానికి 4 రోజులే పని?

- భారత్‌లో త్వరలో సాకారం!
- కొత్త కార్మిక చట్టాల్లో వెసులుబాటు
- కంపెనీలు, సిబ్బంది ఇష్టమే
- రోజువారీ పని గంటల పెంపు
- అయితే వారానికి 48 దాటరాదు
- కొద్దిరోజుల్లో పూర్తి స్పష్టత!

8లో

- బాబు పాలనలో నిరుద్యోగాంధ్రానే!

ఏపీలోనే నిరుద్యోగ రేటు అత్యధికం

రాజ్యసభలో వెల్లడించిన కేంద్ర ప్రభుత్వం

- జాతీయ స్థాయిలో నిరుద్యోగ రేటు 5.2 శాతం
- అదే ఏపీలో 8.2 శాతంగా నమోదు
- మహిళల నిరుద్యోగ రేటూ ఏపీలోనే అత్యధికంగా 10.1 శాతం
- పురుషుల నిరుద్యోగ రేటు 7.2%

3లో

ఇదం జగత్

ఇన్వెస్టర్లకు స్వర్ణకాలం

13లో

కొత్త గరిష్టానికి బంగారం
ఢిల్లీలో రూ.1,37,600

- ఒకవైపు వెండి ధరలు పరుగులు తీస్తుండగా, మరోవైపు కొన్ని రోజులుగా స్థిరీకరణ చెందిన పసిడి జూలు విదిల్చింది. ఢిల్లీ మార్కెట్లో 10 గ్రాములకు పసిడి సోమవారం రూ.4,000 ర్యాలీ చేసి సరికొత్త జీవిత కాల గరిష్ట స్థాయి రూ.1,37,600ను నమోదు చేసింది.

పత్తాలేని పట్టాదారు పాస్ పుస్తకాలు

ఇబ్బందులు పడుతున్న రైతులు.. ఏడాది నుంచి జారీ నిలిపివేసిన చంద్రబాబు సర్కారు

- ప్రభుత్వ రాజముద్రతో కొత్తవి ఇస్తామని చెప్పి తీవ్ర జాప్యం
- ముద్రించినవే కొన్ని.. వాటిల్లో అన్నీ తప్పుల తడకలు
- అందుకే ఇప్పటివరకు జారీచేయని రెవెన్యూ శాఖ
- పాస్ పుస్తకాలు లేక అనేకచోట్ల నిలిచిపోయిన భూ లావాదేవీలు
- కొత్తవి ఎప్పుడు వస్తాయో తెలీదంటున్న అధికారులు



సాక్షి, అమరావతి: చంద్రబాబు ప్రభుత్వం కక్ష సాధింపులకు రైతులు విలవిల్లాడుతున్నారు. గత ప్రభుత్వంపై అక్కసుతో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల జారీని నిలిపివేయడంతో గ్రామాల్లో ఆందోళనకర పరిస్థితి నెలకొంది. వాటిపై అప్పటి సీఎం జగన్ ఫొటో ఉందనే కారణంతో ఏడాదిగా పాస్ పుస్తకాల జారీని నిలిపివేసింది. గత ప్రభుత్వం ఇచ్చిన లక్షలాది పట్టాదార్ పుస్తకాలను వెనక్కి తీసుకుని కొత్తవి ఇస్తామని చెప్పినా ఇప్పటివరకూ ఆ పని చేయలేకపోయింది. పాస్ పుస్తకాలు లేకపోవడంతో బ్యాంకు రుణాలు తీసుకునేందుకు రైతులు ఇబ్బందులుపడుతున్నారు. ఎందుకంటే.. భూమి ఉందని నిరూపించుకునే ఏకైక ఆధారం ఈ పాస్ పుస్తకమే.

జగన్ హయాంలో క్యూఆర్ కోడ్‌తో జారీ..

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలోని ఎనిమిది వేల గ్రామాల్లో భూముల రీసర్వేను పూర్తిచేసి సంబంధిత రైతులకు క్యూఆర్ కోడ్‌తో రైతులకు పాస్ పుస్తకాలు అందజేసింది. ప్రతీ రైతుకి ఆధార్ నంబర్ తరహాలో ఒక యూనిక్ ఐడీని కేటాయించింది. రికార్డుల్లోగానీ, భూమి పైగానీ ఎటువంటి ట్యాంపరింగ్‌కు

మిగతా 2వ పేజీలో ▶

ఐపీఎస్ సంజయ్‌కు
బెయిల్

- 112 రోజులుగా రిమాండ్‌లో ఉన్న సీనియర్ ఐపీఎస్
- బెయిల్ మంజూరు చేసిన ఏసీబీ కోర్టు న్యాయమూర్తి

2లో

మద్యం అక్రమ కేసులో
బెయిల్ పిటిషన్లపై విచారణ వాయిదా

జనవరి 21న సుప్రీం కోర్టు తదుపరి విచారణ

2లో

మెడి'కిల్'బాబుపై కోటిగళాల గర్జన

ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదు

చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మెడలు వంచైనా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం. గడిచిన 19 నెలల్లో రూ.2.68 లక్షల కోట్లు అప్పుచేసిన చంద్రబాబు, రూ.5వేల కోట్లతో మెడికల్ కాలేజీలు ఎందుకు నిర్మించడం లేదు? సంపద సృష్టి ఏమైంది? రైతులకు గిట్టుబాటు ధర ఎందుకు కల్పించడం లేదు? మాజీ సీఎం వైఎస్ జగన్ మాటగా చెబుతున్నా.. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజల పక్షాన పోరాటం చేస్తాం.

- బొత్స సత్యనారాయణ, శాసనమండలి విపక్షనేత

దోచుకోవడం.. దాచుకోవడమే బాబు నైజం

చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు పప్పుబెల్లాల్లా పంచిపెట్టి తద్వారా రూ. వేల కోట్లు దోచుకోవడం, దాచుకోవడమే పనిగా పెట్టుకుంటారు. పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధిని చంద్రబాబు ఏనాడూ ఆకాంక్షించరు. అందుకే మా నాయకుడు వైఎస్ జగన్ పేదల కోసం నిర్మించిన 17 మెడికల్ కళాశాలలను చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటు పరం చేసి రూ. వేల కోట్లు దండుకోవాలని చూస్తున్నాడు.

- పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్

క్లుప్తంగా...

తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక శ్రీపొట్టి శ్రీరాములు

వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

సాక్షి,అమరావతి: తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక శ్రీపొట్టి శ్రీరాములు అని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొనియాడారు. ''తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణాల ర్పించిన అమరజీవి. తెలుగు ప్రజల హృద యాల్లో చిరస్మరణీయుడు. సోమవారం శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా నివాళులు'' అంటూ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వైఎస్ జగన్ పోస్టు చేశారు.

ఐపీఎస్ సంజయ్‌కు బెయిల్

విజయవాడలీగల్: అగ్నిమాపక శాఖలో అడిషనల్ డీజీగా పనిచేసే సమయంలో ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారనే ఆరోపణలపై విజయవాడ జిల్లా జైలులో 112 రోజులుగా రిమాండ్‌లో ఉన్న సీనియర్ ఐపీఎస్ సంజయ్‌కుమార్‌కు ఏసీబీ కోర్టు న్యాయమూర్తి పి.భాస్కరరావు సోమవారం బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులిచ్చారు. రూ.20 వేలు చొప్పున ఇద్దరు పూచీకత్తులు సమర్పించాలని, పాస్‌పోర్టును న్యాయస్థానంలో అప్పగించాలని, న్యాయస్థానం అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లరాదని షరతులు విధించారు. అలాగే ఈ కేసులో ఏ–4 నిందితుడు బికిన కొండలరావుకూ బెయిల్ ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు.

పీపీపీ టెండర్ల గడువు వారం పొడిగింపు

సాక్షి, అమరావతి: ప్రభుత్వ వైద్య కళాశాలలను పీపీపీలో ప్రైవేట్‌కు కట్టబెట్టడం కోసం పిలిచిన టెండర్లలో బిడ్ దాఖలు గడువును ప్రభుత్వం మరో వారం పొడిగించింది. బిడ్‌ల దాఖలుకు గడువు సోమవారం ఆఖరు కాగా, గడువు పొడిగించాలని పలు సంస్థల నుంచి అభ్యర్థనలు రావడంతో ఏపీఎంఎస్ఐడీసీ ఈ నెల 22 వరకు పొడిగించింది. పులివెందుల, మార్కాపురం, మదనపల్లె, ఆదోని వైద్య కళాశాలలను ప్రభుత్వం ప్రైవేట్‌కు కట్టబెడుతున్న విషయం తెలిసిందే.

మెడికల్ కాలేజీలపై లోక్‌సభలో ఎంపీ చిన్ని అబద్ధాలు

సాక్షి, న్యూఢిల్లీ: మెడికల్ కాలేజీలపై విజయవాడ టీడీపీ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పార్లమెంట్ సాక్షిగా పచ్చి అబద్ధాలాడారు. మాజీ సీఎం వైఎస్ జగన్ రాష్ట్రంలో 17 ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణం ప్రారంభించి, కొన్ని కళాశాలల్లో తరగతులు కూడా జరుగుతుండగా, ఎంపీ చిన్ని మాత్రం 17 కాలేజీల్లో ఏ ఒక్క దానికీ శంకుస్థాపన జరగలేదంటూ లోక్‌సభలో పచ్చి అబద్ధాలు చెప్పారు. శంకుస్థాపన చేయకపోగా అనేక నిధులను వృథాగా ఖర్చు చేశారని అన్నారు. 2025–26 ఆర్థిక సంవత్సరం తొలి విడత సప్లమెంటరీ డిమాండ్స్ గ్రాంట్‌పై సోమవారం లోక్‌సభలో చిన్ని మాట్లాడుతూ.. మెడికల్ కాలేజీలపై అసత్య ప్రచారానికి తెరలేపారు. పీపీపీ మోడల్‌ను పార్లమెంటు స్టాండింగ్ కమిటీ సిఫారసు చేసిందని చెప్పుకొచ్చారు.

కమీషన్ల కోసమే ప్రైవేటీకరణ

అంబటి రాంబాబు



సాక్షి, అమరావతి: చంద్రబాబు సర్కారు కమీషన్ల కోసమే కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తోందని.. ఆయన తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రజల చేతిలో తగిన శాస్తి ఖాయమని వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, మాజీమంత్రి అంబటి రాంబాబు హెచ్చరించారు. తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణకు అనూహ్య స్పందన వచ్చిందన్నారు.

ప్రజల పక్షాన త్రిక'రణ' శుద్ధిగా.. : మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కర్నూలులో వైఎస్సార్ సీపీ చేపట్టిన కోటి సంతకాల ర్యాలీకి భారీగా తరలివచ్చిన ప్రజలు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు

పోటెత్తిన కోట్ల గళాలు

కోటికి పైగా సంతకాల ప్రతులతో జిల్లా కేంద్రాలలో భారీ ర్యాలీలు

సాక్షి, అమరావతి, సాక్షి ప్రతినిధి, విజయవాడ, నెట్‌వర్క్: వైఎస్ జగన్ కృషితో సాకారమైన ప్రభుత్వ వైద్య కళాశాలలను పప్పుబెల్లాల మాదిరిగా చంద్రబాబు ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడంపై కోట్ల గొంతులు కన్నెర్ర చేశాయి. పేదలకు చేరువలో ఉచితంగా సూపర్ స్పెషాల్టీ వైద్యం, మన విద్యార్థుల ఎంబీబీఎస్ కలలను చిదిమేశారని ర్యాలీల్లో కదం తొక్కాయి. ప్రభుత్వ భూమి.. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు..ప్రభుత్వ ఆస్పత్రులు.. ప్రయోజనం పొందేది మాత్రం ప్రైవేట్ వ్యక్తులా..? అంటూ చంద్రబాబు సర్కారు దుర్మార్గ విధానాలను ఊరూరా ప్రజలు నిలదీశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ చేపట్టిన ప్రజా ఉద్యమం కోటి సంతకాల సేకరణలో శ్రీకాకుళం నుంచి అనంతపురం దాకా అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. విద్యాసంస్థల వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సంతకాలు చేసేందుకు పెద్ద ఎత్తున పోటీ పడ్డారు. మారుమూల ప్రాంతాల నుంచి ప్రతి గ్రామంలోనూ విద్యార్థులు, యువత, మహిళలు, మేధావులు, విద్యావేత్తలు, సామాజిక ఉద్యమకారులు ఇందులో పాలు పంచుకుని చంద్రబాబు సర్కారు ప్రజా కంటక విధానాలను తీవ్రంగా నిరసించారు. ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని, లేదంటే ఈ సర్కారుకు బుద్ధి చెప్పేందుకు ఎలాంటి ఉద్యమాలకైనా వెనుకాడబోమని హెచ్చరించారు. చంద్రబాబు ప్రభుత్వం బరితెగించి వైద్య కళాశాలలను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టడటమే కాకుండా బోధనాస్పత్రులను సైతం ధారాదత్తం చేయడం దుర్మార్గమని కోట్ల గళాలు మండిపడ్డాయి. ఆయా ఆస్పత్రుల్లో పని చేసే వైద్యులు, సిబ్బంది వేతనాలను సైతం ప్రభుత్వ ఖజానా నుంచి చెల్లిస్తామని చంద్రబాబు సర్కారు ప్రకటించడం దోపిడీకి పరాకాష్ట అంటూ సర్వత్రా ఆగ్రహం పెల్లుబికింది. రూ.వందల కోట్ల ప్రజాధనాన్ని ప్రైవేట్ వ్యక్తులకు దోచిపెట్టే నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని ఊరూరా నినదించారు. రాష్ట్రవ్యాప్తంగా రెండు నెలలకు పైగా సాగిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చంద్రబాబు సర్కారు కక్షపూరిత విధానాలపై పెల్లుబుకుతున్న ప్రజాగ్రహాన్ని చాటి చెబుతోందని రాజకీయ పరిశీలకులు స్పష్టం చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ కృషితో సాకారమైన ప్రభుత్వ కొత్త మెడికల్ కాలేజీలను చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేట్‌కు కట్టబెట్టడాన్ని నిరసిస్తూ మాజీ సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా కోటి మందికి పైగా ప్రజల సంతకాలను సేకరించిన విషయం తెలిసిందే. ఇంటింటా, ఊరూరా వైఎస్సార్‌సీపీ నాయకులు పర్యటించి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ సంతకాల ద్వారా ప్రజల మద్దతు సేకరించారు. ఈ సంతకాల ప్రతులతో సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీలు నిర్వహించి వాటిని వాహనాల్లో తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలించారు. ఎన్టీఆర్, గుంటూరు, ఏలూరు, బాపట్ల తదితర జిల్లాలకు చెందిన కోటి సంతకాల వాహనాలకు వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి స్వాగతం పలికారు. పార్టీ కేంద్ర కార్యాలయానికి చేరిన కోటి ప్రతులను వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ ఈ నెల 18వతేదీన గవర్నర్‌ను కలిసి నివేదించి ప్రజా స్పందనను వివరించనున్నారు. కోటి సంతకాల ప్రతుల వాహనాలతో ఎక్కడికక్కడ జరిగిన ర్యాలీల్లో విద్యార్థులు, యువత, మహిళలు, మేధావులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని చంద్రబాబు సర్కారు నిరంకుశ విధానాలపై కన్నెర్ర చేశారు. పోలీసు ఆంక్షలు, చెక్‌పోస్టులు, నిర్బంధాలను లెక్కచేయకుండా ర్యాలీలకు పోటెత్తారు. స్వాతంత్య్రం వచ్చిన తరువాత రాష్ట్రంలో 11 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉంటే.. మాజీ సీఎం వైఎస్ జగన్ రూ.8,480 కోట్లతో ఒకేసారి ప్రభుత్వ ఆధ్వర్యంలో 17 మెడికల్ కళాశాలకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలోనే ఏడు కాలేజీలు సిద్ధం కాగా, ఐదు కళాశాలల్లో తరగతులు కూడా మొదలయ్యాయని.. పులివెందుల కాలేజీకి ఎంఎన్‌సీ సీట్లను కేటాయించినా చంద్రబాబు ప్రభుత్వం తమకు వద్దంటూ అడ్డుకోవడం దారుణమని మండిపడ్డారు. సర్వం సిద్ధంగా ఉన్న కాలేజీలను ఈ ప్రభుత్వం ప్రైవేట్‌కు అప్పనంగా కట్టబెడుతోందని.. అది చాలదన్నట్లుగా నర్సింగ్ కాలేజీలను కూడా నడుపుకోవచ్చని పచ్చజెండా ఊపడంపై సర్వత్రా జనాగ్రహం వ్యక్తమైంది.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై
పార్లమెంట్ వద్ద వైఎస్సార్‌సీపీ నిరసన

సాక్షి, న్యూఢిల్లీ: ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై దేశ రాజధాని హస్తినలో వైఎస్సార్‌సీపీ ఎంపీలు కదం తొక్కారు. చంద్రబాబు సర్కారు తీరును ఎండగడుతూ పార్లమెంట్‌లో నిరసన తెలిపారు. ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలలను చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతూ తీసుకున్న నిర్ణయాన్ని మరోసారి దేశవ్యాప్తంగా ప్రజల ముందు పెట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సోమవారం పార్లమెంట్ భవనం మకర్ ద్వార్ వద్ద వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, లోక్‌సభాపక్ష నేత, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎంపీలు వైఎస్ అవినాష్ రెడ్డి, అయోధ్య రామిరెడ్డి, డాక్టర్ తనూజ రాణి, డాక్టర్ మద్దిల గురుమూర్తి ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ప్రజారోగ్యానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని మండిపడ్డారు. పేద విద్యార్థులు వైద్య విద్యనభ్యసించి, మంచి వైద్యులుగా తయారు కావాలనే ఆకాంక్షతో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ 17 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. పేద విద్యార్థులు వారి కలలను సాకారం చేసుకునే సమయంలో వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం వారి కలలను చిదిమేసిందని ధ్వజమెత్తారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలో కోటి సంతకాల సేకరణ మహా ఉద్యమంలా సాగుతోందని తెలిపారు. ఇప్పటికే తాము కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి ఈ అంశంపై ఫిర్యాదు చేశామన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటీకరణను నిలిపివేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఏపీలో ఏం జరుగుతోందని ప్రశ్నించిన ఇతర రాష్ట్రాల ఎంపీలు

వైఎస్సార్‌సీపీ ఎంపీలు పార్లమెంట్‌లో దాదాపు గంట పాటు ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. అక్కడున్న ఇతర పార్టీలకు చెందిన ఎంపీలు పెద్ద సంఖ్యలో అక్కడికి వచ్చి, వీరి నిరసన ఏమిటని అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏం జరుగుతోందని ఆ ఎంపీలు ఆరా తీశారు. ప్రైవేటీకరణ అంశాన్ని వైఎస్సార్‌సీపీ ఎంపీలు సాక్ష్యాలతో సహా ఆ ఎంపీలకు చూపించారు. పేద ప్రజలకు వైద్యాన్ని, వైద్య విద్యను దూరం చేస్తున్న చంద్రబాబు దుర్మార్గాన్ని అక్కడున్న ఎంపీలు సైతం ఖండించారు.

చంద్రబాబుది ఓర్వలేనితనం

పేద పిల్లలకు వైద్య విద్య, పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే ఉద్దేశంతో వైఎస్ జగన్ రాష్ట్రవ్యాప్తంగా 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టినట్లు లోక్‌సభాపక్ష నేత, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి చెప్పారు. వైఎస్ జగన్ హయాంలోనే కాలేజీల నిర్మాణం పూర్తి చేసి, 5 కాలేజీలు ప్రారంభించినట్లు తెలిపారు. అయితే చంద్రబాబు సర్కారు ఓర్వలేని తనం, స్వార్థ ప్రయోజనాల కోసం ఈ ప్రభుత్వ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తోందని ధ్వజమెత్తారు. పీపీపీ పేరిట లక్షల కోట్ల విలువైన ఆ ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు పరం చేసి, దోచుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికే ప్రజల్లో వ్యతిరేకత ఉధృతంగా ఉందని, ఇప్పటికైనా చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే తీవ్ర పరిణామాలు చోటు చేసుకుంటాయని మిథున్ రెడ్డి హెచ్చరించారు.

కోటి సంతకాల ఉద్యమం
చరిత్రాత్మకం

సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు

- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- ఉద్యమానికి అండగా నిలిచిన వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు, స్వచ్ఛందంగా సంతకాలు చేసిన ప్రజలకు కృతజ్ఞతలు
- ప్రజారోగ్య వ్యవస్థను, వైద్య విద్యను దోచుకునే ఈ పట్టపగలు దోపిడీకి వెంటనే తెరపడాలని ఆకాంక్షిస్తూ 'ఎక్స్'లో పోస్టు
- 'సేవ్ మెడికల్ కాలేజెస్ ఇన్ ఆంధ్రప్రదేశ్' అంటూ హ్యాష్ ట్యాగ్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ ప్రారంభించిన కోటి సంతకాల ఉద్యమం అత్యంత విజయమైందని.. చారిత్రాత్మకంగా నిలిచిందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లా కేంద్రాల్లో సోమవారం నిర్వహించిన భారీ ర్యాలీలు, అందులో ప్రజల సంతకాల ప్రదర్శన ఇవన్నీ చంద్రబాబు నేతృత్వంలో టీడీపీ కూటమి ప్రభుత్వ పాలనను, విధానాలను ప్రజలు ఎంత తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారో స్పష్టంగా చాటుతున్నాయన్నారు. ఈ ఉద్యమానికి అండగా నిలిచిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, స్వచ్ఛందంగా సంతకాలు చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ 'సేవ్ మెడికల్ కాలేజెస్ ఇన్ ఆంధ్రప్రదేశ్' అనే హ్యాష్‌ట్యాగ్‌తో తన 'ఎక్స్' ఖాతాలో వైఎస్ జగన్ పోస్ట్ చేశారు. అందులో వైఎస్ జగన్ ఏమన్నారంటే..

పౌరులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు..

''ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ ప్రారంభించిన కోటి సంతకాల ఉద్యమం కేవలం ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేసిన ఉద్యమం మాత్రమే కాదు. చంద్రబాబునాయుడి ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు ఇచ్చిన ఘనమైన తీర్పు. ప్రజాప్రయోజనాలను పణంగా పెడుతూ, వారికి ద్రోహం చేస్తూ ఆయన తీసుకున్న నిర్ణయాలను ఖండిస్తూ, కోటిమందికి పైగా పౌరులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంతకాలు చేశారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఈ ఉద్యమంలో పాల్గొని సంతకాలు చేశారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ద్వారా అందుబాటులో ఉన్న వైద్య విద్యను, ప్రజారోగ్య వ్యవస్థను నాశనం చేస్తారనే ప్రజల ఆందోళనే ఈ ఉద్యమానికి ప్రధాన ప్రేరణగా నిలిచింది. సేకరించిన కోటి సంతకాల పత్రాలు ప్రస్తుతం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయానికి చేరుతున్నాయి. అక్కడినుంచి డిసెంబర్ 18న గౌరవ గవర్నర్‌కు సమర్పిస్తాం. తద్వారా ప్రజల గొంతు రాష్ట్రంలోని అత్యున్నత రాజ్యాంగ అధికారికి చేరి, అనంతరం అది న్యాయస్థానాల తలుపులు తడుతుంది.

అందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు

ఈ ఉద్యమానికి అండగా నిలిచిన ప్రతి వైఎస్సార్‌సీపీ నాయకుడు, కార్యకర్తలు, స్వచ్ఛందంగా సంతకాలు చేసిన ప్రతి పౌరుడికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఉద్యమంలో మీ భాగస్వామ్యం ద్వారా ప్రజల ఆస్తులను ప్రైవేట్‌కు అప్పగించాలన్న కూటమి ప్రభుత్వ కుట్ర బట్టబయలైంది. ఈ ఉద్యమం ద్వారా చంద్రబాబు పాలనపై ప్రజలు తమ ఆగ్రహాన్ని తెలియజేశారు. ప్రజల సొమ్ముతో నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాలలను అమ్మేయాలన్న ఆయన యత్నాన్ని, నిర్ణయాలను, ఆయన పాలనను కోటి మంది ప్రజలు తిరస్కరించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై తీసుకున్న ఈ ప్రజావ్యతిరేక నిర్ణయాన్ని చంద్రబాబు తక్షణమే వెనక్కి తీసుకోవాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నా. ప్రజారోగ్య వ్యవస్థను, అందుబాటులో ఉన్న వైద్య విద్యను దోచుకునే ఈ పట్టపగలు దోపిడీకి వెంటనే తెరపడాలి''.

మద్యం అక్రమ కేసులో బెయిల్ పిటిషన్లపై
విచారణ వాయిదా

జనవరి 21న సుప్రీంకోర్టు తదుపరి విచారణ

సాక్షి, న్యూఢిల్లీ: మద్యం అక్రమ కేసులో బెయిల్‌కు సంబంధించి హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై మాజీ ఐఏఎస్ కె.ధనంజయ రెడ్డి, పెల్లకూరు కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప దాఖలు చేసిన పిటిషన్లపై తదుపరి విచారణను సుప్రీంకోర్టు జనవరి 21వ తేదీకి వాయిదా వేసింది. ఈ పిటిషన్లు సోమవారం ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం. పంచోలిలతో కూడిన ధర్మాసనం ముందుకు వచ్చినప్పుడు... పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాదులు సి. ఆర్యమ సుందరం, నిరంజన్ రెడ్డి, సిద్ధార్థ దవేలు వాదనలు వినిపిస్తూ, కౌంటర్ అఫిడవిట్‌లకు సంబంధించి శనివారం రెండు రిజాయిండర్లు దాఖలు చేశామని, మరొకటి సోమవారం దాఖలు చేస్తున్నామని వివరించారు. ఇరుపక్షాల కౌంటర్లు, రిజాయిండర్లు, వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం కేసు తదుపరి విచారణను జనవరి 21కి వాయిదా వేసింది. కాగా ఈ కేసులో ట్రయల్ కోర్టు తదుపరి చర్యలకు తమ మధ్యంతర ఉత్తర్వులు అడ్డంకి కాదని అత్యున్నత న్యాయస్థానం ఈ సందర్భంగా స్పష్టం చేసింది.

నేపథ్యం ఇదీ...

తప్పుల తడక చార్జ్‌షీట్ నేపథ్యంలో ముగ్గురు నిందితులకు గతంలో ట్రయల్ కోర్టు 'డిఫాల్ట్ బెయిల్' మంజూరు చేసింది. అయితే, దాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించిన ఏపీ హైకోర్టు వారి డిఫాల్ట్ బెయిల్‌ను రద్దు చేసింది. నవంబర్ 26లోగా ట్రయల్ కోర్టులో లొంగిపోవాలని, రెగ్యులర్ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆదేశించింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ వీరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్లకు అనుకూలంగా నవంబర్ 26న సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

పత్తాలేని పట్టాదారు పాస్ పుస్తకాలు

▶ మొదటి పేజీ తరువాయి

అవకాశం లేకుండా భూవివాదాలకు శాశ్వతంగా చరమగీతం పాడేలా చర్యలు తీసుకుంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ సర్వే విజయవంతం కావడంతో కేంద్ర ప్రభుత్వం రూ.600 కోట్ల రాయితీ కూడా ప్రకటించింది. అయితే, వైఎస్ జగన్ హయాంలో జరిగిన భూ సంస్కరణలను వ్యతిరేకించి అభాండాలు మోపిన చంద్రబాబు ప్రభుత్వం ఆ రాయితీ సొమ్ము ఇటీవలే స్వీకరించడం విశేషం.

వెనక్కి తీసుకుని కొత్తవి ఇవ్వలేదు..

మరోవైపు.. గత ప్రభుత్వం చేసిన రీసర్వేపై చంద్రబాబు బ్యాచ్ అభాండాలు మోపినా దానిని కొనసాగించక తప్పలేదు. పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ ఫొటో ఉందనే కారణంతో ఎనిమిది వేల గ్రామాల్లో సర్వే పూర్తయినా భూములకు సంబంధించిన పుస్తకాలను రైతులకు పంచలేదు. పంచిన వాటిని కూడా వీఆర్‌ఓల ద్వారా వెనక్కి తీసుకుంది. వాటి స్థానంలో ప్రభుత్వ రాజముద్రతో కొత్తవి ఇస్తామని ప్రకటించి ఏడాది దాటిపోయింది. ఇందుకోసం రూ.15 కోట్లతో టెండర్ పిలిచింది. చెన్నైకి చెందిన కంపెనీకి టెండరు ఖరారుచేసి



పనులు అప్పగించింది. అయితే, ఈ ముద్రణలో చాలా లోపాలు చోటుచేసుకున్నాయి. తొలి విడతలో కొన్ని పుస్తకాలు ముద్రించగా వాటిలో అన్నీ తప్పుల తడకలేనని అధికారులు వాపోతున్నారు. పేర్లు, సర్వే నంబర్లు వంటివన్నీ మారిపోవడంతో అధికారులు అవాక్కయ్యారు. వాటిని పంచకుండా ఇంకా ముద్రణ పూర్తికాలేదని చెబుతున్నారు. రైతులు తమకు పాస్ పుస్తకాలు ఇవ్వాలని పదేపదే అడుగుతున్నా వారిని రేపు, మాపు అంటూ చంద్రబాబు ప్రభుత్వం తిప్పుతూనే ఉంది. తహశీల్దార్లు కూడా పాస్ పుస్తకాలు ఎప్పుడు వస్తాయో తమకు తెలీదని చేతులెత్తేస్తున్నారు. ఉన్నతాధికారులు కూడా దీనిపై సరిగ్గా సమాధానం చెప్పకుండా త్వరలో ప్రింటింగ్ పూర్తవుతుందని చెప్పి తప్పించుకుంటున్నారు. ఇటీవలే రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ పాస్ పుస్తకాల ముద్రణకు పిలిచిన టెండర్లలో ఏర్పడిన సమస్యవల్ల ఇబ్బంది ఏర్పడిందని చావు కబురు చల్లగా చెప్పారు. అంటే.. ఇప్పట్లో పాస్ పుస్తకాలు వచ్చే అవకాశం లేదు.

రైతుల అగచాట్లు..

పాస్ పుస్తకాలు లేకపోవడంతో బ్యాంకులు రుణాలు మంజూరు చేయడంలేదు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో సర్వే నంబర్ల స్థానంలో ఎల్‌పీఎం నంబర్లు కేటాయించారు. ఈ నంబర్లు ఉన్న పాస్ పుస్తకాలు లేకపోవడంతో భూముల అమ్మకాలు కూడా జరగడంలేదు. రెవెన్యూ రికార్డుల్లో పేరు ఉన్నా పాస్ పుస్తకాలు లేవనే భయంతో కొనుగోలుదారులు వెనకడుగు వేస్తున్నారు. పాస్ పుస్తకం కోసం దరఖాస్తు చేస్తే అడంగల్‌లో పేరు మారుతుంది తప్ప పుస్తకం రావడంలేదు. మరోవైపు.. రీ సర్వే జరగని గ్రామాల్లోనూ పాస్ పుస్తకాల జారీ కావడంలేదు. దీంతో.. రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. రాజకీయ కక్ష సాధింపుల కోసం చంద్రబాబు ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేయడంపై గ్రామాల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.

జోజినగర్‌లో ఇళ్ల కూల్చివేత బాధితులకు
నేడు వైఎస్ జగన్ పరామర్శ

సాక్షి, అమరావతి/భవానీపురం(విజయవాడపశ్చిమ): వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం విజయవాడలో పర్యటించనున్నారు. విజయవాడ జోజినగర్‌లో ఇళ్ల కూల్చివేత బాధితులను ఆయన పరామర్శించనున్నారు. వైఎస్ జగన్ మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో జోజినగర్‌కు వస్తారు. అక్కడ కూల్చివేసిన ఇళ్లను పరిశీలించి బాధితులతో మాట్లాడతారు. ఇళ్ల కూల్చివేత బాధితులు ఇప్పటికే వైఎస్ జగన్‌ను తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో కలిసి తమ ఆవేదనను తెలియజేశారు. తమ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోందని, కేవలం మూడు గంటలు గడువు ఇవ్వాలని కోరినా పట్టించుకోకుండా చంద్రబాబు ప్రభుత్వం అడ్డగోలుగా ఇళ్లను ఎలా కూల్చివేసిందో వివరించారు. ఆ సమయంలో కూల్చివేసిన ఇళ్లను తాను స్వయంగా వచ్చి పరిశీలిస్తానని బాధితులకు వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ నేరుగా ఘటనాస్థలానికి వెళ్లి ప్రత్యక్షంగా బాధితులను కలవనున్నారు. అనంతరం ఆయన తాడేపల్లిలోని నివాసానికి చేరుకుంటారు. వైఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో జోజినగర్ వద్ద సోమవారం ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం, నేతలు వెలంపల్లి శ్రీనివాసరావు, దేవినేని అవినాష్, ఎమ్మెల్సీ రుహుల్లా, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ఏర్పాట్లను పరిశీలించారు.

ప్రైవేటీకరిస్తే పేదలకు వైద్యం ఎలా?

ప్రైవేటీకరించిన మెడికల్ కళాశాలలు, ఆస్పత్రుల్లో పేదలు డబ్బులు కట్టి వైద్యం చేయించుకుంటే తప్పేంటని కొందరు టీడీపీ నేతలు మాట్లాడటం విచారకరం. ప్రైవేటీకరిస్తే తప్పేంటని అధికార మదంతో ప్రశ్నిస్తుండటం వారి అవివేకానికి నిదర్శనం. ప్రభుత్వ భూమిలో నిర్మించిన బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిలో ఒక్కరికైనా ఉచితంగా వైద్యం చేస్తున్నారా? మరి పేదలకు డబ్బులు లేకుండా ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్యం ఎలా దొరుకుతుంది?

– పేర్ని నాని వెంకట్రామయ్య(నాని), మాజీ మంత్రి

పేదోడి వైద్యంపై పెద్దోళ్ల కుట్రే పీపీపీ

పేదోడి వైద్యంపై పెద్దోళ్లు చేసే కుట్రే పీపీపీ విధానం. పేదలకు మెరుగైన విద్య, వైద్యం అందించాలని వైఎస్ జగన్ తపన పడ్డారు. అందుకే రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలల సాకారమే లక్ష్యంగా శ్రమించారు. ఆ శ్రమకు ఫలితం లేకుండా పేదలకు మెరుగైన వైద్యానికి దూరం చేసేందుకు చంద్రబాబు సర్కారు కుట్రపన్నింది.

– వైఎస్సార్‌సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి, డాక్టర్ మేరుగు నాగార్జున

మెడి'కిల్'బాబుపై కోటిగళాల గర్జన

అమరావతిలో స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్

పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

సాక్షి, అమరావతి: అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతివనాన్ని అమరావతిలో నిర్మిస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. విజయవాడలో సోమవారం జరిగిన అమరజీవి ఆత్మార్పణ దినం కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు కుటుంబ సభ్యులను సీఎం సత్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు స్మృతి వనం, ఆయన జీవిత విశేషాలతో మ్యూజియం ఏర్పాటుకు రాజధానిలో 6.8 ఎకరాల స్థలం కేటాయించినట్లు చెప్పారు.

మావోయిస్టులకు రిమాండ్ పొడిగింపు

విజయవాడ లీగల్: కృష్ణాజిల్లా, పెనమలూరు పోలీసుస్టేషన్ పరిధిలో పట్టుబడి, రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న 26 మంది మావోయిస్టుల రిమాండ్ సోమవారం ముగియడంతో వారందరినీ వర్చువల్‌గా 6వ అదనపు జ్యుడీషియల్ ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి లెనిన్‌బాబు ముందు పోలీసులు హాజరుపరిచారు. అనంతరం వారి రిమాండ్‌ను ఈనెల 29వ తేదీ వరకు పొడిగిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.

చినఅప్పన్న బెయిల్ పిటిషన్ కొట్టివేత

సాక్షి, అమరావతి: తిరుమల శ్రీవారి లడ్డూ నెయ్యి కేసు నిందితుడు చిన్న అప్పన్న బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు సోమవారం కొట్టేసింది. ఈ మేరకు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ యడవల్లి లక్ష్మణరావు సోమవారం తీర్పు వెలువరించారు. నెయ్యి సరఫరాదారుల నుంచి కమీషన్ తీసుకున్నారన్న ఆరోపణలపై చిన్న అప్పన్నను సీబీఐ అరెస్ట్ చేసింది.

చెవిరెడ్డి బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ వేయండి

సీఐడీకి హైకోర్టు ఆదేశం..

సాక్షి, అమరావతి: మద్యం అక్రమ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యంపై విచారణ జరిపిన హైకోర్టు పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని సీఐడీ సిట్‌ను ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 22కి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మద్యం అక్రమ కేసులో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని 38వ నిందితునిగా చేర్చి ఈ ఏడాది జూన్‌లో సీఐడీ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

బాబు పాలనలో నిరుద్యోగాంధ్రానే..!

ఏపీలోనే నిరుద్యోగ రేటు అత్యధికం

సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో అప్పులతోపాటు నిరుద్యోగ రేటు భారీగా పెరిగిపోతోంది. జాతీయ స్థాయిని మించి ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగ రేటు అత్యధికంగా ఉందని సోమవారం రాజ్యసభలో కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కేంద్రం వెల్లడించిన వివరాల ప్రకారం.. జాతీయ స్థాయిలో నిరుద్యోగ రేటు 5.2 శాతంగా ఉంది. అదే ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ స్థాయిని మించి 8.2 శాతం నిరుద్యోగ రేటు ఉంది. జాతీయ స్థాయి సగటు నిరుద్యోగితతో పాటు మిగతా పెద్ద రాష్ట్రాల్లో కన్నా ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యధికంగా నిరుద్యోగ రేటు ఉంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కలిపి చూస్తే మొత్తం ఏపీలో నిరుద్యోగ రేటు 8.2 శాతం ఉండగా పురుషుల్లో 7.2 శాతం, మహిళల్లో 10.1 శాతం నిరుద్యోగ రేటు ఉంది. ఎన్నికల ముందు టీడీపీ కూటమి ఉమ్మడి మేనిఫేస్టోలో చంద్రబాబు అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, లేదంటే అప్పటి వరకు నెలకు రూ. 3 వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చారు. అయితే అధికారంలోకి వచ్చి ఏడాదిన్నరైనా ఆ హామీని అమలు చేయకపోగా నిరుద్యోగ భృతిని నైపుణ్య శిక్షణతో అనుసంధానం చేశానని, ఇక దీన్ని అమలు చేసినట్లేనని మాట మార్చేశారు. అలాగే ఆడబిడ్డ నిధి పేరుతో 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500 ఇస్తానని సూపర్ సిక్స్ హామీల్లో చంద్రబాబు చెప్పారు. ఈ హామీని కూడా చంద్రబాబు అటకెక్కించేశారు. ఆడబిడ్డ నిధి పీ–4తో అనుసంధానం చేశానని మహిళలను నిండా మోసం చేశారు. దీంతో రాష్ట్రంలో యువతకు ఉపాధి లభించడం లేదు. దీంతో నిరుద్యోగిత పెరిగిపోతోంది. ఇదే విషయాన్ని రాజ్యసభ సాక్షిగా కేంద్ర మంత్రిత్వ శాఖ వెల్లడించింది.



అమరజీవి విగ్రహం ఏర్పాటు చేసే

స్థోమత ప్రభుత్వానికి లేదా?

చందాలు వసూలు చేసుకోమనడం పొట్టి శ్రీరాములును అవమానించడమే

- వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి వెలంపల్లి మండిపాటు
- వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా అమరజీవి వర్ధంతి

సాక్షి, అమరావతి: తెలుగు ప్రజలంతా ఐక్యంగా ఉండాలనే ఆశయంతో ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేసే స్థోమత చంద్రబాబు ప్రభుత్వానికి లేదా అని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ నిలదీశారు. అమరావతి కోసం లక్ష కోట్లు ఖర్చు చేస్తామని చెప్పే చంద్రబాబు, ఏడాదిన్నరలో రూ. 2.66 లక్షల కోట్లు అప్పులు తెచ్చారని.. కానీ పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటుకు మాత్రం ఆర్యవైశ్యుల నుంచి చందాలు వసూలు చేసుకోమని చెప్పడం సిగ్గుచేటని, అమరజీవిని అవమానించడమేనని మండిపడ్డారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు డీపీఆర్ కోసమే రూ.11 కోట్లు ఖర్చు చేసిన చంద్రబాబు ప్రభుత్వానికి పొట్టి శ్రీరాములు విగ్రహం భారమైపోయిందా అని నిలదీశారు. రామోజీ సంస్మరణ సభల కోసం రూ. కోట్లు ఖర్చు చేయడంలో లేని ఇబ్బంది పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటుకు వచ్చిందా అని మండిపడ్డారు. ఈ అనైతిక విధానాలను వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఖండించారని తెలిపారు. 2019లో వైఎస్ జగన్ సీఎం అయ్యాక రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నవంబర్ 1న నిర్వహించేలా జీవో ఇచ్చి ఐదేళ్లపాటు కొనసాగిస్తే, కూటమి ప్రభుత్వం ఆపేయడం దారుణమన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ.. తెలుగు ప్రజలంతా కలిసుండాలన్న పొట్టి శ్రీరాములు ఆశయాలను వైఎస్సార్‌సీపీ హయాంలో మాజీ సీఎం వైఎస్ జగన్ అమలు చేసి చూపించారని తెలిపారు. ఈనాడు పొట్టి శ్రీరాములుని చంద్రబాబు అవమానిస్తున్నారని మండిపడ్డారు. పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు విజయవాడ మేయర్ భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీ రుహుల్లా, పార్టీ నాయకులు నారాయణ మూర్తి, పుత్తా శివశంకర్‌రెడ్డి, కొండా రాజీవ్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమంలో పార్టీ నేతలు

పదోన్నతులపై నిర్ణయానికి ఇంకెంత టైమ్ కావాలి?

- ప్రభుత్వ శాఖల్లో పదోన్నతులు కల్పించకపోవడంపై హైకోర్టు అసహనం

సాక్షి, అమరావతి: అన్ని శాఖల్లోని ఉద్యోగులకు పదోన్నతులు కల్పించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న సాచివేత ధోరణిని హైకోర్టు మరోసారి ప్రశ్నించింది. నిర్ణయం తీసుకునేందుకు ఇంకెంత కాలం కావాలంటూ అసహనం వ్యక్తం చేసింది. చాలాకాలంగా తాము ఈ వ్యాజ్యాలను విచారిస్తున్నామని గుర్తు చేసింది. కమిటీల పేరుతో కాలయాపన తగదని మొట్టికాయలు వేసింది. పదోన్నతుల్లో తమకు అన్యాయం జరిగిందంటూ పలువురు ఉద్యోగులు ఉమ్మడి హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ జరిపిన అప్పటి హైకోర్టు ధర్మాసనం, ప్రతి ఉద్యోగి పదోన్నతిని సమీక్షించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. రిజర్వుడు కేటగిరీ ఉద్యోగులు నిర్దేశిత పరిమితికి మించి పదోన్నతులు పొందకపోతే.. రిజర్వేషన్ పరిధిలోకి రాని ఉద్యోగులకు పదోన్నతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఉమ్మడి హైకోర్టు 2018లో తీర్పునిచ్చింది. అయితే, ప్రభుత్వం ఈ తీర్పును అమలు చేయడం లేదంటూ ది సెక్రటేరియట్ బీసీ అండ్ ఓసీ ఎంప్లాయీస్ అసోసియేషన్, మరికొందరు హైకోర్టులో వేర్వేరుగా కోర్టు ధిక్కార పిటిషన్లు దాఖలు చేశారు. ఈ వ్యాజ్యాలపై ఇటీవల విచారణ జరిపిన జస్టిస్ రఘునందన్‌రావు ధర్మాసనం ప్రభుత్వ తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. అలసత్వంపై తమముందు హాజరై వివరణ ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శులను ఆదేశించిన విషయం తెలిసిందే. సోమవారం ఈ వ్యాజ్యం విచారణకు రాగా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎంఎం నాయక్ స్వయంగా కోర్టు ముందు హాజరయ్యారు. పదోన్నతులపై మంత్రివర్గ ఉప సంఘాన్ని వేశామని, ఈ వ్యవహారం ఉప సంఘం తుది పరిశీలనలో ఉందన్న అడ్వొకేట్ జనరల్ (ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ చెప్పిన విషయాన్ని హైకోర్టు రికార్డ్ చేసింది. చివరి అవకాశంగా నాలుగు వారాల గడువునిస్తూ తదుపరి విచారణను జనవరి 20కి వాయిదా వేసింది.

ఏపీకి ఉపాధి హామీ నిధులు

- రూ.988 కోట్లు విడుదల చేసిన కేంద్రం
- ఎంపీ మిథున్‌రెడ్డి నిలదీత ఫలితం

సాక్షి, న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు విడుదల చేసింది. ఏడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న కూలీల వేతనాలు రూ.988 కోట్లు విడుదల చేసినట్లు సోమవారం రాత్రి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో రూ.7,669 కోట్లు విడుదలైనట్లు తెలిపారు. కాగా, లోక్‌సభలో వైఎస్సార్‌సీపీ లోక్‌సభా పక్ష నేత, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి మాట్లాడుతున్న సమయంలో పెమ్మసాని చంద్రశేఖర్ అడ్డుపడ్డారు. దీంతో ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. 'ఏపీకి ఏడు నెలలుగా కూలీలకు వేతనాలు ఇవ్వడం లేదు. ఆ కారణంగా వారు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. సొంత రాష్ట్రానికి చెందిన మంత్రివి అయి ఉండి రాష్ట్రానికి రావాల్సిన బకాయిలను ఇప్పించుకోవడంలో తీవ్ర వైఫల్యం చెందావు. మీకు మాట్లాడే అధికారం లేదు' అని ధ్వజమెత్తారు. ప్రస్తుతం జరుగుతున్న శీతాకాల సమావేశాల్లో ఎంపీ మిథున్ రెడ్డి ఇలా మంత్రి పెమ్మసానిని మూడు పర్యాయాలు నిలదీశారు. ఈ క్రమంలో ఎంపీ తాజాగా ప్రశ్నించిన కొన్ని గంటల్లోనే కేంద్రం నిధులు విడుదల చేసింది.

సీఐడీ విచారణకు హాజరైన ఐపీఎస్ సునీల్ కుమార్

సాక్షి, అమరావతి/నగరంపాలెం(గుంటూరు వెస్ట్): డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఇచ్చిన ఫిర్యాదుపై నమోదు చేసిన అక్రమ కేసులో సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ సోమవారం సీఐడీ విచారణకు హాజరయ్యారు. గుంటూరులోని సీఐడీ ప్రాంతీయ కార్యాలయంలో ఆయనను ఎస్పీ దామోదర్ విచారించారు. రఘురామకృష్ణరాజు ఇచ్చిన ఫిర్యాదు పూర్తిగా అవాస్తవం, దురుద్దేశపూరితం అని సునీల్ కుమార్ విస్పష్టంగా చెప్పినట్లు తెలుస్తోంది.

హాయ్‌ల్యాండ్‌లో గ్రూప్–1 ప్రధాన పరీక్ష

మూల్యాంకనం జరిగింది

- హైకోర్టుకు జస్టిస్ కేజీ శంకర్ నేతృత్వంలోని స్వతంత్ర కమిటీ నివేదన

సాక్షి, అమరావతి: గ్రూప్–1 ప్రధాన పరీక్ష మూల్యాంకనం హాయ్‌ల్యాండ్‌లో జరిగిందా? లేదా? అన్న దానిపై వాదోపవాదనలు జరుగుతున్న నేపథ్యంలో ఈ వ్యవహారంపై ఏర్పాటైన విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కేజీ శంకర్ నేతృత్వంలోని స్వతంత్ర కమిటీ తన నివేదికను హైకోర్టుకు సమర్పించింది. హాయ్‌ల్యాండ్‌లో మూల్యాంకనం జరిగిందని హైకోర్టుకు నివేదించింది. అలాగే ఓఎమ్మార్ షీట్లపై మార్కులూ నమోదు చేశారని వివరించింది. ఈ మేరకు నివేదికను సమర్పించింది. ఈ నివేదికను పరిశీలించిన హైకోర్టు, ఈ నివేదిక కాపీలను ఇరుపక్షాల న్యాయవాదులకు ఇవ్వాలని రిజిస్ట్రీని ఆదేశించింది. ఈ మొత్తం వ్యవహారంపై వాదనలు విని తీర్పు రిజర్వ్ చేసిన తరువాత పలు పరిణామాలు జరిగిన నేపథ్యంలో దీనిపై తిరిగి విచారణ జరిపేందుకు హైకోర్టు అంగీకరించింది. తిరిగి విచారణ చేపట్టాలన్న అభ్యర్థనతో ప్రధాన పరీక్షలో ఉత్తీర్ణులైన ఉద్యోగాలు సాధించిన కొందరు అభ్యర్థులు దాఖలు చేసిన అనుబంధ పిటిషన్‌ను హైకోర్టు అనుమతించింది. ఈ మొత్తం వ్యవహారంపై తిరిగి విచారణ చేపట్టేందుకు ఇరుపక్షాల న్యాయవాదులు అభ్యంతరం చెప్పని విషయాన్ని హైకోర్టు రికార్డు చేసింది. తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ ధర్మాసనం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

YUG SHAKTI SHAKSHANIK EVAM SAMAJIK VIKAS SANSTHA SAMITI
Recruitment of Vocational Trainers (On Contractual Basis)
Yug Shakti, an NSDC empaneled Training Partner, invites Applications from candidates with prescribed qualification & experience for deployment as Vocational Trainers in Secondary and Higher Secondary, KGBV and Model Schools in Andhra Pradesh

Sector	Total Positions	Districts and Positions	Eligibility Criteria
Electronics	34	Bapatla-3, Eluru-2, Guntur-1, Konaseema-2, Krishna-5, NTR-10, Palnadu-5, Prakasam-1, West Godavari-5	Bachelor of Engineering / Technology in Electricals OR Electronics OR Graduate with Diploma in Electronics OR SSC Certified on the said job role OR B.Voc (Bachelor in vocational) in Electronics from recognized Institute / University
Healthcare (Vocational Trainers)	11	East Godavari-2, Eluru-1, Konaseema-2, Manyam-2, Srikakulam-3, Vizianagaram-1	B.Sc. Nursing and Midwifery (4 years) OR 3½ years Diploma in GNM with one year experience
(Vocational Coordinator)	1	Guntur-1	**Masters (3+2 or 4+2) with two years of experience at district level in manager/ coordinator position** *Age limit 21-37 years**
Minimum Competency	For all posts	For all locations	Minimum Competency: For all Posts: For all locations Effective Communication Skills (Oral and written), Basic Computing skills, Technical Competency, Soft Skills, and Facilitation Skills

Gross Honorarium – RS. 24,000/- PER MONTH Fixed For all the post's
Age Limit: 21-37
Note – Candidate should be Resident of Andhra Pradesh

WALK-IN INTERVIEW
Position : AREA CREDIT MANAGER (Age:25 to 35 Years)
Qualification : Any Graduate /Post Graduate (Preferably MBA/ MCom/B Com)
Experience : 2+ Yrs experience in Credit (SME/HL/LAP)Loans
Salary : Best in Industry
Job Location : ONGOLE, NELLORE,TIRUPATI, KADAPA, ANANTHAPUR & KURNOOL
Interview Date: 20-12-2025 (10.00 AM to 02.00 PM)
Interview Location:
SHRIRAM FINANCE LIMITED
H.No.16-1-16, 1st Floor, U/S of Godrej Showroom, Nethaji Road, TIRUPATI -517501.
e-mail : anjuru.b@shriramfinance.in
Ph: 8008400582

ICA
Recruitment of Vocational TRAINERS and COORDINATORS For Implementing Vocational Education across Govt. schools in Andhra Pradesh
Applications are invited from eligible candidates for Vocational Trainers and Coordinators for below mentioned Sectors/Trades in various Govt. schools of Andhra Pradesh for implementation of Centrally Sponsored Scheme for Vocationalisation of Schools in alignment with NSQF.
Age Limit- For both posts: Upper age limit of 37 years as on 1.12.2025
Last Date of Application: 24/12/2025 .No of Vacancies-81
Exam Date for Vocational Trainer &VCs : 26/12/2025

Position	Sector / Trade	Eligibility	Application Link
Vocational Trainer Monthly salary Rs.24,000/-	Automotive(17)	BTech/MTech/Diploma(3year) in Automobile/ Mechanical Engineering or B.Voc in Automobile. Dist: Anakapalli-4,E.G-3,Eluru-4, Kakinada-1, Manyam-1,Srikakulam-1,Vizag-3.	https://forms.gle/BgmEJWxHirtqos4BQ7
	BFSI (27)	Post Graduate in commerce / Post Graduate in management / Post Graduate in finance from a recognized institute / university Dist: Anakapalli-1,Baptla-1,E.G-3,Eluru-2, Guntur-1, Kakinada-2,Konaseema-4,Krishna-3,NTR3, Palnadu-3,Prakasam-1, Srikakulam-3,W.G-2	
	IT/ITeS(37)	Bachelor of Engineering /Technology in Computer Science/Technology OR MCA, OR MSC (Computer Science) OR Master of Science (Information Technology) OR NIELIT "B" Level Certificate OR B.Voc (Bachelor of Vocation in Information Technology from a recognized institute/ University. B.Tech/B.E in AI or Data Science...	
Vocational Coordinator (4) Monthly salary Rs.30,000/-		Masters (3+2 or 4+2) with two years of experience at district level in manager/ coordinator position Dist:Anakapalli-1,Kakinada-1,Vixinagaram-1, Viskhapatnam-1	

Only Qualified candidates will be called for the examination process.All positions are purely on Contractual basis. This is not a Government job and the selection process is strictly based on Merit.

JOB OPPORTUNITY
Under Skill Tree Consulting Limited (Contractual Basis)
Corporate Lotus Park, Goregaon, Mumbai-400063, INDIA

Scan QR for Vocational Trainer (VT) Application
Scan QR for Vocational Coordinator(VC) Application

APPOINTMENTS
ప్రతి మంగళ, శుక్రవారాలలో ప్రత్యేక పేజీలో సాక్షిలో ఉద్యోగ ప్రకటనలు
SAKSHI

అంతరాయం లేని బ్యాంకింగ్ సేవల కోసం
మీ KYCని అప్-టు-డేట్ ఉంచండి

ఒకవేళ మీ KYC వివరాల్లో మార్పులేమీ లేకుంటే,
పత్రం/ఆన్‌లైన్ బ్యాకింగ్/మొబైల్ బ్యాకింగ్/ఎటిఎం/మీ మొబైల్ నంబర్/ఇమెయిల్ ద్వారా మళ్లీ ఒకసారి KYC కోసం స్వీయ - ప్రకటనను మీ బ్యాంకు లేదా బిజినెస్ కరస్పాండెన్స్ (బిసి ల) వద్ద సమర్పించండి.

ఒకవేళ మీ KYC వివరాల్లో మార్పులు జరిగి ఉంటే,
కొత్తగా మార్పు చేయబడిన వివరాలతో కూడిన ఏదైన ఒక పత్రం యొక్క కాపీని సమర్పించండి అవి: ఆధార్/ఓటరు ఐడి కార్డ్/NREGA జాబ్ కార్డ్ / డ్రైవింగ్ లైసెన్స్ / పాస్‌పోర్ట్ / జాతీయ జనాభా రిజిష్టరు ద్వారా జారీ చేయబడిన పత్రం.

ఆర్‌బీఐ అంటుంది... విషయాలు తెలుసుకోండి, జాగరూకంగా ఉండండి!

మీరు మీ సమీప బ్యాంకు శాఖను సందర్శించడం ద్వారా కూడా మీ KYCని అప్-టు-డేట్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు సందర్శించండి,
https://rbikehtahai.rbi.org.in/KYC
అధికారక వాట్సాప్ నంబర్లు
99990 41935 / 99309 91935

జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in



స్త్రీ విద్యకు ప్రోత్సాహం లేకుండా
మహిమాన్వితమైన భారతదేశాన్ని నిర్మించలేము.
– ఉమేశ్ చంద్ర దత్తా

సాక్షి
మంగళవారం, 16 డిసెంబర్ 2025

బీమాలో సంపూర్ణ ఎఫ్‌డీఐ

భారత బీమా రంగంలో విదేశీ సంస్థలు పూర్తి స్థాయిలో ప్రవేశించటానికి ఎట్టకేలకు మార్గం సుగమమైంది. ఈ విషయంలో రెండు దశాబ్దాలుగా ఎడతెగకుండా సాగుతున్న ప్రయత్నాలు ఒక కొలిక్కివచ్చాయి. 'సబ్‌కా బీమా సబ్‌కీ రక్షా' పేరిట పార్లమెంటులో రంగప్రవేశం చేయబోతున్న బీమా చట్టాల సవరణ బిల్లు... 1938నాటి బీమా చట్టానికీ, 1956నాటి జీవితబీమా కార్పొరేషన్ చట్టానికీ, 1999 నాటి బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఐఆర్‌డీఏఐ) చట్టానికీ సమూలమైన మార్పుల్ని ప్రతిపాదిస్తోంది. బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ)ను ప్రస్తుతం వున్న 74 శాతం నుంచి 100 శాతానికి పెంచటానికి ఈ బిల్లు అనుమతిస్తోంది. కేంద్రంలో పాలకులెవరైనా, వారి రాజకీయ విశ్వాసాలూ, నాయకత్వం వహిస్తున్న కూటములూ ఏవైనా ఎఫ్‌డీఐను పూర్తి స్థాయిలో అనుమతించాలన్న విషయంలో అందరిదీ ఒకటే స్వరం. బీమా రంగంలో విదేశీ సంస్థలకు తలుపులు బార్లా తెరవాలని సంపన్న దేశాల నుంచి ఎప్పటినుంచో ఒత్తిళ్లు ఉన్నాయి. మన బీమా రంగంలో ప్రైవేటు సంస్థలున్నా సామాన్య పౌరులు పబ్లిక్ రంగ సంస్థ జీవిత బీమా సంస్థ(ఎల్ఐసీ)ను విశ్వసించిన స్థాయిలో వాటిని నమ్మరు. అందుకే మార్కెట్‌లో ఇప్పటికీ దాని భాగస్వామ్యం దాదాపు 65 శాతం. అలాగని చొరవగా దూసుకెళ్లటంలో అదింకా వెనకబడి వున్నదనీ ఆర్థిక రంగ నిపుణులంటారు. పోటీ పెరిగితే ఇది మారుతుందనీ, వినియోగదారులు లాభపడతారనీ వారి వాదన. మన జీవిత బీమా రంగం వాటా జీడీపీలో 3.2 శాతం. వాస్తవానికి ఇది 2023–24 ఆర్థిక సంవత్సరంలో మరింత కిందకు పోయి 2.8 శాతం దగ్గర ఆగింది. విదేశాల్లో ఈ రంగం వాటా 6.5 శాతం.

విదేశీ సంస్థలను అనుమతించటాన్ని వ్యతిరేకించేవారు అవి లాభార్జన దృష్టితో ఉంటాయని విమర్శిస్తారు. దేశీయ పొదుపు దేశాభివృద్ధికి కాక విదేశీ సంస్థలకు పోతుందని... పేదరికం ప్రబలంగా ఉన్న మనలాంటి దేశంలో సంక్షోభ కాలంలో ఆసరాగా నిలబడకపోతే ఎలా అన్నది వారి ప్రశ్న. అనుకున్నట్టు లాభాలు రాకపోతే సంస్థలు దివాలా తీసే, నిష్క్రమించే అవకాశం ఉండదా అనే సందేహాలున్నాయి. ఐఆర్‌డీఏఐ వంటి నియంత్రణ సంస్థ ఉండగా ఆ భయాలు అవసరం లేదని ప్రభుత్వం చెబుతోంది. ప్రస్తుతం డేటా చౌర్యం కూడా సమస్యే! ప్రైవేటు సంస్థల్లో తగిన నియంత్రణ లేని కారణంగా ఖాతాదారుల డేటా బయటకు పోతోందని, అందువల్ల మోసగాళ్ల బెడద ఎక్కువైందని బీమా రంగాన్ని ప్రైవేటీకరించటాన్ని వ్యతిరేకించే సంస్థలు ఆరోపిస్తున్నాయి. 2047కల్లా పౌరుల్లో ప్రతి ఒక్కరికీ బీమా సౌకర్యం చేరాలన్నది ఐఆర్‌డీఏఐ లక్ష్యం. అలాగే ఆరోగ్యం, ఆస్తి తదితరాలకు సైతం బీమా చేయించుకునేలా ప్రచారం చేయాలని ఆ సంస్థ కంకణం కట్టుకుంది.

విదేశీ సంస్థల్ని అనుమతించటానికి చాన్నాళ్లుగా మన ప్రభుత్వాలు హైరానా పడుతున్నాయి. తొలిసారి వాజపేయి నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం 1999లో ఐఆర్‌డీఏఐ చట్టాన్ని తీసుకొచ్చి ఆ రంగంలో 26 శాతం ఎఫ్‌డీఐలకు తొలిసారి అనుమతించింది. ఆ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్, 2004లో తన నేతృత్వంలోని యూపీఏ అధికారంలోకి రాగానే దాన్ని 49 శాతానికి పెంచే ప్రయత్నం చేసింది. అప్పట్లో యూపీఏకు బాసటగా ఉన్న వామపక్షాలు ఆ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించాయి. కారణం ఏమైతేనేం ఈ ప్రతిపాదన ముందుకు కదల్లేదు. వారితోపాటు విపక్షంలోఉన్న బీజేపీ సైతం గట్టిగా వ్యతిరేకించింది. కేంద్రంలో 2014లో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్డీయే అధికారంలోకొచ్చిన వెంటనే పాత ప్రతిపాదన దుమ్ము దులిపింది. ఏడాదికల్లా దాన్ని 49 శాతానికి, మరో ఏడేళ్లకు 74 శాతానికి విస్తరించింది.

బీమా సంస్థల్లో విదేశీ భాగస్వాముల వాటా పరిమితమే గనుక భయాందోళనలు అనవసరమని ఇన్నాళ్లూ ప్రభుత్వాలు చెబుతూవచ్చాయి. ఇప్పుడది 100 శాతానికి చేరింది గనుక తగిన జాగ్రత్తలూ, నియంత్రణలూ అవసరం. బిల్లు పార్లమెంటు పరిశీలనకొచ్చినప్పుడు, అందులోని లోటుపాట్లేమిటో, ఇంకా చేయాల్సిందేమిటో చెప్పగలిగే దిశగా ఆరోగ్యవంతమైన చర్చ జరగాలి. దేశీయ పొదుపు కాస్తా అన్యుల చేతుల్లోపడితే, వారు సక్రమంగా నిర్వహించటంలో విఫలమైతే సామాన్యులకు తీరని నష్టం కలుగుతుంది.

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు, మార్గశిర మాసం; **తిథి:** బ.ద్వాదశి రా.12.02 వరకు, తదుపరి త్రయోదశి; **నక్షత్రం:** స్వాతి ప.3.11 వరకు, తదుపరి విశాఖ; **వర్జ్యం:** రా.9.23 నుండి 11.09 వరకు; **దుర్ముహూర్తం:** ఉ.8.37 నుండి 9.21 వరకు, తదుపరి రా.10.37 నుండి 11.29 వరకు; **అమృత ఘడియలు:** లేవు

సూర్యోదయం : 6.26
సూర్యాస్తమయం: 5.24
రాహుకాలం : ప.3.00 నుండి 4.30 వరకు
యమగండం : ఉ.9.00 నుండి 10.30 వరకు

ఆధిపత్యానికి అడ్డుకట్ట వేయాలి!

విశ్లేషణ

ధనేంద్ర కుమార్

వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో ఆకాశయానం జీవనాడి లాంటిది. దాంతో భారతదేశ గగనతలం సహజంగానే కిటకిటలాడుతున్నది. ఈ నేపథ్యంలో ఒకే విమానయాన సంస్థ ప్రాబల్యం వహిస్తే, అది మొత్తం దేశాన్ని అస్థిరపరుస్తుంది. విమాన ప్రయాణాల్లో అత్యంత అస్తవ్యస్తమైన కాలంగా 2025 డిసెంబర్ చిరకాలం గుర్తుండిపోతుంది. నియమ నిబంధనల పట్ల భారత ఆకాశరాజుగా వెలుగొందుతున్న 'ఇండిగో' చూపిన నిర్లక్ష్యమే ఇందుకు కారణం.

ఈ సంస్థ తనకు 350కి పైగా విమానాలున్నాయని ఈ మధ్యనే గొప్పగా చాటుకుంది. దేశ విమానయాన మార్కెట్లో అది దాదాపు 64 శాతం వాటా చేజిక్కించుకుంది. కానీ, గత కొద్ది రోజుల్లో వేలాది విమాన సర్వీసులను రద్దు చేయడంతో, లక్షలాది మంది ప్రయాణికులు దేశవ్యాప్తంగా విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారు. వ్యాపార ఎగ్జిక్యూటివ్‌లు విలువైన లావాదేవీలను కోల్పోయారు. అత్యవసర వైద్య సేవలకు వెళ్ళవలసిన వారిని వేరే మార్గాల గుండా పంపవలసి వచ్చింది. మహిళలు, పిల్లల అగచాట్లు చెప్పనలవి కాదు. ఇదే అదనుగా, విమాన ఛార్జీలు ఆకాశాన్ని అంటాయి. హోటళ్ళు కూడా వీలైనంత సొమ్ము చేసుకునేందుకు రేట్లను పెంచేశాయి.

అవసరమైన నియమావళి

అలసటను తగ్గించే సిబ్బంది విశ్రాంత నియమాల సాధారణ అమలు తతంగం కాస్తా చారిత్రక విమానయాన వినాశకర చర్యగా పరిణమించింది. విమాన సేవలలో ప్రపంచంలోనే భారత్ మూడవ పెద్ద మార్కెట్. ఈ స్థితిలో ఒకే సంస్థ గుత్తాధిపత్యం వహిస్తే చోటు చేసుకోగల అవాంఛనీయ పరిణామాలకు ఈ ఉదంతం తిరుగులేని నిదర్శనంగా నిలిచింది.

పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ (డీజీసీఏ) సవరించిన గగనతల విధుల సమయ పరిమితు (ఎఫ్.డి.టి.ఎల్.)లు ప్రస్తుతం అమలులో ఉన్నాయి. పైలట్ల బడలికను తగ్గించి, ప్రయాణికుల భద్రతను పెంచేందుకు ఢిల్లీ హైకోర్టు జారీ చేసిన ఒక ఆదేశంతో, రెండవ విడత నిబంధనలను నవంబర్ 1 నుంచి అమలులోకి తెచ్చారు. ఈ నిబంధనలు పైలట్లు రాత్రిళ్ళు జరిపే ల్యాండింగ్‌ల సంఖ్యపై పరిమితి విధించాయి. విధిగా తీసుకోవాల్సిన విశ్రాంతి వ్యవధిని పొడిగించాయి. పైలట్లు ఎంతసేపు విమానాన్ని నడుపవచ్చునో తెలిపే నిబంధనలున్నాయి. నిజానికి, శక్తికి మించి పనిచేస్తున్న సిబ్బంది ఉన్న పరిశ్రమలో– వారి భద్రతకు, ప్రయాణికుల రక్షణకు ఏనాటి నుంచో అమలుకావలసిన నిబంధనలవి. 'స్పైస్ జెట్', 'ఆకాశ ఎయిర్' వంటి చిన్న సంస్థలు కొద్దిపాటి ఇబ్బందులతో నిబంధనలను పాటించడం ప్రారంభించాయి. నిబంధనల పట్ల మన్నన చూపడంలో ఇండిగో వైఫల్యం దాని దురహంకారాన్నీ, మార్కెట్ ప్రాబల్య దుర్వినియోగాన్నీ ప్రతిబింబించింది.

ఆధిపత్యం వహిస్తున్న ఒక సంస్థ (ఈ సందర్భంలో 'ఇండిగో') తన ఆధిపత్యాన్ని దుర్వినియోగపరచకుండా నివారించేందుకు ఆ సంస్థను విభజించవలసిందని 'కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా' ఆదేశించవచ్చు. అమలులో ఉన్న మరి ఏ ఇతర చట్టాలలోని అంశాలు కూడా అందుకు అడ్డుపడటానికి లేదు.

ముందే హెచ్చరించిన స్థాయీ సంఘం

'ఇండిగో' సాచివేత ధోరణి ఈ ప్రహసనానికి మూల బిందువైంది. ఈ సంస్థ మినహాయింపులు కోరుతూ అక్టోబర్ చివరి వరకు తెర వెనుక ప్రయత్నాలు చేస్తూనే ఉందని నివేదికలు సూచిస్తున్నాయి. నూతన ఎఫ్‌డీటీఎల్ వ్యవస్థకు తగ్గట్లుగా సాఫ్ట్‌వేర్‌ను అప్డేట్ చేసుకోలేదు. పైలట్లకు నిర్దేశించిన నూతన నిబంధనలను పక్కదోవ పట్టిస్తున్న సంస్థను ఒక పార్లమెంటరీ ప్యానెల్ ఆగస్టులోనే హెచ్చరించిందని ఇపుడు వెల్లడవుతోంది. భారత విమానయాన రంగం ఒక 'కీలకమైన మలుపు తీసుకునే స్థితి'లో ఉందని రవాణా, టూరిజం, సంస్కృతికి చెందిన స్థాయీ సంఘం పార్లమెంట్‌కు సమర్పించిన ఒక నివేదికలో పేర్కొంది. విమానాల సంఖ్య శీఘ్రగతిన పెరుగుతోంది; కానీ పైలట్లు, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సిబ్బందిని పెంచుకునే ప్రక్రియ మందగతిన సాగుతోందని అది స్పష్టం చేసింది. పైలట్ల అలసట, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సిబ్బందిపై పడుతున్న మితిమీరిన భారం, మానవ వనరుల కొరతలు... త్వరితగతిన సాగుతున్న వ్యాపార విస్తరణ ఈ రంగాన్ని ఒక ప్రమాదకర స్థితికి నెడుతున్నాయని హెచ్చరించింది.

'ఇండిగో'కు డీజీసీఏ సంజాయిషీ నోటీసు జారీచేసి, నిబంధనలను అమలులోకి తెచ్చేందుకు నడుం బిగించినప్పటికీ, ఈ కేసును దేశ పోటీ నియంత్రణ వ్యవస్థ పరిశీలన కిందకు తేవలసిన అవసరం ఉంది. ఇంచుమించుగా రెండు సంస్థలు ప్రాబల్యం వహిస్తున్న మార్కెట్లో దాదాపు మూడింట రెండు వంతులను గుప్పిట పెట్టుకున్న ఈ విమానయాన సంస్థ ఆధిపత్యం తగు ప్రక్రియ ద్వారా రుజువు కావలసి ఉన్నప్పటికీ, దానిపై ఎవరికీ కొద్దిగా కూడా సందేహం లేదు. ''గడచిన మూడు ఆర్థిక సంవత్సరాల సగటు టర్నోవరుపై 10 శాతం వరకు'' జరిమానా విధించవచ్చని కాంపిటీషన్ చట్టంలోని 27వ సెక్షన్ నిర్దేశిస్తోంది. ప్రతిస్పర్థ–విరోధి చట్టం అందుకు వీలు కల్పిస్తోంది. ఒక సంస్థ తన 'ఆధిపత్యాన్ని దుర్వినియోగపరచినందుకు' పై అంశాన్ని పరిశీలించడంలో తప్పు లేదు. కాకపోతే, చట్టంలోని 26వ సెక్షన్ నిర్దేశించిన విధంగా తగు విధానం కింద ఆ సంస్థ 'ఆధిపత్యం', 'దుర్వినియోగం' అంశాలను పరిశీలించవలసి ఉంటుంది.

సంస్థను విభజించడమే మార్గమా?

ఆధిపత్యం వహించే అన్ని సంస్థల విషయంలో, ప్రాధాన్యం వహించగల సెక్షన్ ఒకటి ఉంది. సాపేక్షంగా చూస్తే, దాన్ని ఎవరూ గమనికలోకి తీసుకోవడం లేదు. ఇంతవరకు దేశంలో దాన్ని ఉపయోగించలేదు కూడా! దాన్ని కూడా పరిశీలనకు తేవాలి. ఆధిపత్యం వహిస్తున్న ఒక సంస్థ తన ఆధిపత్యాన్ని దుర్వినియోగపరచకుండా నివారించేందుకు ఆ సంస్థను విభజించవలసిందని కూడా కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశించవచ్చు. అమలులో ఉన్న మరి ఏ ఇతర చట్టాలలోని అంశాలు కూడా అందుకు అడ్డుపడటానికి లేదు. చట్టంలోని 28వ సెక్షన్ దీన్ని పేర్కొంటోంది.

అలా విభజించడానికి అనుసరించవలసిన తీరుతెన్నులను సెక్షన్ 28(2)లోని వివిధ ఉప సెక్షన్లు విశదపరుస్తున్నాయి. అటువంటి చర్య తీసుకున్న పెక్కు దృష్టాంతాలు ప్రపంచ వ్యాప్తంగా మనకు కనిపిస్తాయి. ఆధిపత్యం వహిస్తున్న సంస్థలను 'యాంటీ ట్రస్ట్' అధికారులు విభాగాలుగా చేసిన ఉదాహరణలు అమెరికాలో ఉన్నాయి. 'స్టాండర్డ్ ఆయిల్'ను 1911లో, 'ఎ.టి.–టి'ని 1982లో అలా విభజించారు. వాటిలో రెండవ దాని విషయంలో, చిన్నతరహా, ప్రాంతీయ టెలికాం ఆపరేటర్ల సృష్టి జరిగింది. 'ఏషియానా ఎయిర్ లైన్స్' ను 'కొరియన్ ఎయిర్' అలానే తనలో ఇముడ్చుకుంది. 'ఐ.టి.ఎ. ఎయిర్ వేస్'లో 'లుఫ్తాన్సా' పెట్టుబడులు పెట్టింది.

అంతిమంగా, ఈ సంక్షోభం, ఒక సత్యాన్ని ప్రబోధిస్తోంది. విమానయానం మరో సాధారణ వ్యాపారం కాదు. మన వృద్ధి గమనంలో అదొక కీలకమైన అనుసంధాన కణజాలం. దాన్ని శిక్షించడం ఎలాగన్నది ప్రశ్న కాదు. తిరిగి నిలకడగా సేవలు సాగేట్లు చూడటం ఎలా అన్నది ముఖ్యం. ప్రయాణికుల భద్రతకు, సౌకర్యానికి ప్రాధాన్యమిస్తూ నియంత్రణ సంస్థలు నిబంధనలను కచ్చితంగా అమలుపరచి తీరాలి. డీజీసీఏ, సీసీఐ వంటి పర్యవేక్షణ సంస్థలు మార్కెట్‌పై 'ఇండిగో'కున్న పట్టును సడలించి తీరాలి. అప్పుడే మనం రెక్కలు విప్పుకున్న ఆకాశం గురించి మాట్లాడుకోగలుగుతాం!

వ్యాసకర్త 'కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా' మాజీ ఛైర్మన్, 'కాంపిటీషన్ అడ్వైజరీ సర్వీసెస్ ఇండియా' ఛైర్మన్

సంప్రదాయ ఫార్మసీలు నిలబడాలి!

ఈ–ఫార్మసీ తుపాను ఇప్పుడు సంప్రదాయ ఫార్మసీ రంగానికి ఒక ప్రమాద హెచ్చరికను జారీ చేస్తున్నది. కరోనా సంక్షోభం తర్వాత వాయువేగంతో విస్తరిస్తున్న ఈ–ఫార్మసీలు, కార్పొరేట్ల భారీ పెట్టుబడులతో సంప్రదాయ ఫార్మసీల మనుగడకు సవాల్ విసురుతున్నాయి.

ఔషధ మార్కెట్‌పై గుత్తాధిపత్యం కోసం అనేక కార్పొరేట్ కంపెనీలు ఇప్పుడు ఈ–ఫార్మసీ రంగంలోకి దిగుతున్నాయి. 2021 జూన్‌లో టాటా గ్రూప్‌కు చెందిన 'టాటా డిజిటల్' సుమారు రూ. 1,500 కోట్లతో '1ఎమ్‌జీ' అనే ఈ–ఫార్మసీ స్టార్టప్‌లో 65% వాటాను కొనుగోలు చేసి, ఈ ప్రక్రియకు పునాదులు వేసింది. 2024లో సుమారు రూ. 28 వేల కోట్లుగా ఉన్న భారతదేశ ఆన్‌లైన్ ఫార్మసీ మార్కెట్ విలువ 2025–2033 కాలానికి 16.65% సమ్మిళిత వార్షిక వృద్ధి రేటు (సీఏజీఆర్)ను నమోదు చేస్తుందని వివిధ సంస్థలు అంచనా వేస్తున్నాయి. ఇది ఇలాగే కొనసాగితే సంప్రదాయ ఫార్మసీల మనుగడ ప్రశ్నార్థకం అయ్యే అవకాశాలున్నాయి.

ఆన్‌లైన్ ఔషధాల అమ్మకాలను పూర్తిగా నిషేధించాలని కోరుతూ తమిళనాడు డ్రగ్గిస్ట్స్ అండ్ కెమిస్ట్స్ అసోసియేషన్ 2018లో దాఖలు చేసిన కేసులో మద్రాస్ హైకోర్టు తొలుత అనుకూలంగా తీర్పునిచ్చినప్పటికీ, తరువాత ఆన్‌లైన్ విక్రయాలకు లైన్ క్లియర్ చేసింది. ఈ కేసు తర్వాతనే కేంద్ర ప్రభుత్వం 'ఈ–ఫార్మసీ డ్రాఫ్ట్ రూల్స్–2018'ని రూపొందించింది. ఆ తర్వాత ఢిల్లీ హైకోర్టులో నమోదైన కేసులోనూ ఇదే డ్రాఫ్ట్ రూల్స్ ప్రకారం కార్యకలాపాలను నిర్వహిస్తామని ఈ–ఫార్మసీలు హామీ ఇవ్వడంతో నిషేధాన్ని తాత్కాలికంగా ఎత్తివేసింది. కేంద్ర ప్రభుత్వం నుంచి చట్టపరమైన స్పష్టత వచ్చే వరకు వివిధ హైకోర్టుల్లో ఇచ్చిన తీర్పులను సమర్థిస్తూ ఆన్‌లైన్ విక్రయాలకు అనుమతించింది.

రాబోయే ఈ–ఫార్మసీల నిబంధనలకు అనుగుణంగా పనిచేయడానికి చాలా ఈ–ఫార్మసీ సంస్థలు కేంద్ర ఔషధ ప్రమాణాల నియంత్రణ సంస్థ (సీడీఎస్‌సీఓ)లో రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిచేసుకున్నాయి. కేంద్ర ప్రభుత్వం నిషేధించిన షెడ్యూల్–ఎక్స్ (నార్కోటిక్, సైకోట్రోపిక్, ట్రాంక్విలైజర్లు, ఔషధాలు) మాత్రం అమ్మడం లేదు. షెడ్యూల్–హెచ్ మందులను కేవలం ప్రిస్క్రిప్షన్ ఉంటేనే అమ్ముతున్నాయి. ముసాయిదాలో చెప్పినట్టు ఎలక్ట్రానిక్ కాపీని నిల్వ చేస్తున్నాయి. ఇవన్నీ చూసిన తర్వాత రేపు రాబోయే చట్టం ఈ–ఫార్మసీలకు మరింత సాధికారతను ప్రసాదించబోతుందన్నది సుస్పష్టం. ప్రజలు కూడా ఆన్‌లైన్ మందుల కొనుగోలుకు మద్దతునిస్తున్నారన్న విషయం అనేక పరిశోధన పత్రాలు రూఢి చేస్తున్నాయి.

కరోనా మహమ్మారి తదనంతర కాలంలో ప్రజలకు విస్తృతంగా ఇంటర్‌నెట్ వినియోగంలోకి రావడం, 30 నిమిషాల్లో హోం డెలివరీ వంటి సేవలు, ఈ–ఫార్మసీలోకి పెద్ద కార్పొరేట్లు ప్రవేశించడం, సంప్రదాయ ఫార్మసీల కన్నా ఎక్కువ డిస్కౌంట్లు ఇవ్వడం వంటి అంశాలు అటు మిలీనియల్స్‌నూ, ఇటు జెనరేషన్ జెడ్‌నూ ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.

ఈ అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్నప్పుడు సంప్రదాయ ఫార్మసీలు ఆన్‌లైన్ బాట పట్టకపోతే వాటి మనుగడకు తీవ్రమైన ముప్పు తప్పదని అనేక నివేదికలు చెబుతున్నాయి. రిటైల్ ఫార్మసీలు–కస్టమర్లకు అనుసంధానంగా నడుస్తున్న ఈ–ఫార్మా మార్కెట్ ప్లేస్ కంపెనీలకు ప్రభుత్వాలు మద్దతుగా నిలిస్తే మళ్లీ రిటైల్ ఫార్మసీ రంగం భద్రంగా ఉంటుంది. లేదంటే దేశంలో ఉన్న దాదాపు 10 లక్షల ఫార్మసీలలో పనిచేస్తున్న కోటిమందికి పైగా ఉద్యోగుల భవిష్యత్తు అంధకారంలో పడుతుంది.

– శ్రీపాద రమణ । ఔషధ రంగ నిపుణులు

ప్రభుత్వం మేల్కొనకపోతే...

ఇన్ బాక్స్

సర్ ఆర్థర్ కాటన్ 1852లో ధవళేశ్వరం బ్యారేజీ కట్టిన తరువాత గోదావరి నదిపై ఒక రిజర్వాయర్ నిర్మించాలనీ, లేకపోతే గోదావరి డెల్టా యథాస్థితికి వెళుతుందని ఒక డ్రాఫ్ట్ రాశాడు. అంజయ్య, ఎన్టీఆర్ ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు పోలవరం ప్రాజెక్టుకు రెండుసార్లు శంకుస్థాపన కూడా జరిగింది. 2004లో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత 'జలయజ్ఞం'లో భాగంగా పోలవరానికి కావలసిన అన్ని అనుమతులు తెచ్చి కుడి, ఎడమ కాలువలకు భూసేకరణ చేసి, దాదాపు 70% పనులను రాష్ట్ర ప్రభుత్వ నిధులతోనే చేశారు. తర్వాత ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకువచ్చిన ఘనతా వైఎస్‌దే!



2014లో టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కేంద్రం రూ. 10,500 కోట్ల గ్రాంటు ఇచ్చినప్పటికీ ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగాయి. 2019లో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రాజెక్టు ప్రాథమిక ఆర్డర్ ప్రకారం స్పిల్ వే, అప్రోచ్ ఛానల్, స్పిల్ ఛానళ్ల నిర్మాణం పూర్తిచేశారు. నీటిని స్పిల్ వే ద్వారా దిగువ గోదావరికి మళ్ళించారు. 2020లో వచ్చిన వరదలలో టీడీపీ హయాంలో కట్టిన కాఫర్‌డ్యామ్ రెండు వైపులా కొట్టుకుపోయి డయాఫ్రమ్ వాల్ కూడా దెబ్బతింది.

ప్రాజెక్టు మొదటిదశను పూర్తిచేయడానికి కేంద్రాన్ని రూ. 12,500 కోట్ల గ్రాంట్‌ను అడిగి ఒప్పించడం జరిగింది. కానీ 2024లో వచ్చిన కూటమి ప్రభుత్వం కేంద్రం నుంచి తగినన్ని నిధులు తేలేకపోయింది. అంతకు ముందే 55 వేల కోట్ల అంచనాకు పోలవరం ప్రాజెక్టు అథారిటీ ఆమోదించినా... ప్రస్తుతం 30 వేల కోట్లకు మించి ఇవ్వలేమని పార్లమెంట్‌లో ఒక ఎంపీ అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పింది. రాష్ట్ర విభజన సమయంలో ప్రాజెక్టును కేంద్రమే సంపూర్ణంగా పూర్తి చేస్తుందని ఇచ్చిన హామీని గాలికొదిలేశారు. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండి కూడా తెలుగుదేశం కేంద్రంపై ఒత్తిడి చేయలేకపోతోంది. దీనివల్ల పోలవరం ప్రాజెక్టు కింద 7 లక్షల 20 వేల ఎకరాల సాగు మాత్రమే కాకుండా, తీవ్ర దుర్భిక్ష ప్రాంతాలకు వై.ఎస్.రాజశేఖరరెడ్డి ప్రారంభించిన 'ఉత్తరాంధ్ర సృజన స్రవంతి'కీ, కృష్ణా డెల్టాకు గోదావరి నుండి 80 టీఎంసీలను తీసుకువెళ్లి... రాయలసీమ ప్రాంతానికీ మరలించడం సాధ్యం కాకుండా పోతుంది. అందుకే ప్రస్తుత ప్రభుత్వం వెంటనే మేల్కొనాలి.

– కొవ్వూరు త్రినాథ రెడ్డి । వైఎస్సార్‌సీపీ రైతు విభాగం ఏపీ ఉపాధ్యక్షుడు; ఇమామ్ । 'కదలిక' సంపాదకుడు

ఇక్కడా అధిక పని గంటలే!

డేటా పాయింట్

ఉద్యోగులు లేదా కార్మికులు వారానికి సగటున అత్యధిక గంటలు పనిచేస్తున్న టాప్ – 10 దేశాల్లో భారత్ ఒకటి. 2024లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో (యూఏఈ) సగటున వారానికి 50 గంటలపైనే పనిచేశారు.

యూఏఈ	50.8
లెసోతో	49.3
సెనెగల్	48.4
ఇరాన్	46.8
బంగ్లాదేశ్	46.7
మంగోలియా	46.7
బ్రూనై	46.3
జింబాబ్వే	46.2
ఇండియా	45.7
ఈజిప్ట్	45.1

ఆధారం: అంతర్జాతీయ కార్మిక సంస్థ

ధనుష్కోటి దర్శనం



జ్యోతిర్మయం

లోక రక్షకుడైన శ్రీరాముడు అడవుల పాలై సంచరిస్తూ, రాక్షస మాయ ఫలితంగా సీతమ్మను పోగొట్టుకుని వెదుకుతూ, దారిలో సుగ్రీవుడితో స్నేహం చేసి వానర సేనను సమకూర్చుకుని, లంకను ముట్టడించడం కోసంగా, సముద్రంపై సేతువును నిర్మింపజేశాడు.

రావణ సంహారం అనంతరం లంకకు విభీషణుడిని రాజును చేసి, సీతాలక్ష్మణ సమేతుడై లంక నుండి తిరుగు ప్రయాణమై, రామసేతు మీదుగా గంధమాదన పర్వతం చేరుకున్నాడు. అప్పుడు శ్రీరాముడికి విభీషణుడు వినమ్రంగా నమస్కరించి 'స్వామీ! మీ భక్తుడి విన్నపం ఒకటి ఆలకించండి. వీరులైన అన్య ప్రభువులు ఈ రామసేతు మార్గం గుండా లంకకు దండుగా తరలి వచ్చి ముట్టడించే అవకాశం ఉంది కాబట్టి, ఈ సేతువును శ్రీరాములవారే భేదనం చేసి, అన్యులకు చొరరానిదిగా మారిస్తే బాగుంటుంది' అని విన్నవించుకున్నాడు. విభీషణుడి ఆ విన్నపాన్ని మన్నించిన శ్రీరాముడు అలాగే చేశాడు. అప్పటి నుండి అవశేష రామసేతు 'ధనుష్కోటి'గా పిలవబడుతూ ఉంది. ఆ ధనుష్కోటిని దర్శించుకున్నందు వలన ముక్తి లభిస్తుందని ఏనుగు లక్ష్మణకవి తన 'రామేశ్వర మాహాత్మ్యము' ప్రథమాశ్వాసంలో చెప్పారు.

గీ. రామకరచాపకోటి నిర్దళిత సేతు
రేఖ కైలాసమునకు విరించిలోక
మునకు వైకుంఠ పట్టణంబునకు స్వర్గ
మునకు దెఱవది తాపస ముఖ్యులార!

శ్రీరాముడి చేతిలోని ధనస్సు నుండి వెలువడిన బాణములతో విడిపోయేట్లుగా చేయబడిన 'సేతుబంధం' నిర్మాణం ఆనవాలుగా ఇప్పుడు మిగిలి ఉన్న నిర్మాణాన్ని దర్శించుకోవడం వలన కైలాసమునకు, బ్రహ్మలోకమునకు, వైకుంఠమునకు దారి దొరుకుతుందని పైపద్యం భావం. బ్రహ్మ విష్ణు మహేశ్వరులు, వాణిలక్ష్మీపార్వతులు, వసురుద్రాదిత్య గంధర్వ కిన్నర కింపురుషాదులు, పితృదేవతలు, దశకోటి తీర్థగణాలతో ధనుష్కోటి తీర్థానికి సన్నిహితులై వసిస్తూ ఉంటారు; కాబట్టి అక్కడి జలములలో పితృదేవతా తర్పణాలను ఆచరిస్తే సర్వపాప ముక్తులవుతారని కూడా చెప్పబడింది.

– భట్టు వెంకటరావు

సోషల్ టాక్

శిఖరాగ్రం

నాలాంటి వాళ్లు ఎత్తులో చిన్నవాళ్లే కావచ్చు. కానీ, ఆత్మవిశ్వాసంలో శిఖరాగ్రమంతటి వారు. నేను ఇలా ఉండకపోతే, ప్రపంచ రికార్డు సాధించకపోతే, ఎన్నో అద్భుతమైన దేశాలను పర్యటించే అవకాశమే వచ్చి ఉండేది కాదు. భగవంతుడికి కృతజ్ఞతలు.

– జ్యోతి ఆమ్గే, షార్టెస్ట్ ఉమన్

నచ్చినట్లుగా...

15 ఏళ్లు కలలు కనండి (ప్రణాళికలు). 9 ఏళ్లు వాస్తవ ప్రపంచంలో జీవించండి (ప్రయత్నాలు). 6 ఏళ్లు ఎవరి మాటా వినకండి (ఆత్మవిశ్వాసం). ఆ తర్వాత, నిజరూపం దాల్చిన మీ కలల్లో మీకు నచ్చినట్లుగా జీవించండి (విజయం).

– హర్షవర్ధన్ రాణె, నటుడు

లేపనం

జీవితాలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. అంతా ప్రశాంతతను కోరుకుంటున్నారు. వారి బాధల్ని, గాయాల్ని నయం చేసే అద్భుతమైన శక్తి సంగీతానికి ఉంది. ఒక కళాకారిణిగా, సంగీతాన్ని సామాజిక మార్పునకు ఒక సాధనంగా మలుచుకోవటం నా బాధ్యత అని నేను భావిస్తున్నాను.

– హర్షదీప్ కౌర్, గాయని

ఫిట్‌నెస్

ఒక రోజు అద్దంలో నన్ను చూసుకున్నప్పుడు, 'ఇక చాలు' అనుకున్నాను. నన్ను నేను మెరుగ్గా మలుచుకోవాలని ఆ క్షణాన్నే నిర్ణయం తీసుకున్నాను. శరీరంతో మన అనుబంధం అత్యుత్తమమైనది. మంచి ఆహారం తీసుకోండి. వ్యాయామంతో ఫిట్‌గా ఉండండి.

– రితికా సింగ్, నటి, మార్షల్ ఆర్టిస్ట్

పాత్రలు

లేని భావోద్వేగాలను ఉన్నట్లుగా నేను కనబరచలేను. అలాగే ఉన్నవి లేనట్లుగా దాచేయలేను. వాస్తవంగా ఇది బలహీనతే. అయితే ఇది స్క్రీన్ మీద బలంగా మారిపోతుంది. పాత్రలు మనతో ఆడుకుంటాయి. వాటి అభీష్టానుసారం మనం నటించాల్సిందే!

– అంజలీ అబ్రోల్, టీవీ నటి

అదృశ్య శక్తి

మీ మానసిక ప్రపంచం మీ భౌతిక ప్రపంచాన్ని శాసిస్తుంది. మీ లోపల అదృశ్యంగా ఉండే శక్తి మాత్రమే బయట మిమ్మల్ని నడిపిస్తుంది. కనుక మీ జీవితాన్ని మార్చుకోవడానికైనా, ప్రపంచాన్ని మార్చడానికైనా మొదట మీ లోపలి నుండే ప్రయత్నం ప్రారంభం కావాలి.

– అర్ఫీన్ ఖాన్, లైఫ్ కోచ్

మెడి'కిల్'బాబుపై కోటిగళాల గర్జన

బాబు సర్కారు పతనం ఆరంభం

కోటి సంతకాల సేకరణతో ఈ ప్రభుత్వ పతనం ప్రారంభమైంది. రెండు కోట్ల మంది ప్రజలు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికైనా కనువిప్పు కలగకపోతే ఈ ప్రభుత్వాన్ని ఎవరూ కాపాడలేరు. నేపాల్‌లో మాదిరి ప్రజలు తిరగబడే పరిస్థితి వస్తుంది.

– అంజద్‌బాషా, మాజీ మంత్రి

సరికొత్త రూపాల్లో ఉద్యమాలు

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నంద్యాల జిల్లాలో 4 లక్షల మందికి పైగా సంతకాలు చేశారు. వారిలో కొందరు టీడీపీకి చెందిన వారు కూడా ఉన్నారు. సీఎం చంద్రబాబు నిర్ణయం పేద ప్రజల ఎదుగుదలను అణగదొక్కేలా ఉంది. ప్రజల సంతకాల ప్రతులను గవర్నర్‌కు అందజేసే బాధ్యత వైఎస్సార్‌సీపీ తీసుకుంది. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్ణయం మార్చుకోకపోతే సరికొత్త రూపాల్లో ఉద్యమాలు చేయడం తథ్యం.

– కాటసాని రాంభూపాల్‌రెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షులు

క్లుప్తంగా...

క్రికెటర్ శ్రీచరణికి విశాఖలో ఇంటి స్థలం

సాక్షి, అమరావతి: అంతర్జాతీయ మహిళా క్రికెటర్, ఐసీసీ వరల్డ్ కప్ విజేత భారత జట్టులోని సభ్యురాలు ఎన్.శ్రీచరణికి విశాఖలో 500 చదరపు గజాల ఇంటి స్థలాన్ని కేటాయిస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ సోమవారం ఉత్తర్వులిచ్చారు. దీంతో పాటు సీఎం ప్రకటించిన రూ.2.50 కోట్లు నగదు, డిగ్రీ పూర్తి చేసిన వెంటనే అర్హతకు తగిన గ్రూప్–1 ఉద్యోగం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అయితే, తొలుత కడపలో 1000 చదరపు గజాలు ఇంటి స్థలం ప్రకటించిన చంద్రబాబు.. చివరికి విశాఖలో 500 చదరపు గజాలు కేటాయింపుతో సరిపెట్టారు.

17న గుంటూరులో జానపద, సాంస్కృతిక సంబరాలు

గుంటూరు (ఎడ్యుకేషన్): ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) ఆధ్వర్యంలో ఈ నెల 17న గుంటూరులోని శ్రీవేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జానపద, సాంస్కృతిక సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఆ సంస్థ అధ్యక్షుడు మందాడి శ్రీహరి చెప్పారు. సంబరాల సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావుతో కలసి సోమవారం గుంటూరులో పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం శ్రీహరి మాట్లాడుతూ.. 2009లో స్థాపించిన నాట్స్ సంస్థ అమెరికాలోని తెలుగు ప్రజలకు విద్య, వైద్య సేవలతో పాటు ఇమ్మిగ్రేషన్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందని చెప్పారు. భాషే రమ్యం–సేవే మార్గం నినాదంతో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ అమెరికాలో రెండేళ్లకోసారి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. అంతరించిపోతున్న ప్రాచీన కళలను పరిరక్షించేందుకు ఈ నెల 17వ తేదీ సాయంత్రం 5 గంటలకు నిర్వహిస్తున్న జానపద, సాంస్కృతిక సంబరాల్లో భాగంగా తప్పెటగుళ్లు, కొమ్ముకోయలు, గరగ నృత్యం, కోలాటంతో పాటు జానపద నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ.. ఈ సందర్భంగా 30 మంది ఉపాధ్యాయులతో పాటు కవులకు ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేయనున్నట్టు తెలిపారు.

తెనాలి తహసీల్దార్ కార్యాలయానికి ఐఎస్ఓ సర్టిఫికెట్

తెలుగు రాష్ట్రాల్లో ఏకైక తహసీల్దార్ కార్యాలయం

ఐఎస్‌వో సర్టిఫికెట్‌ను మంత్రి మనోహర్‌కు అందజేస్తున్న రామాంజనేయులు

తెనాలి రూరల్: గుంటూరు జిల్లా తెనాలి తహసీల్దార్ కార్యాలయానికి ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్(ఐఎస్ఓ) గుర్తింపు లభించింది. సోమవారం తెనాలి తహసీల్దార్ కార్యాలయ పునః ప్రారంభోత్సవం సందర్భంగా ఐఎస్ఓ ప్రతినిధి సర్టిఫికెట్‌ను మంత్రి నాదెండ్ల మనోహర్‌కు అందజేశారు. తెలుగు రాష్ట్రాలలో ఐఎస్ఓ గుర్తింపు పొందిన ఏకైక తహసీల్దార్ కార్యాలయం తెనాలేనని హైదరాబాద్ నుంచి వచ్చిన ఐఎస్‌వో ప్రతినిధి రామాంజనేయులు చెప్పారు. ప్రజలకు అందించే సేవలన్నింటిని పూర్తిస్థాయిలో అమలు చేసిన కార్యాలయంగా ఐఎస్ఓ గుర్తింపునిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన సర్టిఫికెట్‌ను మంత్రి చేతుల మీదుగా తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణకు అందించారు.

రిలయన్స్‌కు బాబు సర్కారు జీహుజూర్

అనర్హత షరతు సడలించి మరీ ఐదేళ్లపాటు అడిగినంత రాయితీలు

- కర్నూలులో రూ.1,622 కోట్లతో పండ్ల పానీయాల తయారీ యూనిట్ ఏర్పాటు
- రూ.601.87 కోట్ల రాయితీలు ఇచ్చేందుకు గ్రీన్‌సిగ్నల్
- ఉద్యోగాల కల్పన కేవలం 1,200 మందికే
- ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

సాక్షి, అమరావతి: ఫుడ్ ప్రాసెసింగ్ విధానాన్ని సడలించి మరీ చంద్రబాబు సర్కారు రిలయన్స్ సంస్థకు జీహుజూర్ అంటోంది. ఆ సంస్థ అడిగినంత మేర ఐదేళ్ల పాటు రాయితీలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఇటీవల జరిగిన ఎస్ఐపీబీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. దీంతో పరిశ్రమలు, వాణిజ్య శాఖ సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ఇంటిగ్రేటెడ్ పానీయాల తయారీ యూనిట్ (కార్బొనేటెడ్ సాఫ్ట్‌డ్రింక్స్, పండ్ల రసాలు–ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్)ను ఏర్పాటుచేయనుంది. ఇందు కోసం రూ.1,622 కోట్ల పెట్టుబడితో 1,200 మందికి ఉపాధి కల్పించనుంది. అయితే, రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ మొత్తం స్థిర మూలధన పెట్టుబడిలో రూ.601.87 కోట్లు టైలర్ మేడ్ రాయితీలు ఇవ్వాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. అయితే, ఐదేళ్ల పాటు ఈ రాయితీలు ఇవ్వడానికి రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ విధానం (2024–29) ప్రకారం అనర్హతగా ఉంది. దీంతో.. ఈ అనర్హత షరతును సడలిస్తూ దీనిని ప్రత్యేక కేసుగా పరిగణించి ఐదేళ్ల వ్యవధిలో మూలధన సబ్సిడీని మంజూరుచేసేందుకు చంద్రబాబు సర్కారు ఆమోదం తెలిపింది. సంస్థ అడిగినంత మేర రూ.601.87 కోట్ల రాయితీ చెల్లించేందుకు అనుమతించింది. కేపిటల్ సబ్సిడీ కింద రూ.25 కోట్లు, రాష్ట్రంలో తయారుచేసి విక్రయించే ఉత్పత్తులపై ఎస్‌జీఎస్టీ కింద నగదు రూపంలో రాష్ట్రానికి వచ్చే 100 శాతాన్ని ఐదేళ్ల పాటు తిరిగి సంస్థకు చెల్లించనున్నారు. ఇలా ఐదేళ్లలో రూ.493.95 కోట్లు చెల్లించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇక ఐదేళ్ల పాటు విద్యుత్ చార్జీల కింద రూ.40.86 కోట్లను.. ఎలక్ట్రిసిటీ డ్యూటీ మినహాయింపు కింద ఐదేళ్ల పాటు రూ.40.86 కోట్లను రాయితీ రూపంలో ఇస్తారు. అలాగే, స్టాంప్ డ్యూటీ, బదిలీ సుంకం, భూ మార్పిడి చార్జీల రూపంలో రూ.1.20 కోట్లు తిరిగి చెల్లిస్తారు. ఇంధన శాఖ, రెవెన్యూ శాఖ, ఫుడ్ ప్రాసెసింగ్ సీఈఓ, ఏపీఈడీబీ సీఈఓ, పరిశ్రమల శాఖ డైరెక్టర్ల సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోవాలని, నిర్దేశించిన సమయంలో వివిధ అనుమతులు పొందేందుకు వీలు కల్పించాల్సిందిగా ఉత్తర్వుల్లో సూచించారు.

బడా సంస్థకు ఇంతగా రాయితీలా?..

ఇదిలా ఉంటే.. అత్యధిక ధనిక సంస్థ అయిన రిలయన్స్‌కు ఇలా అడిగినంత మేర రాయితీలు ఇవ్వడంపట్ల అధికార వర్గాలు విస్మయం వ్యక్తంచేస్తున్నాయి. ఒక పక్క చిన్న చిన్న పారిశ్రామికవేత్తలకు రాయితీ బకాయిలు ఇవ్వకుండా మరోపక్క బడా సంస్థలు అడిగినంత మేర పాలసీలను సడలించి మరీ రాయితీలు ఇవ్వడాన్ని అధికారులు తప్పుపడుతున్నారు. కేవలం 1,200 మందికి మాత్రమే ఉపాధి కల్పిస్తున్న నేపథ్యంలో ఖజానా నుంచి ఏకంగా రూ.601.87 కోట్లు రాయితీలు ఇవ్వడాన్ని వారు తప్పుపడుతున్నారు.

'శ్రేష్ట'కు సర్కారు నజరానా

- గతంలో ఇచ్చిన ప్రోత్సాహకాలు సరిపోవన్న శ్రేష్ట రెన్యూవబుల్ సంస్థ
- ఏడాదికి ఎకరా రూ.15 వేలకే 30 ఏళ్లకు లీజుకు ఇచ్చేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- ఇతర సంస్థలకు మాత్రం ఎకరా లీజు రూ.31 వేలుగా నిర్ణయం
- చింతా గ్రీన్, గ్రీన్ కో పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులకూ అనుమతి

సాక్షి, అమరావతి: చిత్తూరు జిల్లా,కుప్పం మండలం, కృష్ణదాసనపల్లిలో 10 టన్స్ పర్ డే(టీపీడీ) కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్రాజెక్టు ఏర్పాటుకు శ్రేష్ట రెన్యూవబుల్ సంస్థకు అనుమతినిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. అయితే గతంలో ఇచ్చిన ప్రోత్సాహకాలు తమకు సరిపోవని శ్రేష్ట సంస్థ చెప్పడంతో మరికొన్నింటిని అందిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఏడాదికి ఎకరా రూ.15 వేలకే 30 ఏళ్లకు లీజుకు ఇచ్చేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇవి కాకుండా ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ, 2025 ప్రకారం ఇచ్చే అన్ని రాయితీలు, కేంద్ర ప్రభుత్వ పథకాల నుంచి వచ్చే ప్రోత్సాహకాలు వర్తిస్తాయని చెప్పింది. అయితే ఇతర సంస్థలకు ఎకరా లీజు ఏడాదికి రూ.31 వేలుగా ఉంది. సత్యసాయి జిల్లాలోని మడకశిర, గుడిబండ మండలాల గ్రామాల్లో ఎనర్జీ స్టోరేజ్‌తో పాటు 1700 మెగావాట్ల ఏసీ/ 2125 మెగావాట్ల పీక్ డీసీ సౌర విద్యుత్ ప్రాజెక్టు కేటాయింపు కోసం చింత గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ (సీజీఈపీఎల్) చేసిన ప్రతిపాదనకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అనంతపురం జిల్లాలోని కనేకల్, బొమ్మనహాల్ మండలాల గ్రామాల్లో 152 మెగావాట్ల పవన, 148 మెగావాట్ల ఏసీ/200 మెగావాట్ల పీక్ డీసీ సౌర సామర్థ్యంతో 300 మెగావాట్ల పవన సౌర హైబ్రిడ్ విద్యుత్ ప్రాజెక్టు కేటాయింపు కోసం గ్రీన్ కో త్రీ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ చేసిన ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఈ రెండు ప్రాజెక్టులకు ఎకరా లీజు ఏడాదికి రూ.31 వేలుగా స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్ సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపింది. ఈ మేరకు ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.వి జయానంద్ సోమవారం వేర్వేరుగా ఉత్తర్వులు జారీ చేశారు.

శ్రీవారి దర్శనానికి 'మార్చి' కోటా షెడ్యూల్ విడుదల

తిరుమల: తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన మార్చి నెల కోటాను డిసెంబర్ 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం డిసెంబర్ 20న ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందినవారు డిసెంబర్ 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల్లోపు సొమ్ము చెల్లించాల్సి ఉంటుంది. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ, శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు, శ్రీవారి వసంతోత్సవాల టికెట్లను 22న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. అలాగే, అంగప్రదక్షిణ టోకెన్ల కోటాను 23న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను, మధ్యాహ్నం 3 గంటలకు వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారికి శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల (ఎస్ఈడీ) కోటాను 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. పవిత్ర ధనుర్మాసాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 16 నుంచి 2026 జనవరి 14 వరకు దేశవ్యాప్తంగా 233 కేంద్రాల్లో ప్రముఖ పండితులు తిరుప్పావై ప్రవచనాలు చేయనున్నారు.

ఖాద్రీశుడి సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి

శ్రీసత్యసాయి జిల్లా కదిరిలోని శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.మహేశ్వరరావు దంపతులు సోమవారం దర్శించుకున్నారు. అనంతరం వారు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు న్యాయమూర్తి దంపతులను శాలువాతో సన్మానించి, తీర్థ ప్రసాదాలు, శ్రీవారి చిత్రపటాన్ని బహూకరించారు. – కదిరి టౌన్

నా భూమిని కాజేసేందుకు టీడీపీ ఎమ్మెల్యే కాకర్ల కుట్ర

ఉదయగిరి ఎమ్మెల్యే సురేష్‌పై ఎస్పీకి ఏలూరు జిల్లా వాసి ఫిర్యాదు

సదాశివరావు

ఉదయగిరి: శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి టీడీపీ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తన వారితో దౌర్జన్యం చేయిస్తూ, తనకు ఉన్న 88 ఎకరాల వ్యవసాయ భూమిని కబ్జా చేసేందుకు యత్నిస్తున్నట్లు ఏలూరు జిల్లా ధర్మాజీగూడెంకు చెందిన టీడీపీ నేత గారపాటి సదాశివరావు సోమవారం నెల్లూరులో జరిగిన గ్రీవెన్స్‌లో ఎస్పీ అజితకు ఫిర్యాదు చేశారు. తన ప్రత్యర్థి తలశిల వెంకట నారసింహారావుతో తనకు ప్రాణహాని ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదులో ఉన్న వివరాల మేరకు.. జలదంకి మండలం గట్టుపల్లిలో సదాశివరావుకు కుటుంబ సభ్యుల నుంచి సంక్రమించిన 88 ఎకరాల భూమిలో మామిడి తోట ఉంది. ఆయనకు, ఎన్టీఆర్ జిల్లా నాగాయలంకకు చెందిన తలశిల వెంకట నరసింహారావుకు ఆర్థిక లావాదేవీలు ఉన్నాయి. ఈ క్రమంలో గతేడాది సదాశివరావు మామిడి తోటలోకి ఎమ్మెల్యే కాకర్ల అండతో నారసింహారావు అనుచరులతో చొరబడి దౌర్జన్యంగా కాపును స్వాహా చేశారు. ఈ నేపథ్యంలో గతేడాది జూన్‌లో వారి దౌర్జన్యాన్ని అడ్డుకునే యత్నం చేయగా సదాశివరావును కిడ్నాప్ చేశారు. దీనిపై సదాశివరావు సహచరులు జలదంకి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆయనను వదిలేశారు. . గట్టుపల్లికి చెందిన సదాశివరావు కుటుంబ ఆప్తుడు గొట్టిపాటి ప్రసాద్‌నాయుడు ఈ వ్యవహారంలో అండగా నిలవడంతో ఆయనను కిరాయి గూండాలతో హతమార్చారు. దీంతో సదాశివరావు సోమవారం ఎస్పీని ఆశ్రయించారు. తనకు ప్రాణహాని ఉందని కాపాడాలని కోరారు.

పార్టీ అభిమానికే టీడీపీ ప్రభుత్వంలో అన్యాయం

న్యాయం కోసం వికలాంగుడి నిరసన

మంగళగిరి టౌన్: తెలుగుదేశం పార్టీ వీరాభిమానికే నేడు టీడీపీ ప్రభుత్వంలో అన్యాయం జరుగుతోందని అనకాపల్లికి చెందిన డి. శ్రీనివాసరావు నిరసన వ్యక్తం చేశారు. పూర్వీకుల నుంచి సంక్రమించిన స్థలాన్ని బంధువులు ఆక్రమించుకుని బెదిరింపులకు పాల్పడుతున్నారని, న్యాయం చేయాలని వేడుకుంటున్నాడు. వికలాంగుడైన శ్రీనివాసరావు మంగళగిరిలోని జనసేనపార్టీ రాష్ట్ర కార్యాలయం వద్ద సోమవారం జనవాణి కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ అనకాపల్లి బైపాస్ వద్ద తనకు పూర్వీకుల నుంచి సంక్రమించిన 8 సెంట్ల స్థలం ఉందని, వికలాంగుడిని అని కూడా చూడకుండా సొంత బంధువులే ఆక్రమించి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశానని, ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారని అయితే స్థానిక అధికారులు ఆక్రమించుకున్న వారికే వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. ఈ ఘటనపై పలుమార్లు టీడీపీ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేశానని, జనసేన కార్యాలయంలోనూ వినతిపత్రం ఇచ్చానని వివరించారు.

'వందేభారత్'తో తీర ప్రాంతం మరింత అభివృద్ధి

నరసాపురం రూరల్/గుడివాడ రూరల్: వందేభారత్ రైలు వర్తక, వాణిజ్య వ్యాపారాలకు, తీర ప్రాంత మత్స్య పరిశ్రమ అభివృద్ధిలో కోస్తా జిల్లా మణిహారంగా నిలుస్తుందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ తెలిపారు. సోమవారం పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం రైల్వేస్టేషన్ నుంచి వందేభారత్ రైలును జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేభారత్‌ను నరసాపురం వరకు పొడిగించడంతో ఈ ప్రాంతం విశేషంగా అభివృద్ధి చెందుతుందన్నారు. చదువుకునే వారికి, సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు చెన్నై వెళ్లే వారికి చాలా బాగుంటుందని తెలిపారు. తొమ్మిది గంటల వ్యవధిలోనే చెన్నై చేరుకోవచ్చన్నారు. హైదరాబాద్, బెంగళూరు వెళ్లే వందేభారత్ రైలు కూడా నర్సాపురం వచ్చి వెళ్లేలా సంబంధిత కేంద్ర మంత్రి, అధికారులతో చర్చలు జరుపుతున్నట్టు మంత్రి తెలిపారు. సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే వందేభారత్ రైలు తాడేపల్లిగూడెంలో కూడా ఆగేలా ఏర్పాటు చేస్తామన్నారు.

ప్రజలకు ఉపయోగపడేలా సాంకేతికత అభివృద్ధి చెందాలి

అమెరికా కాన్సుల్ జనరల్ ఎంఎస్ లారా విలియమ్స్

మంగళగిరి టౌన్: ప్రజల అవసరాలకు ఉపయోగపడేలా సాంకేతికత అభివృద్ధి చెందాలని అమెరికా కాన్సుల్ జనరల్ ఎంఎస్ లారా విలియమ్స్ సూచించారు. గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణంలోని రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్)లో సోమవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో స్టార్టప్స్, యువ పారిశ్రామిక వేత్తలు, ఆర్‌టిఐహెచ్ బృందంతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, ఆవిష్కరణల ఆధారిత వ్యాపారాలు, భారత్–అమెరికా మధ్య సాంకేతిక సహకారంపై చర్చ జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా స్టార్టప్ ప్రోత్సాహకాల కింద చేపడుతున్న కార్యక్రమాలు, కృత్రిమ మేధస్సు, డేటా ఆధారిత ప్లాట్‌ఫారమ్‌లు, ఆధునిక సాంకేతిక అనువర్తనాలపై జరుగుతున్న పనులను లారా విలియమ్స్, ఆర్‌టిఐహెచ్ సీఈవో ధాత్రిరెడ్డిలు సమీక్షించారు. హబ్ మద్దతుతో పని చేస్తున్న పలు స్టార్టప్స్ ఆవిష్కరణలను ప్రదర్శించారు.

'సత్వా'పై చంద్రబాబుకు ఎందుకంత ప్రేమ?

- రూ.1,500 కోట్ల విలువైన భూమి రూ.45 కోట్లకే ఎలా ఇస్తారు?
- ఒక్క ఉద్యోగం ఇవ్వలేని రియల్ ఎస్టేట్ సంస్థకి ఇంత లబ్ధా?
- మాజీమంత్రి గుడివాడ అమర్‌నాథ్

సాక్షి, విశాఖపట్నం: రియల్ ఎస్టేట్ సంస్థ సత్వాపై సీఎం చంద్రబాబు వల్లమాలిన ప్రేమ చూపుతూ, విశాఖలో రూ.1,500 కోట్ల విలువైన భూమిని రూ.45 కోట్లకే కట్టబెడుతున్నారని మాజీమంత్రి, అనకాపల్లి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్ ఆక్షేపించారు. ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేని ఒక రియల్ ఎస్టేట్ సంస్థకు అంత ప్రాధాన్యం ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా సత్వాకి అప్పనంగా భూములు కట్టబెట్టడం వెనుక భారీ అవినీతి దాగి ఉందని ఆరోపించారు. విశాఖలో సోమవారం అమర్‌నాథ్ మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే..

తెలంగాణలో అలా.. ఏపీలో ఇలా..

'సత్వా' సంస్థకు వరుసగా ఇస్తున్న రాయితీలు చూస్తుంటే ప్రభుత్వ పెద్దలకు భారీగా ముడుపులు ముడుతున్నాయన్న అనుమానాలు బలపడుతున్నాయి. ఇదే సంస్థ 2020లో హైదరాబాద్‌లోని కోకాపేటలో 20 ఎకరాల భూమిని రూ.600 కోట్లకు కొనుగోలు చేసింది. అలాగే, అక్కడి రాయదుర్గంలో భూమికి వేలం నిర్వహిస్తే ఎకరం రూ.150 కోట్లకు కొనుగోలు చేసింది. కానీ, ఏపీలో మాత్రం ఎకరా రూ.50 కోట్ల విలువైన భూమిని కేవలం రూ.1.5 కోట్ల చొప్పున 30 ఎకరాలు కట్టబెడుతున్నారు. అలాగే, ఈ సంస్థ నిర్మాణంలో సగం రెసిడెన్షియల్ కోసం వాడుకోవచ్చన్న ఆఫర్ అవినీతికి దారులు వేయడమే. పెట్టుబడుల పేరుతో పెద్ద ఐటీ కంపెనీలను ముందుపెట్టి వాటి వెనుక ఊరూ పేరూ లేని ఉర్సా వంటి అనామక కంపెనీలకు కమీషన్ల కోసం భూములు పందేరం చేయడమే చంద్రబాబు ప్రభుత్వానికి పనిగా మారింది. నిజానికి.. సత్వా సంస్థ రాష్ట్రంలో రూ.1,200 కోట్ల పెట్టుబడి పెడుతుందని జీఓలో పేర్కొన్నారు. మరి ఆ సంస్థ భూమి కొనుగోలు చేయలేదా?

భూదోపిడీ బండారాలను బయటపెడతాం..

అంతేకాక.. ఆ సంస్థ నిర్మాణాల వ్యయంలో 50 శాతం రీఫండ్ చేసేలా, ప్రభుత్వం సత్వాతో ఒప్పందం చేసుకుంది. ఇక కేటాయించిన భూమికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం 90 రోజుల్లో ఆ మొత్తం చెల్లించాల్సి ఉంటుంది. ఆలస్యం చేసిన సమయానికి బ్యాంకు రేటు ప్రకారం వడ్డీ చెల్లించాలి. కానీ, సత్వాపై అసాధారణ ప్రేమ చూపుతున్న చంద్రబాబు ప్రభుత్వం, ఆ సంస్థ ఒక్క పైసా వడ్డీ చెల్లించాల్సిన అవసరంలేకుండా, ఏకంగా రెండు నెలల గడువు ఇచ్చింది. వాస్తవానికి.. సత్వా సంస్థకు దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇంత ఉదారంగా ఏదీ ఇవ్వలేదు. ఇలా పెట్టుబడుల పేరుతో విశాఖలో జరుగుతున్న భూదోపిడీ వెనుక మతలబులన్నీ ఆధారాలతో సహా బయటపెడతాం.

రాష్ట్ర అప్పులపై టీడీపీ సవాల్‌ని స్వీకరిస్తున్నాం

బహిరంగ చర్చకు మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సిద్ధం

చర్చ ఎప్పుడు, ఎక్కడో యనమల రామకృష్ణుడు చెప్పాలి

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కారుమూరి వెంకట్‌రెడ్డి

సాక్షి, అమరావతి: రాష్ట్ర అప్పులపై బహిరంగ చర్చకు టీడీపీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు చేసిన సవాల్‌ను స్వీకరిస్తున్నామని, బహిరంగ చర్చకు మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సిద్ధమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కారుమూరి వెంకట్‌రెడ్డి ప్రకటించారు. ఆ చర్చ ఎప్పుడు, ఎక్కడో యనమల చెప్పాలని కోరారు. ఆయన సోమవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయాల్లో తనంత సీనియర్ లేడని, సంపద సృష్టించడం తెలుసని, అలా సంపద సృష్టించి అన్ని పథకాలు అమలు చేస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన చంద్రబాబు.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పని చేయకపోగా, 18 నెలల్లోనే రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని వెంకట్‌రెడ్డి ధ్వజమెత్తారు. భవిష్యత్ తరాలను కూడా తాకట్టు పెట్టి అప్పు చేస్తున్న చంద్రబాబు.. ఆ డబ్బంతా ఏం చేస్తున్నారో చెప్పడంలేదని ఆక్షేపించారు. తెస్తున్న అప్పంతా ఎక్కడ, ఎందుకు ఖర్చు చేస్తున్నారని నిలదీశారు.

గంటకు రూ.21 కోట్ల అప్పు

చంద్రబాబు ప్రభుత్వం రోజుకు సగటున రూ.502 కోట్లు, గంటకు రూ.21 కోట్ల అప్పు చేస్తోంది. మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు చెందిన రూ.1.90 లక్షల కోట్ల విలువైన ఆస్తులు తాకట్టు పెట్టి రూ.9 వేల కోట్లు అప్పు చేశారు. ఆ బాండ్లపై రూ.150 కోట్ల కమీషన్ చెల్లించారు. ఇప్పుడు కూడా బెవరేజెస్ కార్పొరేషన్ అప్పుల బాండ్లకు 1.5 శాతం కమీషన్‌గా రూ.82 కోట్లు చెల్లిస్తున్నారు. ఇవన్నీ ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయో చెప్పాలి' అని నిలదీశారు. 'వైఎస్ జగన్ పాలనలో రెండేళ్లు కోవిడ్ సంక్షోభం ఉన్నా, ఏ ఒక్క పథకాన్నీ ఆపలేదు. అయినా ఆ 5 ఏళ్లలో చేసిన అప్పు రూ.3.32 లక్షల కోట్లు మాత్రమే. ఇదే విషయాన్ని ప్రస్తుత టీడీపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలోనే ప్రకటించారు. వారి మంత్రి అసెంబ్లీలోనే చెప్పిన దానికి, రూ. 10 లక్షల కోట్లని యనమల ఆరోపణకు ఏ మాత్రమైనా పొంతన ఉందా?' అని నిలదీశారు.

పోస్టు ఫార్వర్డ్ చేశారని 26 కేసులు

- హైదరాబాద్‌లో బద్వేలుకు చెందిన సోషల్ మీడియా యాక్టివిస్టు అరెస్టు
- కుమార్తె ఆపరేషన్ కోసం దుబాయ్ నుంచి హైదరాబాద్ రాక
- లుకౌట్ నోటీసు ఉండటంతో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అదుపులోకి
- భయాందోళనలో కుటుంబ సభ్యులు

అరెస్టు అయిన శ్రీనివాసులరెడ్డి

బద్వేలు అర్బన్/సాక్షి, హైదరాబాద్ సిటీ బ్యూరో: సోషల్ మీడియా యాక్టివిస్టులపై కూటమి ప్రభుత్వ కక్ష సాధింపులు కొనసాగుతూనే ఉన్నాయి. సుమారు ఏడాదిన్నర క్రితం సోషల్ మీడియాలో ఓ పోస్టును ఫార్వర్డ్ చేశాడని నమోదైన ఓ కేసులో వైఎస్సార్ కడప జిల్లా బద్వేలుకు చెందిన సోషల్ మీడియా యాక్టివిస్టు బత్తలపల్లి శ్రీనివాసులరెడ్డిని సోమవారం తెల్లవారుజామున శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఎయిర్‌పోర్ట్ అథారిటీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కడప చిన్న చౌక్ పోలీసులకు అప్పగించారు. బతుకుదెరువు నిమిత్తం దుబాయ్‌కు వెళ్లిన శ్రీనివాసులరెడ్డి.. కుమార్తె ఆపరేషన్ ఏర్పాట్ల కోసం దుబాయ్ నుంచి హైదరాబాద్‌కు వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు లుకౌట్ నోటీసు ఉండటంతో అదుపులోకి తీసుకున్నారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు తమ కుమారుడికి ఏం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. వివరాల్లోకి వెళితే.. బద్వేలులోని తెలుగు గంగ కాలనీ రోడ్డులో నివసించే రమణారెడ్డి, లక్షుమ్మ కుమారుడైన శ్రీనివాసులరెడ్డి సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటారు. వైఎస్సార్‌సీపీ అభిమాని అయిన శ్రీనివాసులరెడ్డి సామాజిక మాధ్యమాల్లో వచ్చే కూటమి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను షేర్ చేస్తుంటారు. సుమారు ఏడాదిన్నర క్రితం ఆయనపై కడపలోని ఓ పోలీసు స్టేషన్‌తోపాటు బాపట్ల, రేపల్లె, తదితర పోలీసు స్టేషన్లలో ఏకంగా 26 కేసులు నమోదైనట్టు తెలిసింది.

కుమార్తె ఆపరేషన్ కోసం వచ్చి..

శ్రీనివాసులరెడ్డికి సుహిత, సుబ్బారెడ్డి అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీరిలో సుహిత మూగ, అంధత్వంతో బాధపడుతోంది. ఏడాదిన్నర క్రితం హైదరాబాద్‌లోని ఎల్‌వీ ప్రసాద్ ఆస్పత్రిలో ఒక కంటికి చికిత్స చేయించారు. మరో కంటికి చికిత్స చేయించేందుకు అపాయింట్‌మెంట్ తీసుకున్నారు. ఇందుకోసం దుబాయ్ నుంచి సోమవారం తెల్లవారుజామున హైదరాబాద్ వచ్చారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో వెంటనే శ్రీనివాసులరెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ విషయం తెలుసుకున్న బద్వేలులోని ఆయన తల్లిదండ్రులు, భార్య కన్నీటి పర్యంతమయ్యారు. తన కుమారుడికి ఏ పాపం తెలియదని, అక్రమ కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరఫున ఏజెంట్‌గా కూర్చోవడమే తమ కుమారుడు చేసిన తప్పా అని వాపోయారు. కాగా, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా యాక్టివిస్టులు అధైర్యపడొద్దని, పార్టీ తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. ఎమ్మెల్యే, పార్టీ లీగల్ సెల్ న్యాయవాది శ్రీనివాసులరెడ్డి కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడారు.

శ్రీశైలం ఘాట్‌లో తప్పిన పెను ముప్పు

రక్షణ గోడను ఢీకొట్టి ఆగిన బస్సు

పెద్దదోర్నాల: శ్రీశైలం ఘాట్‌లో సోమవారం పెను ముప్పు తప్పింది. ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల మండల పరిధిలోని శ్రీశైలం రోడ్డు గణపతి చెక్‌పోస్టు సమీపంలో పెద్దమూల టర్నింగ్‌లో ఉదయం 7.30 గంటల సమయంలో ఒక టూరిస్టు బస్సు రక్షణ గోడను ఢీకొట్టి లోయలో పడకుండా అక్కడే ఆగిపోయింది. ఎదురుగా వేగంగా వస్తున్న ఓ వాహనాన్ని తప్పించబోయినప్పుడు ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో బస్సులో 40 మంది భవానీ స్వాములు శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్తున్నారు. విజయవాడలో భవానీ అమ్మవారి వద్ద తమ ఇరుముడులను సమర్పించుకుని మొక్కులు తీర్చుకున్న అనంతరం.. తీర్థయాత్రల్లో భాగంగా శ్రీశైలానికి బయలుదేరినప్పుడు ఈ ఘటన చోటుచేసుకుంది. పెను ప్రమాదం త్రుటిలో తప్పడంతో యాత్రికులు ఊపిరిపీల్చుకున్నారు.

తిరుమల తిరుపతి దేవస్థానములు : తిరుపతి
చీఫ్ ఇంజినీర్ ఆఫీస్
ఇ–ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
ADV No.51/D3/CE/TTD/2025-26 Dt: 13-12-2025
TTD ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్‌లో నలభై ఏడు (47) పనుల కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్‌పై ఇ-టెండర్లు కోరబడుచున్నవి: SE-I: NIT నం.67 నుండి 72/SE-I/2025-26 (6 పనులు), SE-II: NIT నం.845 నుండి 869/SE-II/2025-26 (25 పనులు), EE-II: NIT నం.96/EE-II/2025-26 (1 పని), EE-III: NIT నం.92 నుండి 93/EE-III/2025-26 (2 పనులు), EE-VI: NIT నం.147 నుండి 148/EE-VI/2025-26 (2 పనులు), EE-VII: NIT నం.69 నుండి 71/EE-VII/2025-26 (3 పనులు), EE-XI: NIT నం.100/EE-XI/2025-26 (1 పని), EE-XIV: NIT నం.157/EE-XIV/2025-26 (1 పని), DE(Elec)-II: NIT నం.460 నుండి 465/DE(Elec)-II/2025-26 (6 పనులు). వివరాల కోసం www.tirumala.org కి లాగాన్ చేయండి మరియు పని వివరాల కోసం https://tender.apeprocurement.gov.in కు లాగిన్ చేయండి.
TTD-40021/10/2025-PRO SEC (Adv.No.321) Dt: 15-12-2025 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

समुद्री उत्पाद निर्यात विकास प्राधिकरण
THE MARINE PRODUCTS EXPORT DEVELOPMENT AUTHORITY
(वाणिज्य एवं उद्योग मंत्रालय, भारत सरकार)
(Ministry of Commerce and Industry, Govt. of India)
एमपीईडीए हाउस, पनम्पिल्ली एवेन्यू
MPEDA House,Panampilly Avenue
कोच्चि, केरल
Kochi, Kerala - 682 036.
दूरभाष / Tel: 0484- 2311901 ईमेल / Email : ho@mpeda.gov.in
वेबसाइट / Website: www.mpeda.gov.in
कनिष्ठ परामर्शदाता
JUNIOR CONSULTANT
एमपीईडीए, एनएसपीएएडी परियोजना के अंतर्गत अनुबंध के आधार पर कनिष्ठ परामर्शदाता के चयन हेतु योग्य उम्मीदवारों के लिए 23 दिसंबर, 2025 को एमपीईडीए गुणवत्ता नियंत्रण प्रयोगशाला, नेल्लोर में वॉक- इन-इंटरव्यू आयोजित करने का प्रस्ताव रखता है। विस्तृत अधिसूचना के लिए, कृपया एमपीईडीए की वेबसाइट (अधिसूचना - अवसर - प्रारंभिक सूची) देखें।
MPEDA proposes to conduct a Walk-In-Interview for the selection of Junior Consultant on contract basis under NSPAAD Project at MPEDA Quality Control Laboratory, Nellore on 23 December, 2025, for qualified candidates. For detailed notification, please visit MPEDA website (Notification - Opportunities - Opening List).
हस्ता/- Sd/-
उप निदेशक (कार्मिक) / Deputy Director (Pers)

మెడి'కిల్'బాబుపై కోటిగళాల గర్జన

మంగళవారం | 16 | డిసెంబర్ | 2025
గుంటూరు | www.sakshi.com

బాబుది రాజ్యాంగ విరుద్ధ పాలన

చంద్రబాబుది రాజ్యాంగ విరుద్ధ పాలన. ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపే రోజులు దగ్గరపడ్డాయి. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయం అత్యంత దుర్మార్గం. పేదలకు విద్య, వైద్యాన్ని దూరం చేయడమే. ఏమాత్రం మనసున్నా.. సీఎం చంద్రబాబు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. లేకుంటే పతనం తప్పదు.

– ధర్మాన ప్రసాదరావు, మాజీ మంత్రి

ఉప్పెనలా ఉద్యమం

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని చంద్రబాబు సర్కారు వెనక్కి తీసుకోకుంటే ఈ ఉద్యమం ఉప్పెనలా మారుతుంది. రాష్ట్రంలో ఉన్న ప్రతీ పేద విద్యార్థి వైద్య విద్య అభ్యసించాలని, పేదోడికి ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించాలనే ఆకాంక్షతో ఆనాడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో 17 మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వీటిలో 7 మెడికల్ కళాశాలలు పూర్తయ్యాయి. మిగిలిన 10 మెడికల్ కళాశాలలను పూర్తిచేయాల్సిన చంద్రబాబు.. తన అనుకూల కార్పొరేట్ సంస్థలకు అమ్మేస్తున్నారు. ఇది దుర్మార్గం.

– పి.అనిల్‌కుమార్ యాదవ్, మాజీ మంత్రి

చంద్రబాబూ... ప్రైవేటీకరణ సిగ్గుచేటు

జగన్ ప్రభుత్వంలో ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను, పేదలకు వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ నిర్మాణం చేపట్టారు. కానీ చంద్రబాబు తన సహజ శైలితో వచ్చిన వెంటనే రాష్ట్రాన్ని అమ్మేయడానికి సిద్ధమయ్యారు. మెడికల్ కాలేజీలను అమ్మకానికి పెట్టారు. భూములు, బిల్డింగ్‌లు, అందులో పరికరాలతో పాటు చివరికి ఆ భవనంపై బోర్డు కూడా ప్రభుత్వానిదే. కానీ ప్రైవేటు వారు నడుపుతారట. ప్రజల సొమ్ము, ఆస్తులను ధారాదత్తం చేయడం సిగ్గుచేటు.

– పాముల పుష్పశ్రీవాణి, మాజీ ఉప ముఖ్యమంత్రి

మేం వచ్చాక మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను రద్దు చేస్తాం

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కమీషన్ల కోసం కక్కుర్తి పడుతోంది. పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలలను అమ్మకానికి పెట్టింది. పేదలకు వైద్యవిద్యను దూరం చేస్తోంది. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని రద్దు చేస్తాం.

– విడదల రజిని, మాజీ మంత్రి, చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త

కాకినాడలో కోటి సంతకాల ప్రతులను విజయవాడ పంపిస్తూ చేపట్టిన ర్యాలీకి హాజరైన అశేష జనవాహిని

అనకాపల్లిలో ర్యాలీకి హాజరైన భారీ జన సందోహం

కడపలో ర్యాలీకి భారీగా తరలివచ్చిన ప్రజానీకం, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు

అడ్డంకులను అధిగమించి.. అణచివేతను ధిక్కరించి

బాబు సర్కారు కల్పించిన ఆటంకాలను దాటుతూ ముందుకు ■ కోటి సంతకాల ర్యాలీలను విజయవంతం చేసిన ప్రజలు

పోలీసుల నోటీసులు, అక్రమ కేసులు సైతం బేఖాతరు ■ నిర్బంధాన్ని ఛేదిస్తూ ర్యాలీల్లో ముందుకు కదిలిన వైనం

సాక్షి, అమరావతి : ర్యాలీల్లో పాల్గొనకుండా ఆంక్షలు.. చెక్‌పోస్టులతో అడ్డగింతలు.. పోలీసులకు ఆదేశాలు.. భగ్నం చేసేందుకు పన్నాగాలు..! ఇదీ ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ అన్ని వర్గాల ప్రజలు చేసిన కోటి సంతకాలతో సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకత్వం, శ్రేణులు నిర్వహించిన ర్యాలీలను అడ్డుకునేందుకు చంద్రబాబు ప్రభుత్వం చేసిన కుట్రలు. కానీ, ప్రజలు వీటిన్నిటినీ దాటుకుంటూ ర్యాలీల్లో అశేషంగా పాల్గొన్నారు. కిలోమీటర్ల కొద్దీ దండుకట్టి సర్కారు దుర్మార్గంపై దడపుట్టించారు. నిర్బంధాలను ఛేదిస్తూ, అడ్డంకులను దాటుకుంటూ విజయవంతం చేశారు.

వైఎస్సార్‌సీపీ చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభించడంతో పాటు ర్యాలీలకు యువత, ఉద్యోగులు, మేధావులు సహా అన్ని రంగాల నిపుణులు స్వచ్ఛందంగా ముందుకురావడంతో చంద్రబాబు ప్రభుత్వానికి కంటగింపైంది. దీంతో ఎలాగైనా భగ్నం చేయాలని కుట్రలు పన్నింది. శ్రీకాకుళం జిల్లాలో వైఎస్సార్‌సీపీ ర్యాలీలను నిలువరించాలని జిల్లా ఎస్పీ... సీఐ, ఎస్‌ఐలకు గట్టిగా చెప్పారు. దీంతో పోలీసులు అడుగడుగునా ఆంక్షలు విధించారు. ఎక్కడికక్కడ వాహనాలను నిలిపివేశారు.

- ఇచ్ఛాపురంలో జడ్పీ చైర్ పర్సన్ పిరియా విజయ, పలాసలో మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, మండపామ్ టోల్ గేట్ వద్ద మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్, సమన్వయకర్త పేరాడ తిలక్‌లను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో టోల్ గేట్ నుంచి నిరసన ర్యాలీ తీశారు.
- వేలాదిమందితో ఆమదాలవలసలో సమన్వయకర్త చింతాడ రవికుమార్ నిర్వహించిన ర్యాలీని పోలీసులు మూడుచోట్ల అడ్డుకున్నారు.
- శ్రీకాకుళం అరసవల్లి జంక్షన్‌లో నరసన్నపేట నాయకులతో వస్తున్న ధర్మాన కృష్ణ చైతన్యను పోలీసులు అడ్డుకున్నారు.
- విజయనగరం జిల్లా కేంద్రంలో ర్యాలీకి అనుమతి లేదని పోలీసులు నిర్బంధం విధించినా ప్రజలు లెక్కచేయలేదు.
- ఏలూరులో నాలుగు కిలోమీటర్ల మేర ర్యాలీ చేసేందుకు పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు. కానీ, పోలీసులు అనుమతివ్వలేదు. దీంతో దూరాన్ని కుదించారు.
- కర్నూలులో పోలీసులు ఏకంగా నోటీసులు జారీచేసి అడ్డుకోవాలని చూశారు. కానీ, వీటిని లెక్కచేయకుండా ర్యాలీల్లో ప్రజలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ముక్కోటి గొంతుకలతో వ్యతిరేకించారు. ర్యాలీలతో కదంతొక్కారు.

విజయవాడలో ర్యాలీకి హాజరైన ప్రజలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు

అనకాపల్లి వీధుల్లో కదం తొక్కిన ప్రజలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు



నెల్లూరులో కోటి సంతకాల ప్రతులతో విజయవాడకు బయలుదేరిన వాహనం వెంట భారీ ర్యాలీగా వెళుతున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజలు

పల్నాడు జిల్లా నరసరావుపేటలో భారీ ర్యాలీ

బందరులో కోటి సంతకాల ప్రతుల బాక్సులు తరలిస్తున్న మాజీ మంత్రి పేర్ని నాని తదితరులు

రాజమహేంద్రవరంలో ర్యాలీకి తరలివచ్చిన ప్రజానీకం, వైఎస్సార్‌సీపీ శ్రేణులు

పార్వతీపురం మన్యం జిల్లాలో ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజలు

తిరుపతిలో ర్యాలీకి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజానీకం, నాయకులు, కార్యకర్తలు

అన్నమయ్య జిల్లా రాయచోటిలో ర్యాలీకి తరలివచ్చిన ప్రజానీకం, వైఎస్సార్‌సీపీ శ్రేణులు

ఒంగోలు చర్చి సెంటర్‌లో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నినదిస్తున్న వేలాది మంది ప్రజలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు

విజయనగరంలో ర్యాలీకి భారీగా తరలివచ్చిన ప్రజలు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు

ఏలూరులో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్న ప్రజలు, వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు

విశాఖలో జీవీఎంసీ విగ్రహం నుంచి బయలుదేరిన ర్యాలీ

శ్రీకాకుళంలో వైఎస్సార్‌సీపీ నేతలను అడ్డుకుంటున్న పోలీసులు

కృష్ణా జిల్లా మచిలీపట్నంలో ర్యాలీకి హాజరైన జనసందోహం

గుంటూరులో ర్యాలీకి తరలివచ్చిన ప్రజానీకం, వైఎస్సార్‌సీపీ శ్రేణులు

బాపట్లలో ర్యాలీకి భారీగా హాజరైన జనసందోహం

నంద్యాలలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ప్రజలు, నాయకులు, కార్యకర్తలు

అల్లూరి జిల్లా పాడేరులో ఉత్సాహంగా సాగిన భారీ ర్యాలీ

సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజానీకం, నేతలు, కార్యకర్తలు

అమలాపురంలో భారీ ర్యాలీ

భీమవరంలో ర్యాలీకి హాజరైన వైఎస్సార్‌సీపీ శ్రేణులు, స్థానికులు

వారానికి 4 రోజులే పని?

- భారత్‌లో త్వరలో సాకారం!
- కొత్త కార్మిక చట్టాల్లో వెసులుబాటు
- కంపెనీలు, సిబ్బంది ఇష్టమే
- రోజువారీ పని గంటల పెంపు
- అయితే వారానికి 48 దాటరాదు
- కొద్దిరోజుల్లో పూర్తి స్పష్టత!

వారానికి పని దినాలు ఎన్ని? ఇదేం ప్రశ్న అంటారా? మన దగ్గరైతే మెజారిటీ కంపెనీలు, సంస్థల్లో ఆరు పనిదినాలు. విదేశాల్లోనైతే ప్రభుత్వంలోనైనా, ప్రైవేటులోనైనా ఐదుకు మించవు. మన దగ్గర కూడా ఐటీ వంటి రంగాల్లో ఎన్నో ఏళ్లుగా వారానికి ఐదు రోజుల పని సంస్కృతి అమల్లో ఉంది. కాకపోతే ఆరేడు రోజులకు మించిన పని ఆ ఐదు రోజుల్లోనే చేయిస్తారని ఈ ఐటీ జీవులు వాపోతూ ఉంటారన్నది వేరే సంగతి. అయితే, వారానికి నాలుగే పని దినాలుంటే? ఆ ఆలోచనే చాలా బాగుంది కదా! విదేశాల్లో సాధ్యమేమో గానీ మన దగ్గర ఎక్కడ కుదురుతుంది లెమ్మని అనిపిస్తోందా? కానీ ఇది అచ్చంగా భారత్ గురించే! కొత్త కార్మిక చట్టాలు వారానికి నాలుగు రోజుల పనికి నిజంగానే వీలు కల్పిస్తున్నాయి. ఇక కంపెనీలు నిర్ణయం తీసుకోవడం తరువాయి, ఉద్యోగులు వారంలో నాలుగే రోజులు పని చేసి, మూడు రోజులు వేతనంతో కూడిన సెలవులు ఆస్వాదించవచ్చు...!

పాతకాలం నాటి 29 కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం గత నవంబర్ 21న రద్దు చేసింది. వాటి స్థానంలో నాలుగు కొత్త లేబర్ కోడ్స్ అమల్లోకి తేవడం తెలిసిందే. వాటిలో భాగంగా వారానికి నాలుగు పని దినాలకు కూడా అనుమతిస్తోంది. కొందరు ఉద్యోగులతో పాటు కొన్ని సంస్థలు వ్యక్తం చేసిన అనుమానాల నేపథ్యంలో కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ దీనిపై స్పష్టత ఇచ్చింది. వారం మొత్తానికి సంబంధించిన పని గంటలను సర్దుబాటు చేసుకునే వెలుసుబాటు సంస్థలు, కంపెనీలకు ఇస్తున్నామని పేర్కొంది. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ లో పోస్టు కూడా పెట్టింది. అయితే ఇందుకు కొన్ని షరతులు వర్తించనున్నాయి!

రోజుకు 12 గంటల పని...!

వారంలో పని దినాల సంఖ్య తగ్గినా మొత్తం పనిగంటల సంఖ్య మాత్రం తగ్గబోదు. ఉద్యోగులు వారం మొత్తమ్మీద కనీసం 48 గంటలు పని చేయాల్సిందే. అంటే వారంలో 4 రోజులే పనిచేసేలా ఉంటే రోజుకు 12 గంటలు పనిచేయాల్సి ఉంటుంది. 'కొత్త కార్మిక చట్టాలు ఇందుకు అనుమతిస్తాయి. అయితే వారంలో పని గంటల సంఖ్య 48కి మించేందుకు వీల్లేదు. మించితే ఆ అదనపు గంటలకు గాను ఉద్యోగులకు కంపెనీలు రెట్టింపు వేతనం చెల్లించాల్సి ఉంటుంది' అని కేంద్ర కార్మిక శాఖ స్పష్టం చేసింది. ఆ 12 గంటలు కూడా ఉద్యోగులు నిరంతరాయంగా పని చేయాల్సిన అవసరం లేదు. భోజన విరామం, షిఫ్టులు మారే నడుమ విరామం వంటివి ఆ 12 గంటల్లో కలిపే ఉంటాయి. వీటన్నింటికీ కంపెనీలు, కొన్నిసార్లు సిబ్బంది ఎంతవరకు ఒప్పుకోవచ్చన్నది ప్రశ్న. అందుకే, 'వారానికి నాలుగు రోజుల పని కేవలం ఐచ్ఛికమే. కంపెనీ, సిబ్బంది పరస్పర అంగీకారంతో ఆ మేరకు పని

చేసుకోవచ్చు. కంపెనీ విధానాలు, రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనలు తదితరాలు కూడా దీనిపై ప్రభావం చూపుతాయి' అని కార్మిక శాఖ పేర్కొంది. 24 గంటలూ నిరంతరాయంగా పని చేయాల్సిన రంగాలు, విభాగాలకు ఈ నాలుగు రోజుల పని పనికొచ్చే వ్యవహారం కాదన్నది కార్మిక రంగ నిపుణుల అభిప్రాయం. దీనిపై కంపెనీలు, ఉద్యోగుల స్పందన ఎలా ఉంటుందన్నది తెలిసేందుకు కొద్ది రోజులు పట్టవచ్చు.

- సాక్షి, నేషనల్ డెస్క్

'ఉపాధి' భారం రాష్ట్రాలపైనా!

- జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మంగళం
- కొత్త చట్టం తెస్తున్న కేంద్రం
- వికసిత్ భారత్ ఆజీవికా మిషన్‌గా పేరు
- భారంలో 40 శాతం రాష్ట్రాల వాటా
- పైగా ఏటా రాష్ట్రాలకు నిర్దిష్ట కేటాయింపులు
- అంతకు మించితే రాష్ట్రమే భరించాలి
- ఈ సమావేశాల్లోనే పార్లమెంటులో బిల్లు
- మండిపడుతున్న విపక్షాలు

న్యూఢిల్లీ: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) చట్టం ఇక కనుమరుగు కానుంది. దాని స్థానంలో వికసిత భారత్ ఆజీవికా మిషన్ – గ్రామీణ్ (వీబీజీ ఆర్ఏఎం–జీ) పేరిట కోటా చట్టాన్ని మోదీ సర్కారు తేనుంది. ఇందుకు సంబంధించిన బిల్లును ప్రస్తుత శీతాకాల సమావేశాల్లోనే పార్లమెంటులో ప్రవేశపెడతారని తెలుస్తోంది. ఇది గ్రామీణులకు ఏటా కనీసం 125 రోజుల పాటు ఉపాధి కల్పిస్తుందని బిల్లు ప్రతిలో పేర్కొన్నారు. ఇది చట్టంగా అమల్లోకి వచ్చిన ఆర్నెల్ల లోపు అందులోని నిబంధనలకు అనుగుణంగా రాష్ట్రాలు కూడా కొత్త పథకాన్ని అందుబాటులోకి తేవాల్సి ఉంటుంది. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పూర్తిగా కేంద్ర ప్రాయోజిత పథకం కాగా కొత్త చట్ట భారాన్ని మాత్రం రాష్ట్రాలు కూడా మోయాల్సి ఉంటుంది. దాన్ని ఈశాన్య, హిమాలయ రాష్ట్రాలకు 10 శాతంగా, ఇతర రాష్ట్రాలకు 40 శాతంగా నిర్ణయించారు. అసెంబ్లీలు లేని కేంద్రపాలిత ప్రాంతాల్లో పథక వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వమే పూర్తిగా భరిస్తుంది. అంతేకాకు మరో మెలిక కూడా పెట్టారు. కొత్త పథకం కింద ప్రతి రాష్ట్రానికీ ఆర్థిక సంవత్సరం మొత్తానికీ నిర్దిష్ట మొత్తంలో నిధులు కేటాయించి అంతటితో సరిపెడతారు. వ్యయం అంతకు మించితే సంబంధిత రాష్ట్రాలే భరించాల్సి ఉంటుంది.

గాంధీ పేరెందుకు తీసేశారు?

కేంద్రానికి విపక్షాల ప్రశ్నాస్త్రాలు

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) పేరు మార్పు ప్రతిపాదనపై విపక్షాలు సోమవారం మండిపడ్డాయి. పథకం నుంచి గాంధీ పేరు తీసేయాల్సిన అవసరం ఏమొచ్చిందని కేంద్రాన్ని ప్రశ్నించాయి. ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌ను ఎలాగైనా టాప్ మోదీ ప్రధాని అయిన నాటినుంచి చూస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ సప్తగిరి ఉలక ఆరోపించారు. గాంధీ పేరు తొలగించి అధికార బీజేపీ ఏం సాధిస్తోందని కాంగ్రెస్ వయనాడ్ ఎంపీ ప్రియాంకా గాంధీ పార్లమెంటు ఆవరణలో మీడియాముఖంగా ప్రశ్నించారు. దీన్ని గాంధీకి అవమానంగా రుణం కాంగ్రెస్ ఎంపీ డెరెక్ ఓబ్రియాన్ అభివర్ణించారు. పేరు మార్పు ద్వారా ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకాన్నే దుంపనాశనం చేస్తున్నారని సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబి దుయ్యబట్టారు.

నాలుగింటిపై దృష్టి

కొత్త ఉపాధి హామీ పథకం ప్రధానంగా 4 రకాల పనులపై దృష్టి సారించనుంది. జలభద్రత (నీటి సంరక్షణ, సాగునీరు, నీటి వనరుల పునరుజ్జీవం , అడవుల పెంపకం వంటివి), మౌలిక గ్రామీణ వసతులు (రోడ్లు, పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాల వంటివాటి నిర్మాణం, మెరుగుదల), జీవనాధార సంబంధిత వసతులు, వాతావరణానికి అనుగుణంగా సర్దుబాట్లు. 'ఎంజీఎన్ఆర్ఈజీఎస్ 20 ఏళ్లుగా గ్రామీణులకు ఉపాధి భద్రత బాధ్యతను నెరవేరుస్తూ వచ్చింది. అయితే గ్రామాల్లో మారుతున్న సామాజిక, ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో మరింత బలోపేతం చేయాల్సిన సమయం వచ్చింది' అని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివ రాజ్ సింగ్ చౌహాన్ అన్నారు.

ద్వైపాక్షికం ద్విగుణీకృతం

- జోర్డాన్ రాజు అబ్దుల్లాతో ప్రధాని మోదీ విస్తృతస్థాయి చర్చలు
- ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపైనా మంతనాలు

అమ్మాన్: జోర్డాన్‌తో భారత ద్వైపాక్షిక బంధం ద్విగుణీకృతం కాబోతోందని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. రెండ్రోజుల పర్యటనలో భాగంగా సోమవారం జోర్డాన్‌కు విచ్చేసిన ప్రధాని మోదీ అక్కడి అత్యంత విలాసవంత రాజ ప్రాసాదం హుస్సేనియా ప్యాలెస్‌లో జోర్డాన్ రాజు అబ్దుల్లాహ్–2 ఇబిన్ అల్ హుస్సేన్‌తో భేటీ అయ్యారు. 37 ఏళ్ల తర్వాత భారత ప్రధాని ఒకరు జోర్డాన్‌లో పూర్తిస్థాయిలో ద్వైపాక్షిక చర్చల నిమిత్తం పర్యటించడం ఇదే తొలిసారికావడం విశేషం. ఇరుదేశాల ప్రతినిధుల స్థాయి సమావేశానికి ముందే ఇరుదేశాల అగ్రనేతలు ఇలా స్వయంగా భేటీ అయి ద్వైపాక్షిక అంశాలపై విస్తృతస్థాయిలో చర్చలు జరిపారు. పరస్పరం ప్రయోజనం చేకూర్చే ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపైనా మోదీ, రాజు అబ్దుల్లాలు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. ద్వైపాక్షిక సంబంధాలపై సమీక్ష జరిపారు. ''భారత్–జోర్డాన్ బంధం మరింత పటిష్టమవుతోందని రాజు అబ్దుల్లాహ్

అమ్మాన్‌లో ప్రధాని మోదీతో రాజు అబ్దుల్లా

బలంగా విశ్వసిస్తున్నారు. ఇరుదేశాల సత్సంబంధాల పునాదులు మరింత గట్టిపడుతున్నాయి. వాణిజ్యం, ఎరువులు, డిజిటల్ సాంకేతికత, మౌలిక వసతుల కల్పన అంశాలతోపాటు ఇరుదేశాల ప్రజల మధ్య సాంస్కృతిక బంధాల బలోపేతం కోసం పరస్పర సహకారాన్ని ఇకమీదటా కొనసాగిస్తాం. ఉగ్రవాదం విషయంలో ఇరుదేశాల ఉమ్మడి పోరు సల్పుతాం. గాజా అంశంలోనూ క్రియాశీలక, సానుకూల పాత్ర పోషిస్తాం. పశ్చిమాసియాలో శాంతికపోతాలు ఎగిరేందుకు శతథా కృషిచేస్తాం. ఉగ్రవాదం విషయంలో ఇరుదేశాల వైఖరి ఒక్కటే'' అని మోదీ వ్యాఖ్యానించారు. '' మీ నాయకత్వంలో జోర్డాన్ అనేది ఉగ్రవాదం, అతివాదం, వేర్పాటువాదాల విషయంలో ప్రపంచానికి గట్టి సందేశం ఇస్తోంది. నన్ను, భారత ప్రతినిధులకు సాదర స్వాగతం పలికిన మీకు నా హృదయపూర్వక ధన్యవాదాలు'' అని రాజు అబ్దుల్లాహ్‌ను మోదీ కొనియాడారు.

సత్సంబంధం సమున్నత శిఖరాలకు..

'' ఇండియా–జోర్డాన్ బంధాన్ని నూతన శిఖరాలకు తీసుకెళ్లేలా మీరెంతో సానుకూల దృక్పథాన్ని అవలంబిస్తున్నారు. భారత్ విషయంలో మీ స్నేహపూర్వక వైఖరి, అంకిత భావానికి ధన్యవాదాలు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధం ఈ ఏడాదితో 75 వసంతాలు పూర్తిచేసుకుంటోంది. మేలిమలుపు లాంటి ఈ సందర్భంలో కొంగొత్త ఉత్సాహంతో ఇరుదేశాల బంధాన్ని మరింత ముందుకు తీసుకెళ్దాం'' అని రాజుతో మోదీ అన్నారు. ఈ సందర్భంగా 2018లో ఇస్లామిక్ వారసత్వ సదస్సు కోసం అబ్దుల్లాహ్ భారత పర్యటన నాటి విశేషాలను మోదీ గుర్తుచేసుకున్నారు. '' ప్రాంతీయ శాంతి కోసం మాత్రమేకాదు ప్రపంచశాంతి కోసం మీరు చేస్తున్న కృషి ప్రశంసనీయం. 2015లో ఐక్యరాజ్యసమితిలో సమావేశాల వేళ తొలిసారిగా మీతో భేటీ అయ్యా. ఉగ్రవాదభూతాం పెను విలయాలను మానవాళి ఎంతగా ఇబ్బందులు పడుతుందో మీరెంతో స్ఫూర్తిదాయకంగా ప్రసంగించారు'' అని మోదీ పొగిడారు. పర్యటనలో భాగంగా మోదీ ప్రాచీనభారత్‌లో వ్యాపారంచేసిన పెట్రా ప్రాంతంలో యువరాజుతో కలిసి పర్యటించనున్నారు.

భారతీయుల ఘన స్వాగతం

అంతకుముందు సోమవారం మోదీ జోర్డాన్‌లోని అమ్మాన్ నగరంలోని విమానాశ్రయానికి చేరుకోగానే జోర్డాన్ ప్రధానమంత్రి జఫర్ హసన్ సాదరంగా ఆహ్వానించారు. తర్వాత హోటల్‌కు చేరుకోగానే అక్కడి ప్రవాస భారతీయులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. భారతీయ అనుకూల జోర్డాన్ పౌరులు సైతం ప్రధానికి షేక్‌హ్యాండ్ ఇచ్చారు. జోర్డాన్‌స్థానికులు భారతీయ నాట్యంచేశారు. దేశ సాంస్కృతిక వారసత్వాన్ని తెలిపే కళారూపాలను ప్రదర్శించారు.

నాటోలో ఉక్రెయిన్ చేరికకు రష్యా ఓకే!

బెర్లిన్: రష్యా–ఉక్రెయిన్ యుద్ధానికి తెర దించే ప్రయత్నాల్లో అతి పెద్ద ముందడుగు. అమెరికా, యూరప్ దేశాలతో కుడిన నాటో కూటమిలో ఉక్రెయిన్ చేరికను అనుమతించే విషయమై యోచిస్తున్నట్టు రష్యా పేర్కొంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీతో జర్మనీలో చర్చలు జరుపుతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దూతల బృందం సోమవారం ఈ మేరకు పేర్కొంది. రష్యా వర్గాల నుంచి తమకు ఈ మేరకు వర్తమానం వచ్చినట్టు తెలిపింది. నాటోలో ఉక్రెయిన్ చేరికను రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆది నుంచీ తీవ్రంగా వ్యతిరేకిస్తుండటం తెలిసిందే. అలాంటి ప్రయత్నం చేస్తే మొత్తం యూరప్ నే తమ శత్రువుగా భావించి వారితో నేరుగా యుద్ధానికి దిగాల్సి వస్తుందని కూడా ఆయన హెచ్చరించారు. మరోవైపు, అమెరికా, యూరప్ దేశాలు ఉక్రెయిన్ భద్రతకు కచ్చితమైన హామీలిస్తే నాటోలో చేరిక డిమాండ్ ను శాశ్వతంగా వదులుకుంటామని జెలెన్ స్కీ ఆదివారమే ప్రకటించారు కూడా. ఈ నేపథ్యంలో ఈ విషయమై రష్యా వైఖరి ఇలా అనూహ్యంగా మారడం విశేషం!

తండ్రీకొడుకుల పనే

- సిడ్నీ కాల్పుల ఉదంతంలో ప్రధాన నిందితులను పాక్ జాతీయులుగా గుర్తించిన పోలీసులు
- 50 ఏళ్ల నిందితుడిని సాజిద్ అక్రమ్‌గా గుర్తించిన పోలీసులు
- నవీద్‌కు ఐఎస్ఐఎస్ ఉగ్రసంస్థతో సత్సంబంధాలు
- వెలుగులోకి విస్మయకర విషయాలు

సిడ్నీ: ప్రశాంత ఆస్ట్రేలియాలో రక్తపుటేరులు పారించింది పాక్ జాతీయులైన తండ్రీకొడుకులని తేలింది. ఇద్దరు సాయుధులు ఆదివారం సిడ్నీలోని బాండీ బీచ్‌ను ఆనుకుని ఉన్న చిన్న పార్క్‌లో వేడుకల్లో మునిగిపోయిన యూదులపైకి తుపాకీ గుళ్ల వర్షం కురిపించి 15 మందిని పొట్టనబెట్టుకున్న విషయం తెల్సిందే. కాల్పులు జరిపిన ఆగంతకుల్లో ఒకరిని ఆదివారమే నవీద్ అక్రమ్‌గా గుర్తించగా మరో ఆగంతకుడు నవీద్ తండ్రి, 50 ఏళ్ల పండ్ల వ్యాపారి సాజిద్ అక్రమ్ అని న్యూ సౌత్‌వేల్స్ పోలీసులు సోమవారం వెల్లడించారు. సాజిద్‌ను పోలీసులు ఆదివారం ఘటనాస్థలిలోనే అంతంచేయగా నవీద్‌కు బుల్లెట్ గాయాలవడంతో ఆస్పత్రిలో చేర్పించి ప్రశ్నిస్తున్నామని న్యూ సౌత్‌వేల్స్ పోలీస్ కమిషనర్ మాల్ లాన్యన్ చెప్పారు. సోదాల్లో నవీద్‌కు చెందిన డ్రైవింగ్ లైసెన్స్ కార్డ్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పాకిస్తాన్ క్రికెట్ టీమ్ జెర్సీ ధరించినట్లుగా కార్డ్‌పై ఫొటోలో కన్పిస్తోంది. కార్డ్ ప్రకారం నవీద్ ఆస్ట్రేలియాలోనే 2001 ఆగస్ట్ 12న జన్మించారు. దీంతో నవీద్‌కు ఆస్ట్రేలియా పౌరసత్వం లభించినట్లు తెలుస్తోంది. తండ్రి సాజిద్ విద్యార్థి వీసాతో పాకిస్తాన్ నుంచి 1998లో ఆస్ట్రేలియాకు వచ్చాడు. 2001లో ఆ వీసాను పార్ట్‌నర్ వీసాగా మార్చుకున్నాడు. తర్వాత దానిని 'రెసిడెంట్ రిటర్న్' వీసాగా మార్చుకున్నాడని ఆస్ట్రేలియా హోం శాఖ మంత్రి టోనీ బుర్కీ సోమవారం వెల్లడించారు. గతంలో ఇచ్చిన వీసా గడువు ముగిసేలోపే ఆస్ట్రేలియాను వీడినా లేదా ఆస్ట్రేలియాకు ఆవల ఉన్నప్పుడు వీసా గడువు ముగిసిన పక్షంలో అలాంటి వాళ్లకు తిరిగి ఆస్ట్రేలియాలోకి అడుగుపెట్టాక 'రెసిడెంట్ రిటర్న్' వీసా జారీచేస్తారు. ఆ వీసాతో ప్రస్తుతం సాజిద్ ఆస్ట్రేలియాలో ఉంటూ పండ్ల వ్యాపారం చేసుకుంటున్నాడు. ఆస్ట్రేలి యాకు వచ్చిన ఇన్నేళ్లలో సాజిద్ మూడు సార్లు మాత్రమే దేశం దాటాడు.

నిందితుడు సాజిద్ అక్రమ్

గతంలో నిఘా పరిధిలో ఉన్నా..

యువ నవీద్‌పై గతంలో కొన్ని నెలలపాటు ఆస్ట్రేలియా నిఘా వర్గాలు ఓ కన్నేసి ఉంచాయి. ఐఎస్ఐఎస్ అంతర్జాతీయ ఉగ్రసంస్థతో సంబంధాలు ఉన్నాయనే అనుమానంతో 2019 అక్టోబర్‌లో తొలిసారిగా నవీద్‌పై ఆస్ట్రేలియా నిఘా వర్గాలు నిఘా పెట్టాయి. ఉగ్రవాదంతో సంబంధమున్న ఇద్దరికీ జైలుశిక్ష పడింది. వీళ్లతో నవీద్‌కు సంబంధం ఉన్నట్లు అప్పట్లో పోలీసులు గుర్తించారు. దీంతో ఇతను సైతం ఉగ్రవాద భావజాలానికి ప్రభావితుడయ్యాడా లేదా అని తెల్సుకునేందుకు 2019 ఏడాదిలో దాదాపు ఆరునెలలపాటు అతని కదలికలపై ఆస్ట్రేలియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ ఆర్గనైజేషన్(ఏఎస్ఐఓ) అధికారులు నిఘా పెట్టారు. అయితే తనపై నిఘా ఉందని ముందే పసిగట్టిన నవీద్ ఏళ్ల తరబడి ఎలాంటి ఉగ్రవాద సంబంధ కార్యకలాపాల్లో పాలుపంచుకోకుండా మంచివాడిలా నటించాడు. దీంతో వేర్పాటువాద లక్షణాలు, ప్రవర్తన ఇతడిలో లేవని భావించి నవీద్‌ను నిఘా వర్గాలు సీరియస్‌గా తీసుకోలేదు. అదను చూసి ఆదివారం ఇలా దుశ్చర్యకు పాల్పడటంతో ఆస్ట్రేలియా నిఘా వ్యవస్థలో లోటుపాట్లపై మరోసారి సమీక్ష అవసరమనే వాదనలు మొదలయ్యాయి. రెండు నెలల క్రితం నవీద్‌ను మేస్త్రీ పని నుంచి ఒక సంస్థ తొలగించింది. ఆ సంస్థ ఇటీవల దివాలా తీయడంతో వ్యయనియంత్రణ చర్యల్లో భాగంగా నవీద్‌ను విధుల నుంచి తప్పించినట్లు తెలుస్తోంది.

నిందితుడు నవీద్ అక్రమ్

15కు పెరిగిన 'సిడ్నీ' మృతులు

సిడ్నీ: పర్వదినంలో మునిగిపోయిన యూదులపై అత్యంత నిర్దయగా రైఫిళ్లతో బుల్లెట్ల వర్షం కురిపించిన దారుణోదంతంలో మరణాల సంఖ్య సోమవారానికి 15కు పెరిగింది. మృతుల్లో పదేళ్ల చిన్నారి నుంచి 87 ఏళ్ల వృద్ధునిదాకా ఉన్నారు. గాయపడిన 42 మందికి సమీప ఆస్పత్రుల్లో చికిత్సనందిస్తున్నారు. యావత్ దేశప్రజలను నిశ్చేష్టులను చేసిన ఈ ఘటన తర్వాత ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణిచేస్తామని ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోనీ అల్బనీస్ సోమవారం ప్రకటించారు.

సైనిక ఒప్పందంపై పుతిన్ సంతకం

మాస్కో: భారత్‌తో కొద్ది నెలల క్రితం రష్యా కుదుర్చుకున్న కీలక సైనిక ఒప్పందంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సోమవారం సంతకం చేశారు. ఈ రెసిప్రోకల్ ఎక్స్ఛేంజ్ లాజిస్టిక్స్ సపోర్ట్ ఒప్పందాన్ని ఆ దేశ ఉభయ సభలూ ఇప్పటికే ఆమోదించాయి. తాజాగా పుతిన్ సంతకంతో అది చట్ట రూపం దాల్చింది. భారత్, రష్యా అవసర సమయాల్లో సైనిక దళాలు, యుద్ధ సామగ్రి, ఆయుధాలు, యుద్ధ వ్యూహాలతో పాటు యుద్ధ నౌకలు, విమానాలను పరస్పరం పంపుకోవడానికి ఇది వీలు కల్పిస్తుంది.

అహ్మద్.. అసలైన హీరో

- కాల్పులు జరుపుతున్న సాజిద్ చేతుల్లోంచి గన్ లాక్కున్న అహ్మద్
- పలువురి ప్రాణాలను కాపాడిన సాహసి
- యువ ఉగ్రవాది దాడిలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రి పాలైన సిరియన్ శరణార్థి

సిడ్నీ: సిడ్నీ బీచ్‌లో అమాయక యూదులపై ఇష్టారీతిగా తుపాకీ గుళ్ల వర్షం కురిపిస్తున్న ఉగ్రవాది సాజిద్‌ను సాహసోపేతంగా నిలువరించిన 43 ఏళ్ల అహ్మద్–అల్–అహ్మద్‌పై ప్రపంచవ్యాప్తంగా ప్రశంసల జల్లు కురుస్తోంది. ధైర్యసాహసాలతో సాజిద్ చేతుల్లోంచి తుపాకీ లాక్కుని పలువురి ప్రాణాలను అహ్మద్ కాపాడారంటూ అతడిని జనం వేనోళ్ల పొగుడుతున్నారు. తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఒక్క ఉదుటున సాజిద్‌పైకి దూకిన వైనం వీడియో ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా సోషల్‌మీడియాలో వైరల్‌గా మారడంతో అతని ధైర్యసాహసాల గురించే ఇప్పుడంతా చర్చించుకుంటున్నారు.

కాపాడే క్రమంలో కన్నుమూశాడని చెప్పు...

దాడి జరిగినప్పుడు ఆదివారం ఉదయం అదే బాండీ బీచ్‌లో అహ్మద్ తన స్నేహితుడితో కలిసి రోడ్డు పక్కన కాఫీ తాగుతున్నాడు. ఉగ్రవాది సాజిద్ అక్కడివారిని పిట్టల్ని కాల్చినట్లు కాల్చి చంపుతుంటే అహ్మద్ హతాశుడయ్యాడు. వెంటనే తేరుకుని ఎలాగైనా సాజిద్‌ను అడ్డుకుందామని నిశ్చయించుకున్నాడు. పక్కనే ఉన్న స్నేహితుడితో.. '' వాడిని అడ్డుకునేందుకు వెళ్తున్నా. ఒకవేళ చనిపోతానేమో. నా కుటుంబాన్ని చూసుకో. అహ్మద్ ఎలా చనిపోయాడని నా వాళ్లు అడిగితే ప్రజల్ని కాపాడేందుకు వెళ్లి ప్రాణాలు అర్పించాడని చెప్పు'' అని అనేసి వెంటనే రంగంలోకి దూకాడు. కారు చాటుగా దాక్కుంటూ నెమ్మదిగా సాజిద్ వద్దకు చేరుకుని వెంటనే అతడి చేతిలోని పెద్దరైఫిల్‌ను పెనుగులాట తర్వాత లాక్కున్నాడు. సాజిద్‌కు రైఫిల్‌ను గురిపెట్టి అక్కడి నుంచి దూరంగా వెళ్లేలా చూశాడు. తర్వాత రైఫిల్‌ను కిందపెట్టేశాడు. అయితే దూరంగా ఉండి కాల్చుతున్న సాజిద్ కొడుకు నవీద్ ఇదంతా చూసి అహ్మద్ పైకి కాల్పులు జరపడం మొదలెట్టాడు. దీంతో పక్కన చెట్టుకు పెట్టిన రైఫిల్‌ను మళ్లీ చేతుల్లోకి తీసుకుని ప్రతిదాడి చేయబోయాడు. అయితే అప్పటికే టెలిస్కోపిక్‌గా సూటిగా కాలుస్తున్న నవీద్ బుల్లెట్ల ధాటికి అహ్మద్ నిలవలేకపోయాడు. నవీద్ పేల్చిన బుల్లెట్లు అహ్మద్ భుజం, చేయి, అరచేతిలోకి దూసుకెళ్లాయి. ఆలోపు పోలీసులు రంగప్రవేశం చేయడంతో అహ్మద్ ప్రాణాలతో బయటపడ్డాడు. అప్పటికే రక్తమోడుతున్న అహ్మద్‌ను పోలీసులు హుటాహుటిన ఆస్పత్రిలో చేర్పించారు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నప్పటికీ నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. న్యూసౌత్‌వేల్స్ అగ్రనేత క్రిస్ మిన్స్‌సహా పలువురు నేతలు, ఉన్నతాధికారులు అహ్మద్‌ను ఆస్పత్రిలో పరామర్శించారు.

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అహ్మద్

గతంలో సైన్యంలో పనిచేసిన అహ్మద్!

అహ్మద్ స్వస్థలం సిరియాలోని ఇడ్లిబ్ పట్టణం. 2006లో శరణార్థిగా ఆస్ట్రేలియాకు వచ్చాడు. ఇతనికి ఇద్దరు కుమార్తెలు. ఇటీవలే ఇతన తల్లిదండ్రులు సైతం సిరియా నుంచి ఇతని వద్దకు వచ్చేశారు. అహ్మద్ సిడ్నీ సమీప సదర్లాండ్‌లో సొంతంగా పండ్ల వ్యాపారం చేస్తున్నారు. అహ్మద్ గతంలో సైన్యంలో పనిచేసినట్లు వార్తలొచ్చాయి. అయితే సిరియాలోని అసద్ అల్ బషీర్ ప్రభుత్వంలోనా లేదంటే ఆస్ట్రేలియాలో సేవలందించారా అనేది తెలియాల్సి ఉంది. ప్రాణాలు ఎదురొడ్డి పలువురిని కాపాడిన అహ్మద్ ఇప్పుడు ఆస్పత్రిపాలవడంతో చికిత్స ఖర్చుల కోసం పలువురు దాతలు ముందుకొచ్చారు. ఆన్‌లైన్‌లో గోఫండ్‌మీ క్యాంపెయిన్ మొదలెట్టారు. ఇప్పటికే దాదాపు రూ. 8.61 కోట్లు విరాళాల రూపంలో వచ్చాయి. ''సైన్యంలో చేసిన నా కుమారుడికి ప్రాణాల విలువ తెలుసు. అందుకే కాపాడేందుకు ఒక్క నిమిషం కూడా ఆలస్యంచేయకుండా పరుగెత్తాడు'' అని అహ్మద్ తండ్రి మొహమ్మద్ ఫతే అన్నారు.

డెడ్ ఎకానమీయా?

- అలాగైతే ఈ రేటింగులెలా వస్తాయి: నిర్మల
- విపక్షాలపై మంత్రి మండిపాటు

న్యూఢిల్లీ: భారత్ డెడ్ ఎకానమీ అయితే గ్లోబల్ ఏజెన్సీలు అంతంత గొప్ప రేటింగులు ఎలా ఇస్తున్నాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ విపక్షాలను ప్రశ్నించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌ను డెడ్ ఎకానమీగా పేర్కొనడంపై కేంద్రం వివరణ ఇచ్చి తీరాలని విపక్షాలు సోమవారం లోక్‌సభలో పట్టుబట్టాయి. దాంతో నిర్మల మాట్లాడారు. విపక్షాల తీరును తీవ్రంగా తప్పుబట్టారు. భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థ అని స్పష్టం చేశారు. సెప్టెంబర్ త్రైమాసికంలో ఏకంగా 8.2 శాతం వృద్ధి సాధించిందని గుర్తు చేశారు. ''భారత ఆర్థిక వ్యవస్థ గతంలో బయటి సాయంపై ఆధారపడేది. అలాంటిది గత పదేళ్లలో బయటి దేశాలకు ఆదర్శంగా మారేలా ఎదిగింది. డెడ్ ఎకానమీ అన్నదే నిజమైతే డీబీఆర్ఎస్, ఎస్ అండ్ పీ, సర్ అండ్ ఐ వంటి ప్రముఖ సంస్థలు మన క్రెడిట్ రేటింగ్‌ను పెంచుతాయా? ఎవరో ఏదో అంటే మనం పట్టించుకోవాలా? ఆరోపణలు చేసేది ఎంత పెద్దవారైనా సరే, గణాంకాలు ఏం చెబుతున్నాయన్నదే చూడాలి. వాటి ఆధారంగానే మాట్లాడాలి'' అంటూ విపక్షాలకు మంత్రి నిర్మల హితవు పలికారు.

రూ. 41 వేల కోట్ల వ్యయానికి లోక్ సభ ఆమోదం

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పలు కీలక శాఖలకు సంబంధించి రూ.41,455 కోట్ల మేరకు అదనపు వ్యయానికి లోక్‌సభ అనుమతి మంజూరు చేసింది. ఇందుకు సంబంధించిన సప్లిమెంటరీ డిమాండ్స్ ఫర్ గ్రాంట్‌లను సోమవారం ఆమోదించింది. దీన్ని బడ్జెట్ రూపకల్పనలో అసమర్థతగా విపక్ష ఎంపీలు చేసిన విమర్శలను మంత్రి నిర్మల తిప్పికొట్టారు. బాధ్యతాయుత ప్రభుత్వానికి ఇలాంటి సప్లిమెంటరీ డిమాండ్లు చాలా అవసరమన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎరువుల కొరత లేకుండా అన్ని జాగ్రత్తలూ తీసుకుంటామని చెప్పారు.

సభలో పలు కీలక బిల్లులు

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం సోమవారం లోక్‌సభలో పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టింది. ఇప్పటి వరకు పూర్తిగా ప్రభుత్వ నియంత్రణలోనే ఉన్న పౌర అణు రంగంలోకి ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యానికి దారులు పరిచే బిల్లు కూడా ఉంది. ది సస్టెయినబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా(శాంతి) బిల్లును అణుశక్తి చట్టం–1962, సివిల్ లయబిలిటీ ఫర్ న్యూక్లియర్ డ్యామేజీ చట్టం–2010 స్థానంలో ప్రవేశపెట్టింది. వర్సిటీలు, ఇతర ఉన్నత విద్యాసంస్థలకు మరింత స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించేందుకు ఉద్దేశించిన వికసిత్ భారత్ శిక్షా అధిష్టాన్ బిల్లు కూడా ప్రవేశపెట్టింది. కాలం చెల్లిన 71 చట్టాలను రద్దు చేసేందుకు ఉద్దేశించిన ది రిపీలింగ్ అండ్ అమెండింగ్ బిల్లు–2025ను న్యాయ మంత్రి అర్జున్ రామ్ మెఘ్వాల్ ప్రవేశపెట్టారు.

వరకట్న వ్యతిరేక చట్టాలకు కోరల్లేవు

సుప్రీం కోర్టు వ్యాఖ్య

న్యూఢిల్లీ: వరకట్న భూతాన్ని సమూలంగా రూపుమాపడం తక్షణావసరం అని అత్యున్నత న్యాయస్థానం సోమవారం అభిప్రాయపడింది. అయితే వరకట్న వ్యతిరేక చట్టాలు ఆచరణలో పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నాయి. పైగా తరచూ వాటి దుర్వినియోగం జరుగుతుండటం మరో ఆందోళనకర పరిణామం. దాంతో మన దేశంలో వరకట్న దురాచారం ఇప్పటికీ నిర్నిరోధంగా కొనసాగుతూనే ఉందని న్యాయమూర్తులు జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ కోటీశ్వర్ సింగ్‌ల ధర్మాసనం ఆవేదన వెలిబుచ్చింది. 24 ఏళ్లనాటి వరకట్న హత్య కేసులో ధర్మాసనం తీర్పు వెలువరించింది. ఇద్దరు నిందితులను అలహాబాద్ హైకోర్టు నిర్దోషులుగా ప్రకటించడాన్ని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. వారికి జీవిత ఖైదు విధించడమే సరైనదని ధర్మాసనం తన తీర్పులో పేర్కొంది. 'కేవలం కలర్ టీవీ, మోటార్ సైకిల్, రూ.25 వేలు ఇవ్వలేదని నవ వధువును కిరాతకంగా పొట్టన పెట్టుకున్నారు. అయితే నిందితుల్లో మహిళకు ఇప్పుడు 94 ఏళ్లు గనుక ఆమెకు తీర్పు అమలు కాబోదు. రెండో వ్యక్తి మాత్రం 4 వారాల్లో లొంగిపోవాలి' అని ఆదేశించింది. వరకట్న దురాచారం విషయమై కేంద్ర రాష్ట్రాలకు, దిగువ కోర్టులకు ఈ సందర్భంగా పలు నిర్దేశాలు చేసింది. పెండింగ్ లో ఉన్న వరకట్న హత్యలు (సెక్షన్ 304–బి), భర్త, అత్తింటివారి హింస (398–ఏ) కేసులపై హైకోర్టులు మరింతగా దృష్టి పెట్టాలి. వరకట్నం సాంఘిక దురాచారమని మన భావితరాలకు తెలియాలి. ఆ మేరకు బాలల్లో అవగాహన కలిగేలా విద్యా ప్రణాళికల్లో కేంద్రం, రాష్ట్రాలు అవసరమైన మార్పులు చేయాలి. చట్టం పేర్కొన్న మేరకు వరకట్న నిషేధ అధికారులను రాష్ట్రాలన్నీ తక్షణం నియమించాలి. వారికి అవసరమైన అన్ని అధికారాలు, సాధన సంపత్తి కట్టబెట్టాలి. వారిని సంప్రదించాల్సిన ఫోన్ నంబరు, మెయిల్ ఐడీలను అందరికీ తెలిసేలా విస్తృతంగా ప్రచారం చేయాలి. వరకట్న కేసులను విచారించే పోలీసు, న్యాయాధికారులకు ఇందుకు సంబంధించిన అంశాలపై తరచూ శిక్షణ ఇవ్వాలి' అని సూచించింది.

సాక్షి
గుంటూరు
మంగళవారం । 16 । డిసెంబర్ । 2025

పులిచింతల ప్రాజెక్టు సమాచారం

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టుకు ఎగువ నుంచి నీటి విడుదల నిలిచింది. దిగువకు 2400 క్యూసెక్కులు వదులుతున్నారు. ప్రస్తుత నీటి నిల్వ 42.0293 టీఎంసీలు.

నిమ్మకాయల ధరలు

తెనాలి: తెనాలి మార్కెట్ యార్డులో సోమవారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.1200, గరిష్ట ధర రూ.1800, మోడల్ ధర రూ.1500 వరకు పలికింది.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం సోమవారం 572.60 అడుగులకు చేరింది. శ్రీశైలం నుంచి 50,710 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది.

న్యూస్‌రీల్

అమరజీవి త్యాగం మరువలేనిది

గుంటూరు ఎడ్యుకేషన్: అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా పేర్కొన్నారు. సోమవారం పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా జెడ్పీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో వి.జ్యోతిబసు, అకౌంట్స్ అధికారి శామ్యూల్ పాల్, ఏపీ పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు నిర్మల భారతి, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఏఎన్‌యూలో ఆధునిక ఎలక్ట్రికల్ మెషీన్స్ ల్యాబ్

ఏఎన్‌యూ(పెదకాకాని): విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను మరింతగా అభివృద్ధి చేసుకోవడం అత్యవసరమని వర్సిటీ వీసీ ఆచార్య కె. గంగాధరరావు అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్, టెక్నాలజీ కాలేజీ పరిధిలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఈఈఈ) విభాగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఎలక్ట్రికల్ మెషీన్స్ ల్యాబ్‌ను వీసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంగాధరరావు మాట్లాడుతూ త్వరలోనే యూనివర్సిటీలో సోలార్ టెస్టింగ్ ల్యాబ్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నూతనంగా ఏర్పాటైన ల్యాబ్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని విద్యా, పరిశోధన రంగాల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

రైల్వే డివిజన్‌లో జాతీయ స్థాయి పెన్షన్ అదాలత్

లక్ష్మీపురం (గుంటూరు వెస్ట్): గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో పదవీ విరమణ చేసిన ఉద్యోగుల ఫిర్యాదుల పరిష్కారానికి జాతీయ స్థాయి పెన్షనర్ అదాలత్ ఉపయోగపడుతుందని డీఆర్‌ఎం సుథేష్ణసేన్ పేర్కొన్నారు. గుంటూరు పట్టాభిపురంలోని డీఆర్‌ఎం కార్యాలయంలో జాతీయస్థాయిపెన్షన్ అదాలత్ కార్యాక్రమాన్ని సోమవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. పెన్షన్ అదాలత్‌ను విజయవంతంగా నిర్వహించడం ద్వారా పదవీ విరమణ చేసిన ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో గుంటూరు డివిజన్ ముందుండి పనిచేస్తూ వారి సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. అనంతరం అదాలత్‌లో 19 ఫిర్యాదులు నమోదు కాగా, సంబంధిత విభాగాల అధికారుల సమన్వయంతో 10 ఫిర్యాదులు వేదిక వద్దనే పరిష్కరించారు. మిగిలిన వాటిని తక్షణమే పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను డీఆర్‌ఎం ఆదేశించారు. ఏడీఆర్‌ఎం, చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్, సీనియర్ డివిజనల్ ఫైనాన్స్ మేనేజర్, సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌యూలో ఎల్‌ఎల్‌బీ పరీక్ష ఫలితాలు విడుదల

ఏఎన్‌యూ(పెదకాకాని): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఎల్‌ఎల్‌బీ రెండవ సెమిస్టర్, ఆరవ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్టు సోమవారం సీఈ ఆలపాటి శివప్రసాద్ వెల్లడించారు. ఈ ఏడాది సెప్టెంబరులో జరిగిన ఎల్‌ఎల్‌బీ రెండవ సెమిస్టర్, ఆరవ సెమిస్టర్ రెగ్యులర్‌కు 1044 మంది విద్యార్థులు హాజరు కాగా వారిలో 755 మంది ఉత్తీర్ణులయ్యారు. అలానే ఎల్‌ఎల్‌బీ రెండవ సెమిస్టర్ రెగ్యులర్‌కు 550 మంది హాజరు కాగా వారిలో 479 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. రీవాల్యుయేషన్‌కు ఈనెల 26వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను ఈ నెల 27 లోగా పీజీ కో–ఆర్డినేటర్ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఒక్కొక్క సబ్జెక్ట్‌కు రూ. 2070 చొప్పున చెల్లించాలన్నారు. పర్సనల్ వెరిఫికేషన్ జిరాక్స్ ఆన్సర్ బుక్‌లెట్ ఫీజు రూ. 2190 చెల్లించాలని తెలియజేశారు. పూర్తి వివరాలు విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్‌లో చూడవచ్చన్నారు.

జెండా ఊపుతున్న పోతిన మహేష్, అంబటి మురళీకృష్ణ, వనమా వజ్రబాబు, షేక్ నూరి ఫాతిమా

గుంటూరు నగరంలో ర్యాలీలో ప్రసంగిస్తున్న అంబటి రాంబాబు, పక్కన మోదుగుల, బాల వజ్రబాబు అంబటి మురళీకృష్ణ, అన్నాబత్తుని, బలసాని తదితరులు

గుంటూరు లాడ్జి సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ శ్రేణుల ర్యాలీకి మద్దతుగా ప్లకార్డులు ప్రదర్శిస్తున్న మహిళలు

కుట్రల పాలనపై సంతక గర్జన

వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిరసన వెల్లువ

భారీ ర్యాలీలో మంగళగిరి సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, పార్టీ శ్రేణులు

- చంద్రబాబు సర్కారుపై నిరసన గళమెత్తిన వైఎస్సార్ సీపీ
- 'కోటి సంతకాల' కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీ
- పార్టీ జిల్లా కార్యాలయం నుంచి లాడ్జి సెంటర్ వరకు ప్రదర్శన
- పెద్ద ఎత్తున తరలివచ్చిన వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు

గుంటూరులో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు

సాక్షి ప్రతినిధి, గుంటూరు/ పట్నంబజారు (గుంటూరు తూర్పు): బృందావన్ గార్డెన్స్ పార్టీ జిల్లా కార్యాలయం నుంచి వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు, మాజీ ఎంపీ, ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల పరిశీలకులు మోదుగుల వేణుగోపాలరెడ్డి, ఎమ్మెల్సీలు చంద్రగిరి ఏసురత్నం, మురుగుడు హనుమంతరావు, పార్టీ గుంటూరు పార్లమెంట్ పరిశీలకుడు పోతిన మహేష్, పార్టీ నగర అధ్యక్షురాలు, గుంటూరు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరిఫాతిమా, నియోజకవర్గాల సమన్వయకర్తలు అన్నాబత్తుని శివకుమార్ (తెనాలి), దొంతిరెడ్డి వేమారెడ్డి (మంగళగిరి), అంబటి మురళీకృష్ణ (పొన్నూరు), వనమా బాల వజ్రబాబు (తాడికొండ), బలసాని కిరణ్‌కుమార్ (ప్రత్తిపాడు)ల ఆధ్వర్యంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ముందుగా ఆయా నియోజకవర్గాల నుంచి భారీ బైక్ ర్యాలీలతో జిల్లా పార్టీ కార్యాలయానికి వారు చేరుకున్నారు. జిల్లా పార్టీ కార్యాలయం నుంచి కోటి సంతకాల పత్రాలను తాడేపల్లిలోని కేంద్ర పార్టీ కార్యాలయానికి తీసుకెళ్లి అందజేశారు.

విద్యార్థులు, యువత జోరు

ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ నుంచి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి ఈ నెల 10 తేదీన జిల్లా పార్టీ కార్యాలయానికి చేరుకున్న 4.78 లక్షల సంతకాల పత్రాలను లారీలోకి ఎక్కించి, పార్టీ నేతలు ప్రదర్శనగా బయలుదేరారు. భారీ బైక్ ర్యాలీ, డీజేలో వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాటతో యువత, విద్యార్థులు ముందుకు సాగారు. పార్టీ నేతలు, ఎమ్మెల్సీలు, సమన్వయకర్తలు, నాయకులు వారిని ముందుండి నడిపించారు. బృందావన్ గార్డెన్స్‌లో ప్రారంభమైన ప్రదర్శన లక్ష్మీపురంలోని మదర్ థెరిస్సా విగ్రహం మీదుగా లాడ్జి సెంటర్‌లోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీఈసీ సభ్యులు ఎస్ఎం జియాఉద్దీన్, మందపాటి శేషగిరిరావు, రాష్ట్ర కార్యదర్శులు నిమ్మకాయల రాజనారాయణ, షేక్ గులాం రసూల్, షేక్ మస్తాన్‌వలి, యార్లగడ్డ మదన్‌మోహన్‌రెడ్డి, పార్టీ నేతలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు తాడిబోయిన వేణుగోపాల్, పఠాన్ సైదాఖాన్ సీడీ భగవాన్, వంగల వలివీరారెడ్డి, గెడ్డేటి సురేంద్ర, శేషగిరి పవన్‌కుమార్, ఉడుముల పిచ్చిరెడ్డి, అప్సర్, సీహెచ్ వినోద్, సూరసాని వెంకటరెడ్డి, పఠాన్ అబ్దుల్లాఖాన్, నందేటి రాజేష్, కళ్ళం హరికృష్ణారెడ్డి, కొరిటిపాటి ప్రేమ్‌కుమార్, పల్లపు మహేష్, యేటి కోటేశ్వరరావు యాదవ్, బుర్రముక్కు వేణుగోపాల్‌రెడ్డి, చింతపల్లి రమణ, ఆలా కిరణ్, తంగిరాల యిర్మియా, లియాఖత్ అలీ, ఓర్సు శ్రీనివాసరావు, బత్తుల దేవానంద్, ఫిరోజ్, భాగ్యారావు, సింగు నరసింహారావు, దూపాటి అనిల్, ప్రభు, అంకాలు, సూరజ్, పిల్లి మేరీ, పార్టీ నేతలు, కార్పొరేటర్‌లు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా ప్రజల మద్దతు

ఈ సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నేపథ్యంలో ప్రజలకు వాస్తవాలను వివరించారు. పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ఎంతో కష్టపడ్డారన్నారు. తెనాలిలో 75 వేలు, గుంటూరు తూర్పులో 65 వేలు, గుంటూరు పశ్చిమలో 74,763, మంగళగిరిలో 66,296, పొన్నూరులో 65 వేలు, ప్రత్తిపాడులో 68 వేలు, తాడికొండలో 63 వేల సంతకాలతో కలిపి మొత్తం గుంటూరు జిల్లాలో 4,78,059 సంతకాలు పూర్తి అయ్యాయని అంబటి చెప్పారు. 10వ తేదీన నియోజకవర్గాల నుంచి జిల్లా పార్టీ కార్యాలయానికి సంతకాల పత్రాలు చేరాయన్నారు. జిల్లా పార్టీ కార్యాలయం నుంచి భారీ ఊరేగింపు నడుమ కేంద్ర పార్టీ కార్యాలయానికి సంతకాల పత్రాలు చేర్చేందుకు బయలుదేరామని తెలిపారు. రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు కోటి సంతకాల కార్యక్రమం చేపడితే.. కోటిన్నర మంది స్వచ్ఛందంగా సంతకాలు చేశారని తెలిపారు.

వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని సీతానగరం విజయకీలాద్రి వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రిదండి చిన్నజీయర్ స్వామి మాట్లాడుతూ జనవరి నెలలో విజయకీలాద్రి 9వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నామని పేర్కొన్నారు. విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై శ్రీ విఘ్న విమోచన హనుమాన్ 27 అడుగుల ఏకశిలా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠామహోత్సవం మార్చి 6 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్వాహకులు పురాణం వెంకటాచార్యులు తదితరులు పాల్గొను.



ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న త్రిదండి చిన్న జీయర్‌స్వామి

పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయం

పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, జేసీ అశుతోష్ శ్రీవాస్తవ తదితరులు

గుంటూరు వెస్ట్: అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆత్మగౌరవం, స్వాభిమానానికి ప్రతీకగా అమరజీవి నిలిచారన్నారు. అమరజీవి ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని తెలిపారు. అనంతరం డీఆర్వో షేఖ్ ఖాజా వలి, జెడ్పీ సీఈఓ వి.జ్యోతి బసు, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజినీర్ కె.కల్యాణ చక్రవర్తి, డీఎస్ఓ పి.కోమలి పద్మ, ఉద్యాన శాఖ ఉప సంచాలకులు రవీంద్ర బాబు, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి. విజయ లక్ష్మి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారి జి.శ్రీనివాస్ తదితరులు కూడా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించారు.

పీజీఆర్ఎస్‌కు అధికారులు రావాల్సిందే

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి అధికారులు తప్పకుండా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు అందించిన అర్జీలను వారు సంతృప్తి చెందేలా పరిష్కరించాలన్నారు. నిర్దేశించిన అధికారి కచ్చితంగా ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి క్షేత్ర స్థాయిలో పరిస్థితులను విచారించి చర్యలు తీసుకోవాలన్నారు. సకాలంలో అర్జీలను పరిష్కరించేలా జిల్లాస్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సూచనలు అందించాలన్నారు. 260 అర్జీలను కలెక్టర్, డీఆర్వో షేఖ్ ఖాజావలి, ఆర్డీఓ కె.శ్రీనివాసరావు, డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీకుమారి, సీపీఓ శేషశ్రీ, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి. సత్యనారాయణ, జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు.

విద్యార్థినికి దండనపై యంత్రాంగం నిర్లక్ష్యం

- బాత్రూం డోర్ కొట్టిందని మోకాళ్లపై కూర్చోబెట్టిన టీచర్
- ప్రైవేటు పాఠశాలపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు
- చర్యలు తీసుకున్నామంటూ ఫిర్యాదు మూసివేసిన వైనం

గుంటూరు ఎడ్యుకేషన్ : మూడో తరగతి చదువుతున్న విద్యార్థిని టాయిలెట్‌కు వెళ్లేందుకు బాత్రూం డోర్ కొట్టిందని మోకాళ్లపై కూర్చోబెట్టిన సంఘటనపై చర్యలు తీసుకోవడంలో విద్యాశాఖాధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. గత నెల 17న జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్‌లో ఇచ్చిన ఫిర్యాదుకు దిక్కు లేకుండా పోయింది. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదును పరిష్కరించినట్లుగా పేర్కొంటూ క్లోజ్ చేయడంతో తిరిగి విద్యార్థిని తల్లిదండ్రులు సోమవారం గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసేందుకు వచ్చారు. గుంటూరు నగరం పట్టాభిపురంలోని జీకేఆర్ హైస్కూల్లో 3వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని అర్జంటుగా టాయిలెట్‌కు వెళ్లాల్సి రావడంతో పాఠశాలలోని బాత్రూంకు వెళ్లింది. అయితే బాత్రూం ఖాళీ లేకపోవడంతో లోపల ఉన్న వారిని త్వరగా బయటకు రావాలని పిలిచేందుకు తలుపు తట్టింది. ఈ సంఘటన గమనించిన పాఠశాలలోని ఒక టీచర్ విద్యార్థిని పెద్ద తప్పిదం చేసినట్లుగా భావించి, చెంపపై దెబ్బ కొట్టడంతోపాటు మోకాళ్లపై కూర్చోబెట్టారు. ఈ విధంగా గంటన్నర సేపు విద్యార్థిని మోకాళ్లపై కూర్చునట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అనంతరం జరిగిన సంఘటనపై ఫిర్యాదు చేసేందుకు వచ్చిన తల్లిదండ్రులతో పాఠశాల యాజమాన్యం వాగ్వాదానికి దిగింది. బాలిక తల్లి సంకు త్రిలోచనకు ముగ్గురు పిల్లలు కాగా, ఇదే పాఠశాలలో చదువుతున్నారు. ఈ సంఘటన జరిగిన మరుసటి రోజు నుంచి వారిని పాఠశాలకు రానివ్వకుండా యాజమాన్యం అడ్డుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణ జరపాల్సిన విద్యాశాఖాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారు. క్షేత్రస్థాయిలో పాఠశాలకు వెళ్లి విచారణ జరపాల్సిన అధికారులు ఇవేమీ చేయకుండానే ఫిర్యాదు పరిష్కరించామని చెప్పి ఫిర్యాదును మూసివేశారు. సమస్య పరిష్కారం కాకపోవడంతో తల్లిదండ్రులు మళ్లీ ఫిర్యాదు చేసేందుకు సోమవారం గ్రీవెన్స్‌కు వచ్చారు. గ్రీవెన్స్‌లో ఇచ్చిన ఫిర్యాదును పరిష్కరించినట్లుగా జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీం బాషా పేరుతో సంబంధిత విద్యార్థిని తల్లికి పోస్టులో లేఖ పంపారు. విద్యార్థిని తల్లిదండ్రులు ఇచ్చిన సెల్‌ఫోన్‌కు పలుమార్లు ఫోన్ చేసినా స్పందించలేదని లేఖలో పేర్కొన్నారు.

బ్యాంకులో అక్రమాలపై విచారణ జరపాలి

సహకార బ్యాంకుల్లో అవినీతి ఆరోపణలపై సరైన విచారణ లేకుండా ఉద్యోగులపై చర్యలు తీసుకుంటున్నారు. కేసుల్లో సంబంధం లేని వ్యక్తులను సైతం వేధిస్తున్నారు. కొందర్ని పోలీస్ స్టేషన్లకు తీసుకెళ్లి కొడుతున్నారు. దీనివల్ల ఉద్యోగుల మనోస్థైర్యం దెబ్బతింటోంది. సక్రమంగా విచారించి అసలు దోషులను గుర్తించాలి. రాజకీయ ప్రేరేపిత అంశాల్లో ఉద్యోగులను ఇబ్బంది పెట్టవద్దని మనవి.

– గుంటూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అసోసియేషన్ నాయకులు

జీజీహెచ్‌లో ఇబ్బందులు

జీజీహెచ్‌లో కాలు సర్జరీ చేశారు. ఆపరేషన్ తర్వాత కనీసం మంచి మంచం కూడా ఇవ్వలేదు. ఎన్టీఆర్ వైద్య సేవ కోసం వార్డుకు వెళితే అక్కడ సిబ్బంది రూ.500 లంచం అడిగారు. ఆరోగ్య మిత్ర కూడా మరో రూ.500 అడిగారు. వైద్యులు సర్జరీ బాగా చేసినా ఎన్టీఆర్ వైద్య సేవ సిబ్బంది దురుసుగా ప్రవర్తించి, లంచాలు అడుగుతూ పేదలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

– సీహెచ్ శ్రీనివాసరావు, గుంటూరు

మిర్చి యార్డు సమాచారం
(సోమవారం ధరలు)

వచ్చిన బస్తాలు	44,546
అమ్మకాలు	42,214
నిల్వ	8,595

నాన్ ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)

334	10,000–17,000
నంబరు–5	11,500–15,400
273	10,500–14,000
341	10,500–16,500

ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)

334	10,500–16,700
నంబరు–5	11,000–15,300
341	11,000–16,400
4884	11,000–14,300
సూపర్–10	12,000–16,500

నాన్ ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	10,000 – 15,600
బాడిగ–355	10,500 – 16,500
దేవనూరు డీలక్స్	11,000 – 16,600
ఆర్మూర్	10,000 – 12,500
తాలుకాయలు	5,000 – 6,800

ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	11,000–14,800
బాడిగ – 355	10,000–16,400
దేవనూరు డీలక్స్	10,500–15,800
తాలు	5,200 – 6,600

–కొరిటెపాడు (గుంటూరు)

సాహిత్యంలో రారాజు కొసరాజు

ఆధ్యాత్మిక ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు

నగరంపాలెం(గుంటూరు ఈస్ట్) : కొసరాజు సాహిత్యం ద్వారా ఆయన వ్యక్తిత్వం ఎవరెస్ట్ శిఖరమంతా ఉన్నతంగా వెలుగుతుందని మహా సహస్రావధాని ప్రవచన కిరీటి డాక్టర్ గరికపాటి నరసింహారావు అన్నారు. సోమవారం గుంటూరులోని జేకేసీ కళాశాల సమావేశ మందిరంలో తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా), తానా ప్రపంచ సాహిత్య వేదిక, మనసు ఫౌండేషన్ సంయుక్తంగా సాహిత్య పరిశోధకులు పారా అశోక్ కుమార్ నేతృత్వంలో రూపొందిన కొసరాజు సర్వలభ్య రచనల సంకలనం పుస్తకావిష్కరణ సభ జరిగింది. తొలుత ఈ గ్రంథాన్ని ఊరేగింపుగా సభా ప్రాంగణానికి తీసుకొచ్చారు. అనంతరం కొసరాజు జీవిత మాలికపై ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను అతిథులు ప్రారంభించి, కొసరాజు విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు.

■ డాక్టర్ గరికపాటి మాట్లాడుతూ రైతు అన్నదాత అయితే కవి జ్ఞానదాత అని అన్నారు. సరస్వతిదేవి కటాక్షంతో సినీ గేయ రచయితగా, సాహిత్యంలో గ్రంథకర్తగా కొసరాజు ప్రఖ్యాతిగాంచారని పేర్కొన్నారు.

పుస్తకావిష్కరణలో గరికపాటి, నటుడు సుమన్, రామజోగయ్యశాస్త్రి తదితరులు

■ సినీ గేయ రచయిత రామజోగయ్య శాస్త్రి మాట్లాడుతూ డాక్టర్ కొసరాజు రచనలు తమలాంటి వారికి స్ఫూర్తిదాయకమని అన్నారు.

■ మనసు ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మన్నం వెంకటరాయుడు మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా మూడు కోట్ల పేజీల సాహిత్యాన్ని, రచనలను డిజిటలైజేషన్ చేశామని చెప్పారు.

■ సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ తోటకూర ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ సాహిత్య వేదిక ద్వారా గత పదేళ్లుగా తెలుగు సాహిత్య వెలుగులను ప్రపంచానికి తెలియజేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.

■ సినీ నటుడు సుమన్ మాట్లాడుతూ కొసరాజు అనేక మంచి గీతాలను అందించారని అన్నారు.

కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ జాగర్లమూడి మురళీమోహన్, పత్తిపాటి దేవర్షమ్మ, చలసాని అనూరాధ, కస్తల పద్మ, డాక్టర్ కొసరాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అమరజీవికి జిల్లా ఎస్పీ ఘననివాళి

నగరంపాలెం: ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు చిరస్మరణీయులని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. సోమవారం అమరజీవి శ్రీపొట్టిశ్రీరాములు వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయ (డీపీఓ) ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటులో పొట్టిశ్రీరాములు కీలకపాత్ర పోషించారన్నారు. ప్రాణాలను సైతం ఏమాత్రం ఖాతారుచేయకుండా ఆంధ్ర ప్రజల ఆకాంక్షల సాధనకై అహింసాయుత దీక్షతో పోరాడి చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు బాటలు వేశారన్నారు. జిల్లా ఏఎస్పీ (పరిపాలన) జీవీ రమణమూర్తి, కార్యాలయ ఏఓ వెంకటేశ్వరరావు, ఎస్‌బీ డీఎస్పీ శ్రీనివాసులు పలువురు సీఐలు, ఆర్ఐలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్జీ రంగా వర్సిటీలో ...

గుంటూరు రూరల్: ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన యోధుడు అమరజీవి పొట్టి శ్రీరాములని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మిదేవి తెలిపారు. సోమవారం పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని నగర శివారు లాంఫాంనందున్న విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వీసీ మాట్లాడుతూ తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో రీసెర్చ్ డైరెక్టర్ పీవీ సత్యనారాయణ, పీజీ డీన్ డాక్టర్ ఏవీ రమణ, కంట్రోలర్ డాక్టర్ బి. ప్రసాద్, అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ డీన్ డాక్టర్ ఎ. మణి, అగ్రికల్చర్ డీన్ డాక్టర్ శ్రీనివాసరావు, లైబ్రేరియన్ జి. కరుణ సాగర్, జాయింట్ రిజిస్ట్రార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పొట్టిశ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

పొట్టి శ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విశ్వవిద్యాలయం అధికారులు

రైల్వే పెన్షన్ అదాలత్ బహిష్కరణ

గుంటూరు మెడికల్: దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజన్ పరిపాలన విభాగంలో సోమవారం నిర్వహించిన పెన్షన్ అదాలత్‌ను ది రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు బహిష్కరించారు. సోమవారం జరిగిన పెన్షన్ అదాలత్‌లో ఒక పెన్షనర్ల సంఘానికి అనుమతి ఇచ్చి, తమ సంఘానికి అనుమతి ఇవ్వకపోవడంతో బహిష్కరించామని అసోసియేషన్ డివిజనల్ ప్రెసిడెంట్ కె.నారాయణ రెడ్డి, సెక్రటరీ ఎల్.రాఘవబాబు తెలిపారు. గుంటూరు డివిజన్‌లో పనిచేస్తున్న ప్రధాన పెన్షన్‌ల సంఘాల్లో తమ సంఘం ఒకటని పేర్కొన్నారు. 300 మంది కంటే ఎక్కువ మంది సభ్యులు ఉన్నారని పేర్కొన్నారు. భవిష్యత్తు పెన్షన్ అదాలత్‌లలో అన్ని గుర్తింపు పొందిన పెన్షనర్ల సంఘాలు పాల్గొనేందుకు, అభిప్రాయాలు తెలియజేసేందుకు సమాన అవకాశాలు ఇవ్వాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా తమ సంఘం పాల్గొనకుండా ఉండేందుకు కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అరండల్‌పేటలో జరిగిన సమావేశంలో సుధాకర్, కోశాధికారి ఆదినారాయణరెడ్డి, చెన్నయ్య, కోటేశ్వరరావు, శివరామ్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ నేతలు

మార్కెట్ యార్డు పాలక వర్గం బాధ్యతల స్వీకారం

బాధ్యతలు స్వీకరిస్తున్న చైర్మన్ కేశవరావు

ఫిరంగిపురం: మండలంలోని రేపూడి గ్రామంలోని ఫిరంగిపురం వ్యవసాయ మార్కెట్ యార్డు పాలకవర్గం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వం నూతన పాలక వర్గాన్ని నియమించింది. మార్కెట్ యార్డు చైర్మన్‌గా యర్రగుంట్లపాడు జనసేన పార్టీకి చెందిన తదవర్తి కేశవరావు, వైస్ చైర్మన్‌గా షేక్.జానీబేగం, డైరెక్టర్లుగా టి.బ్రహ్మారెడ్డి, జి.జోజప్ప, పి.శౌరి, ఎస్‌కే సాహేదా.ఎస్,శ్రీలక్ష్మి, ఎన్.స్వప్న, పి.రామకోటేశ్వరరావు, చైతన్యలు బాధ్యతలు స్వీకరించారు. వారిని పలువురు నాయకులు అభినందించారు.

రైల్వే వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో డివిజన్‌కు రజత పతకం

క్రీడాకారుడు శివరామకృష్ణ యాదవ్‌ను అభినందించిన డీఆర్ఎం

లక్ష్మీపురం: దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఈనెల 3వ తేదీ నుంచి 6 వరకు నిర్వహించిన ఆల్ ఇండియా రైల్వే వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్‌లో గుంటూరు రైల్వే డివిజన్‌లో కమర్షియల్ క్లర్క్ కమ్ టిక్కెట్ క్లర్క్ ఎ.శివరామకృష్ణ యాదవ్ రజత పతకం దక్కించుకోవడం అభినందనీయం అని డివిజన్ డీఆర్ఎం సుథేష్ణ సేన్ అన్నారు. గుంటూరు పట్టాభిపురంలోని డీఆర్ఎం కార్యాలయంలో వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్‌లో వెండి పతకం దక్కించుకున్న శివరామకృష్ణ యాదవ్‌ను సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా డీఆర్ఎం మాట్లాడుతూ తూర్పు కోస్ట్ రైల్వే, విశాఖపట్నంలో చాంపియన్‌షిప్ నిర్వహించడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా భారతీయ రైల్వేలకు చెందిన వెయిట్ లిఫ్టర్లు ఈ పోటీల్లో పాల్గొనగా 88 కిలలో విభాగంలో గుంటూరు డివిజన్‌కు చెందిన ఉద్యోగి శివరామకృష్ణ యాదవ్ వెండి పతకం కైవసం చేసుకోవడం అభినందనీయమన్నారు. డివిజన్ ఉద్యోగులు క్రీడల్లో చురుగ్గా పాల్గొని, డివిజన్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాల్సిందిగా కోరారు.

రజతం సాధించిన డివిజన్ ఉద్యోగి శివరామకృష్ణ యాదవ్‌ను అభినందిస్తున్న డీఆర్ఎం సుథేష్ణ సేన్

క్లుప్తంగా

18 నుంచి రాష్ట్రస్థాయి యువజనోత్సవాలు

గుంటూరు వెస్ట్: రాష్ట్ర స్థాయి యువజనోత్సవం, ఆంధ్ర యువ సంకల్ప్–2కే25 కార్యక్రమాన్ని ఈ నెల 18,19, 20వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, యువజన సేవల శాఖ ఆధ్వర్యంలో తాడేపల్లి సమీపంలోని వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రవాణా, యువజన సేవలు, క్రీడల శాఖ మంత్రి ఎం. రాంప్రసాద్ రెడ్డి ప్రారంభిస్తారన్నారు. మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని తెలిపారు.

దాడి కేసులో వ్యక్తి అరెస్టు

తాడికొండ: 2023లో జరిగిన కేసులో మంగళగిరి మండలం చినకాకానికి చెందిన లోకేష్ అనే వ్యక్తిని అరెస్టు చేసిన ఘటన తుళ్ళూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఆదివారం రాత్రి గుట్టుచప్పుడు కాకుండా పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు సోమవారం అరెస్టు చూపి రిమాండ్‌కు తరలించారు. 2023లో మూడు రాజధానుల శిబిరం వద్ద జరిగిన దాడిలో నిందితుడు ఉన్న కొంకలవాని లోకేష్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తుళ్ళూరు పోలీసులు తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మంగళగిరి టౌన్: మంగళగిరి పట్టణం నాంచారమ్మ ప్రాంగణంలో ఉన్న శ్రీ భద్రావతి సమేత భావనా ఋషి స్వామివార్ల దేవాలయంలో పల్నాడు జిల్లా రెంటచింతల మండలం సత్రశాల శ్రీ భద్రమార్కండేయ పద్మశాలీ అన్నదాన సేవా సంఘం కమిటీ ముద్రించిన 2026 క్యాలెండర్‌ను అఖిల భారత పద్మశాలీ సంఘం జాతీయ కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు ఆవిష్కరించారు. అన్నదాన సేవా సంఘం గౌరవ అధ్యక్షులు చిన్నవీరయ్య, మాజీ కౌన్సిలర్ బట్టు సదానంద శాస్త్రి, సత్రం అధ్యక్షులు వెంకట కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

రబీ సీజన్‌కు సరిపడా యూరియా

జేడీఏ పద్మావతి

కొరిటెపాడు(గుంటూరు వెస్ట్) : రబీ సీజన్‌లో గుంటూరు జిల్లాలో అన్ని పంటలకు 55,840 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం అని ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందనిన జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు ఎం.పద్మావతి సోమవారం తెలిపారు. ఈనెల చివరి నాటికి జిల్లాకు 24,996 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంది. ఇప్పటికే 28,084 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. ఈనెలాఖరు నాటికి మరో 8వేల మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రానున్నట్లు తెలిపారు. రాబోయే 21 రోజులకుగాను 7వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ప్రస్తుతం 12,392 మెట్రిక్ టన్నుల యూరియాను సొసైటీ, రైతు సేవా కేంద్రాలు, మార్కెట్ గోదాములు, రిటైర్, హోల్‌సేల్ కంపెనీ గోదాముల్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రబీ సీజన్‌లో ఇప్పటికే 18,892 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు విక్రయించినట్లు పేర్కొన్నారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు బస్తాపై ముద్రించిన ఎమ్మార్పీ ధరలు చూసుకుని దాని ప్రకారం చెల్లించి తప్పనిసరిగా డీలరు నుంచి రశీదు పొందాలని సూచించారు.

విజ్ఞాన్ యూనివర్సిటీకి పరిశోధనా ప్రాజెక్ట్ మంజూరు

చేబ్రోలు: వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీకి ఢిల్లీలోని నావల్ రీసెర్చ్ బోర్డ్ (ఎన్ఆర్‌బీ) – డీఆర్‌డీఓ నుంచి ప్రతిష్టాత్మక పరిశోధనా ప్రాజెక్ట్ మంజూరైనట్లు వైస్ చాన్స్‌లర్ పి.నాగభూషణ్ సోమవారం తెలిపారు. విజ్ఞాన్ యూనివర్సిటీ కెమికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ పి.అశోక్ కుమార్, రీసెర్చ్ అడ్వైజర్ డాక్టర్ తొండెపు సుబ్బయ్య, భువనేశ్వర్‌లోని సీఎస్ఐఆర్ – ఇనిస్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీకి చెందిన చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ కాలి సంజయ్‌లకు సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్ మంజూరైనట్లు వెల్లడించారు. 'పైలెట్ స్కేల్ టెస్టింగ్ ఆఫ్ ప్రాసెస్ ఫ్లో షీట్ ఫర్ ప్రిపరేషన్ ఆఫ్ ఎన్‌హైడ్రస్ మెగ్నీషియం క్లోరైడ్ ఫ్రమ్ సీ వాటర్ బిట్టెర్న్స్' అనే అంశంపై నిర్వహించనున్న ఈ పరిశోధనకు రూ. 74.35 లక్షల గ్రాంట్‌నుఎన్ఆర్‌బీ–డీఆర్‌డీఓ మంజూరు చేసిందని తెలిపారు. ఈ పరిశోధన ద్వారా సముద్ర జలాల్లో మిగిలే బిట్టెర్న్స్ నుంచి అధిక స్వచ్ఛత గల ఎన్‌హైడ్రస్ మెగ్నీషియం క్లోరైడ్ తయారీకి వినూత్నమైన సాంకేతిక విధానాలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ప్రొఫెసర్ పి.అశోక్ కుమార్, రీసెర్చ్ అడ్వైజర్ డాక్టర్ తొండెపు సుబ్బయ్యలను చైర్మన్ లావు రత్తయ్య, సీఈఓ మేఘన కూరపాటి అభినందించారు.

ప్రొఫెసర్ పి.అశోక్ కుమార్, డాక్టర్ తొండెపు సుబ్బయ్యలను అభినందిస్తున్న చైర్మన్ లావు రత్తయ్య

ఇంటర్మీడియెట్ పరీక్షల్లో మార్పులకు సన్నద్ధం కావాలి

ఆర్జేడీ జి. సునీత

గుంటూరు ఎడ్యుకేషన్: ఇంటర్మీడియెట్ పరీక్షల్లో చోటు చేసుకున్న మార్పులను అనుగుణంగా సన్నద్ధం కావాలని ఆర్జేడీ జి. సునీత పేర్కొన్నారు. వచ్చే ఏడాదిలో జరగనున్న ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలపై సోమవారం గుంటూరు జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులకు సాంబశివపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్జేడీ విద్యార్థులకు సంబంధించిన అకడమిక్ సంస్కరణలు, సబ్జెక్టుల వారీగా సిలబస్, మార్కుల విభజనపై వివరించారు. ఆర్జేడీ జె.పద్మ మాట్లాడుతూ ఇంటర్ పరీక్షల విధానంతో పాటు సిలబస్‌లో చోటు చేసుకున్న మార్పులపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.ఉమాదేవి, ఇంటర్మీడియెట్ బోర్డు పరిశీలకురాలు పి.రేఖావాణి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్జేడీ సునీత

జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిన పీడీ

భట్టిప్రోలు: ఐలవరం జిల్లా పరిషత్ హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ తుమ్మా శ్రీనివాసరెడ్డి 60 విభాగంలో పోల్ వాల్ట్ , లాంగ్ జంప్‌లలో గోల్డ్, ట్రిపుల్ జంప్‌లో సిల్వర్ మెడల్ సాధించారు. ఈ నెల 13, 14 తేదీలలో బాపట్ల ఆర్ట్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో శ్రీనివాసరెడ్డి సత్తా చాటారు. 2026 జనవరి 29 నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు పంజాబ్ రాష్ట్రం అజ్మీర్‌లో ఆయన జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు.

ఆదర్శ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలి

జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా

గుంటూరు వెస్ట్: ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం కింద గుర్తించిన అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకంపై సోమవారం స్థానిక కలెక్టర్‌లోని ఎస్ఆర్ శంకరన్ మినీ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐదు వందలు, ఆపైన జనాభా కలిగిన షెడ్యూల్డ్ కులాల గ్రామాలను ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం కింద ఎంపిక చేయడం జరిగింది. జిల్లాలో 40 గ్రామాలను ఈ పథకం కింద ఎంపిక చేశారు. ఈ గ్రామాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలతో అనుసంధానం చేస్తూ మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక్కో గ్రామానికి రూ. 20 లక్షలు చొప్పున నిధులు విడుదల చేస్తుందన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్యం , విద్యుత్, తాగు నీరు వంటి కనీస మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో కల్పించాలన్నారు. సమావేశంలో సోషల్ వెల్ఫేర్ డీడీ యు.చెన్నయ్య, జడ్పీ సీఈఓ వి.జ్యోతి బసు, డ్వామా పీడీ కె.కళ్యాణ చక్రవర్తి, డీఎస్ఓ పి.కోమలి పద్మ, ఉద్యాన శాఖ ఉప సంచాలకులు రవీంద్ర బాబు, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్టు డైరెక్టర్ టి. విజయలక్ష్మి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అధికారులు సమర్థంగా విధులు నిర్వహించాలి

మంగళగిరి టౌన్: పోలీస్ అధికారులు, సిబ్బంది సమష్టి కృషితో సమర్థంగా బందోబస్తు విధులు నిర్వహించాలని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పేర్కొన్నారు. మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్‌లో నిర్వహించనున్న కానిస్టేబుల్ అభ్యర్థుల నియామక పత్రాల జారీ కార్యక్రమానికి సంబంధించి బందోబస్తు విధులపై సోమవారం అధికారులకు సిబ్బందికి ఎస్పీ వకుల్ జిందాల్ సూచనలు చేశారు. అనంతరం సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలీస్ కంట్రోల్ కేంద్రాన్ని సందర్శించి సీసీ కెమెరాల అమరికలు, పని తీరును పరిశీలించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీలు రమణమూర్తి, రవికుమార్, హనుమంతు, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ శ్రీనివాసులు, నార్త్ డీఎస్పీ మురళీకృష్ణ, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయస్థాయి రగ్బీ పోటీలకు వడ్డేశ్వరం విద్యార్థులు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు జాతీయస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకుమాను జోజప్ప సోమవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రగ్బీ సౌత్‌జోన్ ఖేలో ఇండియాలో భాగంగా రాష్ట్ర సబ్‌జూనియర్ బాలికలు అండర్–15 విభాగంలో గుంటూరు కొత్తపేటలో ఎంఆర్ ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లిష్ మీడియం జూనియర్ క్యాంపస్‌లో ఈనెల 14వ తేదీన ఎంపిక పోటీలు జరిగాయని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి ఎంపిక పోటీల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని మేగావత్ భువనేశ్వరి భాయి ఎంపికై ందని తెలిపారు. ఎంపికైన విద్యార్థిని ఈనెల 27, 28 తేదీల్లో చెన్నై జేఎన్ స్టేడియంలో జరిగే ఖేలో ఇండియా సౌత్‌జోన్ అస్మిత లీగ్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు తరఫున ఆడనున్నట్లు తెలియజేశారు. అలానే కృష్ణాజిల్లా, గన్నవరంలో ఈనెల 1, 2 తేదీల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో అండర్–14 విభాగంలో తమ పాఠశాల విద్యార్థిని రావిపాటి దివ్య(8వ తరగతి) ప్రతిభ కనబరిచి జాతీయ జట్టుకు ఎంపికైందని వివరించారు. రావిపాటి దివ్య ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో జరిగే జాతీయస్థాయి రగ్బీ పోటీలలో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. ఎంపికైన క్రీడాకారిణులను, వ్యాయామ ఉపాధ్యాయులు మెల్లెంపూడి రవి, నూతక్కి రవి, పి.సతీష్‌కుమార్‌లను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

మిరపకాయల దొంగకు జైలు శిక్ష

అద్దంకి రూరల్: పొలంలో ఆరబోసిన ఎండు మిరపకాయలను దొంగిలించిన కేసులో సోమవారం అద్దంకి కోర్టులో విచారణ జరగ్గా న్యాయమూర్తి బి.అఖిల నిందుతుడికి ఆరునెలల జైలు శిక్ష విధించారు. సీఐ సుబ్బరాజు తెలిపిన వివరాల మేరకు.. అద్దంకి మండలం రాళ్లపాడు గ్రామంలో డి. శ్రీనివాసరావు పొలంలో ఎండుమిర్చిని ఆరబోశాడు. ఎవరో గుర్తు తెలియని దొంగలు రూ. 1.50 లక్షల విలువ చేసే మిరపకాయలను ఫిబ్రవరి 7న రాత్రి దొంగిలించారని అద్దంకి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అద్దంకి సీఐ సుబ్బరాజు, అప్పటి ఎస్సై ఖాదర్‌బాషా కేసు రిజిస్టర్ చేసి కేసు దర్యాప్తు చేశారు. నిందితుడు సంతనూతలపాడు మండలం పేర్నమిట్టకు చెందిన చిరుతోటి మధును అరెస్టు చేశారు. నేరానికి ఉపయోగించిన టాటా ఏసీ ఆటోను, మిర్చిని స్వాధీనం చేసుకుని కోర్టుకు అప్పగించి చార్జ్ షీట్ ఫైల్ చేశారు. కేసు విచారణలో భాగంగా నిందితుడిని ఒంగోలు జైలు నుంచి అద్దంకి కోర్టుకు హాజరు పరిచారు. నిందితుడు నేరం అంగీకరించినందుకు న్యాయమూర్తి జైలు శిక్ష విధించారు.

కెనరా బ్యాంక్ Canara Bank

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీస్, డి.నెం.54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మీ అవెన్యూ, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్: 8331011695. ఇ-మెయిల్ :armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదువుడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

[illegible]

ఇ-వేలం తేది & సమయం : తేది.05.01.2026, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు (అమ్మకం ముగిసే వరకు ప్రతి 5 నిముషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది : 20.01.2026, మ॥ 12.00 గం.ల లోపు రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/ NEFT ద్వారా తేది: 05.01.2026, మ॥ 12.00 గం.ల లోగా పొందుపరచి జమ చేయాలి.

రుణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు	ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లలో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
ఏఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ రుణగ్రహీత: మెస్సర్స్ లక్ష్మీ నారాయణ [illegible] హామీదారు: [illegible] బకాయి మొత్తం : రూ.5,37,24,983.57 పై + వడ్డీ + ఇతర ఖర్చులు	ఆస్తి నెం.1: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, [illegible] ... 320 చ॥గ॥ల విస్తీర్ణంలో గల ఓపెన్ ప్లాట్ నెం.23 యావత్తు ఆస్తి డాక్యుమెంట్ నెం.99/2014 ప్రకారం శ్రీమతి జి. సుధారాణి గారి పేరున కలదు. హద్దులు: డీడ్ ప్రకారం.	రూ. 22.13 లక్షలు	రూ. 2.22 లక్షలు

ఆస్తి నెం.2: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, [illegible] ... 220 చ॥గ॥ల విస్తీర్ణంలో గల ఓపెన్ ప్లాట్ నెం.24 యావత్తు ఆస్తి డాక్యుమెంట్ నెం. 99/2014 ప్రకారం శ్రీమతి జి. సుధారాణి గారి పేరున కలదు. హద్దులు: డీడ్ ప్రకారం.

ఆస్తి నెం.3: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, [illegible] ... 220 చ॥గ॥ల విస్తీర్ణంలో గల ఓపెన్ ప్లాట్ నెం.32 యావత్తు ఆస్తి డాక్యుమెంట్ నెం. 99/2014 ప్రకారం శ్రీమతి జి. సుధారాణి గారి పేరున కలదు. హద్దులు: డీడ్ ప్రకారం.

ఆస్తి తనిఖీ తేది & సమయం : తేది.03.01.2026, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com) లో పొందుపరచిన "ఇ-వేలం" లింకును రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్ :8331011695.

బ్యాంకుకు తెలిసిన / తెలియని బకాయిలు / ట్యాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతో పాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్న వాటికి రూ.10,000/- గుణింపులో పెంచవలెను. ఆస్తి రిజర్వు ధర 25 లక్షల నుండి 50 లక్షల వరకు ఉన్న వాటికి రూ. 25,000/- గుణింపులో పెంచవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసే లోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు. ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి : మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ (baanknet), వెబ్‌పోర్టల్: "https://baanknet.com/eauction-psb", హెల్ప్ డెస్క్:7046612345/6354910172/8291220220/9892219848/ 8160205051. ఇ-మెయిల్ :support.baanknet@psballiance.com

తేది : 12-12-2025, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

FLAT FOR SALE

■ మాచర్ల, శ్రీశైలం రోడ్, అఖిల టవర్స్ 3వ ఫ్లోర్‌లో 1250 చ.అ.ల డబుల్‌బెడ్ రూమ్ ఫ్లాట్ SBI వేలం ద్వారా అమ్మకం రిజర్వు ధర: 25 లక్షలు. 99663 93649

SERVICES

BUSINESS OFFER

■ చిన్న వ్యాపార యజమానులకు మంచి అవకాశం. ZED MSME ప్రభుత్వ పథకంలో RSJతో భాగస్వామ్యం చేయండి. ఈ అవకాశాన్ని మిస్ కావద్దు. ✆ 8595924917

CHANGE OF NAME

■ I, Hitherto Known As VAMSI THIRUPATHI AMARESH BABU DASARI S/o Dasari Suresh Babu R/o At 1-28-17/2, flat 401, Amurtha Residency, Pulipaarika Vari Street, Nazarpeta, Tenali, Guntur, Andhra Pradesh-522201, Have Changed My Name And Shall Hereafter Be Known As VAMSI DASARI For All Future Purposes

GOLD FINANCE

■ బంగారం కొనబడును. బ్యాంకులో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకి తీసుకుంటాం. ✆ 8333833368

■ బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్ : 81422 92071

WANTED

■ ప్రముఖ సంస్థలో పనిచేయుటకు జంగుటపాలెం, గుంటూరు, చిన్న పలకలూరు లలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచిజీతం. 73867 43664

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు Senior Construction Site Incharges గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 50000/– నుండి 60000/– వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: Civil Diploma మరియు Civil Engineering, వయస్సు: 30 సంవత్సరముల పైన ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 89784 80429

■ 30 to 65 yrs బ్యాంకు అనుబంధ సంస్థలో జీతం + Inc 35 వేలు. టీం మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్. Q: 10th -డిగ్రీ. రిటైర్డ్, బిజినెస్, ఇన్సూరెన్స్ ఏజెంట్స్, మ్యూచువల్ ఫండ్స్, మార్కెటింగ్ నో టార్గెట్. ✆ 90524 70111

■ SHO కు MLT, DMLT, BSc-MLT, ANM, GNM లు కావలెను. జీతం: 8–10వేలు, సం॥ SHO 2/1 బ్రాడీపేట, గుంటూరు. 9848391212

■ శ్రీ ఇన్‌ఫ్రా రియల్‌ఎస్టేట్ గుంటూరు నందు పని చేయుటకు మార్కెటింగ్ ఎంప్లాయిస్ కావలెను. అర్హత: 7th–10th, జీతం: పార్ట్‌టైమ్- 6000/-, ఫుల్‌టైమ్-13000/-+ఇన్సెంటివ్. 9908686383

■ గుంటూరు మరియు నరసరావుపేట లోని ప్రముఖ అడ్వకేట్ ఆఫీస్ నందు Legal Opinions టైప్ చేయుటకు అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. 93469 83822

■ తెనాలి దగ్గర, దుగ్గిరాలలో ప్రముఖ కాఫీ పరిశ్రమకు ASO (Ex. Service Man & Civil), సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. సంప్రదించండి ✆ 80961 61777, 70939 24466

■ సె॥ గార్డ్స్ అమరావతి కొత్త CRDA ప్రాంతంలో 12 గం కావలెను. వ: 45 Q: 10 P/F, జీ: 17 వేలు + PF, ESI. సంప్ర: 94903 80213, 94902 48039

■ ఉద్యోగ అవకాశం డిగ్రీ పూర్తిచేసిన వారికి ఫీల్డ్‌వర్క్ (Field Work) కోసం అవకాశం, వయస్సు : 30 సం॥లోపు. ✆ +91 88006 29648. RSJ Inspection Service Ltd.

సాక్షి క్లాసిఫైడ్స్

గుంటూరు 7075167663 7075167541

గమనిక

చంద్రబాబు సర్కార్ తీరుపై కన్నెర్ర!

- కూటమి ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరాటం
- మంగళగిరిలో భారీ ర్యాలీ

మంగళగిరి టౌన్: రెండు నెలల ప్రజా ఉద్యమం చివరి అంకానికి చేరుకుంది. కలం గళమై సంతకాల రూపంలో పురుడుపోసుకున్న అభిప్రాయాలు, ప్రజాభీష్టానికి ప్రతిబింబమై నిలిచే పత్రాలు పాలకుల పునాదులను కదిలించేంత శక్తిని సముపార్జించాయి. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుకు కట్టబెట్టేందుకు జరుగుతున్న ప్రయత్నాలను మరోమాట లేకుండా తిరస్కరిస్తూ చంద్రబాబు సర్కారుపై మంగళగిరి నియోజకవర్గ ప్రజలు కన్నెర్ర చేశారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో జరిగిన ప్రజా ఉద్యమం సూపర్ సక్సెస్ అయ్యింది. ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు మూల్యం చెల్లించక తప్పదని మంగళగిరి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హెచ్చరించేలా భారీ ర్యాలీ నిర్వహించారు.

కూటమిపై ప్రజాగ్రహం..

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తూ చంద్రబాబు సర్కార్ తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజాగ్రహం పెల్లుబిక్కింది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమం మంగళగిరి నియోజకవర్గంలో విజయవంతమైంది. ఈ మేరకు జిల్లా కార్యక్రమంలో భాగంగా మంగళగిరి పట్టణ పరిధిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, మాజీ ఆప్కో చైర్మన్ చిల్లపల్లి మోహనరావు ఆధ్వర్యంలో భారీ ర్యాలీని నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు, కార్యకర్తలు అభిమానులతో జాతరను తలపించేలా జరిగిన ర్యాలీ అంబేడ్కర్ విగ్రహం వద్ద నుంచి గాలిగోపురం మీదుగా మెయిన్ బజార్, మిద్దె సెంటర్,

అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మురుగుడు, వేమారెడ్డి, చిల్లపల్లి

గాలిగోపురం వద్ద బైక్ ర్యాలీలో పాల్గొన్న యువత

పాత మార్కెట్ సెంటర్, బోసుబొమ్మ, సీతారామ కోవెల మీదుగా గౌతమబుద్ధ రోడ్‌కు చేరుకుని అక్కడి నుంచి గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది.

వ్యతిరేకతకు కోటి సంతకాలే నిదర్శనం..

ర్యాలీని ఉద్దేశించి ఎమ్మెల్సీ మురుగుడు, వేమారెడ్డి, చిల్లపల్లి మాట్లాడుతూ.. చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకతకు కోటి సంతకాలే సాక్ష్యమని అన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నియోజకవర్గంలోని ప్రజలు, యువత, విద్యార్థులు స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మంగళగిరి, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్, బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి, తాడేపల్లి రూరల్ అధ్యక్షులు అమరా నాగయ్య, దుగ్గిరాల మండల అధ్యక్షులు శివగోపయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్‌రాజు, జిల్లా నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ర్యాలీగా కోటి సంతకాల పత్రాల తరలింపు..

తాడేపల్లి రూరల్: ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఇటీవల పూర్తయ్యింది. దీంతో పత్రాలను గుంటూరు జిల్లా వైఎస్సార్ సీపీ కార్యాలయం నుంచి తాడేపల్లిలోని వైఎస్సార్ సీపీ కార్యాలయానికి తరలించేందుకు సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్ సీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు, పొన్నూరు నియోజకవర్గ పరిశీలకులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి, రూరల్ అధ్యక్షులు అమరా నాగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీలో భాగంగా ముందుగా తాడేపల్లి పట్టణ పరిధిలోని వైఎస్సార్ సెంటర్‌లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి వేమారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి కుంచనపల్లి వెళ్లి కుంచనపల్లిలోని ప్రాతూరు రోడ్డులో గల

బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్, వంగవీటి మోహనరంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బైక్ ర్యాలీని దొంతిరెడ్డి వేమారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా, పట్టణ, రూరల్ నాయకులు, వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

కార్మికుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం

తాడేపల్లిరూరల్: ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడవద్దని యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ హెచ్చరించారు. సోమవారం తాడేపల్లి పట్టణ పరిధి బ్రహ్మానందపురంలో కార్మికులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని ఆయన నాయకులు ఆశీర్వాదం, అంకయ్య, సూర్యప్రకాష్, నాగేశ్వరరావు, సుభానీలతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కార్మికులు తమకు రావాల్సిన బకాయిల కోసం 377 రోజులుగా దీక్షలు చేస్తున్నారని వివరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ చూపి సమస్యను పరిష్కరించడానికి ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో గురవయ్య, సువర్ణకుమారి, శారమ్మ, నాగమల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ జెండా ఆవిష్కరణ

ఫిరంగిపురం: సీఐటీయూ అఖిల భారత 18వ మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి షేక్.మస్తాన్‌వలి అన్నారు. మండలంలోని పొనుగుపాడు, ఫిరంగిపురం గ్రామాల్లో సీఐటీయూ అఖిలభారత మహాసభలకు సంఘీ భావంగా సోమవారం జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల సీఐటీయూ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

దుగ్గిరాల: అఖిల భారత మహాసభలు జయప్రదం చేయాలని సీపీఎం నాయకులు సోమవారం దుగ్గిరాల మండలం చిలువూరు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. విశాఖలో జరిగే సీఐటీయూ మహాసభలకు కార్మికులు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దడాల సుబ్బారావు, బాలరాజు, ఈమని అప్పారావు, దుర్గ, జోజి తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణ నిర్మాణాలను తొలగించాలి

తాడికొండ: మలుపులో ప్రమాదాలకు నిలయంగా మారిన ఆక్రమణ నిర్మాణం తొలగింపునకు తగిన చర్యలు తీసుకోవాలని తాడికొండలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో పఠాన్ కరిముల్లా ఖాన్ ఫిర్యాదు చేశారు. లాం గ్రామానికి చెందిన రాయపూడి ఆదియ్య గుంటూరు–అమరావతి ప్రధాన రహదారి వెంట మలుపులో డ్రైనేజీపై నిర్మించిన అక్రమ నిర్మాణం కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. దీంతో పాటు వర్షం కురిస్తే డ్రైనేజీ స్తంభించి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా కొండ పోరంబోకును ఆక్రమించి నిర్మించిన నిర్మాణాన్ని తొలగించి సమస్యలు లేకుండా చూడాలని ఆయన తహసీల్దార్‌ను కోరారు. స్పందించిన తహసీల్దార్ సమస్య పరిష్కారానికి అధికారులను ఆదేశించారు.

స్ఫూర్తి ఫౌండేషన్ సేవలు ఎనలేనివి

తాడికొండ: స్ఫూర్తి ఫౌండేషన్ సేవలు ఎనలేనివని పలువురు పారిశుద్ధ్య కార్మికులు కొనియాడారు. సోమవారం తుళ్లూరు గ్రామంలోని గ్రామ 50 పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ కోరిక మేరకు బ్లాంకెట్లు పంపిణీ చేశారు. ఇటీవల మేడికొండూరు మండలం సిరిపురం గ్రామంలోని పంచాయతీ కార్మికులకు.. నేడు స్థానిక కార్మికులకు అందజేసినట్లు స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు కడియాల శివప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు రాజు, తుళ్లూరు పంచాయతీ సెక్రటరీ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుకూలీ పెన్షన్ల మంజూరుకు దరఖాస్తుల స్వీకరణ

మంగళగిరి టౌన్: అమరావతి రాజధాని గ్రామాల్లోని సీఆర్డీఏ కార్యాలయంలో సోమవారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ సభల్లో రైతు కూలీ పెన్షన్ల మంజూరు నిమిత్తం అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. మంగళగిరి మండలం యర్రబాలెంలో జరిగిన గ్రామ సభలో రైతుకూలీ పెన్షన్ల కోసం 1,100 దరఖాస్తులు, బేతపూడిలో 250, నిడమర్రులో 380, కురగల్లులో 190, కృష్ణాయపాలెం, నీరుకొండ గ్రామాల్లో 100 చొప్పున దరఖాస్తులు స్వీకరించారు. ఆయా గ్రామ సభల్లో డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ తహసీల్దార్లు, సీఆర్డీఏ పెసిలేటర్లు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

మంగళగిరి టౌన్: ఆంధ్రరాష్ట్ర సాధన కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ కమాండెంట్ కె.నగేష్‌బాబు అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా సోమవారం మంగళగిరి పట్టణ పరిధిలోని 6వ బెటాలియన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమాండెంట్ నగేష్‌బాబు మాట్లాడుతూ.. అమరజీవి పొట్టి శ్రీరాములు గొప్ప త్యాగమూర్తి, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆద్యుడు, మహనీయుడు అని కొనియాడారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ ఆచరణ కోసం కృషి చేసిన మహా వ్యక్తి అని అన్నారు. మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాల ద్వారా వారి జీవితం నుంచి స్ఫూర్తి పొంది యువత సన్మార్గంలో దేశభక్తితో మెలగాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ వెంకటేశ్వర్లు, బెటాలియన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

తాడేపల్లి రూరల్: రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు తాడేపల్లి పట్టణ పరిధిలోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి ఎంపికైనట్లు సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.తాతిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 69వ రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ అండర్–14 విభాగంలో ఈనెల 16వ తేదీ నుంచి 18వ తేదీ వరకు నెల్లూరు జరుగనున్న పోటీలకు తమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి గోవర్ధన్ ఎంపికయ్యారని పేర్కొన్నారు. విద్యార్థి గోవర్ధన్ గుంటూరు జిల్లా జట్టు ద్వారా ఎంపికై రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

అర్హులకు వడ్డేశ్వర్వంలోనే ఇళ్లస్థలాలు కేటాయించాలి

తాడేపల్లి రూరల్: అర్హులైన పేదలందరికి ఇళ్లస్థలాలను వడ్డేశ్వరంలోనే కేటాయించాలి సీపీఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం తాడేపల్లి రూరల్ పరిధి వడ్డేశ్వరం గ్రామ సచివాలయం ఎదుట ఇళ్ల స్థలాల లబ్ధిదారులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పల్లెకృష్ణ మాట్లాడుతూ.. చంద్రబాబు ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాదిన్నర అయినా ఇప్పటికీ ఒక్క లబ్ధిదారుడికి కూడా ఇళ్లస్థలాలు ఇవ్వలేదని విమర్శించారు. పాదయాత్రలో భాగంగా నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గంలో ఇళ్లస్థలాలు లేని వారు 20 వేల మంది ఉన్నారని.. ప్రతి ఒక్క లబ్ధిదారుడికీ ఇళ్లస్థలం మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. తక్షణమే మంత్రి లోకేష్ అర్హులైన పేదలందరికి మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలం ఇచ్చి, గృహ నిర్మాణ పథకం

సచివాలయ అధికారికి వినతిప్రతం అందజేస్తున్న పల్లె కృష్ణ

ద్వారా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వడ్డేశ్వరం గ్రామ సచివాలయ అధికారి మస్తాన్‌వలికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు స్వాతి, చంద్రశేఖర్, అనూష, గౌతమి, మౌలాబి, ఆయేషా, చాందిని, విజయరాణి, సువర్ణ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలి

మంగళగిరి టౌన్: ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఈమని అప్పారావు డిమాండ్ చేశారు. మంగళగిరి మండల పరిధి కాజా గ్రామ సీపీఎం పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఇళ్లు లేని పేదలకు స్థలాలు, ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న వారికి పట్టాలు ఇవ్వాలని కోరుతూ గ్రామ సచివాలయ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను చంద్రబాబు సర్కార్ నెరవేర్చాలని కోరారు. గత 30 ఏళ్లుగా అనేక ప్రభుత్వాలు అధికారం కోసం పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెబుతున్నారే తప్పా.. ఎక్కడా ఇచ్చిన దాఖలాలు లేవని విమర్శించారు. కొన్ని నెలలుగా దీనిపై నిరసన కార్యక్రమాలు, వినతిపత్రాలు, ఆందోళనలు చేస్తున్నా నేటికీ అధికారులు, ప్రభుత్వం స్పందించడం లేదని

సచివాలయ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

ఎద్దేవా చేశారు. మంత్రి లోకేష్ యువగళం పాదయాత్రలో 20 వేల మందికి ఇళ్ల పట్టాలు ఇస్తానన్న హామీ నేటికీ అమలు కాలేదని గుర్తుచేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు భీమిరెడ్డి కోటేశ్వరి, ప్రసాద రెడ్డి, సుమ, అప్పారావు, త్రివేణి, మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఐటీయూ పతాక ఆవిష్కరణ

తాడేపల్లి రూరల్: విశాఖలో ఈనెల 31 నుంచి 2026 జనవరి 4వ తేదీ వరకు జరుగనున్న సీఐటీయూ అఖిల భారత 18వ మహాసభలను పురస్కరించుకుని తాడేపల్లి పట్టణ, రూరల్ ప్రాంతాల్లో సీఐటీయూ పతాకాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని సోమవారం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఉండవల్లి పంచాయతీ కార్యాలయం వద్ద సీఐటీయూ పతాకాన్ని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆవల నారాయణ ఆవిష్కరించారు. అంబేడ్కర్ నగర్‌లోని పతాకాన్ని సంకూరు రమేష్, పెనుమాకలో మున్సిపల్ వర్కర్ యూనియన్ నాయకులు వేణు, ఎర్రబాలెంలో పంచాయతీ కార్యాలయం వద్ద టి.ఆదిలక్ష్మి, ఎర్రబాలెం సుందరయ్య నగర్ కార్మిక వాడలో పతాకాన్ని

తాడేపల్లిలో పతాక ఆవిష్కరణ చేస్తున్న నాయకులు

ఓసూరి రామారావులు ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు ఎం.రవి, టి.బాబు, కుచేలరావు, మేరి, స్వరూప, శ్రావణి, శ్రీను, గురవయ్య, అంజలి, కరిముల్లా, వల్లభాపురం వెంకటేశ్వరరావు, కె.రామకృష్ణ, పార్థసారథి, బూరుగ వెంకటేశ్వర్లు, సురేష్‌రాజు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ప్లాటు యజమానిపై బిల్డర్ దాడి అమానుషం

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలో ఒక సీనియర్ సిటిజన్ ప్లాటు కొనుగోలు చేసి ప్రశాంతంగా జీవితాన్ని గడుపుదామని అనుకుంటున్న తరుణంలో ఆయనపై బిల్డర్ ప్రోత్సాహంతో అతని సూపర్‌వైజర్ దాడి చేయడం అమానుషమని తాడేపల్లి పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు దొంతిరెడ్డి విజయభాస్కరరెడ్డి, వై.బర్నబాస్, దుర్గి కోదండ రామయ్యలు పేర్కొన్నారు. తాడేపల్లిలోని పౌర సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సోమవారం వారు మాట్లాడారు. తాడేపల్లి సుందరయ్య నగర్ సమీపంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న దంపతులపై బిల్డర్ శ్రీనివాసరెడ్డి ప్రోత్సాహంతో సూపర్

మాట్లాడుతున్న నాయకులు

వైజర్ గోపి బాధితుడిపై దౌర్జన్యం చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. దాడికి పాల్పడిన వారినిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. బాధితుడు పోతురాజు తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు.

దుగ్గిరాలలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

తెనాలి రూరల్: తెనాలి–విజయవాడ రైలు మార్గంలోని దుగ్గిరాల రైల్వే స్టేషన్ బుకింగ్ కౌంటరు వద్ద సుమారు 50 ఏళ్ల వ్యక్తి మృతి చెందా డు. బుకింగ్ కౌంటరు వద్ద మృతదేహం ఉన్నట్టు స్టేషన్ మాస్టర్ తెనాలి జీఆర్పీ పోలీసులకు సమాచారమివ్వగా మృతదేహాన్ని పరిశీలించి తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడు నలుపు మీద సన్ని తెల్ల గళ్ల లుంగీ ధరించి ఉన్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ఆచూకీ తెలిసిన వారు 98492 34990 నంబరులో సంప్రదించాలని ఇన్‌చార్జ్ ఎస్‌ఐ పి. రమేష్‌బాబు కోరారు.

గిట్టుబాటు ధర లేక అల్లాడుతున్న రైతులు

తాడికొండ: గిట్టుబాటు ధరలు లేక రైతులు అల్లాడుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తాడికొండ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అధ్యక్షులు మల్లంపాటి రాఘవరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పండించిన పంటలకు సరైన ధరలు లేక అప్పుల పాలైన రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని.. ప్రభుత్వం వెంటనే స్పందించి పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వల్ల పేద విద్యార్థులు సీట్లు లేక ఇబ్బందులు పడతారని, ప్రజలకు వైద్య సౌకర్యాలు అందవు గనుక ప్రైవేటీకరణను నిలిపివేయాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

5 ఏళ్లలోపు పిల్లలకు పల్స్‌పోలియో

దుగ్గిరాల: అప్పుడే పుట్టిన శిశువు నుంచి 5 ఏళ్లలోపు పిల్లలకు పోలియో బూత్ వద్ద పోలియో చుక్కలు వేయనున్నట్లు పీహెచ్‌సీ డాక్టరు అబ్దుల్ ఇజాజ్ రెహమాన్ తెలిపారు. పల్స్‌పోలియో కార్యక్రమం యాక్టివిటి షెడ్యూల్‌లో భాగంగా తహసీల్దారు కార్యాలయంలో మండల స్థాయి అధికారులు సోమవారం సమావేశం అయ్యారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దారు ఐ.సునీత, ఎడ్యుకేషనల్ అధికారి శ్రీనివాసరావు పాల్గొని పల్స్‌పోలియోపై చర్చించారు. అనంతరం రెహమాన్ మాట్లాడుతూ.. పల్స్‌పోలియో నిర్వహణ ఏర్పాట్లు గురించి చర్చించామని.. దుగ్గిరాల, ఈమని ఆరోగ్య కేంద్రాల పరిధిలో 25 పోలియో బూత్స్, ఒక ట్రాన్సిట్ బూత్, ఒక మొబైల్ టీ ఏర్పాటు చేయడమైందని అన్నారు. ఈ ఆదివారం జరిగే కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

యువకుడి అదృశ్యంపై ఫిర్యాదు

మంగళగిరి టౌన్: మంగళగిరి పట్టణంలో ఓ యువకుడు అదృశ్యం అయిన ఘటన సోమవారం ఆలస్యంగా వెలుగు చూసింది. సేకరించిన వివరాల మేరకు.. మంగళగిరి పట్టణం భార్గవపేటలో నివాసం ఉంటున్న ఉడత వెంకటలక్ష్మి కూరగాలయ వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. ఆమెకు ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు ఉడతా నాగ దుర్గారావు కూరగాయల వ్యాపారం చేస్తున్నారు. ఈనెల 14వ తేదీ ఉదయం 8 గంటల సమయంలో కూరగాయల నిమిత్తం రూ.3 వేలు ఇచ్చి తల్లి వెంకటలక్ష్మి విజయవాడకు పంపించారు. కుమారుడు సాయంత్రమైనా ఇంటికి రాకపోవడంతో తల్లి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నాగ దుర్గారావు బయటకు వెళ్లే సమయంలో తెల్లరంగు చొక్కా ధరించారని.. ఎత్తు 5.5, చామనఛాయ రంగు ఉంటారని తల్లి ఫిర్యాదులో పేర్కొన్నారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అనధికార కట్టడాలు నిర్మూలన

తెనాలిఅర్బన్: గాంధీనగర్‌లోని ఓ సెలార్‌లో అనధికారికంగా నిర్మించిన గదులను మున్సిపల్ సిబ్బంది సోమవారం కూల్చివేశారు. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల కథనం ప్రకారం గాంధీనగర్, వినాయక గుడి వీధిలో ఓ భవన యాజమాని సెలార్ పర్మిషన్ తీసుకున్నారు. దానిలో రెండు గదులను అనధికారికంగా నిర్మించారు. విష యం తెలుసుకున్న అసిస్టెంట్ సిటీ ప్లానర్ వాణి తన సిబ్బందితో అక్కడకు వెళ్లి వాటిని కూల్చివేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెల్లార్‌లను పార్కింగ్ కోసమే ఉపయోగించాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

18న కానుకల లెక్కింపు

తెనాలిటౌన్: శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం వైకుంఠపురం తెనాలిలో ఈ నెల 18వ తేదీ ఉదయం 7 గంటల నుంచి భక్తులచే సమర్పించబడిన కాను కలు, మొక్కుబడులను లెక్కించడం జరుగుతుందని ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి వి.అనుసమ్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

డ్రగ్ ఫ్రీ స్టేట్‌గా ఆంధ్రప్రదేశ్ దేశానికే మోడల్

ఈగల్ ఐజీ రవికృష్ణ

తాడేపల్లి రూరల్: డ్రగ్ ఫ్రీ స్టేట్‌గా ఆంధ్రప్రదేశ్ దేశానికే మోడల్ కావాలని ఈగల్ ఐజీ రవికృష్ణ అన్నారు. సోమవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఫిల్మ్‌అండ్ టెలివిజన్ ప్రొమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఎఫ్‌టీపీసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన స్టేట్ ఎక్సలెన్సీ అవార్డు వేడుకల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా రవికృష్ణ మాట్లాడుతూ.. 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం సినీ రంగంతో పాటు విద్య, వైద్య, సేవా రంగాల్లో సేవలు అందించిన ప్రముఖులకు అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో ఈగల్‌టీమ్ ఎస్పీ నగేష్‌బాబు, బాలీవుడ్ తారాగణం, గాయనీమణులు, సంస్థ అధ్యక్షులు చైతన్య, ప్రధాన కార్యదర్శి విజయ్‌వర్మ, బీజేపీ స్టేట్ ప్రోగ్రామ్స్, ప్రోటోకాల్ ఇన్‌చార్జి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పాతూరి నాగభూషణం, పుట్టగుంట సతీష్, కూచిపూడి నగేష్‌బాబు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అవార్డుల ప్రదానోత్సవంలో ఈగల్ ఐజీపీ రవికృష్ణ

ఈ-లాటరీ విధానంలో రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు

తాడికొండ: రాజధాని అమరావతి నిర్మాణానికి భూములిచ్చిన కృష్ణాయపాలెం, నవులూరు 1, కురగల్లు 1, 2, వెలగపూడి, మందడం 1, 2, నిడమర్రు 1, 2, పెనుమాక, తుళ్లూరు 1, 2, నెక్కల్లు, అనంతవరం, రాయపూడి 1, 2, వెంకటపాలెం, దొండపాడు, ఐనవోలు, లింగాయపాలెం, ఉద్దండరాయునిపాలెం, అనంతవరం, మల్కాపురం గ్రామాల రైతులకు సోమవారం రాయపూడిలోని ఏపీ సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో ఈ–లాటరీ విధానంలో 282 రిటర్నబుల్ ప్లాట్లను కేటాయించారు. వీటిలో 167 నివాస ప్లాట్లు కాగా 115 వాణిజ్య ప్లాట్లు. మొత్తంగా 177 మంది రైతులు, భూయజమానులకు ఈ–లాటరీ విధానంలో ఆన్‌లైన్ ర్యాండమ్ సిస్టం ద్వారా ప్లాట్లను కేటాయించారు. రిటర్నబుల్ ప్లాట్లు పొందిన రైతులకు సీఆర్డీఏ అడిషనల్ కమిషనర్ ఎ.భార్గవ తేజ, ఐఏఎస్ ప్రావిజనల్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా సీఆర్డీఏ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్/డైరెక్టర్(ల్యాండ్స్)–క్యాపిటల్ సిటీ ఎన్‌ఎస్‌వీబీ వసంతరాయుడు మాట్లాడుతూ.. ప్లాట్లు పొందిన రైతులకు భౌగోళికంగా వారి ప్లాట్లు ఎక్కడ కేటాయించారో వివరించడానికి ప్రత్యేకంగా జీఐఎస్ సిబ్బంది, గ్రామ సర్వేయర్లను నియమించామన్నారు. కార్యక్రమంలో సీఆర్డీఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జి.రవీందర్, కె.భాగ్యరేఖ, పి.పద్మావతి, భీమారావు, శ్రీనివాస నాయుడు, ఇతర అధికారులు సీఆర్డీఏ సిబ్బంది పాల్గొన్నారు.

రిటర్నబుల్ ప్లాట్లు అందజేస్తున్న అధికారులు

హైపవర్ కమిటీకి ఆస్తుల వివరాలు పంపాలి

తాడికొండ: ఏపీ ప్రభుత్వం 2011 జూలై 21వ తేదీన జారీ చేసిన ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీల పరిధిలోని వివిధ శాఖలకు సంబంధించిన ప్రభుత్వ భూములు గుర్తించి జిల్లా గెజిట్ చేసేందుకు హైపవర్ కమిటీకి పంపించాలని సహచట్టం ఉద్యమకారుడు ఏరువ అంజిరెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ విషయంపై సమాచార హక్కు పరిరక్షణ సమైక్య వేదిక సంఘం ఏపీ హైకోర్టులో ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం నంబర్ 47/2025 దాఖలు చేయడంతో హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రంలో హైపవర్ కమిటీ వేసినట్లు రెవెన్యూ శాఖ స్టాండింగ్ కౌన్సిల్ హైకోర్టుకు తెలియజేసిందన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన ప్రభుత్వ భూములను గుర్తించి జిల్లా గెజిట్ చేసేందుకు హైపవర్ కమిటీకి ఆస్తుల వివరాలు పంపాలని ఆయన వినతిపత్రంలో పేర్కొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

మేడికొండూరు: ప్రజా సమస్యల సత్వర పరిష్కారంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం 'స్పందన' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు హాజరై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కేవలం వినతులు స్వీకరించడమే కాకుండా.. వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కారం చూపుతామని అధికారులు ప్రజలకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో మేడికొండూరు తహసీల్దార్ రాఘవరావు, ఎంపీడీవో డేవిడ్ ప్రభాకర్ ముఖ్య పాత్ర పోషించారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

ప్రియాంక చోప్రా – మాల్తీ మేరీ

'పేరెంటింగ్ అంటే ఇలా ఉండాలి. ఇలా మాత్రమే ఉండాలి' అని పుస్తకంలో రాసుకొని ఏ తల్లిదండ్రులు పేరెంటింగ్ చేయరు. పిల్లల పెంపకంలో ఒక్కొక్కరిదీ ఒక్కో దారి. అది సహజమైనది. సృజనాత్మకమైనది. ఎవరి దారి ఏదైనా అందులోని మంచి ఎంతోమంది తల్లిదండ్రులకు స్ఫూర్తిగా నిలుస్తుంది. సోషల్ మీడియా వేదికగా ప్రియాంక చోప్రా, ట్వింకిల్‌ఖన్నా, కరీనా కపూర్, సానియా మీర్జా... మొదలైె వారు వివిధ సందర్భాలలో తమ పేరెంటింగ్ అనుభవాలను పంచుకున్నారు. పాతతరం, కొత్తతరంలోని అంశాలతో మిళితమైన ఈ నయా పేరెంటింగ్ గురించి...

స్టార్ పేరెంటింగ్

మన మూలాల్లోకి...

'గ్లోబల్ ఐకాన్'గా గుర్తింపు తెచ్చుకున్నా సరే, ప్రియాంక చోప్రా తన భారతీయ మూలాలను ఎప్పుడూ మరవలేదు. కూతురు మాల్తీ మేరీకి భారతీయ సంప్రదాయాలు తెలిసేలా పెంచుతోంది. అమెరికాలో ఉన్నా సరే ఇంట్లో రోజూ హిందీ వినపడాల్సిందే. దీంతో మాల్తీ చిన్న చిన్న హిందీ మాటలు మాట్లాడుతుంటుంది. కూతురు నోటి నుంచి హిందీ వినిపించినప్పుడు ఆ తల్లి సంతోషం ఇంతా అంతా కాదు!

ప్రియాంక మాటల్లో చెప్పాలంటే...

'భాష అనేది కమ్యూనికేషన్ మాత్రమే కాదు, కనెక్షన్ కూడా!'

భాష మన మూలాలతో మనల్ని అనుసంధానిస్తుంది. అమెరికాలోని తన ఇంట్లో ఇండియాను ఆవిష్కరించడానికి మన పండగలను తప్పనిసరిగా జరుపుకుంటుంది ప్రియాంక. వాటి విశిష్ఠత గురించి పిల్లలకు చెబుతుంది. మనదైన సంగీతం వినిపిస్తుంది. మన జానపద కథలు చెబుతుంది. ఇంట్లో వండిన భారతీయ వంటకాల గురించి వివరిస్తుంది.

'మా అమ్మాయికి పనీర్, బిర్యానీ అంటే చాలా ఇష్టం' అని సంతోషంగా చెబుతుంది ప్రియాంక.

'నా ప్రయత్నాల వల్ల భౌగోళికంగా, సాంస్కృతికంగా, భావోద్వేగపరంగా తాను ఎక్కడి నుంచి వచ్చింది అనేది మాల్తీ తెలుసుకోగలుగుతుంది' అంటుంది ప్రియాంక.

మన మూలాలను మరిచిపోనివ్వని పేరెంటింగ్ ఎలా ఉంటుందో ప్రియాంక పెంపకంలో చూడవచ్చు.

'నా కూతురు నా నీడ కాదు. నా వారసత్వం... మాల్తీ ఒక ఫైర్' అని కూతురు గురించి మురిసిపోతుంటుంది ప్రియాంక.

తల్లే గురువు

సానియా మీర్జా – ఇజాన్ మీర్జా మాలిక్

టెన్నిస్ స్టార్ సానియా మీర్జా తన కుమారుడు ఇజాన్ మీర్జా మాలిక్‌కు తల్లి మాత్రమే కాదు, ఆటలో గురువు కూడా. ఆమె తల్లి నసీమా మీర్జా షేర్ చేసిన వీడియోలో సానియ ఇజాన్‌తో కోర్టులో తిరగడం, ఫోర్ హ్యాండ్, బ్యాక్ హ్యాండ్ గురించి నేర్పించడం కనిపిస్తుంది.

నసీమా ఈ అందమైన వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.... 'నోస్టాల్జిక్, నోస్టాల్జిక్, నొస్టాల్జిక్! కూతురు, మనవడు ఒకే రకమైన పాషన్‌తో టెన్నిస్ ఆడుతున్న దృశ్యం చూడడం' అని రాసింది.

నసీమాకు సానియా బాల్యం గుర్తొచ్చి ఉంటుంది. చిన్నారి సానియాతో తాను కూడా టెన్నిస్ కోర్టులకు వెళుతుండేవి.

'ఆటలెందుకమ్మా...చక్కగా చదువుకోకుండా' అని ఆమె అని ఉంటే టెన్నిస్ స్టార్‌గా సానియా అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకునేది కాదు.

'పిల్లల ఇష్టాయిష్టాలు కనిపెట్టాలి, ఇష్టపడే వాటిలోనే వారిని తీర్చిదిద్దాలి' అనే సూత్రాన్ని నమ్మి పాటించింది నసీమా. ఇప్పుడు ఆమె కూతురైన సానియా కూడా అంతే. కుమారుడు ఇజాన్‌లోని ఇష్టాన్ని కనిపెట్టి ఆ చిన్నారికి టెన్నిస్‌లో ఓనమాలు దిద్దిస్తోంది.

తల్లే గురువు అయితే అంతకంటే ఆనందం ఏముంటుంది!

తల్లికొడుకులకు తేడా ఏమిటంటే... తల్లి రైట్–హ్యాండెడ్. కొడుకు లెఫ్ట్–హ్యాండెడ్. ఒక పాషన్‌తో ఏడు సంవత్సరాల ఇజాన్ స్ట్రోక్స్ ప్రాక్టిసింగ్ చూస్తుంటే, ఈ సాధన ఇలాగే కొనసాగితే భవిష్యత్‌లో ఇజాన్ తల్లి మెచ్చిన తనయుడు అవుతాడు అనడంలో సందేహం లేదు.

ఆమె అడుగు జాడల్లో..

మనవడితో షర్మిలా ఠాగోర్

పేరెంటింగ్‌కు సంబంధించి పెద్దలు మహా విశ్వవిద్యాలయాలు! కరీనా కపూర్‌కు సంబంధించి మహా విశ్వవిద్యాలయం ఆమె అత్తయ్య షర్మిలా ఠాగోర్.

'ఎప్పుడూ మీ అడుగు జాడల్లో నడవడానికి ప్రయత్నిస్తుంటాను' అని షర్మిలా ఠాగోర్‌కు ఇటీవల పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసింది కరీనా.

ఈ సందర్భంగా అత్తయ్య ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. పిల్లలతో షర్మిల ఎలా కలిసిపోతుందో చెప్పడానికి ఈ ఫొటోలే సాక్ష్యం.

ఆరోజుల్లో సినిమాలలో చాలా బిజీగా ఉండడం వల్ల చిన్నారి సైఫ్ అలీఖాన్‌తో ఎక్కువ సమయం గపపడానికి షర్మిలకు సమయం చిక్కేది కాదు. దాని గురించి ఇప్పటికీ బాధపడుతూ ఉంటుంది. పిల్లలతో ఎక్కువ సమయం గడపకపోవడం వల్ల కలిగే నష్టాల గురించి చెబుతుంటుంది.

ఎలాంటి అంతరాయం కలిగించకుండా పిల్లల మాటలను శ్రద్ధగా వింటుంది ఠాగోర్. 'మన నుంచి పిల్లలే కాదు, పిల్లల నుంచి మనం నేర్చుకునేది కూడా ఏదో ఒకటి ఉంటుంది' అంటుంది షర్మిలా.

'కెరీర్‌లో ఎంత బిజీగా ఉన్నా కుటుంబానికి ప్రాధాన్యత ఇవ్వాలి. కుటుంబంలో ప్రతి ఒక్కరి నుంచి నేర్చుకోవడానికి ఏదో ఒక విషయం ఉంటుంది. పిల్లల పెంపకానికి సంబంధించి సంప్రదాయ విధానాలకు, ఆధునికి విధానాలను జత చేయాలి' అంటుంది షర్మిలా ఠాగోర్. అత్తయ్య మాటలను అక్షరాల అనుసరించే ప్రయత్నం చేస్తోంది కరీనా కపూర్.

తల్లి డింపుల్‌తో ట్వింకిల్ – రింకి

ఆత్మగౌరవం

పేరెంటింగ్‌కు సంబంధించి రచయిత్రి, నటి ట్వింకిల్‌ఖన్నా తన తల్లి డింపుల్ కపాడియాను సందర్భానుసారంగా ఉదాహరిస్తుంటుంది. ప్రసిద్ధ బాలీవుడ్ నటి డింపుల్ కపాడియ ఆరోజుల్లో మూడు షిఫ్ట్‌లలో పని చేస్తూ ఉండేది. క్షణం తీరిక లేకుండా ఉన్నప్పటికీ పిల్లల చదువు, బాగోగులకు సంబంధించి అశ్రద్ధ వహించేది కాదు.

పొద్దున అయిదు గంటలకే లేచి వ్యాయామాలు చేస్తూ ఉండేది.

'వ్యాయామాలు చేస్తున్న అమ్మను చూస్తున్నప్పుడు సూపర్ ఉమెన్‌ను చూసినట్లుగా ఉండేది' అని గతాన్ని గుర్తు చేసుకుంటుంది ట్వింకిల్ ఖన్నా. ఆత్మగౌరవానికి సంబంధించి తన తల్లి నుంచి ఎంతో నేర్చుకున్నానని చెబుతుంటుంది ట్వింకిల్. 'మీరు ఆధారపడగల ఏకైక వ్యక్తి మీరే. ప్రతి మహిళా స్వతంత్రంగా ఉండాలి' అని కూతుళ్ల ట్వింకిల్, రింకిలకు చెబుతుండేది డింపుల్.

'అత్తయ్యలు, అమ్మమ్మ, తాతయ్యలతో మా ఇల్లు సందడిగా ఉండేది. ఇంట్లో ఎందరు ఉన్నప్పటికీ అమ్మతో గడపడం అనేది అపురూపమై అనుభవం'

టింకిల్ ఖన్నా దృష్టిలో పేరెంటింగ్ అంటే... 'పేరెంటింగ్ నిర్మాణాత్మకంగా ఉండాలి. అదే సమయంలో స్వేచ్ఛ ఉండాలి. పేరెంటింగ్‌లో క్రమశిక్షణ ఉండాలి. సరదాగా నవ్వుకునే స్వేచ్ఛ ఉండాలి. పేరెంటింగ్‌లో బ్యాలెన్సింగ్ అనేది ప్రధానం'

'పిల్లల పెంపకానికి సంబంధించి ఇప్పుడు తల్లిదండ్రులు సరికొత్త సవాళ్లు ఎదుర్కొంటున్నారు' అని చెబుతున్న ట్వింకిల్ ఖన్నా వాటి పరిష్కార మార్గాల గురించి పత్రికలలో, పుస్తకాలలో, సోషల్ మీడియాలో రాస్తూ ఉంటుంది.

ముగ్గు ముచ్చట

16 చుక్కలు, 2 వరసలు, సందు చుక్క, 2 వచ్చేవరకు

ఎం. సుగుణ
కడప

15 చుక్కలు, చుక్క వదిలి చుక్క 1 వచ్చేవరకు

నల్లబెల్లి మనోజ్ఞ
మంచిర్యాల

ముగ్గులకు ఆహ్వానం

ముగ్గులు పంపవలసిన చిరునామా:
ముగ్గు-ముచ్చట,
సాక్షి ఫ్యామిలీ, సాక్షి టవర్స్,
రోడ్ నెం.1, బంజారాహిల్స్,
హైదరాబాద్–34.
ఈ మెయిల్:
muggulu.sakshi@gmail.com

బులియన్

(బంగారం 10 గ్రా.; వెండి కిలో)
డిసెంబర్ 15న ముగింపు రూ.లలో

	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	రాజమండ్రి	ప్రొద్దుటూరు	చెన్నై
బంగారం (24 క్యారెట్లు)	1,33,410	1,37,250	1,35,380	1,37,250	1,32,400	1,35,930
బంగారం (22 క్యారెట్లు)	1,13,110	1,23,500	1,24,100	1,27,200	1,21,820	1,24,600
వెండి	1,92,000	1,95,700	2,15,000	1,95,700	1,91,000	2,13,000

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

సాక్షి సినిమా

విష్ణు విన్యాసం ఫిక్స్

శ్రీ విష్ణు

శ్రీ విష్ణు హీరోగా రూపొందుతున్న తాజా చిత్రానికి 'విష్ణు విన్యాసం' టైటిల్ ఫిక్స్ అయింది. నూతన దర్శకుడు యదునాథ్ మారుతీ రావు దర్శకత్వంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్‌పై ఈ చిత్రాన్ని సుమంత్ నాయుడు .జి నిర్మిస్తున్నారు. ఓ యానిమేటెడ్ వీడియో ద్వారా ఈ చిత్రం టైటిల్‌ని ప్రకటించారు. 'నో బ్రేక్స్... జస్ట్ లాఫ్స్' అనేది ట్యాగ్‌లైన్. ఈ వీడియోలో మోటార్ సైకిల్‌పై నగర వీధుల్లో దూసుకెళుతూ కనిపించారు శ్రీ విష్ణు. 'చరిత్ర, సంఖ్యా శాస్త్రం, జ్యోతిష్యం అన్నీ అతని కోసమే కనుగొనబడ్డాయి' అనే వాయిస్ ఓవర్ ఈ వీడియోలో వినిపించింది. ''రెండు పాటలు మినహా సినిమా పూర్తయింది. 2026 ఫిబ్రవరిలో మా 'విష్ణు విన్యాసం'ని విడుదల చేస్తాం'' అని యూనిట్ పేర్కొంది. నయన సారిక కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: రధన్, కెమెరా: సాయి శ్రీరామ్, సమర్పణ: హేమ – షాలిని, సహనిర్మాతలు: సాయికృష్ణ బొబ్బా, రామాచారి .ఎం.

వేసవికి ముందే వినోదం

'ఫంకీ' పోస్టర్

థియేటర్‌లో ప్రేక్షకులను ఫుల్లుగా నవ్వించడానికి రెడీ అవుతోంది 'ఫంకీ' యూనిట్. అయితే వచ్చే ఏడాది ఏప్రిల్‌లో నవ్వించాలనుకున్నారు. కానీ వేసవికి ముందే వినోదం పంచాలని ఫిక్స్ అయి, ఫిబ్రవరి 13న రిలీజ్ డేట్‌ని ఫిక్స్ చేశారు. విశ్వక్ సేన్ హీరోగా కేవీ అనుదీప్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'ఫంకీ'. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ''ఈ చిత్రంలో విశ్వక్ సేన్ సినీ దర్శకుడి పాత్ర చేస్తున్నారు. ఫుల్‌గా ఎంటర్‌టైన్ చేసే విశ్వక్ సేన్, 'జాతిరత్నాలు'తో చక్కని వినోదాన్ని అందించిన అనుదీప్ ఈసారి రెట్టింపు నవ్వులతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించనున్నారు. 2026 ప్రేమికుల దినోత్సవం కానుకగా ఒక రోజు ముందే మా సినిమాని విడుదల చేయనున్నాం'' అని నిర్మాతలు తెలిపారు. కయాదు లోహర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్, కెమెరా: సురేష్ సారంగం.

గుమ్మడికాయ కొట్టారు

సూర్య

సూర్య హీరోగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'సూర్య 46' (వర్కింగ్ టైటిల్). ఈ చిత్రంలో మమితా బైజు హీరోయిన్‌గా నటించగా, రవీనా టాండన్, రాధికా శరత్ కుమార్ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. ఇటీవల యూరప్‌లో ఓ భారీ షెడ్యూల్ జరిపారు. ఆ తర్వాత హైదరాబాద్‌లో జరిగిన మరో కీలక షెడ్యూల్‌తో ఈ సినిమా చిత్రీకరణ పూర్తి చేసి, గుమ్మడికాయ కొట్టారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించిన ఈ చిత్రం వచ్చే వేసవిలో విడుదల కానుంది. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందించిన ఈ సినిమాకు 'విశ్వనాథన్ అండ్ సన్స్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నారనే టాక్ వినిపిస్తోంది.

పతంగ్ కొత్త రకం సినిమా
– దేవ కట్టా

వంశీ పూజిత్, ప్రీతి పగడాల, దేవ కట్టా, ప్రణవ్ కౌశిక్

ప్రణవ్ కౌశిక్, వంశీ పూజిత్, ప్రీతి పగడాల లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం 'పతంగ్'. గౌతమ్ వాసుదేవ్ మీనన్, ఎస్పీ చరణ్ కీలక పాత్రల్లో నటించారు. ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకత్వంలో డి. సురేష్‌బాబు సమర్పణలో విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మక, సురేష్ కొత్తింటి, నాని బండ్రెడ్డి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 25న రిలీజ్ కానుంది. ఈ చిత్రం ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు అతిథిగా హాజరైన దర్శకుడు దేవ కట్టా మాట్లాడుతూ– ''ఇదొక కొత్త రకమైన సినిమా. ట్రైలర్ చూడగానే సూపర్ థ్రిల్ ఫీలయ్యాను. యూత్‌కు కావాల్సిన అన్ని అంశాలు ఈ సినిమాలో ఉన్నాయి. సినిమాకు హిట్ కళ కనిపిస్తోంది'' అన్నారు. వంశీ పూజిత్ మాట్లాడుతూ– ''ఈ సినిమాలో నా పేరు విస్కి. పక్కా హైదరాబాదీగా మాస్ పాత్ర చేశాను. తెలుగు సినిమా గర్వంగా ఫీలయ్యేలా ఈ 'పతంగ్' చిత్రం ఉంటుంది. నా పుట్టినరోజున ఈ సినిమా విడుదలవుతుండటం సంతోషంగా ఉంది'' అన్నారు. ''కంటెంట్ పరంగా పెద్ద సినిమా ఇది. పతంగుల పోటీ సన్నివేశాలను చాలా కష్టపడి తీశాం. నాకు అన్ని విధాలా సపోర్ట్ చేసిన మా అమ్మానాన్నకు హిట్ ఇవ్వబోతున్నాను'' అన్నారు ప్రణవ్ కౌశిక్. ''ఈ సినిమా ఆడియన్స్‌కు రియలిస్టిక్ సినిమాటిక్ ఫీల్‌ను ఇస్తుంది'' అని చెప్పారు సహ నిర్మాత రమ్య వేములపాటి. ఈ కార్యక్రమంలో రాహుల్ మోపిదేవి, ఆదినారాయణ, నాని బండ్రెడ్డి, సంపత్ మక తదితరులు పాల్గొన్నారు.

యాక్టర్‌ని చాలెంజ్ చేసే స్క్రిప్ట్ ఇది
– బాబీ సింహా

బాబీ సింహా, హెబ్బా, సూర్య శ్రీనివాస్

బాబీ సింహా, హెబ్బా పటేల్ హీరోయిన్లుగా, తనికెళ్ల భరణి, సూర్య శ్రీనివాస్ కీలక పాత్రల్లో ఓ సినిమా ప్రారంభమైంది. మెహర్ యరమతి దర్శకత్వంలో యువ కృష్ణ నిర్మిస్తున్న ఈ సినిమా సోమవారం హైదరాబాద్‌లో జరిగిన పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత – డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి కెమెరా స్విచ్చాన్ చేయగా, నిర్మాత ఎస్‌కేఎన్ క్లాప్ ఇచ్చారు. తనికెళ్ళ భరణి మేకర్స్‌కి స్క్రిప్ట్ అందించారు. ఈ సందర్భంగా బాబీ సింహా మాట్లాడుతూ– ''యాక్టర్‌ని చాలెంజ్ చేసే స్క్రిప్ట్ ఇది. ఈ చిత్రంలోని తాత పాత్రలో భరణిగారు నటిస్తున్నారని తెలిసి, హ్యాపీ ఫీలయ్యాను. యువ ప్యాషనేట్ ప్రొడ్యూసర్'' అని చెప్పారు. ''దర్శకుడిగా ఇది నా తొలి సినిమా. మీ అందరి సపోర్ట్ కోరుకుంటున్నాను'' అన్నారు మెహర్. ''నా స్నేహితుడు మెహర్ చెప్పిన ఈ కథ వినగానే నాకు బాబీ సింహాగారే గుర్తొచ్చారు. కథ నచ్చి, ఈ సినిమా చేస్తానని బాబీగారు చెప్పడం మాకు ఉత్సాహాన్నిచ్చింది'' అని తెలిపారు యువకృష్ణ. ''బాబీ సింహాకి ఇది చాలెంజింగ్ స్క్రిప్ట్'' అన్నారు తనికెళ్ల భరణి. ఈ సినిమాకు సంగీతం: సిద్ధార్థ సదాశివుని.

ప్రేక్షకుల ఊహకు అందదు
– దర్శకుడు మురళీ కాంత్



శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరాజు ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'దండోరా'. మురళీకాంత్ దర్శకత్వంలో రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మించిన ఈ సినిమా ఈ నెల 25న విడుదల కానుంది. సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో మురళీకాంత్ మాట్లాడుతూ– ''సమాజంలోని అసమానతలపై కథ చెప్పాలనుకుని, నాకు ఎదురైన ఓ సంఘటన ఆధారంగా 'దండోరా' సినిమా కథ రాసుకున్నాను. ఓ వ్యక్తి చనిపోయిన తర్వాత అతన్ని పూడ్చిపెట్టే వరకు జరిగే కథే 'దండోరా'. ఈ సినిమా కథ ఓ ఊరి నేపథ్యంలో సాగుతుంది. ఓ వ్యక్తిని ఆ ఊర్లో ఎందుకు పూడ్చనివ్వడం లేదు? ఆ ఊరి సమస్యకు ఎలాంటి పరిష్కారం దొరికింది? అన్నదే కథ. ఈ సినిమాలోని ప్రతి పాత్రకు ఇంపార్టెన్స్ ఉంది. బిందు మాధవి, మనిక, రాధ్య, మౌనిక... ఇలా వీరు చేసిన పాత్రలు, తీసుకునే నిర్ణయాలే టర్నింగ్ పాయింట్స్‌గా ఉంటాయి. నెక్స్ట్ ఏం జరుగుతుందో ప్రేక్షకుల ఊహకు అందదు'' అని చెప్పారు.

మంచోళ్లు రెడీ

'బ్యాడ్ గాళ్స్' పోస్టర్

అంచల్ గౌడ, పాయల్ చెంగప్ప, రోషిణి, యష్ణ, రోహన్ సూర్య, మొయిన్ ముఖ్య తారలుగా ఫణి ప్రదీప్ ధూళిపూడి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'బ్యాడ్ గాళ్స్'. 'కానీ చాలా మంచోళ్లు' అనేది ట్యాగ్‌లైన్. శశిధర్ నల్ల, ఇమ్మడి సోమ నర్సయ్య, రామిశెట్టి రాంబాబు, రావుల రమేశ్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 25న రిలీజ్ కానుంది. ''వినోద ప్రధానంగా సాగే ఈ చిత్రం అందరికీ నచ్చేలా ఉంటుంది'' అన్నారు ఫణి ప్రదీప్.

సస్పెన్స్... థ్రిల్

నరేన్ తేజ్, సుహానా

నరేన్ తేజ్, సుహానా జంటగా నటిస్తున్న చిత్రం 'వైఫ్'. సినీటారియ మీడియా వర్క్స్ సపోర్టుతో శ్రీనివాస్ (బుజ్జి) దర్శకత్వం వహిస్తున్న సినిమా ఇది. అధిరా టాకీస్ ప్రొడక్షన్‌లోని ఈ తొలి సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ లాంచ్ ఈవెంట్ జరిగింది. ఈ వేడుకలో అతిథులుగా పాల్గొన్న దర్శకుడు సముద్ర, చంద్ర మహేశ్, నిర్మాత రామ సత్యనారాయణ... 'వైఫ్' సక్సెస్ అవ్వాలన్నారు. ''క్రైమ్, సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రం ఇది'' అన్నారు దర్శకుడు శ్రీనివాస్. ''సినిమా అంటే ఇష్టంతో ఐటీ రంగాన్ని వదిలి, ఇండస్ట్రీకి వచ్చాను. ఈ సినిమా ప్రేక్షకులకు నచ్చుతుందని అనుకుంటున్నాను'' అని పేర్కొన్నారు నరేన్ తేజ్.

మలుపుల మిస్టరీ

జై వల్లందాస్

రోహిత్ హీరోగా అబిద్ భూషణ్ పోలీస్ పాత్రలో నటించిన చిత్రం 'మిస్టీరియస్'. రియా కపూర్, మేఘనా రాజ్‌పుత్ హీరోయిన్లుగా మహి కోమటి రెడ్డి దర్శకత్వంలో జై వల్లందాస్ నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 19న విడుదల కానుంది. ఈ సందర్భంగా జై వల్లందాస్ మాట్లాడుతూ – ''యూఎస్‌లో ఉంటున్న నేను సినిమా రంగంపై ఆసక్తితో వచ్చేశాను. మంచి కథా బలం ఉన్న సస్పెన్స్ థ్రిల్లర్ కథతో మహి ఈ సినిమాని తెరకెక్కించాడు. పలు మలుపులతో ఈ 'మిస్టీరియస్' మూవీ సాగుతుంది. చివరి 20 నిమిషాలు ఏం జరుగుతుందా? అనే ఉత్కంఠ ప్రేక్షకుల్లో కలుగుతుంది'' అని చెప్పారు.

ఆ అబ్బాయి కావాలి!

సుహాన, పవన్ మహావీర్, మేఘశ్రీ

పవన్ మహావీర్ హీరోగా పరిచయం అవుతున్న చిత్రం 'అమ్మా... నాకు ఆ అబ్బాయి కావాలి'. ఈ చిత్రంలో సుహాన, మేఘశ్రీ హీరోయిన్లుగా నటిస్తున్నారు. శివాల ప్రభాకర్ దర్శకత్వంలో శ్రీలక్ష్మీ శైలజ సమర్పణలో జి. శైలజా రెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమా సోమవారం ప్రారంభమైంది. తొలి సీన్‌కి సీనియర్ ఐపీఎస్ అధికారి ఘట్టమనేని శ్రీనివాస్ కెమెరా స్విచ్చాన్ చేయగా, ప్రముఖ రచయిత–దర్శకుడు విజయేంద్ర ప్రసాద్ క్లాప్ ఇచ్చారు. నిర్మాతల మండలి అధ్యక్షుడు కేఎల్ దామోదరప్రసాద్, దర్శకుల సంఘం అధ్యక్షుడు వీర శంకర్ గౌరవ దర్శకత్వం వహించారు. ఈ వేడుకలో దర్శకుడు రేలంగి నరసింహారావు, నిర్మాతలు తుమ్మలపల్లి రామసత్యనారాయణ, శోభారాణి, రచయిత జేకే భారవి పాల్గొన్నారు.

ఎవ్వరూ పట్టుకోలేరు

అమ్మిత్ రావ్, నిఖిల్ ఎం. గౌడ

అమ్మిత్ రావ్, పర్వేజ్ సింబా, ప్రకాశ్ తుమినాడ్, రవి భట్, సంగీత లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం 'జిన్'. చిన్మయ్ రామ్ దర్శకత్వంలో నిఖిల్ ఎం. గౌడ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 19న రిలీజ్ కానుంది. 'జిన్ అనేది ఉందుంటే ఒకసారి వచ్చి నా చేతిని టచ్ చేయాలి, నన్ను మీరే కాదు... ఎవ్వరూ పట్టుకోలేరు' అనే డైలాగ్స్ ట్రైలర్‌లో ఉన్నాయి. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు అతిథిగా హాజరైన నిర్మాత రాజ్ కందుకూరి మాట్లాడుతూ– ''థియేటర్స్‌లో కరెక్ట్‌గా భయపెడితే ఆడియన్స్ హారర్ చిత్రాలను ఆదరిస్తారు'' అన్నారు. ''జిన్' ట్రైలర్ నచ్చింది'' అన్నారు అతిథులుగా పాల్గొన్న సోహైల్, వీరభద్రం. ''ఆడియన్స్ పెట్టే డబ్బులకు సరిపడా ఎంటర్‌టైన్‌మెంట్‌ను మా సినిమాలో ఇస్తున్నాం'' అని చెప్పారు చిన్మయ్ రామ్. ''జిన్' సినిమా చాలా కొత్తగా ఉంటుంది'' అని తెలిపారు అమ్మిత్ రావ్.

స్టాక్ మార్కెట్లు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

దేశీ సూచీలు		
సెన్సెక్స్ ▽	54	85,213
నిఫ్టీ ▽	20	26,027

విదేశీ సూచీలు			
నాస్‌డాక్	23,067	▽	128
డోజోన్స్	48,352	▽	157
ఎఫ్‌టీఎస్ఈ 100	9,769	△	120
డాక్స్	24,041	△	13
షాంఘై	3,868	▽	21
నికాయ్	50,168	▽	668

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	థామస్‌కుక్	88.58	91.59
£	బ్రిటన్ పౌండ్	థామస్‌కుక్	118.53	122.87
€	యూరో	థామస్‌కుక్	103.83	107.78
¥	జపాన్ యెన్ (100)	థామస్‌కుక్	47.00	60.00
AU$	ఆస్ట్రేలియా డాలర్	థామస్‌కుక్	57.87	61.74
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	67.68	71.39
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	23.22	24.72
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	23.73	24.99
¥	చైనా యువాన్	థామస్‌కుక్	11.94	13.76

ఎగుమతుల జోరు

నవంబర్‌లో 19 శాతం అప్

- ఇంజనీరింగ్, ఎల్రక్టానిక్స్ మెరుగైన పనితీరు
- ఐదు నెలల కనిష్టానికి వాణిజ్య లోటు

న్యూఢిల్లీ: ఎగుమతుల రంగం నవంబర్‌లో బలమైన పనితీరు చూపించింది. అమెరికా టారిఫ్‌ల నడుమ సానుకూల వృద్ధి నమోదైంది. కేంద్ర వాణిజ్య శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం నవంబర్‌లో 38.13 బిలియన్ డాలర్ల విలువైన వస్తు ఎగుమతులు జరిగాయి. ఇంజనీరింగ్, ఎల్రక్టానిక్స్ గూడ్స్, కెమికల్స్, రత్నాభరణాలు వృద్ధికి తోడ్పడ్డాయి. దిగుమతులు 1.88 శాతం తగ్గి 62.66 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ప్రధానంగా బంగారం, ముడిచమురు దిగుమతులు గణనీయంగా తగ్గాయి. దీంతో వాణిజ్య లోటు 24.53 బిలియన్ డాలర్లకు పరిమితమైంది. ఐదు నెలల కనిష్ట స్థాయికి దిగివచ్చింది. అక్టోబర్ నెలకు వాణిజ్య లోటు 41.68 బిలియన్ డాలర్లతో పోల్చి చూసినా నవంబర్‌లో గణనీయంగా తగ్గినట్టు తెలుస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు ఎగుమతులు క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోల్చి చూస్తే 2.62 శాతం పెరిగి 292.07 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. దిగుమతులు సైతం ఇదే కాలంలో 5.59 శాతం అధికమై 515.21 బిలియన్ డాలర్లకు చేరాయి. వాణిజ్య లోటు 223.14 బిలియన్ డాలర్లుగా ఉంది.

- నవంబర్‌లో పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులు 11.65 శాతం పెరిగి 3.93 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.
- టీ, కాఫీ, ఐరన్ ఓర్, జీడిపప్పు, డెయిరీ, హస్తకళాకృతులు, సముద్ర ఉత్పత్తులు, తోలు ఉత్పత్తుల ఎగుమతులు సైతం సానుకూలంగా నమోదయ్యాయి.
- బియ్యం, నూనె గింజలు, కార్పెట్, ప్లాస్టిక్స్ ఎగుమతులు క్షీణించాయి.
- సేవల ఎగుమతులు నవంబర్‌లో 35.86 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. 2024 నవంబర్‌లో వీటి ఎగుమతులు 32.11 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు సేవల ఎగుమతులు 270 బిలియన్ డాలర్లకు పెరిగాయి. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఇవి 248.56 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.

యూఎస్‌కు 22 శాతం అధికం

నవంబర్‌లో అమెరికాకు ఎగుమతులు బలపడ్డాయి. వరుసగా రెండు నెలల పాటు (సెప్టెంబర్, అక్టోబర్) క్షీణత తర్వాత.. నవంబర్‌లో 22.61 శాతం మేర అధికంగా 6.98 బిలియన్ డాలర్ల ఎగుమతులు యూఎస్ మార్కెట్‌కు వెళ్లాయి. భారత్‌పై 50 శాతం టారిఫ్‌లను ఆగస్ట్ నుంచి యూఎస్ అమలు చేస్తుండడం తెలిసిందే. అమెరికా నుంచి నవంబర్‌లో భారత్‌కు దిగుమతులు 38 శాతం పెరిగి 5.25 బిలియన్ డాలర్ల మేర ఉన్నాయి. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు అమెరికాకు ఎగుమతులు 11.38 శాతం పెరిగి 59 బిలియన్ డాలర్లకు చేరాయి. దిగుమతులు 13.49 శాతం పెరిగి 35.4 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.

ఎగుమతులకు ప్రోత్సాహకం..

రూ. 25,060 కోట్లతో ఎగుమతుల ప్రోత్సాహక మిషన్‌కు సంబంధించి సవివర మార్గదర్శకాలను ఖరారు చేస్తున్నట్టు వాణిజ్య శాఖ సెక్రటరీ రాజేష్ అగర్వాల్ తెలిపారు. కొన్నింటిని ఈ వారంలోనే అమల్లోకి తీసుకురానున్నట్టు చెప్పారు. అమెరికా 50 శాతం టారిఫ్‌ల కారణంగా ఏర్పడిన ప్రభావం నుంచి ఎగుమతిదారులకు కొంత మేరకు ఉపశమనం లభిస్తుందన్నారు. అమెరికా టారిఫ్‌లు విధించినప్పటికీ.. 2025 ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు భారత ఎగుమతులకు యూఎస్ ప్రధాన కేంద్రంగా ఉన్నట్టు 'ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్' (ఎఫ్ఐఈవో) ప్రెసిడెంట్ ఎస్‌సీ రల్హాన్ తెలిపారు.

పసిడి దిగుమతులు తగ్గాయి

నవంబర్‌లో 60 శాతం క్షీణత

న్యూఢిల్లీ: దేశీయంగా బంగారం దిగుమతులు గత నెలలో వార్షికంగా 60 శాతం క్షీణించాయి. వాణిజ్య శాఖ గణాంకాల ప్రకారం నవంబర్‌లో 4 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. గతేడాది(2024) నవంబర్‌లో 9.8 బిలియన్ డాలర్ల విలువైన పసిడి దిగుమతులు నమోదయ్యాయి. 2025 అక్టోబర్‌లో మూడు రెట్లు ఎగసి 14.72 బిలియన్ డాలర్లను తాకిన పసిడి దిగుమతులు ఈ ఏడాది(2025) ఏప్రిల్–నవంబర్ కాలంలో 3.3 శాతం పెరిగి 45.26 బిలియన్ డాలర్లను తాకాయి. గతేడాది ఇదే కాలంలో ఇవి 43.8 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. కాగా.. పసిడి దిగుమతులు క్షీణించడంతో గత నెలలో దేశ వాణిజ్య లోటు తగ్గి 24.53 బిలియన్ డాలర్లకు చేరింది. ఇది ఐదు నెలల కనిష్టంకాగా.. దిగుమతులు నీరసించడంతో దిగుమతుల బిల్లు సైతం తగ్గిందని వాణిజ్య కార్యదర్శి రాజేష్ అగర్వాల్ పేర్కొన్నారు.

ఇన్వెస్టర్లకు స్వర్ణకాలం

- కొత్త గరిష్టానికి బంగారం
- ఢిల్లీలో రూ.1,37,600
- ఒకే రోజు రూ.4,000 పెరుగుదల

న్యూఢిల్లీ: ఒకవైపు వెండి ధరలు పరుగులు తీస్తుండగా, మరోవైపు కొన్ని రోజులుగా స్థిరీకరణ చెందిన పసిడి జూలు విదిల్చింది. ఢిల్లీ మార్కెట్లో 10 గ్రాములకు పసిడి సోమవారం రూ.4,000 ర్యాలీ చేసి సరికొత్త జీవిత కాల గరిష్ట స్థాయి రూ.1,37,600ను నమోదు చేసింది. అంతర్జాతీయ మార్కెట్లో సానుకూల సంకేతాలు ఇందుకు మద్దతుగా నిలిచాయి. బంగారం గత ఆల్‌టైమ్ గరిష్టం రూ.1,34,800 (అక్టోబర్ 17న)గా ఉంది. ఫెడ్ రేట్లను తగ్గించడమే కాకుండా, ట్రెజరీ బిల్లుల కొనుగోళ్లతో వ్యవస్థలోకి నగదు లభ్యతను పెంచే చర్య తీసుకుందని, ఇది బంగారం, వెండి ధరలకు ప్రేరణగా నిలుస్తున్నట్టు మిరేఅసెట్ షేర్‌ఖాన్ రీసెర్చ్ అనలిస్ట్ ప్రవీణ్ సింగ్ తెలిపారు. మరోవైపు ఢిల్లీలో వెండి ధర ఎలాంటి మార్పు లేకుండా కిలోకి రూ.1,99,500 వద్ద ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ గోల్డ్ ఔన్స్‌కు 50 డాలర్ల వరకు పెరిగి (ఒక శాతం) 4,350 డాలర్ల స్థాయికి చేరింది. స్పాట్ వెండి ధర ఔన్స్‌కు 2 డాలర్లు పెరిగి 63.96 డాలర్లకు చేరింది.

భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల వల్లే..

బంగారం, వెండి ధరలు ఇటీవలి కాలంలో గణనీయంగా పెరగడానికి భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, అంతర్జాతీయ వృద్ధి పట్ల నెలకొన్న అనిశ్చితి కారణాలని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభకు తెలిపారు. వీటి కారణంగా సురక్షిత సాధనమైన బంగారానికి డిమాండ్ పెరిగినట్టు చెప్పారు. అంతర్జాతీయ మార్కెట్లలో ధరలకు తోడు, డాలర్‌తో రూపాయి మారకం విలువ, స్థానిక పన్నులు బంగారం ధరలను నిర్ణయిస్తాయన్నారు. ఒక సభ్యుడి ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఈ వివరాలు అందించారు.

సెన్సెక్స్ 54, నిఫ్టీ 20 పాయింట్లు డౌన్

కనిష్టం నుంచి కోలుకున్నా తప్పని నష్టం

ముంబై: కనిష్ట స్థాయిల నుంచి కోలుకున్నప్పటికీ.., స్టాక్ సూచీలకు సోమవారం నష్టాలు తప్పలేదు. ఇంట్రాడేలో 427 పాయింట్లు పతనమైన సెన్సెక్స్ చివరికి 54 పాయింట్ల నష్టంతో 85,213 **వద్ద ముగిసింది. నిఫ్టీ 20 పాయింట్లు కోల్పోయి** 26,027 వద్ద **ముగిసింది. ఒకానొక దశలో 140 పాయింట్లు పతనమైంది.** అంతర్జాతీయ ఈక్విటీ మార్కెట్లలోని ప్రతికూలతలు, విదేశీ ఇన్వెస్టర్ల విక్రయాలు, రూపాయి జీవితకాల కనిష్టానికి పతనం అంశాలతో సూచీలు ట్రేడింగ్ ప్రారంభంలోనే అరశాతానికిపైగా పతనమయ్యాయి. అయితే ద్వితీయార్థం నుంచి ఐటీ, ఎఫ్ఎంసీజీతో సహా కీలక రంగాల షేర్లకు కనిష్ట స్థాయిల వద్ద కొనుగోళ్ల మద్దతు లభించడంతో నష్టాలు దాదాపు భర్తీ అయ్యాయి. ఆసియా మార్కెట్లు 2% వరకు నష్టపోయాయి. యూరప్ మార్కెట్లు స్వల్ప లాభాలతో గట్టెక్కాయి.

- ఔషధ సంస్థ కరోనా రెమిడీస్ లిస్టింగ్ రోజే అదరగొట్టింది. ఇష్యూ ధర (రూ.1,062)తో పోలిస్తే 37% ప్రీమియంతో రూ.1,452 వద్ద లిస్టయ్యింది. ఇంట్రాడేలో 41% ఎగసి రూ.1,499 వద్ద గరిష్టాన్ని నమోదు చేసింది. చివరికి 35% లాభంతో రూ.1,437 వద్ద ముగిసింది.
- హోమ్ ఫర్నిచర్ కంపెనీ వేక్‌ఫిట్ ఇన్నోవేషన్స్ లిస్టింగ్ నిరాశపరిచింది. ఇష్యూ ధర(రూ.195)తో పోలిస్తే బీఎస్ఈలో అరశాతం డిస్కౌంటుతో రూ.194 వద్ద లిస్టయ్యింది. ఇంట్రాడేలో 9% క్షీణించి రూ.177 వద్ద కనిష్టాన్ని నమోదు చేసింది. కనిష్ట స్థాయిల వద్ద కొనుగోళ్ల మద్దతు లభించడంతో చివరికి 1.38% నష్టంతో రూ.192 వద్ద ముగిసింది.

పాతాళానికి రూపాయి

రూపాయి పతనం కొనసాగుతోంది. సోమవారం డాలర్ మారకంలో 29 పైసలు బలహీనపడి కొత్త ఆల్‌టైమ్ కనిష్ట స్థాయి 90.78 వద్ద ముగిసింది. అమెరికా–భారత్‌ల మధ్య వాణిజ్య ఒప్పందం మరింత ఆలస్యం అవ్వొచ్చనే సంకేతాలు, విదేశీ ఇన్వెస్టర్ల వరుస విక్రయాలు దేశీయ కరెన్సీపై ఒత్తిడి పెంచాయి. యూఎస్ కరెన్సీకి డిమాండ్ పెరగడం కూడా రూపాయి కోతకు కారణమైంది. ఉదయం ఫారెక్స్ మార్కెట్లో 90.53 వద్ద రూపాయి ట్రేడింగ్ మొదలైంది. 31 పైసలు క్షీణించి 90.80 వద్ద ఇంట్రాడే జీవితకాల కనిష్టాన్ని నమోదు చేసింది.

టోకు ద్రవ్యోల్బణం మైనస్ 0.32 శాతం

న్యూఢిల్లీ: టోకు ధరల ఆధారిత ద్రవ్యోల్బణం (డబ్ల్యూపీఐ) నవంబర్‌లో మైనస్ 0.32% గా నమోదైంది. అక్టోబర్‌లో ఇది మైనస్ 1.21%గా ఉండడం గమనార్హం. 2024 నవంబర్‌లో 2.16%గా ఉంది. పప్పులు, కూరగాయలు తదితర ఆహారోత్పత్తుల ధరలు స్వల్పంగా పెరిగినప్పటికీ టోకు ద్రవ్యోల్బణం నవంబర్‌లో మైనస్‌కే పరిమితమైంది. అక్టోబర్‌తో పోల్చితే స్వల్పంగా పెరిగింది. ఆహార వస్తు విభాగంలో ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి ప్రతి ద్రవ్యోల్బణం నమోదవుతోంది.

- ఆహార వస్తు విభాగంలో నవంబర్‌లో ద్రవ్యోల్బణం మైనస్ 4.16%గా ఉంది. అక్టోబర్‌లో ఇది 8.31%గా ఉంది.
- కూరగాయల విభాగంలో మైనస్ 20.23% నమోదైంది. అక్టోబర్‌లో ఇది 34.97%గా ఉంది.
- పప్పుల్లోనూ 15.21% ప్రతి ద్రవ్యోల్బణం నెలకొంది.
- తయారీ ఉత్పత్తులకు సంబంధించి ద్రవ్యోల్బణం అక్టోబర్‌లో 1.54 శాతంగా ఉంటే, నవంబర్‌లో 1.33 శాతానికి తగ్గింది.

బీమాలో 100 శాతం విదేశీ పెట్టుబడులు

న్యూఢిల్లీ: బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐలు) వాటాను 100 శాతానికి పెంచేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టనుంది. 2047కల్లా అందరికీ బీమా సౌకర్యాన్ని కల్పించే యోచనతో ఈ వారంలో బిల్లును ప్రవేశపెట్టే ప్రణాళికల్లో ఉంది. సబ్‌కి బీమా సబ్‌కి రక్ష(బీమా చట్టాల సవరణ) చట్టం 2025 పేరుతో 1938 బీమా చట్టంలో సవరణలకు బిల్లును ప్రవేశపెట్టనుంది. జీవిత బీమా కార్పొరేషన్ చట్టం 1956, బీమా నియంత్రణ, అభివృద్ధి అధారిటీ చట్టం 1999లో సవరణలకు బిల్లు వీలు కల్పించనుంది. తాజా సవరణల ద్వారా బీమా రంగంలో ఎఫ్‌డీఐ పరిమితిని ప్రస్తుత 74 శాతం నుంచి 100 శాతానికి పెంచనున్నట్లు బిల్లులో ప్రభుత్వం పేర్కొంది. అయితే చైర్మన్, ఎండీ లేదా సీఈవో పదవికి తప్పనిసరిగా భారత పౌరుడిని నియమించుకోవలసి ఉంటుంది.

సాక్షి స్పోర్ట్స్

జాతీయ స్కూల్‌గేమ్స్ స్విమ్మింగ్‌లో శివాని కొత్త రికార్డు

న్యూఢిల్లీ: స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ స్విమ్మింగ్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ స్విమ్మర్లు కర్రా శివాని రెండు పతకాలు, నందిగం శివకుమారి ఒక పతకం సాధించారు. న్యూఢిల్లీలో జరుగుతున్న ఈ టోర్నీలో శివాని అండర్–14బాలికల 50 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో రజతం, 200 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో స్వర్ణం సొంతం చేసుకుంది. 50 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ ఫైనల్ రేసును శివాని 31.98 సెకన్లలో ముగించి రెండో స్థానంలో .... శివ కుమారి (33.56 సెకన్లు) మూడో స్థానంలో నిలిచారు. 200 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ ఫైనల్ రేసును శివాని 2ని:29.30 సెకన్లలో ముగించి జాతీయ స్కూల్‌గేమ్స్ కొత్త రికార్డును నెలకొల్పింది. రిధిమ (కర్ణాటక; 2ని:29.75 సెకన్లు) పేరిట ఉన్న రికార్డును ఆమె సవరించింది. ప్రస్తుతం శివాని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ స్విమ్మింగ్ కోచ్ ఆయుశ్ యాదవ్ వద్ద శిక్షణ తీసుకుంటోంది.

భారత్ x మలేసియా
ఆసియా కప్ అండర్–19 క్రికెట్ టోర్నీ లీగ్ మ్యాచ్; వేదిక: దుబాయ్
ఉదయం గం. 10:30 నుంచి సోనీ స్పోర్ట్స్ చానెల్, సోనీ లివ్ యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం

అక్షరాలా రూ.8 వేల కోట్లు!

- మెస్సీ పాదానికి బీమా విలువ
- అందుకే అసలు ఆటకు దూరం

న్యూఢిల్లీ: ఫుట్‌బాల్ ఆల్‌టైమ్ గ్రేట్‌లలో ఒకడైన లయోనల్ మెస్సీ గత మూడు రోజులుగా భారత్‌లో పర్యటిస్తున్నాడు. నాలుగు నగరాలు కోల్‌కతా, హైదరాబాద్, ముంబై, ఢిల్లీలలో అతని ఈవెంట్‌లు జరిగాయి. అయితే ఒక్క చోట కూడా అతను అభిమానుల కోసం ఎగ్జిబిషన్ మ్యాచ్ ఆడలేదు కదా... కనీసం సెమీ సీరియస్ తరహా ఆటను కూడా చూపించలేదు. టీ షర్ట్, ట్రాక్‌తో ఏదో పార్క్‌లో జాగింగ్‌కు వెళుతూ తన వద్దకు వచ్చిన బంతిని అవతలి వారికి ఇచ్చినట్లుగా పాస్‌లు మాత్రమే అందించాడు! కొద్దిగానైనా అతను మైదానంలో చురుగ్గా పరుగెత్తుతూ ఆడినట్లుగా కనిపించలేదు. ఫోటో సెషన్‌లు, మైదానంలో అభిమానులకు చేతులు ఊపడం, కొన్ని కిక్‌లకు మాత్రమే మెస్సీ పరిమితయ్యాడు. దీనికి బలమైన కారణం ఉంది. తన ఆటకు ఆయువుపట్టులాంటి ఎడమ పాదానికి అతను బీమా చేయించుకున్నాడు. ఈ బీమా విలువ అక్షరాలా 900 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 8 వేల కోట్లు)! మ్యాచ్ ఆడుతూ మైదానంలో అతని పాదానికి గాయమైతే బీమా సంస్థ బాధ్యత తీసుకుంటుంది. అయితే ఈ బీమాలో ఉన్న షరతుల ప్రకారం ఇది జాతీయ జట్టు (అర్జెంటీనా) లేదా తన క్లబ్ (ఇంటర్ మయామి) తరఫున ఆడుతున్నప్పుడు మాత్రమే ఈ బీమా సౌకర్యం వర్తిస్తుంది. సరదాగానైనా సరే... మరో చోట ఎక్కడైనా ఆడుతూ పొరపాటున గాయమైతే ఇది వర్తించకపోగా, న్యాయపరమైన చిక్కులు కూడా ఎదురవుతాయి. భారత్‌లాంటి చోట ఏదైనా అనూహ్యం జరిగి గాయపడే ప్రమాదం ఉంటుంది కాబట్టి మెస్సీ అలాంటి సాహసం చేయలేదు! కేవలం అలా పైపై హడావిడితో అతను పర్యటన ముగించాడు. ఒకప్పుడు బాస్కెట్‌బాల్ దిగ్గజం మైకేల్ జోర్డాన్‌కు కూడా కెరీర్ ఆరంభంలో ఇలాంటి సమస్యే వచ్చింది. అయితే తర్వాతి రోజుల్లో కాంట్రాక్ట్ పునరుద్ధరణ చేసుకునే సమయానికి సూపర్ స్టార్‌గా మారిపోయిన అతను తనకు అనుకూలంగా ఒక క్లాజ్‌ను అందులో చేర్పించాడు. 'లవ్ ఆఫ్ ద గేమ్' అంటూ తాను ఎప్పుడైనా, ఎక్కడైనా తనకు నచ్చినట్లుగా ఆడతానని, ఎలాంటి షరతులు పెట్టరాదని, మామూలు మ్యాచ్‌లో గాయపడినా బీమా చెల్లించాల్సిందేనంటూ అతను ఒప్పందం చేసుకున్నాడు!

టీమిండియా జెర్సీ, బ్యాట్, వరల్డ్ కప్ టికెట్!

- మెస్సీకి క్రికెట్ జ్ఞాపికలు
- భారత్‌లో ముగిసిన దిగ్గజం పర్యటన

మెస్సీ, జై షా

న్యూఢిల్లీ: ఫుట్‌బాల్ దిగ్గజం లయోనల్ మెస్సీ మూడు రోజుల భారత పర్యటన విజయవంతంగా ముగిసింది. 'గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైమ్' టూర్‌లో భాగంగా నాలుగు నగరాల్లో పర్యటించిన మెస్సీ అభిమానులకు వీడ్కోలు పలుకుతూ స్వదేశం బయల్దేరాడు. చివరి రోజు సోమవారం ఫిరోజ్‌షా కోట్లా మైదానంలో మెస్సీ కార్యక్రమం జరిగింది. హైదరాబాద్, ముంబైల తరహాలోనే ఇక్కడి షో కూడా సరదాగా సాగింది. అభిమానుల మధ్య దాదాపుగా అవే దృశ్యాలు ఇక్కడా పునరావృతమయ్యాయి. చిరునవ్వుతో తిరుగుతూ అభివాదం చేసిన అతను ఆ తర్వాత 7x7 సెలబ్రిటీ మ్యాచ్‌ను తిలకించాడు. సహచరులు స్వారెజ్, రోడ్రిగోలతో కలిసి మెస్సీ తన కిక్‌లతో కొన్ని బంతులను స్టాండ్స్‌లోకి పంపించడంతో ఫ్యాన్స్ సంబరపడ్డారు. మైదానంలో అంతర్జాతీయ క్రికెట్ మండలి చైర్మన్ జై షా పాల్గొన్న కార్యక్రమం విశేషంగా నిలిచింది. మెస్సీ, స్వారెజ్, రోడ్రిగోల పేర్లు, నంబర్లు రాసి ఉన్న భారత క్రికెట్ జట్టు ప్రత్యేక 'బ్లూ' జెర్సీలను వారికి కానుకగా ఇవ్వడంతో పాటు 2024 టి20 వరల్డ్ కప్ నెగ్గిన భారత జట్టు సభ్యుల సంతకాలతో కూడిన ప్రత్యేక బ్యాట్‌ను కూడా బహూకరించారు. భారత్‌లో జరిగే 2026 టి20 వరల్డ్ కప్ తొలి మ్యాచ్ (భారత్ x అమెరికా) టికెట్‌ను కూడా మెస్సీకి జై షా ఇచ్చారు.

ప్రధానితో భేటీ లేదు...

ఢిల్లీ కార్యక్రమంలో ముందుగా అనుకున్న విధంగా భారత ప్రధాని నరేంద్ర మోదీని మెస్సీ కలవలేదు. వీరిద్దరి భేటీ కోసం ప్రత్యేకంగా 21 నిమిషాల ప్రొటోకాల్‌ను కూడా అధికారులు సిద్ధం చేశారు. అయితే ప్రధాని జోర్డాన్ పర్యటనకు వెళ్లిపోవడంతో ఈ కార్యక్రమం రద్దయింది.

'మళ్లీ వస్తా'

భారత్‌లో నాకు లభించిన ప్రేమాభిమానాలకు ఎంతో కృతజ్ఞుడను. ఈ పర్యటన చిన్నదే కావచ్చు కానీ నిజంగా చాలా గొప్ప అనుభవం. నన్ను ఇక్కడి వాళ్లు ఎంతో అభిమానిస్తారని వింటూ వచ్చిన మాటలు ఇక్కడ ప్రత్యక్షంగా చూస్తున్నాను. ఇక్కడ ఉన్నన్ని రోజులు మాతో వ్యవహరించిన తీరు చాలా ప్రత్యేకంగా అనిపిస్తోంది. మీ ప్రేమను మాతో పాటు తీసుకెళుతున్నాను. ఖచ్చితంగా ఏదో ఒక రోజు ఇక్కడికి తిరిగి వస్తాను. అది మ్యాచ్ ఆడటానికి కావచ్చు లేదా మరో సందర్భం కావచ్చు కానీ భారత్‌లో మాత్రం మళ్లీ అడుగు పెడతా. అందరికీ కృతజ్ఞతలు. -మెస్సీ

గ్రీన్

మరిన్ని క్రీడా వార్తలు | సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

77 స్థానాలు... 359 మంది ఆటగాళ్లు!

నేడు ఐపీఎల్-2026 'మినీ' వేలం

- అందుబాటులో మొత్తం రూ.237.55 కోట్లు
- మధ్యాహ్నం గం. 2:30 నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్షప్రసారం

అబుదాబి: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)–2026కు సంబంధించి మినీ వేలానికి రంగం సిద్ధమైంది. తమ జట్టులో మిగిలిన స్థానాలు పూరించుకునేందుకు లీగ్‌లో 10 జట్లు పోటీ పడనున్నాయి. అబుదాబి వేదికగా నేడు జరిగే ఈ వేలంలో మొత్తం 77 ఖాళీలు ఉన్నాయి. మొత్తం 359 క్రికెటర్లు వేలానికి అందుబాటులో ఉండగా... ఖాళీల్లో గరిష్టంగా 31 మంది విదేశీ ఆటగాళ్ళను తీసుకునేందుకు అవకాశం ఉంది. వేలం మంగళవారం ఒక్కరోజు మాత్రమే జరుగుతుంది. అన్ని జట్లలోకి గరిష్టంగా కోల్‌కతా నైట్‌రైడర్స్ వద్ద అత్యధికంగా రూ.64.30 కోట్లు ఉండగా, వారికే అందరికంటే ఎక్కువగా 13 మంది ఆటగాళ్ల అవసరం ఉంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో 10 ఖాళీలు ఉండగా, చేతిలో మొత్తం రూ. 25.50 కోట్లు ఉన్నాయి. అత్యధిక కనీస ధర రూ.2 కోట్లతో ఏకంగా 40 మంది క్రికెటర్లు రిజిస్టర్ చేసుకున్నారు. వీరిలో ఎంత మంది విలువ పైపైకి వెళుతుందనేది ఆసక్తికరం. అయితే విదేశీ ఆటగాడికి ఎవరికైనా గరిష్టంగా రూ. 18 కోట్లు మాత్రమే దక్కుతాయి. వేలంలో అంతకంటే ఎక్కువ మొత్తానికి అతడిని సొంతం చేసుకున్నా... ఐపీఎల్ నిబంధనల ప్రకారం ఆటగాళ్ల గరిష్ట రిటెన్షన్ విలువ (రూ.18 కోట్లు), మెగా వేలంలో ఒక ఆటగాడికి దక్కిన మొత్తం (పంత్‌కు రూ. 27 కోట్లు)కంటే ఇది ఎక్కువగా ఉండరాదు. వేలంలో అంతకంటే ఎక్కువగా వచ్చినా మిగిలిన మొత్తం బీసీసీఐకే వెళుతుంది.

గ్రీన్‌పై భారీ అంచనాలు!

మినీ వేలంలో కొందరు ఆటగాళ్లపై ప్రధానంగా అందరి దృష్టి నిలిచింది. ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్‌కు అందరి కంటే ఎక్కువ విలువ పలికే అవకాశం కనిపిస్తోంది. 2023లో ముంబై ఇండియన్స్ తరఫున చక్కటి ప్రదర్శన కనబర్చిన గ్రీన్... 2024లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తరఫున ఫర్వాలేదనిపించాడు. గాయం కారణంగా గత సీజన్‌కు అతను దూరమయ్యాడు. రసెల్ రిటైర్ కావడంతో కేకేఆర్‌కు అలాంటి ఆటగాడి అవసరం ఉండగా, మిడిలార్డర్‌లో ఆల్‌రౌండర్ కోసం చెన్నై చూస్తోంది. భారీ హిట్టర్, గత ఏడాది ఆర్‌సీబీ విజయంలో కీలక పాత్ర పోషించిన లివింగ్‌స్టోన్ కూడా ఎక్కువ మొత్తం ఆకర్షించవచ్చు. ఇతర విదేశీ ఆటగాళ్లలో డికాక్, పతిరణ, జేమీ స్మిత్‌పై ఫ్రాంచైజీలు ఆసక్తి చూపిస్తున్నారు. కాన్వే, మిల్లర్, హసరంగ, ముల్డర్, నోర్జే తదితరులు కూడా వేలంలో అందుబాటులో ఉన్నారు. భారత క్రికెటర్లలో లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్ పెద్ద మొత్తం అందుకోవచ్చు. వెంకటేశ్ అయ్యర్, సర్ఫరాజ్ ఖాన్, దీపక్ హుడా, ఆకాశ్‌దీప్, రాహుల్ చహర్ తదితరులు వేలంలో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. గత ఏడాది వరకు ఐపీఎల్‌లో తమదైన ముద్ర వేసిన మ్యాక్స్‌వెల్, డుప్లెసిస్ ఈసారి వేలానికి అందుబాటులోకి లేకపోగా, రసెల్ ఆటగాడిగా రిటైర్మెంట్ ప్రకటించాడు.

మనోళ్లు 17 మంది...

వేలంలో హైదరాబాద్, ఆంధ్ర జట్లకు చెందిన 17 మంది క్రికెటర్లు అందుబాటులో ఉన్నారు. వీరిలో భారత్‌కు ఆడిన కేఎస్ భరత్ తన కనీస విలువను రూ.75 లక్షలుగా నిర్ణయించుకోగా... మిగతా క్రికెటర్లంతా రూ.30 లక్షల ధరలో వేలానికి సిద్ధమయ్యారు. హైదరాబాద్ జట్టు నుంచి 9 మంది, ఆంధ్ర నుంచి 8 మంది తమ ఐపీఎల్ అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు.

హైదరాబాద్: పేరాల అమన్‌రావు, రాహుల్ బుద్ధి, తనయ్ త్యాగరాజన్, ఆరోన్ జార్జి వర్గీస్, రక్షణ్ రెడ్డి, మనీశ్ రెడ్డి, నిశాంత్ శరణు, అర్ఫాజ్ మొహమ్మద్, నితిన్ సాయి యాదవ్.

ఆంధ్ర: కోన శ్రీకర్ భరత్, రికీ భుయ్, సత్యనారాయణ రాజు, యర్రా పృథ్వీ రాజ్, భైలాపుడి యశ్వంత్, ధీరజ్ కుమార్, మారం రెడ్డి హేమంత్ రెడ్డి, సాదిఖ్ హుస్సేన్.

మెడి'కిల్'బాబుపై కోటిగళాల గర్జన

వైద్య విద్యకు బాబు సర్కారు తూట్లు

పేదలకు వైద్య విద్యను దూరం చేస్తూ చంద్రబాబు సర్కారు తూట్లు పొడుస్తోంది. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ చేసిన కోటి సంతకాల సేకరణకు అనూహ్య స్పందన లభించింది. ప్రజలు స్వచ్ఛందంగా సంతకాలు చేసి మహోద్యమానికి సిద్ధమయ్యారు. చంద్రబాబు సర్కారు ప్రైవేటు మెడికల్ కాలేజీ నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలి.

\- చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ,
మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు

జనకోటి గర్జన

వైఎస్సార్‌సీపీ తలపెట్టిన కోటి సంతకాల సేకరణకు అనూహ్య స్పందన లభించింది. ఇది సంతకం మాత్రమే కాదు. జనకోటి గర్జన. ఈ సర్కారుకు నూకలు చెల్లినట్టే. మెడికల్ కాలేజీల పీపీపీ విధానాన్ని ఉపసంహరించుకోకపోతే రాజకీయ సమాధి తప్పదు. లక్ష్యానికి మించి సంతకాల సేకరణ ప్రజల్లో పెల్లుబుకుతున్న వ్యతిరేకతకు నిదర్శనం.

\- ముదునూరి ప్రసాదరాజు,
వైఎస్సార్‌సీపీ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు

బ్యాలెట్ పేపర్లతోనే ప్రజాస్వామ్యం పదిలం

సాంకేతికత పేరుతో మోసం వద్దు • ఏపీ ఎన్నికల్లో భారీగా అవకతవకలు
ఫాం-20, 17సీ లెక్కల్లో తేడాలేంటి? • ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతోంది
రాజ్యసభలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి

సాక్షి, న్యూఢిల్లీ: ప్రజాస్వామ్యానికి పునాది అయిన ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. టెక్నాలజీ పేరుతో వస్తున్న ఈవీఎంల కంటే నమ్మకమైన బ్యాలెట్ పేపర్ విధానాన్నే తిరిగి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాజ్యసభలో సోమవారం ఎన్నికల సంస్కరణలపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. 2024లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో జరిగిన అవకతవకలను ఎండగడుతూ, ఎన్నికల సంఘం (ఈసీ) పనితీరుపై ప్రశ్నలవర్షం కురిపించారు. ఎన్నికల సంఘం 2024 మే 25న విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో పోలైన ఓట్ల సంఖ్యకు, కౌంటింగ్ తర్వాత ఫాం–20లో చూపించిన ఓట్లకు మధ్య భారీ వ్యత్యాసం ఉందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం 25 పార్లమెంటు నియోజకవర్గాల్లోను ఈ తేడాలు స్పష్టంగా కనిపించాయన్నారు. ఈ తప్పులకు బాధ్యులెవరని ప్రశ్నించారు. బాధ్యులపై ఈసీ ఏం చర్యలు తీసుకుందని నిలదీశారు.

అసెంబ్లీకి, లోక్‌సభకు ఓట్లలో తేడా ఎలా?

'ఒకేసారి జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో.. ఒకే ఓటరు జాబితా, ఒకే పోలింగ్ బూత్ ఉన్నప్పుడు ఫాం–17ఏ (ఓటరు రిజిస్టర్), ఫాం–17సీ (ఓట్ల లెక్క) మధ్య తేడాలు ఎలా వస్తాయి? రాజమహేంద్రవరం, రాయచోటి, యలమంచిలి, కడప, పులివెందుల వంటి అనేక నియోజకవర్గాల్లో ఈ వ్యత్యాసాలు వెలుగుచూశాయి. ఇది కచ్చితంగా ఓట్ల డేటాలో మాయాజాలం లేదా అవకతవకలే. ఎంత ఆధునికమైనా ఈవీఎంలను పూర్తిగా నమ్మలేం. అదే బ్యాలెట్ పేపర్ అయితే పాత పద్ధతే అయినా ప్రజలకు ఒక నమ్మకం ఉంటుంది. ఆడిట్ చేయడానికి వీలులేని ఏ వ్యవస్థా విశ్వసనీయం కాదు. అందుకే రాబోయే అన్ని ఎన్నికల్లోను ఈవీఎంలను రద్దుచేసి, బ్యాలెట్ పేపర్లను తీసుకురావాలి' అని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల పారదర్శకత కోసం వైఎస్సార్‌సీపీ తరఫున ఆయన కేంద్రానికి, ఈసీకి పలు సూచనలు చేశారు. 'పోలింగ్ రోజు సీసీటీవీ ఫుటేజీ, ఫాం–17ఏ, 17సీ వివరాలను పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలి. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈవీఎంల వెరిఫికేషన్‌ను కచ్చితంగా అమలు చేయాలి. వందశాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ లైవ్ స్ట్రీమింగ్ ఉండాలి..' అని సూచించారు. 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి 40 శాతం ఓటింగ్ షేర్ వచ్చిందని చెప్పారు. కానీ జరిగిన అవకతవకలపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఈసీ పట్టించుకోలేదని అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఏపీలో కమీషన్ల కోసమే ప్రైవేటు అప్పులు

బ్యాంకులు 6 శాతం వడ్డీకి ఇస్తామంటే..
ప్రైవేటుగా 9.3 శాతం వడ్డీకి తెస్తారా?
లోక్‌సభలో వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి

సాక్షి, న్యూఢిల్లీ: ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని వైఎస్సార్‌సీపీ లోక్‌సభ పక్షనేత, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి చెప్పారు. లోక్‌సభలో సోమవారం అనుబంధ పద్దులపై జరిగిన చర్చలో పాల్గొన్న మిథున్‌రెడ్డి మాట్లాడుతూ.. ఏపీలోని చంద్రబాబు ప్రభుత్వ తీరును, కేంద్రం చూసీచూడనట్లు వ్యవహరించడాన్ని ఎండగట్టారు. బ్యాంకులు తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తామని ముందుకొస్తున్నా.. కమీషన్ల కక్కుర్తితో అధిక వడ్డీలకు ప్రైవేటు వ్యక్తుల నుంచి అప్పులు తెస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ కార్పొరేషన్ల ద్వారా తెచ్చే ఈ అప్పులకు ఏకంగా రాష్ట్ర ఖజానా (కన్సాలిడేటెడ్ ఫండ్) నుంచే నేరుగా చెల్లింపులు చేసేలా ఒప్పందాలు చేసుకోవడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో రూ.3.32 లక్షల కోట్లు అప్పు చేస్తే.. ఈ ప్రభుత్వం వచ్చిన అనతి కాలంలోనే విచ్చలవిడిగా అప్పులు చేస్తోందని మండిపడ్డారు. గతంలో అప్పుల వృద్ధి రేటు (సీఏజీఆర్) 13.5 శాతంగా ఉంటే, ప్రస్తుతం అది దేశంలోనే అత్యధికంగా 22 శాతానికి చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు.

రూ.150 కోట్ల కమీషన్: ఏపీ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, బేవరేజెస్ కార్పొరేషన్ల పేరుతో ప్రైవేటు వ్యక్తుల నుంచి అధిక వడ్డీలకు (9.3 శాతం) నిధులు సమీకరిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వరంగ బ్యాంకులు 6 శాతానికే రుణాలు ఇస్తుంటే.. ప్రైవేటు వ్యక్తుల వద్ద ఎందుకు అప్పులు చేస్తున్నారని ప్రశ్నించారు. కేవలం 1.5 శాతం బ్రోకరేజ్ కమీషన్ కోసమే ఈ దందా నడుస్తోందని, దాదాపు రూ.150 కోట్ల ప్రజాధనాన్ని కమీషన్ల రూపంలో దోచుకుంటున్నారని ఆరోపించారు. దీనిపై కేంద్రం పూర్తిస్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అంతేగాక ప్రైవేటు వ్యక్తుల నుంచి తెచ్చే అప్పులకు గ్యారెంటీగా రాష్ట్ర కన్సాలిడేటెడ్ ఫండ్‌ను చూపించడం, ప్రభుత్వ అనుమతి లేకుండానే అందులోంచి డబ్బులు డ్రా చేసుకునే వెసులుబాటు కల్పించడం దుర్మార్గమని చెప్పారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ల అప్పులను కూడా రాష్ట్ర అప్పులుగానే పరిగణిస్తామని లేఖలు రాసిన కేంద్ర ఆర్థికశాఖ.. ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉందని నిలదీశారు. ఇప్పుడు నిబంధనలు మారాయా? లేక కూటమి ప్రభుత్వానికి ఒక న్యాయం, మాకో న్యాయమా?.. అని ప్రశ్నించారు. మరోవైపు రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం కూలీలకు గత ఏడు నెలలుగా డబ్బులు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణాభివృద్ధిశాఖ సహాయమంత్రి సొంత రాష్ట్రం, సొంత నియోజకవర్గంలోనే ఈ దుస్థితి ఉందంటే సిగ్గుచేటని విమర్శించారు.

ప్రైవేటీకరణను అడ్డుకుంటాం: లాభాల్లో ఉన్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించే కుట్రలను సాగనివ్వబోమని స్పష్టం చేశారు. ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించి ప్రభుత్వమే నడపాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొత్తగా నిర్మించిన మెడికల్ కాలేజీలను పీపీపీ పద్ధతిలో ప్రైవేటుపరం చేయడాన్ని మిథున్‌రెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారు. కడప–బెంగళూరు రైల్వేలైన్ నిర్మాణానికి మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు.

ఎన్నికల సంస్కరణలకు ఆలస్యం ఎందుకు?

బిహార్‌లో 65 లక్షల ఓట్ల తొలగింపుపై అనుమానాలు వద్దు
రాజ్యసభలో వైఎస్సార్‌సీపీ ఎంపీ ఎస్.నిరంజన్‌రెడ్డి



సాక్షి, న్యూఢిల్లీ: దేశ ప్రజాస్వామ్య పునాదులను కదిలించేలా ఓటర్ల జాబితాలో లోపాలు పేరుకుపోతున్నాయని వైఎస్సార్‌సీపీ ఎంపీ ఎస్.నిరంజన్‌రెడ్డి చెప్పారు. వెంటనే సమగ్ర ఎన్నికల సంస్కరణలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో ఎన్నికల సంస్కరణల ఆవశ్యకతపై సోమవారం రాజ్యసభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. ప్రత్యేక పరిశీలన (ఎస్ఐఆర్) ద్వారా కేవలం ఒక రాష్ట్రంలో 65 లక్షల దొంగ ఓట్లను తొలగించినా, దానిపై కనీసం ఒక్క అప్పీల్ కూడా దాఖలు కాకపోవడం దేశంలో 'తప్పుడు ఓట్ల' సంఖ్య ఎంత ఉందో నిరూపిస్తోందని చెప్పారు. ఓటరు జాబితాల సవరణ ప్రక్రియ చట్టబద్ధమైనదని పేర్కొన్నారు. ఓటరు జాబితా శుద్ధి అనేది చట్టబద్ధంగా అవసరమైన ప్రక్రియ అయినప్పటికీ, ఎన్నికల ముందు ఈ ప్రక్రియ చేపట్టటం రాజకీయ పార్టీల్లో అనుమానాలను సృష్టిస్తోందని తెలిపారు. భవిష్యత్‌లో ఈ అనుమానాలకు తావులేకుండా తగినంత ముందుగానే ఈ ప్రక్రియను చేపట్టాలని కేంద్రాన్ని కోరారు. భారతదేశం, బంగ్లాదేశ్, పాకిస్తాన్, యూకే, కెనడా, యూఎస్ మినహా ఏ ఇతర ప్రధాన దేశం కూడా ప్రస్తుతం ఉన్న 'ఫస్ట్ పాస్ ది పోస్ట్' (ఎఫ్‌పీటీపీ) ఎన్నికల విధానాన్ని అనుసరించడం లేదని నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల సంస్కరణలపై లోతుగా పరిశీలించి, న్యాయ కమిషన్ సిఫార్సులను అమలు చేసేందుకు తక్షణమే సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)ని ఏర్పాటు చేయాలని నిరంజన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

ఏపీ ఆర్‌సెట్ ఫలితాలు విడుదల

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ఏపీ ఆర్‌సెట్ ప్రవేశ పరీక్షల ఫలితాలను ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య మధుమూర్తి సోమవారం విడుదల చేశారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఆర్‌సెట్–2024–25 ప్రవేశ పరీక్షలను నిర్వహించినట్టు తెలిపారు. ఈ పరీక్షల్లో 65 సబ్జెక్టుల్లో 5,164 మంది అభ్యర్థులు హాజరయ్యారని వివరించారు. వీరిలో 2,859 మంది అభ్యర్థులు అర్హత సాధించినట్టు చెప్పారు. ఫార్మసీ విభాగంలో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదుకాగా, ఆ తర్వాత మేనేజ్‌మెంట్, కంప్యూటర్ సైన్స్ ఉన్నాయన్నారు. పీహెచ్‌డీ ప్రవేశాలకు సంబంధించి మౌఖిక పరీక్షల వివరాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీపద్మావతి మహిళా వర్సిటీ వీసీ వి.ఉమ, ఏపీఆర్‌సెట్ కన్వీనర్ ఆర్.ఉష పాల్గొన్నారు.

కేంద్ర విద్యాశాఖ మంత్రితో లోకేశ్ సమావేశం

విద్యా ప్రమాణాల పెంపునకు సహకరించాలని వినతి

సాక్షి, న్యూఢిల్లీ: కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌ను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి లోకేశ్ సోమవారం ఢిల్లీలో కలిశారు. రాష్ట్రంలో విద్యా ప్రమాణాల పెంపునకు సహకరించాలని కోరారు. రాష్ట్రానికి 11 జవహర్ నవోదయ విద్యాలయాలు మంజూరు చేయాలని, ఇటీవల కేటాయించిన 12 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు పార్లమెంట్‌లో కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను లోకేశ్ కలిశారు. రాష్ట్రంలో నైపుణ్య గణన కోసం ఏఐ టెక్నాలజీతో రూపొందించిన నైపుణ్యం పోర్టల్ గురించి వివరించారు. విశాఖపట్నంలో జాతీయ నైపుణ్య శిక్షణ సంస్థ ఏర్పాటు చేయాలని కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి జయంత్ చౌదరిని కోరారు. లోకేశ్ వెంట కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు కేశినేని చిన్ని, అప్పలనాయుడు, లావు శ్రీకృష్ణ దేవరాయులు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, నాగరాజు ఉన్నారు.

ఆలయానికి అన్యాయం.. అర్చకుడిపై దౌర్జన్యం

అనంతలో పేట్రేగిన టీడీపీ మూకలు
దౌర్జన్యంగా గుడికి, కమ్యూనిటీ భవనానికి తాళాలు
పాత కమిటీని తొలగించి వారికి వారే కొత్త కమిటీ ఏర్పాటు
అర్చకుడి కుటుంబంపై దుర్భాషలాడుతూ దౌర్జన్యం
పట్టించుకోని పోలీసులు.. పైగా, తప్పుడు కేసు పెడతామని అర్చకుడికి బెదిరింపు
అనంతపురం జిల్లా కలెక్టరేట్ వద్ద బాధితుడి దీక్ష

కలెక్టరేట్ వద్ద ఫుట్‌పాత్‌పై దీక్ష చేపట్టిన అర్చకుడు సిరి రమణ

శింగనమల/అనంతపురం అర్బన్: అనంతపురం జిల్లా శింగనమల మండల కేంద్రంలోని శ్రీదుర్గాంజనేయ స్వామి ఆలయానికి, కమ్యూనిటీ భవనానికి టీడీపీ నాయకులు తాళాలు వేశారు. సోమవారం దౌర్జన్యంగా పాత తాళాలను పగలగొట్టి వారు వెంట తెచ్చుకున్నవి వేసుకున్నారు. ఈ ఆలయానికి సంబంధించి రెండునెలల క్రితం టీడీపీ మూకలు అధికారులపై ఒత్తిడి తెచ్చి పాత కమిటీని తొలగించారు. కొత్తగా టీడీపీ నాయకులే కమిటీ వేసుకున్నారు. తరువాత ఆలయ అర్చకుడు సిరి రమణను తొలగించాలని, అక్కడి నుంచి బయటకు పంపించాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే అర్చకుడి కుటుంబంపై నానా దుర్భాషలాడుతూ దౌర్జన్యం చేశారు. ఈ క్రమంలోనే టీడీపీకి చెందిన కొంతమంది సోమవారం ఆలయం వద్దకు చేరుకుని హల్‌చల్ చేశారు. వారి ఆగడాలు శృతిమించడంతో అర్చకుడు రమణ జిల్లా కలెక్టరేటులో గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్లారు. ఆయన తండ్రి ఒక్కరే ఆలయం వద్ద ఉన్నారు. దీంతో టీడీపీ నాయకులు దౌర్జన్యంగా ఆలయానికి, కమ్యూనిటీ భవనానికి సొంత తాళాలు వేసుకున్నారు. అర్చకులు డయల్ 100కు ఫోన్ చేయడంతో పోలీసులు వచ్చి విచారణ చేపట్టారు.

కలెక్టరేట్ ఎదుట అర్చకుడి దీక్ష

'వంశపారంపర్యంగా మా ముత్తాతల కాలం నుంచి దాదాపు 150 ఏళ్లుగా శ్రీదుర్గాంజనేయ స్వామి దేవస్థానంలో అర్చకత్వం చేస్తున్నాం. ఇప్పుడు కొందరు వ్యక్తులు వచ్చి దేవస్థానం విడిచి వెళ్లాలంటూ దాడులు చేస్తున్నారు. పోలీసులకు, ఎంపీడీఓకి ఫిర్యాదు చేసినా స్పందించడం లేదు' అంటూ దేవస్థానం ప్రధాన అర్చకుడు బీఈ సిరి రమణ సోమవారం కలెక్టరేట్ ఎదుట ఫుట్‌పాత్‌పై కూర్చుని దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'దేవాలయానికి ఆదాయం లేకున్నా సొంత ఖర్చుతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. 25 ఆవులనూ సొంత ఖర్చు, భక్తుల కానుకలతో పోషిస్తున్నాం. అయినా దేవస్థానం విడిచివెళ్లాలని మాపై కొందరు ఏడాది కాలంగా దౌర్జన్యం చేస్తున్నారు. భౌతిక దాడికి ప్రయత్నిస్తున్నారు. శింగనమల పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందించలేదు. పైగా.. నాపైనే తప్పుడు కేసు పెడతామని బెదిరిస్తున్నారు. ఈ గొడవకు ఐదుగురు వ్యక్తులు కారణం. అందులో ఒక విలేకరి (సాక్షి కాదు), రిటైర్డు తహసీల్దారు కూడా ఉన్నారు. ఈ విషయంలో న్యాయం జరిగే వరకు కలెక్టరేట్ వద్దనే కూర్చుని నిరాహార దీక్ష చేస్తా'నని ఆయన చెప్పారు.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP)., EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

క్లుప్తంగా...

ఉత్తీర్ణతకే ప్రాధాన్యం ఇవ్వడం ప్రమాదం

ఆంధ్రప్రదేశ్ పేరెంట్స్ అసోసియేషన్ ఆందోళన

సాక్షి, అమరావతి: పాఠశాల విద్యలో ప్రమాణాలను విస్మరించి పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యాలను నిర్ణయించడ, ప్రాథమిక స్థాయిలో కనీస సామర్థ్యాల సాధనపై ప్రభుత్వం కఠినమైన ఆదేశాలు ఇవ్వడం ఆందోళన కలిగిస్తోందని ఆంధ్రప్రదేశ్ పేరెంట్స్ అసోసియేషన్ (పాప్) ఓ ప్రకటనలో పేర్కొంది. విద్యా వ్యవస్థలో జవాబుదారీ తనాన్ని పెంచడం అనివార్యమని, ఈ లక్ష్యాలను సాధించడంలో క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న తీవ్ర ఒత్తిడి, దీర్ఘకాలిక విద్యా నాణ్యతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ముఖ్యంగా పదో తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు 100 రోజుల ప్రణాళిక పేరుతో విద్యార్థులు, టీచర్లపైన ఒత్తిడి పెంచారని, అలాగే, ఎఫ్ఎల్ఎన్‌కి 75 రోజుల ప్రణాళిక వంటి కఠిన సమయపాలన ఉపాధ్యాయులపై అసాధారణ ఒత్తిడిని పెంచుతోందని అసోసియేషన్ పేర్కొంది. ఈ ఒత్తిడితో విద్యార్థుల జ్ఞానాన్ని పెంచడం కంటే, కేవలం పరీక్షలలో నెగ్గేలా చేయడం మీదే ఉపాధ్యాయులు దృష్టి సారించేలా చేస్తున్నారంది. విద్యార్థుల్లో ఉన్న అభ్యసన లోపాలను అసర్, పరఖ్ నివేదికలు స్పష్టం చేస్తున్నాయని, ఈ లోపాలను సరిదిద్దే చర్యలు తీసుకోకుండా కేవలం 100% ఉత్తీర్ణత లక్ష్యాలను నిర్దేశించడం వాస్తవ పరిస్థితులకు విరుద్ధమని పేర్కొంది.

ఉపాధ్యాయులపై ఒత్తిడి పెంచొద్దు

ఎమ్మెల్సీ గోపిమూర్తి

సాక్షి, అమరావతి: ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులపై అదనపు పని భారం పెరిగిపోతోందని ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గోపిమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. వారిపై ఒత్తిడి తగ్గించి స్వేచ్ఛగా విద్యార్థులకు బోధన అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా 10వ తరగతి పరీక్షల పేరుతో 100 రోజుల ప్రణాళిక, ఇటు విద్యార్థులను, అటు ఉపాధ్యాయులను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తోందన్నారు. ఆదివారాలు, పండుగ సెలవుల్లో కూడా తరగతులు నిర్వహిస్తుండడంతో కనీసం ఒకరోజు విరామం కూడా లేని పరిస్థితిలో తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారన్నారు. మహాశివరాత్రి రోజున కూడా క్లాసులు నిర్వహించమని షెడ్యూల్ ఇవ్వడం సరికాదన్నారు. అలాగే, రాష్ట్రంలోని సైన్స్ ప్రదర్శనలను మండల, జిల్లా స్థాయి ప్రదర్శనలను ఈనెల 20 లోపు పూర్తిచేయాలని, రాష్ట్ర స్థాయి ప్రదర్శన ఈనెల 23, 24 తేదీల్లో నిర్వహించాలని ఆదేశించడం సరికాదన్నారు. డిసెంబర్ 25 క్రిస్మస్ ఉన్నందున రాష్ట్రస్థాయి సైన్స్ ప్రదర్శన తేదీలు మార్చాలని విద్యాశాఖకు విజ్ఞప్తి చేశారు.

సచివాలయ ఉద్యోగులకు ఎన్నికల విధులు మినహాయించాలి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ఎన్నికల బూత్ స్థాయి అధికారులు (బీఎల్వో) విధుల నుంచి మినహాయించాలని సీఎం చంద్రబాబుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య సోమవారం లేఖ రాశారు. ఇప్పటికే 16 రకాల సర్వేలకుతోడు, ఎన్నికల విధుల పని భారంతో సచివాలయ ఉద్యోగులు తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారని పేర్కొన్నారు. పని ఒత్తిడితో 2 నెలల కాలంలో నలుగురు సచివాలయ ఉద్యోగులు మరణించడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి సచివాలయ ఉద్యోగులకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు.

కల్తీ మద్యం కేసులో ముగిసిన కస్టడీ

విజయవాడ లీగల్: కల్తీ మద్యం కేసులో నెల్లూరు సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న సయ్యద్ హాజీ, కట్టా రాజు, మిథున్ దాస్, అంతా దాస్ కస్టడీ సోమవారంతో ముగిసింది. వారం రోజులపాటు కస్టడీకి అనుమతించాలని ఎక్సైజ్ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై 6వ అదనపు జ్యుడీషియల్ ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు 5 రోజులపాటు కస్టడీకి అనుమతించారు. సోమవారం ఎక్సైజ్ పోలీసులు న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు. అనంతరం నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు.

ఇంధన భద్రత అందరి బాధ్యత: ఏపీజెన్కో ఎండీ నాగలక్ష్మి

సాక్షి, అమరావతి: నెట్ జీరో ఉద్గారాల లక్ష్యాన్ని 2047 నాటికి సాధించడంలో ఇంధన భద్రత, ఇంధన సామర్థ్యం కీలక పాత్ర పోషిస్తాయని ఏపీజెన్కో మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ సీఈఓ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాలు–2025 సోమవారం విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ప్రారంభమయ్యాయి. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశా, ఏపీట్రాన్స్‌కో జేఎండీ జి.ప్రవీణ్ చంద్, ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి, నెడ్‌క్యాప్ ఎండీ ఎం.కమలాకర్ బాబులతో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన నాగలక్ష్మి ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆదా చేసే ఒక యూనిట్ విద్యుత్ కూడా పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక ఆదా, ఇంధన భద్రతకు దోహదపడుతుందన్నారు.

మాచ్‌ఖండ్ జిగేల్

మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రం అవాంతరాలను అధిగమించింది. పూర్తిస్థాయి ఉత్పాదనతో దూసుకుపోతూ వెలుగులు విరజిమ్ముతోంది. ఈ ప్రాజెక్ట్ అత్యంత పురాతనమైనది కావడంతో ఆరు యూనిట్లు పూర్తిస్థాయిలో పనిచేసిన సందర్భాలు తక్కువే. సాంకేతిక సమస్యలతో పనిచేయని రెండు, నాలుగు నంబర్ల జనరేటర్లకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి అధికారులు, సిబ్బంది వినియోగంలోకి తెచ్చారు. ఇప్పుడు నిరాటంకంగా ఆరింటి ద్వారా 120 మెగావాట్ల ఉత్పాదన జరుగుతోంది. ఇందుకు తగ్గట్టుగా డుడుమ, జోలాపుట్టు ప్రాజెక్ట్‌ల్లో పూర్తిస్థాయిలో నీటినిల్వలు ఉన్నాయి.

అవాంతరాలను అధిగమించి పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పాదన

- డుడుమ, జోలాపుట్టులో పూర్తి స్థాయి నీటిమట్టాలు
- వినియోగంలోకి అన్ని జనరేటర్లు
- ఆరు యూనిట్లతో 120 మెగావాట్ల ఉత్పత్తి
- ఫలించిన సిబ్బంది, అధికారుల కృషి

ముంచంగిపుట్టు: ఆంధ్రా–ఒడిశా రాష్ట్రాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పాదన గాడిలో పడింది. కొంత కాలంగా తరచూ జనరేటర్లు మొరాయిస్తుండడంతో ప్రాజెక్టు అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతూ వచ్చారు. దీనికితోడు జలాశయాల్లో నీటి సమస్యతో విద్యుత్ ఉత్పత్తికి నిత్యం ఆటంకం కలిగేది. ఈ ఏడాది ఆంధ్రా ఒడిశా సరిహద్దులో విస్తరంగా వర్షాలు పడటంతో జలాశయాల నీటి మట్టాలు ఎన్నడూ లేని విధంగా పూర్తిస్థాయితో కళకళలాడుతున్నాయి.

- మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రంలో ప్రాజెక్టు అధికారులు తీవ్రంగా శ్రమించి శతశాతం విద్యుత్ ఉత్పాదన కృషి చేశారు. ప్రస్తుతం ప్రాజెక్టులో ఆరు జనరేటర్ల సాయంతో 120 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. గత కొన్నేళ్లుగా తరచూ జనరేటర్లు మరమ్మతులకు గురవుతూ వచ్చాయి. దీంతో ప్రాజెక్టు అధికారులు, సిబ్బంది శ్రమిస్తూ ఉత్పాదనను మెరుగు పరుస్తూ వచ్చారు. ఈ నెల 8వ తేదీ నుంచి ప్రాజెక్టులో శతశాతం విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది.

జలాశయాలు కళకళ

మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రానికి నీరు అందించే డుడుమ,జోలాపుట్టు జలాశయాల్లో నీటిమట్టాలు పూర్తిస్థాయిలో ఉన్నాయి.

- డుడుమ జలాశయ పూర్తి స్థాయి నీటి మట్టం 2590 అడుగులు. శనివారం నాటికి 2581,60 అడుగులుగా నమోదు అయింది.
- జోలాపుట్టు జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 2750 అడుగులు. ప్రస్తుతం 2746.20 అడుగులుగా నమోదు అయింది. గత ఏడాది ఇదే రోజుకు 2745.75 అడుగులుగా నమోదు అయింది. గత ఏడాదితో పోలిస్తే ఒక అడుగు మేర నీటి నిల్వలు ఎక్కువగా ఉన్నాయి.
- మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రంలో శతశాతం విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. తరచూ మరమ్మతులతో ఉండిపోయే 2,4వ నంబర్ల జనరేటర్లను వినియోగంలోకి తెచ్చేందుకు ప్రాజెక్టు, జెన్‌కో అధికారుల కృషి ఫలించింది. తొలుత 4వ నంబరు జనరేటర్‌కు మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తెచ్చారు. అనంతరం 2వ నంబరు జనరేటర్‌కు చెందిన ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో దీని మరమ్మత్తుల నిమిత్తం జెన్‌కో అధికారులు రూ. 40లక్షలు కేటాయించారు. వెంటనే రేయింబళ్లు శ్రమించి ఈ జనరేటర్‌ను వినియోగంలోకి తీసుకువచ్చారు. దీంతో ప్రస్తుతం 1,2,3,4,5,6 నంబర్ల జనరేటర్లతో 120 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది.

అందరి కృషి అభినందనీయం

డుడుమ, జోలాపుట్టు జలాశయాల్లో ప్రస్తుతం ఏడాదికి అవసరమైన నీటి నిల్వలు ఉండడం విద్యుత్ ఉత్పత్తికి నీటి సమస్య లేదు. రెండో నంబరు జనరేటర్‌కు రూ.40లక్షలతో మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకువచ్చాం. ప్రస్తుతం ప్రాజెక్టులో అన్ని జనరేటర్లు పని చేస్తున్నాయి.120 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. శతశాతం విద్యుత్ ఉత్పాదనకు ప్రాజెక్టు ఉద్యోగులు, సిబ్బంది కృషి అభినందనీయం.

– ఏవీ సుబ్రమణ్యేశ్వరరావు, ఎస్ఈ,మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రం

కార్యరూపం దాల్చని ఆధునికీకరణ

గత కొన్నేళ్లుగా మాచ్‌ఖండ్ ప్రాజెక్టు ఆధునికీకరణకు ఇరు రాష్ట్రాలు ప్రకటనలు చేస్తూ వస్తున్నాయి. పనులు మాత్రం మొదలు కావడంలేదు. అత్యంత పురాతన జలవిద్యుత్ కేంద్రం కావడంతో పూర్తిస్థాయి విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్న సందర్భాలు తక్కువగా ఉంటున్నాయి. ఆధునికీకరణకు పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేసి, పనులు పూర్తి చేస్తే విద్యుత్ ఉత్పత్తి 150 మెగావాట్ల వరకు పెరిగే ఆస్కారం ఉంది. ఆదిశగా ఇరురాష్ట్రాల ప్రభుత్వాలు, అధికారులు చర్యలు తీసుకుంటే మంచి ఫలితాలు వస్తాయని పలువురు సూచిస్తున్నారు.

మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రం

కళకళలాడుతున్న జోలాపుట్టు జలాశయం

సంతకం చెయ్.. చెప్పినోళ్లకు ఇచ్చెయ్!

- ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల్లో మెడికల్ స్టోర్స్ నిర్వాహకులకు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల బెదిరింపులు
- ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసినా అడ్డుకట్ట పడని దుస్థితి

సాక్షి, అమరావతి: విభజిత రాష్ట్రంలో తొలిసారి ఏపీ ఫార్మసీ కౌన్సిల్‌కు నిర్వహిస్తున్న ఎన్నికలు అప్రజాస్వామికంగా మారాయని ఫిర్యాదులు హోరెత్తుతున్నాయి. ఎన్నికల్లో రాష్ట్ర ఔషధ నియంత్రణ విభాగంలోని అధికారులు కలగజేసుకుని ఓటర్లయిన మెడికల్ స్టోర్ నిర్వాహకులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. సంతకాలు చేసి ఖాళీ బ్యాలెట్ పేపర్లను తాము చెప్పిన వారికి ఇచ్చేయాలని, తాము చెప్పినట్టు చేయకపోతే ఇబ్బంది పడతారని ఓటర్లను డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర అధికారులు బెదిరిస్తున్నారని మెడికల్ స్టోర్స్ నిర్వాహకులు చెబుతున్నారు. ఇప్పటికే ఎన్నికల నిర్వహణ అధికారులకు పలువురు ఫిర్యాదులు కూడా చేశారు. అయినా అధికారుల ఆగడాలకు అడ్డుకట్ట పడటం లేదని తెలుస్తోంది. సోమవారం నంద్యాల జిల్లాలోని నంద్యాల, బండి ఆత్మకూరు సహా పలు ప్రాంతాల్లోని మెడికల్ స్టోర్స్ నిర్వాహకులకు డ్రగ్ కంట్రోల్ ఆఫీస్ నుంచి ఫోన్లు చేసి బెదిరించి మరీ ఖాళీ బ్యాలెట్ పేపర్‌లను స్వాధీనం చేసుకోవడం ఎన్నికల్లో అక్రమాలకు అద్దం పడుతోంది.

ఆరుగురి ఎన్నిక కోసం బరిలో 44 మంది

ఫార్మసీ కౌన్సిల్ గవర్నింగ్ బాడీకి ఆరుగురిని ఎన్నుకోవడం కోసం ఇటీవల ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చారు. 44 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. గతంలో ఔషధ నియంత్రణ విభాగంలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన అధికారి ఒకరు ఎన్నికల్లో పోటీ పడుతున్నారు. ఆయనతో పాటు, డ్రగ్, కెమిస్ట్ అసోసియేషన్ నుంచి బరిలో నిలిచిన మరికొందరికి అనుకూలంగా ఔషధ నియంత్రణ విభాగంలోని పలువురు అధికారులు పెద్ద ఎత్తున లాబీయింగ్ చేస్తున్నట్టు సమాచారం. ఇందులో భాగంగా రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తాంధ్రలోని కొందరు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర అధికారులు తమ పరిధిలోని మెడికల్ స్టోర్స్ నిర్వాహకులపై ఒత్తిడికి దిగుతున్నారు. సుమారు 61 వేల మంది రిజిస్టర్డ్ ఫార్మసిస్టులు ఓటు హక్కు ద్వారా ఆరుగురు సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో రిజిస్టర్డ్ ఫార్మసిస్టులు అందరికీ పోస్టులో బ్యాలెట్ పేపర్‌లను ఫార్మసీ కౌన్సిల్ పంపింది. ఓటర్లు తమ ఓటు వేసి, తిరిగి పోస్ట్ ద్వారానే ఈ నెల 24లోపు బ్యాలెట్లను కౌన్సిల్‌కు చేరవేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఔషధ నియంత్రణ విభాగం కార్యాలయాల నుంచి ఎక్కడికక్కడ మెడికల్ స్టోర్ నిర్వాహకులకు ఫోన్‌లు వెళ్తున్నాయి. అనంతరం కొందరు వ్యక్తులు నిర్వాహకులను కలిసి ఖాళీ బ్యాలెట్ పేపర్‌పై సంతకాలు చేయించుకుని బ్యాలెట్లను స్వాధీనం చేసుకుంటున్నారు.

సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో పిటిషన్లు వాయిదా

విజయవాడలీగల్: గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పనిచేసే సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి బెదిరించారనే ఆరోపణలపై నమోదైన అక్రమ కేసులో కొమ్మా కోట్లు అలియాస్ కోటేశ్వరరావు తరపున దాఖలైన బెయిల్ పిటిషన్‌పై విచారణను 6వ అదనపు జ్యుడీషియల్ ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి లెనిన్‌బాబు ఈనెల 17వ తేదీకి వాయిదా వేశారు. ఈలోపు ప్రాసిక్యూషన్ తరపున కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించారు. అలాగే ఈ కేసులో కొమ్మా కోట్లు, యర్రంశెట్టి రామాంజనేయులు, తేలప్రోలు రాము, వజ్రకుమార్ నుంచి మరింత సమాచారం రాబట్టేందుకు కస్టడీ కోరుతూ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం 6వ అదనపు జ్యుడీషియల్ ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి లెనిన్‌బాబు విచారణ జరిపారు. తీర్పును ఈనెల 17వ తేదీకి వాయిదా వేశారు.

రిమాండ్ పొడిగింపు

అలాగే ఈ కేసులో కొమ్మా కోట్లు, యర్రంశెట్టి రామాంజనేయులు, తేలప్రోలు రాము, వజ్రకుమార్ రిమాండ్ సోమవారం ముగియడంతో ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానంలో వర్చువల్‌గా న్యాయమూర్తి ముందు పోలీసులు హాజరుపరిచారు. న్యాయమూర్తి వారి రిమాండ్‌ను ఈనెల 29వ తేదీ వరకు పొడిగిస్తూ ఆదేశాలు జారీచేశారు.

సెకి సోలార్ విద్యుత్ ఒప్పందాలు రద్దు చేయాలి.. సీపీఎం డిమాండ్

సాక్షి, అమరావతి: సెకి ద్వారా చేసుకున్న సోలార్ విద్యుత్ ఒప్పందాలు రద్దు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని సోమవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రజలపై రూ.లక్ష కోట్లకు పైగా భారం పడే 7 వేల మెగావాట్ల సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకి) ద్వారా అదానీ సంస్థతో ఒప్పందాలు తక్షణం రద్దు చేయాలన్నారు. సెకి ఒప్పందాలను రద్దుచేస్తామని నాడు ప్రతిపక్షంలో ఉండగా చంద్రబాబు చెప్పారని, హైకోర్టులో టీడీపీ తరఫున పయ్యావుల కేశవ్ కేసు వేశారని శ్రీనివాసరావు గుర్తు చేశారు. వారు మాట తప్పి సెకి ఒప్పందాలను కొనసాగిస్తున్నారని మండిపడ్డారు.

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలి

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు 'టెట్' మినహాయింపునకు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు శ్రీనివాసరావు మరో లేఖ రాశారు. దేశవ్యాప్తంగా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయ 'టెట్' అర్హత పొందాలని, లేని పక్షంలో వారిని ఉద్యోగాల నుంచి తొలగించాలని ఈ ఏడాది సెప్టెంబర్ 1న సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో దేశంలో 25 లక్షల మంది, రాష్ట్రంలో లక్ష మంది ఉపాధ్యాయులను ఒత్తిడికి గురిచేసిందని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు చొరవ తీసుకొని కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల ప్రయోజనాలు కాపాడాలని శ్రీనివాసరావు కోరారు.

వ్యాధుల నియంత్రణ టెక్నాలజీ వినియోగం

వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరబ్‌గౌర్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో వ్యాధుల నియంత్రణకు టెక్నాలజీని విస్తృతంగా వినియోగిస్తున్నామని వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరబ్‌గౌర్ అన్నారు. విజయవాడలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వైద్య రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) వినియోగంపై దక్షిణాది రాష్ట్రాల రీజినల్ వర్క్‌షాప్ నిర్వహించినట్టు చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవడంలో దేశంలోనే ఏపీ ప్రభుత్వం ముందంజలో ఉందన్నారు. ఆర్టీజీఎస్ సహా ప్రభుత్వంలోని వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నామన్నారు. స్క్రబ్ టైఫస్‌పై జీనోమ్ సీక్వెన్సింగ్ చేయడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడ మరణాలు నమోదైనా అప్రమత్తం అయ్యే వ్యవస్థను నెలకొల్పామని తెలిపారు. వర్క్‌షాప్‌లో సెకండరీ హెల్త్ డైరెక్టర్ చక్రధర్‌బాబు, ఏపీఎంఎస్ఐడీసీ ఎండీ గిరిషా, ఆరోగ్యశ్రీ సీఈవో దినేష్ పాల్గొన్నారు.

మీడియా ప్రశ్నలకు నీళ్లు నమిలిన సౌరబ్‌గౌర్

దేశంలోనే ఉత్తమంగా టెక్నాలజీని భారీ స్థాయిలో వినియోగిస్తున్నప్పటికీ వ్యాధుల బారినపడి ప్రజలు మరణిస్తుంటే వెంటనే ఎందుకు గుర్తించలేకపోతున్నారని మీడియా అడిగిన ప్రశ్నకు సౌరబ్‌గౌర్ నీళ్లు నమిలారు. గుంటూరు మండలం తురకపాలెంలో మరణ మృదంగం మోగుతున్నా నియంత్రించడంలో ఎందుకు విఫలమయ్యారన్న ప్రశ్నకు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ వీరపాండియన్ సమాధానమిస్తూ.. అక్కడి మరణాలపై స్థానిక ఏఎన్ఎం, ఆశ వర్కర్లు అధికారులను అప్రమత్తం చేయలేదన్నారు. ఈ సమస్యను అధిగమించడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. తురకపాలెం మరణాలకు మెలియాయిడోసిస్ కారణమని తేలిందన్నారు.

ఆధ్యాత్మికతతోనే విశ్వ చైతన్యం : సీఎం చంద్రబాబు

సాక్షి, హైదరాబాద్: ఆధ్యాత్మికత ద్వారానే విశ్వ చైతన్యం సాధ్యమవుతుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సోమవారం హైదరాబాద్ శివారులోని కన్హా శాంతివన ఆశ్రమాన్ని ఆయన సందర్శించి.. నిర్వాహకుడు, శ్రీరామచంద్ర మిషన్ అధ్యక్షుడు దాజీతో సమావేశమయ్యారు. అనంతరం ధ్యానకేంద్రం, వెల్‌నెస్ సెంటర్, యోగా సెంటర్, హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్, పుల్లెల గోపీచంద్ స్టేడియాన్ని దాజీతో కలిసి సీఎం చంద్రబాబు సందర్శించారు. శాంతివనంలో జీవ వైవిధ్యం, పర్యావరణ కార్యక్రమాలను వీక్షిస్తూ సీఎం చంద్రబాబు రెయిన్ ఫారెస్ట్‌ను సందర్శించారు.

రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించండి: ఎస్టీప

సాక్షి, అమరావతి: రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (ఏపీఎస్టీఏ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాడిశెట్టి శ్రీనివాసులు, తమ్మినాన చందనరావు ప్రభుత్వాన్ని ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. దాదాపు 35 ఏళ్ల పాటు ప్రభుత్వ సర్వీసులో ఉండి ఉద్యోగ విరమణ చేసిన వారికి వచ్చే నగదుతో చాలా అవసరాలు ఉంటాయన్నారు. గృహ నిర్మాణం, పిల్లల పెళ్లిళ్లు చేయాలని డబ్బులు కోసం ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ చేసిన రోజే అందాల్సిన బెనిఫిట్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రాట్యుటీ, ఆఫ్ పే లీవ్, లీవ్ ఎన్ క్యాష్‌మెంట్ సొమ్ము చెల్లించకుండా సంవత్సరాల తరబడి పెండింగ్ పెట్టడం సరికాదన్నారు. ఉపాధ్యాయులకు సంబంధించి సరెండర్ లీవ్ బిల్లులు మూడేళ్లుగా పెండింగ్ ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

కల్తీ మద్యం కేసులో పిటి వారెంట్‌పై నిందితులకు రిమాండ్

విజయవాడ లీగల్: ములకలచెరువు కల్తీ మద్యం కేసులో మదనపల్లి జైలులో ఉన్న బాలాజీ, సుదర్శన్‌లను పిటి వారెంటుపై పోలీసులు సోమవారం ఎక్సైజ్ న్యాయస్థానంలో ముందు హాజరుపరిచారు. న్యాయమూర్తి లెనిన్‌బాబు వారిద్దరికి ఈనెల 18 వరకు రిమాండ్ విధించారు. అనంతరం నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు.

టెన్త్, ఇంటర్‌లో వంద శాతం ఫలితాలు రాబట్టాలి

బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

సాక్షి, అమరావతి: టెన్త్, ఇంటర్ పరీక్షల్లో వంద శాతం ఫలితాలు రాబట్టాలని, ఇందుకోసం ఇప్పటి నుంచే విద్యార్థులను సమాయత్తం చేయాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. ఫలితాలతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, భద్రత ఎంతో ముఖ్యమన్నారు. సోమవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, ఎంజేపీ కార్యదర్శి మాధవీలతతో కలిసి మంత్రి ఏబీసీడబ్ల్యూఈవోలు, డీబీసీడబ్ల్యూఈవోలు, ఎంజేపీ కన్వీనర్లు, ప్రిన్సిపాల్స్‌తో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అంతకుముందు అమరజీవి పొట్టి శ్రీరాముల వర్ధంతి సందర్భంగా సచివాలయంలోని తన ఛాంబర్ లో మంత్రి సవిత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

17, 18న పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశానికి మాన్యువల్ కౌన్సెలింగ్

సాక్షి, అమరావతి: డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వ విద్యాలయంలో 2025–26కి సంబంధించి పీజీ, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశానికి ఈనెల 17, 18 తేదీల్లో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్టు వర్సిటీ రిజిస్ట్రార్ బి.శ్రీనివాసులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. యూనివర్సిటీ పరిధిలోని అనుబంధ ఉద్యాన కళాశాలలో గతంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు పీజీ కోర్సుల్లో ప్రవేశానికి ఈనెల 17న, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశానికి 18న మాన్యువల్ కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్నారు. కౌన్సెలింగ్‌లో సీటు పొందిన వారు వెంటనే తమకు కేటాయించిన కళాశాలలో చేరాల్సి ఉంటుందన్నారు. ఇతర వివరాలకు ఫోన్ 8008263212 లేదా 7382633648 లేదా ఉద్యాన వర్సిటీ వెబ్‌సైట్ https:// drysrhu. ap. gov. in/ లో చూడవచ్చునన్నారు.

షేర్ల పేరుతో వ్యాపారవేత్తకు రూ.8 కోట్ల మస్కా

బెంగళూరులో సైబర్ మోసం

బెంగళూరు (బనశంకరి): షేర్‌మార్కెట్‌లో పెట్టుబడి పేరుతో బెంగళూరులో ఓ వ్యాపారవేత్త నుంచి రూ.8.03 కోట్లను సైబర్ నేరగాళ్లు దోచేశారు. బాధితుడు రాజేంద్రనాయుడుకి ఇటీవల ఫోన్ చేసిన మోసగాళ్లు.. గతంలో తీసుకున్న బ్యాంకు రుణం గురించి మాట్లాడారు. మీ సిబిల్ స్కోర్ చాలా బాగుందని, తమ ద్వారా షేర్ మార్కెట్‌లో పెట్టుబడి పెడితే అధిక లాభం వస్తుందని నమ్మించారు. కొన్ని సేవాసంస్థలను కూడా నడుపుతున్న రాజేంద్రనాయుడు.. వచ్చే లాభాలను సమాజ సేవకు ఉపయోగించవచ్చని అనుకున్నాడు. రాజేంద్రనాయుడు సరే అనడంతో మోసగాళ్లు ఓ యాప్‌ను ఆయన ఫోన్‌కు పంపించారు. దానిని ఇన్‌స్టాల్ చేసి షేర్ల కోసం డబ్బు పంపసాగాడు. మొదట్లో రూ.25 లక్షలు పెట్టుబడిపెట్టిన ఆయన దశలవారీగా మొత్తం రూ.8.03 కోట్లు జమచేశారు. యాప్‌లో రూ.59.04 కోట్ల లాభం వచ్చిందని చూపించడంతో ఆయన పొంగిపోయాడు. అందులో నుంచి రూ.15 కోట్లు వెనక్కి తీసుకోవడానికి ప్రయత్నించాడు. కానీ విత్‌డ్రా కాకపోవడంతో మోసగాళ్లకు కాల్ చేయగా, 18 సర్వీసు ట్యాక్స్‌తో మరో రూ.2.70 కోట్లు చెల్లించాలని ఒత్తిడి చేశారు. దీంతో అంతా మోసమని గుర్తించిన రాజేంద్రనాయుడు 1930 సైబర్ క్రైం సహాయవాణికి ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. తరువాత బెంగళూరు దక్షిణ సీఈఎన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మోసగాళ్ల బ్యాంకు అకౌంట్‌లో ఉన్న సుమారు రూ.60 లక్షల నగదును ఫ్రీజ్ చేసి, వారి కోసం గాలిస్తున్నారు. రాజేంద్రనాయుడు మాట్లాడుతూ తనకు జరిగిన మోసం ఎవరికీ జరగరాదని, ప్రజలు ఇలాంటి వంచనల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.

పాలార్ నదిపై చెక్‌డ్యాంల మరమ్మతులకు రూ.15.96 కోట్లు

సాక్షి, అమరావతి: సీఎం చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో పాలారు నదిపై ఉన్న నాలుగు చెక్ డ్యాంల మరమ్మతులకు రూ.15.96 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. శాంతిపురం మండలం గిరివాసయ్యహొడ్డు గ్రామం వద్ద ఉన్న చెక్ డ్యాం మరమ్మతుకు రూ.1.90 కోట్లు, బోయనపల్లి వద్ద ఉన్న చెక్‌డ్యాం పునరుద్ధరణకు రూ.2.18 కోట్లు, శాంతిపురం వద్ద ఉన్న చెక్ డ్యాం మరమ్మతుకు రూ.1.71 కోట్లు, కుప్పం మండలం సామన్న వద్ద ఉన్న చెక్ డ్యాం పునర్ నిర్మాణానికి రూ.10.17 కోట్లు మంజూరు చేయాలని చిన్న నీటిపారుదల విభాగం చీఫ్ ఇంజినీర్ ప్రభుత్వానికి ప్రతిపాదించారు. వాటిని పరిశీలించిన జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ చెక్ డ్యాం మరమ్మతు పనులు చేపట్టేందుకు రూ.15.96 కోట్లతో పరిపాలన అనుమతి ఇస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

సాధువులు, స్వాములకు గౌరవ వేతనం ఇవ్వాలి

అన్నమయ్య పీఠాధిపతి విజయశంకరస్వామి

విజయవాడ కల్చరల్: హిందూధర్మ రక్షణకు ప్రభుత్వాలు కృషిచేయాలని తిరుపతికి చెందిన అన్నమయ్య పీఠాధిపతి విజయశంకరస్వామి విజ్ఞప్తి చేశారు. సాధువులు, స్వాములకు కూడా ప్రభుత్వం గౌరవ వేతనం ఇవ్వాలని సూచించారు. విజయవాడ దుర్గాపురంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం పీఠాధిపతులు ధార్మిక సదస్సు, భవిష్యత్ కార్యాచరణ కార్యక్రమం నిర్వహించారు. అన్నమయ్య పీఠం, దుర్గాపురంలోని అయ్యప్పస్వామి దేవాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో విజయశంకర స్వామి మాట్లాడుతూ రాష్టంలో పాడుపడిన ఆలయాలను టీటీడీ నిధులతో పునర్నిర్మించాలని డిమాండ్ చేశారు. మార్చి 2న అన్నమయ్య జయంతి సందర్భంగా మహాధర్నా నిర్వహిస్తామని చెప్పారు. హిందూధర్మ రక్షణలో యువతను భాగస్వాములను చేయాలన్నారు. టీటీడీలో జరుగుతున్న శాలువాల అవినీతిని అరికట్టాలని, పరకామణి లెక్కింపుపై నిఘా పెంచాలని, స్వాముల సలహాలను టీటీడీ పాటించాలని కోరారు. దుర్గాపురం అయ్యప్పస్వామి ఆలయం పూర్ణ గురుస్వామి మాట్లాడుతూ శబరిమలలో భక్తులకు సౌకర్యాలు మెరుగుపరచాలని కోరారు. దయానందస్వామి మాట్లాడుతూ ధర్మరక్షణకు స్వాములు ఐక్యతారాగం అందుకోవాలన్నారు. అన్నమయ్య పీఠం సభ్యుడు భోగేశ్వరరుషి, అయ్యప్ప ఆలయ సభ్యులు పి.దుర్గాప్రసాద్, ఎం.సత్యవతి, నాగలక్ష్మి అమ్మవారి పీఠం వ్యవస్థాపకురాలు నాగలక్ష్మి మాత, జైభారత్ సంస్థ సభ్యులు శ్రీనివాస్, రాజమణి, రవీంద్రనాథ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విజయశంకర స్వామి, పూర్ణా స్వామి, నాగలక్ష్మి,దయానంద

"ఆయనది చాలా క్రిటికల్ కండిషన్ అట!"... ఒకరికి చాలా సీరియస్‌గా ఉన్నప్పుడు చాలామంది ఈ మాట వాడుతుంటారు. కార్డియాలజీ, న్యూరాలజీ... ఇలాంటి అనేక విభాగాల్లాగే 'క్రిటికల్ కేర్' అనేది కూడా ఒక విభాగం. కాకపోతే కార్డియాలజీ, న్యూరాలజీలతో పాటు ఇలాంటి అన్ని విభాగాల వారికీ చికిత్స అందించే అత్యంత కీలక విభాగమిది. అయితే... వైద్యశాస్త్ర పరిజ్ఞానం ఉన్న కొందరు తప్ప... చాలామంది క్రిటికల్ కేర్‌నూ, ఎమర్జెన్సీ విభాగాన్నీ ఒకటే అనుకుంటారు. కానీ అది సరికాదు. కానీ... క్రిటికల్ కేర్ అన్నా లేదా ఇంటెన్సివ్ కేర్ యూనిట్ అన్నా దాదాపుగా ఒకటే. కాకపోతే కార్డియాలజీ, న్యూరాలజీలకు ప్రత్యేకంగా ఐసీసీయూ (ఇంటెన్సివ్ కార్డియాక్ కేర్ యూనిట్), ఎన్ఐసీయూ (న్యూరో ఇంటెన్సివ్ కేర్ యూనిట్) ఇలా చాలా పెద్ద పెద్ద హాస్పిటళ్లలో వేర్వేరు ఇంటెన్సివ్ కేర్ యూనిట్లు ఉండవచ్చు. కానీ ఓ మోస్తరు పెద్ద హాస్పిటల్స్‌లో ఒకే ఐసీయూ ఉంటుంది. క్రిటికల్ పరిస్థితుల్లో ఉండే బాధితులకు ఈ క్రిటికల్ కేర్ యూనిట్స్‌లో అందే చికిత్సలూ, అందజేసే నిపుణులైన డాక్టర్లు... ఆ క్రిటికల్ కేర్ ప్రత్యేకతలేమిటో చూద్దాం.

• క్రిటికల్ కేర్

తక్షణ... రక్షణ!

క్రిటికల్ కేర్, ఎమర్జెన్సీ కేర్ ఒకటి కాదు. ఎమర్జెన్సీ అంటే... ఏదైనా చాలా ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఉన్న బాధితుల ప్రాణాలు నిలిపేందుకు కొద్దిసేపు మాత్రమే అక్కడ ఉంచి చికిత్స అందించి... ఇక ప్రాణాలు నిలుస్తాయన్న తర్వాత క్రిటికల్ కేర్ / ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌కు తరలించి అక్కడ మాత్రం చాలా సేపు ఉంచి చికిత్స అందించి, ఒక వార్డుకు లేదా రూమ్‌కు తరలించి చికిత్స అందిస్తారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఎమర్జెన్సీ కొద్ది కాలం... క్రిటికల్ కేర్‌లో కాస్తంత ఎక్కువ కాలం చికిత్స అందిస్తారు.

క్రిటికల్ కేర్‌కూ, ఎమర్జెన్సీకీ ఇదీ తేడా...

మనకు తేలిగ్గా అర్థమయ్యేందుకు ఒక ఉదాహరణ చెప్పుకుందాం. విషం తీసుకున్న ఒక వ్యక్తిని ఎమర్జెన్సీకి తీసుకురాగానే... ఒక సెకండ్‌లోని చాలా సూక్ష్మమైన భాగం అంటే క్షణాల్లోనే గొంతులోకి పైప్ వేయగలంత సమర్థులు ఎమర్జెన్సీలో ఉంటారు. అలా ఆ గొట్టం ద్వారా కడుపులో ఉన్న విషాన్ని బయటకు తీసుకువస్తారు. అలాగే ఓ రోడ్డు యాక్సిడెంటు లేదా ఇతరత్రా ప్రమాదాలకు గురైనవారినీ (ట్రామా కేసు) లేదా గుండెపోటు వచ్చినా, పక్షవాతానికి గురైనా... తక్షణ ప్రాణాపాయం ఉన్నవారికి... తక్షణ వైద్యసేవ అందాల్సిన అవసరం ఉన్న వ్యక్తికి... ఆ తక్షణ చికిత్స అందేలా చేసేదే ఎమర్జెన్సీ వార్డు.

ఇక అలా ఎమర్జెన్సీ చికిత్స అందిన తర్వాత... అప్పటికప్పుడు వచ్చే ప్రమాదం తప్పినప్పటికీ... తక్షణ అవసరం పెద్దగా ఏదీ లేకపోయినా... పూర్తి ప్రమాదం ఇంకా ఉండనే ఉందనీ, కొంతకాలం పాటు చాలా అప్రమత్తంగా చూసుకోవాల్సిన అవసరం ఉందని తెలిశాక... అంతటి అప్రమత్తతతో పేషెంట్స్‌ను చూసుకునే విభాగమే ఇంటెన్సివ్ కేర్ యూనిట్ లేదా క్రిటికల్ కేర్ యూనిట్. ఎమర్జెన్సీలో ఉండే అన్ని రకాల అప్రమత్తమైన సేవలూ క్రిటికల్ కేర్‌లో ఉన్నప్పటికీ... ఇక్కడ పేషెంట్‌ను ఎమర్జెన్సీ వార్డులో కంటే ఎక్కువ సేపు ఉంచి చికిత్స అందిస్తారు.

కొన్ని దేశాల్లో దీన్ని 'క్రిటికల్ కేర్ విభాగం' అంటారు. మరికొన్ని చోట్ల దీన్నే 'ఇంటెన్సివ్ కేర్ విభాగం' అంటారు. పేరు ఏదైనప్పటికీ... అక్కడి డాక్టర్లు, వైద్య సిబ్బంది అనునిత్యం అప్రమత్తంగా ఉంటారు. ఇందుకోసం క్రిటికల్ కేర్ డాక్టర్లు ప్రత్యేక శిక్షణ పొంది ఉంటారు. పేషెంట్ జీవితాన్ని కాపాడాటానికి రోజులోని 24 గంటలూ అంతే సావధానంగా ఉంటారు. అందుకే వీళ్లను ఇంటెన్సివిస్ట్స్ అని కూడా అంటారు.

ఇక్కడి పేషెంట్స్ ఎవరంటే...?

తక్షణ చికిత్స అందక అలాగే వదిలేస్తే కొద్ది క్షణాల్లోనే ప్రాణాపాయం సంభవించగల అవకాశం ఉన్న పేషెంట్స్‌ను క్రిటికల్ కేర్ యూనిట్‌కు తరలిస్తారు. అత్యవసరంగా వైద్యసేవలు అవసరమైన రోగులు ఆసుపత్రిలో తొలుత వచ్చే ప్రదేశమిది. సాధారణంగా గుండెపోటు, పక్షవాతం, ఏదైనా రోడ్డు / వాహన / రైలు ప్రమాదానికి గురైనవారు, అగ్నిప్రమాదాల బారిన పడ్డవారు, పాము లేదా తేలు కాటుకు గురైనవారు, విషం తాగినవారు, ఏదైనా ప్రమాదకరమైన ఇన్ఫెక్షన్‌కు గురై తక్షణ చికిత్స అవసరమైనవారు... ఇలాంటి కేసులను క్రిటికల్ కేర్ యూనిట్‌కు తరలిస్తారు.

అన్ని విభాగాలలోనూ నిష్ణాతులు... క్రిటికల్ కేర్ ఇంటెన్సివిస్టులు

ఒక పేషెంట్స్‌కు... ఏ ప్రత్యేకమైన దేహభాగం లేదా అవయవానికి (గుండె లేదా మెదడు... ఇలా) లేదా ఓ వ్యవస్థకు (కార్డియాలజీ / న్యూరాలజీ / గ్యాస్ట్రో ఎంటరాలజీ వ్యవస్థ) ఎలాంటి వైద్యచికిత్స అవసరమో... ఆ డాక్టర్‌తో పాటు మిగతా అనుబంధ విభాగాలలోని ఆ డాక్టర్ల బృందమంతా వెంటనే పేషెంట్‌కు చికిత్స అందించడం మొదలుపెడతారు. ఉదాహరణకు ఒక వ్యక్తి రోడ్డు యాక్సిడెంట్‌కు లోనైనప్పుడు మొదట తలకు దెబ్బతగిలి ఉండే న్యూరో సర్జన్‌తో పాటు ఎముకలకు ఏదైనా హాని జరిగిందేమోనంటూ ఆర్థోపెడిక్ సర్జన్... అలాగే ఆ దెబ్బ తగిలిన చోటును బట్టి రక్తప్రసరణ వ్యవస్థకు ఏదైనా విఘాతం కలిగితే దానికి సంబంధించిన నిపుణులు... ఇలా అవసరాన్ని బట్టి ప్రధాన వైద్య నిపుణులతో బాటూ ఇతర నిపుణులూ కలిసి పనిచేసి పేషెంట్‌ను రక్షించడానికి ప్రయత్నిస్తారు. అలా మొదటగా అతడిలోని జీవక్రియలకు సంబంధించిన వ్యవస్థలన్నీ సక్రమంగా పనిచేసేలా చూస్తారు.

ఇలాంటి పత్యేక శిక్షణ పొందిన వైద్యులను 'ఇంటెన్సివిస్ట్స్' అంటారు. అంటే వాళ్ల చికిత్స చాలా కేంద్రీకృతంగా, తక్షణం పేషెంట్ ప్రాణాలను రక్షించడం కోసమే అయి ఉంటుంది. ఈ ఇంటెన్సివిస్టలందరూ కేవలం ఒక నిర్ణీతమైన దేహవ్యవస్థా లేదా ఓ నిర్దిష్టమైన అవయవం విషయంలోనే కాకుండా... పూర్తిగా అన్ని శారీరక దేహ వ్యవస్థలూ (అంటే నాడీ, జీర్ణ, రక్తప్రసరణ, గుండె ఇలా అన్ని రకాల వ్యవస్థలూ), దేహభాగాలూ / అవయవాలన్నింటిపైనా మంచి పట్టు, వాటి చికిత్సల్లో అద్భుతమైన నైపుణ్యంగలవారిగా ఉంటారు.

గతం కంటే ఇప్పుడు మరిన్ని నైపుణ్యాలతోనూ ఇంకింత ప్రత్యేకంగా...

దాదాపుగా గత మూడు శతాబ్దాల క్రితం అన్ని రంగాలకు చెందిన వైద్యులంతా ఈ ఇంటెన్సివ్ కేర్ యూనిట్/క్రిటికల్ కేర్ విభాగంలో ఉండేవారు. అన్ని రకాల సేవలూ అక్కడే దొరికేవి. కానీ ఇప్పుడు ఆధునిక యుగంలో ఇంటెన్సివ్ కేర్ యూనిట్లు / క్రిటికల్ కేర్ యూనిట్ల పనితీరు పూర్తిగా మారిపోయింది. ఇప్పుడు వైద్యరంగంలో వచ్చిన ఆధునిక వైద్య పరిజ్ఞానం, అత్యున్నతమైన సేవలు అందుబాటులోకి వచ్చిన తర్వాత... పేషెంట్లను ఉంచే ప్రదేశాలూ, అక్కడి వసతులు అన్నీ ప్రత్యేకంగా మారాయి. ఉదాహరణకు... శ్వాస తీసుకోలేని రోగులకు కృత్రిమశ్వాస అందించేందుకు వెంటిలేటర్లు, పేషెంట్స్‌కు సంబంధించిన అన్ని రకాల కీలకమైన రీడింగ్స్‌ను తీసుకునే అత్యున్నత స్థాయి పరిజ్ఞానం కలిగిన సున్నితమైన (ప్రెసిషన్‌గా పనిచేసే సెన్సిటివిటీ ఎక్కువగా ఉండే) పరికరాలు, మూత్రపిండాలు విఫలమైన సందర్భాల్లో కృత్రిమంగా దేహంలో లేదా రక్తంలోని మలినాలన్నింటినీ తొలగించే డయాలసిస్ యంత్రాలు... ఇలా ఎన్నో కీలకమైన ఉపకరణాలన్నీ ఏ రంగానికి కావాల్సినవి ఆ రంగాలకు చెందిన ప్రత్యేక ఇంటెన్సివ్ కేర్ యూనిట్లలో ఇప్పుడు అమర్చి ఉంచుతున్నారు.

డాక్టర్ వెంకట రమణ .కె
సీనియర్ కన్సల్టెంట్
క్రిటికల్ కేర్ మెడిసిన్

అన్నింటా పురోగతితో పాటు అత్యవసర వైద్యసేవల్లో కూడా...

ఇప్పటితో పోలిస్తే కొద్ది కాలం కిందట వైద్యచికిత్సలు ఇప్పటికంటే కాస్త నింపాదిగా, కాస్తంత మెల్లగా సాగేవి. అందుకే ఒకప్పటి తీవ్రమైన జబ్బులకూ శానిటోరియమ్‌ల తరహాలోనే ఆసుపత్రులు ఉండేవి. అత్యవసరంగా వైద్యసేవలు అందించాల్సిన చాలా సందర్భాలలో పేషెంట్లు చనిపోవడం లాంటి దుర్ఘటనలే ఎక్కువగా చోటుచేసుకునేవి. కానీ ఇప్పుడు ఆధునిక వైద్య చికిత్స ప్రక్రియల్లో గణనీయమైన పురోగతి రావడంతో ఈ చికిత్స అందించే క్రమంలోనూ విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి. అంటే ఎంత వేగంగా హాస్పిటల్‌కు తీసుకొస్తే అంతటి ఉత్తమమైన / వేగవంతమైన చికిత్స అందేలాగా... దానికి అనుగుణంగానే ప్రభావాలు (రిజల్ట్స్) కనిపించేలా పరిస్థితులు మారిపోయాయి. ఉదాహరణకు... పెను ప్రమాదాలేవైనా సంభవించినప్పుడు... అది జరిగిన మొదటి అరగంటలోనే పేషెంట్స్‌ను తీసుకువస్తే... ఆ వ్యవధిని ప్లాటినమ్ మొమెంట్స్ అని, ప్రాణాపాయాన్ని తప్పించగల అవకాశాలు పుష్కలంగా ఉంటాయని, రెండో అరగంటను గోల్డెన్ మొమెంట్స్ అని, ఆ తర్వాతి క్షణాలను సిల్వర్ మొమెంట్స్... అంటూ అభివర్ణిస్తున్నారు. అంటే గోల్డెన్ మొమెంట్స్‌లో ప్రాణాపాయాన్ని తప్పించడానికి మంచి అవకాశం ఉండగా... ఆ తర్వాతి క్షణాల్లో ఒక మోస్తరు అవకాశాలుంటాయని... ఇలా ప్రమాదమైనా, గుండెపోటు, పక్షవాతం లాంటి ఆరోగ్య పెనుముప్పులనైనా తప్పించే అవకాశం ఉంటుందని స్పష్టంగా తెలుస్తోంది.

దీనికి తోడు అన్ని విభాగాల్లోనూ సూపర్‌స్పెషాలిటీలు, అందులోనూ మళ్లీ సబ్‌స్పెషాలిటీలు రావడం మొదలైంది. ఈ మార్పుకు తగినట్లుగానే క్రిటికల్ కేర్ యూనిట్లు సైతం తమ తమ విభాగాల్లో ఇంకా ప్రత్యేకతలను సంతరించుకోవడం మొదలుపెట్టాయి. అత్యాధునిక ఉపకరణాలు, ప్రాణాలను కాపాడేందుకు కొత్త కొత్త అత్యాధునిక వైద్యసేవలు ఆవిష్కృతమవుతున్నాయి. ఈ యూనిట్లలోకి కొత్త పరికరాలు వస్తున్నాయి. ఇక్కడ పనిచేసే వైద్యులు సైతం పీజీ (ఎం.డి.) తర్వాత ఇంకా మళ్లీ క్రిటికల్ కేర్ మెడిసిన్ అనే ప్రత్యేక విద్యార్హత / ప్రత్యే శిక్షణ పొందాల్సి ఉంటుంది.

ఇక్కడి నిపుణుల ప్రత్యేకత ఏమిటంటే...

ఏదైనా ఒక అవయవానికి ఓ వ్యాధి వచ్చిందనుకోండి. తొలుత అది ఆ అవయవానికే పరిమితమవుతుంది. కొంతకాలం తర్వాత అది మరింతగా తీవ్రమైతే పొరుగునే ఉన్న అవయవాలకూ లేదా దానితో సంబంధం ఉన్న అవయవాలకూ, సంబంధిత వ్యవస్థలకూ విస్తరిస్తుంది లేదా వాటిపై తన ప్రతికూలతలను చూపుతుంది. ఉదాహరణకు... గుండెపోటుతో గుండె కండరం విఫలం కావడం మొదలైతే... అది కేవలం గుండెకే పరిమితం కాకుండా... రక్తసరఫరా సరిగా జరగకపోవడంతో మెదడుకు కూడా రక్తం అందకపోవడం, దాని పనితీరూ ప్రభావితం కావడం జరుగుతాయి. మెదడు అన్ని కీలక అవయవాలను నియంత్రిస్తుంటుంది కాబట్టి దాని అధీనంలో ఉండే అన్ని అవయవాలూ చచ్చుబడిపోయేందుకు అవకాశాలు పెరుగతాయి. ఒకవేళ మెదడులో రక్తస్రావం అయి, గుండెను నియంత్రించే కేంద్రంపై దాని ప్రభావం పడితే గుండెనూ ప్రభావితం చేస్తుంది. అందుకే క్రిటికల్ కేర్ యూనిట్‌లో ఉన్నప్పుడు వ్యాధి సోకిన అవయవం గాకుండా... దాని వల్ల ప్రభావితమైన అవయవాలూ పనిచేయకుండా పోయే కండిషన్‌ను 'మల్టీ ఆర్గాన్ డిస్‌ఫంక్షన్' అంటారు. ఇక అన్ని అవయవాలూ పూర్తిగా విఫలమైతే దాన్ని 'మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్'గా చెబుతారు. ఇలాంటి పరిస్థితి రాకుండా క్రిటికల్ కేర్ యూనిట్‌లోని డాక్టర్లందరూ నిరంతరం శ్రమిస్తుంటారు. అందుకే క్రిటికల్ కేర్ యూనిట్‌లో పనిచేసే వైద్యులకు కేవలం ఒక ప్రత్యేకమైన అవయవానికి సంబంధించిన పరిజ్ఞానమో లేదా ఒక వ్యవస్థకు చెందిన పరిజ్ఞానమో కాకుండా... శరీరంలోని అన్ని అవయవాలకు సంబంధించిన సంపూర్ణ పరిజ్ఞానం ఉండేలా శిక్షణ పొందుతారన్నమాట. అందుకోసం ప్రత్యేకంగా క్రిటికల్ కేర్ మెడిసిన్ (సీసీఎమ్) అనే విభాగమే రూపొందింది. వీళ్ల నేతృత్వంలోనే అత్యంత సంక్లిష్టమైన ప్రాణాపాయాన్ని నివారించే విధులు నిర్వర్తించే కీలకమైన పనులు జరుగుతుంటాయి.

ఉదాహరణకు ఒక కేస్ స్టడీ...

ఒక వ్యక్తికి నిమోనియా సోకిందనుకుందాం. నిజానికి నిమోనియా లంగ్స్‌కు సంబంధించిన సమస్య. దేహంలోని ఎన్నో వ్యవస్థల్లో 'శ్వాసకోశ వ్యవస్థ' ఒకటి. నిమోనియా ఆ వ్యవస్థ కిందికి వస్తుంది. సాధారణంగా నిమోనియా చికిత్స కోసం యాంటీబయాటిక్స్‌తో చికిత్స అందిస్తే చాలు. కానీ ఏవైనా కారణాల వల్ల సమస్య అదుపులో లేకుండా పోయి... పేషెంట్‌కు శ్వాస అందకపోతే ఆక్సిజన్ పెట్టాలి. కృత్రిమ శ్వాస ఇవ్వడానికి వెంటిలేటర్ అవసరం. ఒకవేళ లంగ్స్ కు ఉన్న ఇన్ఫెక్షన్ రక్తానికీ వ్యాపించి, సెప్సిస్‌గా మారితే అప్పుడు కేవలం యాంటీబయాటిక్స్‌తో మాత్రమే చికిత్స చేస్తే సరిపోదు. ఆ పరిస్థితుల్లో అన్ని వ్యవస్థలూ సక్రమంగా పనిచేయించేలా మందులు ఇవ్వాలి. గుండె, రక్తప్రసరణ వ్యవస్థ అన్ని సక్రమంగా ఉండేలా చూడాలి. రక్తపోటు నియంత్రణలోకి వచ్చేలా చూడాలి. ఒక్కోసారి అతడికి గుండె పనితీరును మెరుగుపరచడానికి హార్ట్‌లంగ్ బైపాస్ అనే చికిత్సనూ అందించాల్సి రావచ్చు. ఇలా చేయడాన్ని 'ఎక్స్‌ట్రా కార్పోరియల్ ఆక్సిజనేషన్' అంటారు. ఒకవేళ ఇన్ఫెక్షన్ లంగ్స్ నుంచి కిడ్నీలకు పాకితే... అప్పుడతడి రక్తంలోని వ్యర్థాలను తొలగించడానికి 'డయాలిసిస్' అనే ప్రక్రియను నిర్వహించాలి. రక్తం పూర్తిగా కలుషితమైతే దాన్ని బయటకు తీసుకువచ్చి అక్కడ కృత్రిమంగా శుభ్రం చేసి మళ్లీ ఆ ఇన్ఫెక్షన్ తొలగిపోయాక శరీరంలోకి ఎక్కిస్తారు. దీన్ని 'ఎక్స్‌ట్రా కార్పోరియల్ ప్యూరిఫికేషన్' అంటారు. ఇలాంటి సేవలెన్నో ఇప్పుడు ఇంటెన్సివ్ కేర్/క్రిటికల్ కేర్ యూనిట్లలో దొరుకుతాయి.

ఇదో టీమ్ స్పిరిట్‌తో కూడిన ప్రక్రియ

అత్యంత సంక్లిష్టమైన ఈ క్రిటికల్ కేర్ విభాగాల్లో కేవలం ఇంటెన్సివిస్టులు మాత్రమే కాకుండా... ఆయా విభాగాలకు చెందిన నిపుణులూ సేవలందిస్తుంటారు. ఉదాహరణకు... ఆయా అవయవానికి సంబంధించిన వైద్యులు, క్రిటికల్ కేర్ కోసం ప్రత్యేకంగా శిక్షణ పొందిన నర్సులు, సాంకేతిక నిపుణులు (టెక్నీషియన్స్)... ఇలా ఎందరో ఒక బృందంగా (టీమ్‌గా) పని చేస్తుంటారు. ఈ టీమ్ వర్క్ అంతా ఒక సీనియర్ ఇంటెన్సివిస్ట్ నేతృత్వంలో, అతడి ఆదేశాల మేరకు పనిచేస్తుంటారు. వీళ్లంతా ఒక టీమ్‌స్పిరిట్‌తో పేషెంట్‌ను అతడున్న సంక్లిష్ట పరిస్థితి (క్రైసిస్) నుంచి బయటపడేసి సేవ్ చేస్తారు. అందుకే ఈ వైద్యవిభాగాన్ని గౌరవపూర్వకంగా 'క్రిటికల్ కేర్ మెడిసిన్'గా లేదా ఇంటెన్సివ్ కేర్ చికిత్స అందే ప్రదేశంగా అభివర్ణిస్తారు.

ఎవరెవరికి ఈ సేవలు అవసరమంటే...?

సాధారణంగా చాలా పెద్దవీ, అలాగే అత్యంత సంక్లిష్టమైనవీ అయిన శస్త్రచికిత్సలు పూర్తయ్యాక పేషెంట్ పరిస్థితి బాగా నిలకడ స్థితికి వచ్చే వరకు క్రిటికల్ కేర్‌లోనే ఉంచుతారు. వాళ్లే కాకుండా ఇంకా పెద్ద పెద్ద ప్రమాదాలకు గురైనవారు, గుండెపోటు వచ్చినవారూ, పక్షవాతానికి గురైన వారూ, అవయవాల మార్పిడి చికిత్స అందుకున్నవారూ, నీళ్లలో మునిగిపోయినవారు, క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల్లో కీమోథెరపీ తర్వాతా అలాగే మలేరియా, డెంగ్యూ, స్వైన్‌ఫ్లూ వంటి మామూలు జబ్బులు సైతం కొందరిలో ప్రాణాంతకంగా మారినప్పుడు వారికీ ఈ క్రిటికల్ కేర్ సేవలు అవసరమవుతాయి. ఇంకేవైనా రోడ్డు ప్రమాదాలూ, బాంబు పేలుళ్లు జరిగి అనేకమంది పదులు, వందల సంఖ్యల్లో ప్రమాదాలకు గురైనప్పుడు కూడా క్రిటికల్ కేర్ సేవలు నిరంతరం, నిరంతరాయంగా అందుతుంటాయి.

నిర్దిష్టమైన పనివేళలంటూ ఉండవు... అన్నీ పనివేళలే...

అక్కడ పనిచేసే సిబ్బందికి నిర్దిష్టమైన పనివేళలంటూ ఉండవు. ఏ క్షణాల్లో అత్యవసర సేవలు అవసరమవుతాయో తెలియక అనుక్షణం అప్రమత్తంగా ఉండేలా షిఫ్టుల్లో నిపుణులైన నర్సులు, సిబ్బంది పనిచేస్తుంటాయి. సవాళ్లతో కూడిన పరిస్థితుల్లోనూ ఇంకా గట్టిగా పనిచేస్తారు. వారు కోలుకున్న తర్వాత మళ్లీ మరొకరి ప్రాణాలు రక్షించే పనుల్లో... ఇలా నిరంతరమూ తమ పనుల్లో నిమగ్నమవుతుంటారు.

అంతరాయాలను నివారించేందుకు కొద్దిమందికే అనుమతి...

ఇంటెన్సివ్ కేర్ యూనిట్లలో పనులు సాఫీగానూ లేదా అంతరాయాలు లేకుండా కొనసాగేందుకు వీలుగా సాధారణ వ్యక్తులను చాలా పరిమితంగా మాత్రమే అనుమతిస్తుంటారు. ఒకవేళ వెళ్లాల్సివచ్చినా ప్రత్యేకమైన గౌనులు, మాస్కులు, క్యాప్స్ ధరించి వెళ్లాల్సి ఉంటుంది. ఈ జాగ్రత్తలు కూడా పేషెంట్స్‌కు మేలు చేసేందుకు ఉద్దేశించినవే. అక్కడ (ఐసీయూలో) ఇన్ఫెక్షన్ వ్యాప్తి చెందే ప్రమాదలను బాగా తగ్గించడానికే. ఆగిన గుండెను మళ్లీ స్పందిచేలా చేసే సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిససియేషన్) చేసే సిబ్బంది వంటి ప్రత్యేక నిపుణులు అక్కడ ఉంటారు. ఈ సంయుక్త సేలవన్నింటి వల్ల ఇప్పుడు... అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో గాయపడ్డా... వారిలో ప్రాణాలు కోల్పోయేవారి సంఖ్య దాదాపుగా తగ్గిపోయింది. ఇలా అందరి ప్రాణాలూ కాపాడటం కోసం ఉద్దేశించిన అత్యంత కీలకమైనదే ఈ క్రిటికల్ కేర్ విభాగం.

నిర్వహణ: యాసీన్

అక్షర్ స్థానంలో షహబాజ్

న్యూఢిల్లీ: దక్షిణాఫ్రికాతో జరిగే చివరి రెండు టి20లకు భారత్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ దూరమయ్యాడు. అనారోగ్యం కారణంగా అతను ఈ సిరీస్ నుంచి తప్పుకున్నాడు. నాలుగో టి20 కోసం జట్టు సహచరులతో పాటు లక్నోకు వచ్చినా... వైద్యుల సూచనల మేరకు తర్వాతి మ్యాచ్‌లు ఆడరాదని అక్షర్ నిర్ణయం తీసుకున్నాడు. ఈ సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లు ఆడిన అక్షర్ ధర్మశాలలో జరిగిన మూడో టి20లో కూడా బరిలోకి దిగలేదు. అక్షర్ స్థానంలో మరో లెఫ్టార్మ్ స్పిన్ ఆల్‌రౌండర్ షహబాజ్ అహ్మద్‌ను సెలక్టర్లు ఎంపిక చేశారు. బెంగాల్‌కు చెందిన షహబాజ్ భారత్ తరఫున ఇప్పటి వరకు 3 వన్డేలు, 2 టి20లు ఆడి మొత్తం 5 వికెట్లు పడగొట్టాడు. హాంగ్జౌలో జరిగిన 2023 ఆసియా క్రీడల్లో అతను చివరిసారిగా టీమిండియాకు ప్రాతినిధ్యం వహించాడు.

క్రీడాసమాఖ్యల జాబితాలో బీసీసీఐ లేదు!

కేంద్ర క్రీడా మంత్రి స్పష్టీకరణ

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన జాతీయ క్రీడా సమాఖ్య (ఎన్‌ఎస్‌ఎఫ్)ల జాబితాలో భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) లేదని క్రీడా మంత్రి మన్‌సుఖ్ మాండవీయ స్పష్టం చేసారు. త్వరలో అమల్లోకి రానున్న కొత్త క్రీడా చట్టానికి సంబంధించి లోక్‌సభలో జరిగిన చర్చపై జవాబిస్తూ మంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు. బీసీసీఐని ప్రభుత్వ నియంత్రణలోకి తెచ్చే అవకాశం ఉందా అంటూ టీఎంసీ ఎంపీ మాల రాయ్ అడిగిన ప్రశ్నకు మాండవీయ సమాధానమిచ్చారు.

మూడో టెస్టుకు ఇంగ్లండ్ జట్టులో జోష్ టంగ్

అడిలైడ్: ఆస్ట్రేలియాతో జరిగే యాషెస్ సిరీస్ మూడో టెస్టులో పాల్గొనే ఇంగ్లండ్ తుది జట్టును ప్రకటించారు. పేసర్ గుస్ అట్కిన్సన్ స్థానంలో మరో బౌలర్ జోష్ టంగ్ జట్టులోకి వచ్చాడు. స్పిన్నర్ షోయబ్ బషీర్‌కు మరోసారి నిరాశ ఎదురైంది. భారత్‌తో జరిగిన ఐదు టెస్టుల సిరీస్‌లో మూడు మ్యాచ్‌లు ఆడిన జోష్ టంగ్ 19 వికెట్లతో అదరగొట్టాడు. టంగ్‌కిది రెండో యాషెస్ టెస్టు కానుంది. 2023లో లార్డ్స్ జరిగిన మ్యాచ్‌లో తొలిసారి 'యాషెస్' టెస్టు ఆడిన టంగ్ ఐదు వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా మూడో టెస్టు రేపటి నుంచి అడిలైడ్‌లో జరుగుతుంది. ఆడిన రెండు టెస్టుల్లో ఓడిన ఇంగ్లండ్ 0–2తో వెనుకబడి ఉంది.

ఇంగ్లండ్ జట్టు: జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఓలీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జేమీ స్మిత్, విల్ జాక్స్, జోష్ టంగ్, బ్రైడన్ కార్స్, జోఫ్రా ఆర్చర్.

గాయం ఇబ్బంది పెట్టినా...

- టైటిల్ మా దృక్పథాన్ని మార్చింది
- షట్లర్ పుల్లెల గాయత్రి వ్యాఖ్య



న్యూఢిల్లీ: స్వదేశంలో ఇటీవల జరిగిన సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ టోర్నీలో మహిళల డబుల్స్ టైటిల్‌ను నిలబెట్టుకున్న పుల్లెల గాయత్రి–ట్రెసా జాలీ జోడీ ఎట్టకేలకు ఈ సీజన్‌ను సంతృప్తికరంగా మలచుకుంది. రెండుసార్లు ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో సెమీఫైనలిస్టుగా నిలిచిన ఈ హైదరాబాద్ జోడీకి ఈ సీజన్ ఆరంభం నుంచి కలిసిరాలేదు. ఈ ఏడాది ఆల్ ఇంగ్లండ్ ఈవెంట్‌లో క్వార్టర్స్‌లోనే వెనుదిరిగిన గాయత్రి–ట్రెసా ద్వయం స్విస్ ఓపెన్‌లో సెమీస్‌లోనే ఆగిపోయింది. తర్వాత జూన్‌లో గాయత్రి భుజం గాయంతో ఈ జోడీ మకావు ఓపెన్ నుంచి నిష్క్రమించి, ఇంటికే పరిమితమైంది. ఎట్టకేలకు తాజా లక్నో ఈవెంట్‌లో లభించిన టైటిల్ వీళ్లిద్దరి ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. దీనిపై గాయత్రి మాట్లాడుతూ ఓపిక, పట్టుదల, అంకితభావానికి లభించిన టైటిల్‌గా అభివర్ణించింది. పలు అంశాలపై గాయత్రి, ట్రెసా జాలీ అభిప్రాయాలు వారి మాటల్లోనే...

నాన్న తోడుగా నిలువగా...

ఈ ఏడాది భుజం గాయం చాలా ఇబ్బంది పెట్టింది. సీజన్‌లో సుదీర్ఘకాలం ఆటకు దూరం చేసింది. రెండు నెలలకు పైగా విరామం తర్వాత మళ్లీ ఆడటం ప్రారంభించాను. ఇలాంటి సమయంలో సయ్యద్ మోడీ టైటిల్ నా ఆత్మవిశ్వాసాన్ని అమాంతం పెంచింది. నా ఆట సరైన దిశలో సాగుతోందనిపించేలా చేసింది. నా ప్రదర్శన, ఫామ్‌పై నమ్మకాన్ని రెట్టింపు చేసింది. కుటుంబం ఇచ్చిన ప్రోత్సాహం వల్లే ఇదంతా సాధ్యమైంది. ముఖ్యంగా నాన్న పుల్లెల గోపీచంద్ ఎంతో శ్రద్ధ పెట్టాడు. నా ఆత్మవిశ్వాసం సన్నగిల్లకుండా ఎప్పటికప్పుడు తోడుగా నిలిచాడు.

కోటి ఆశలతో కొత్త సీజన్‌కు...

మా జోడీకి ఈ సీజన్ గడ్డుగా గడిచింది. కానీ ఒక్క టైటిల్ సాఫల్యం మమ్మల్ని నిలబడేలా చేసింది. కొత్త ఆశలతో వచ్చే సీజన్‌ను ప్రారంభించేందుకు దోహదం చేసింది. ఈ ఏడాది మేం 13 వారాలపాటు (మూడు నెలలకు పైగానే) తొమ్మిదో ర్యాంక్‌తో టాప్–10లో కొనసాగాం. వచ్చే ఏడాది కూడా టాప్–10లో మరెంతో కాలం నిలిచేందుకు, నిలకడైన ఆటతీరుతో రాణించేందుకు నేను ట్రెసా జాలీ కష్టపడతాం. టైటిల్, టాప్–10 ర్యాంక్ మా ప్రదర్శనకు తగిన ప్రతిఫలంగా భావిస్తాం. ట్రెసా మిక్స్‌డ్‌లోనూ రాణించేందుకు శ్రమిస్తోంది.

ప్రతీ ఈవెంట్‌లో 'మిక్స్‌డ్' కష్టమే...

గాయత్రి గాయంతో దూరమవడంతో మిక్స్‌డ్ డబుల్స్ బరిలోకి దిగాను. ఇది ఎంతకాలం కొనసాగిస్తానో చెప్పడం కష్టం. ముఖ్యంగా మేటి టోర్నీల్లో మహిళల డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ పోటీలను సమన్వయం చేసుకోవడం క్లిష్టంగా మారుతుంది. కోర్టులో గాయత్రితో నా సమన్వయం చక్కగా సాగుతోంది. ప్రతి టోర్నీపై మాకు స్పష్టమైన వైఖరి ఉంది. కాబట్టే ముందు మహిళల డబుల్స్‌కే ప్రాధన్యమిస్తాను. దీంతో పాటే మిక్స్‌డ్‌లో కొనసాగుతాను. ఆటలో ఏదీ అంతా సులువు కాదని నాకు తెలుసు. అందుకే ప్రతీరోజు కష్టపడాల్సి ఉంటుంది. -ట్రెసా జాలీ

'విజయ్ హజారే టోర్నీలో ఆడాల్సిందే'

భారత ఆటగాళ్లకు బీసీసీఐ ఆదేశం

ముంబై: ప్రస్తుత భారత జట్టులోని క్రికెటర్లు ఎవరైనా సరే దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీకి దూరం కావద్దని బీసీసీఐ స్పష్టం చేసింది. అవకాశం ఉంటే అన్ని మ్యాచ్‌లు ఆడాలని... లేదా కనీసం రెండు మ్యాచ్‌లు ఆడాలని సీనియర్ సెలక్షన్ కమిటీ ఆదేశించింది. డిసెంబర్ 24 నుంచి విజయ్ హజారే ట్రోఫీ జరుగుతుంది. దక్షిణాఫ్రికాతో భారత్ చివరి టి20 జరిగే డిసెంబర్ 19, న్యూజిలాండ్‌తో తొలి వన్డే జరిగే జనవరి 11 మధ్య సమయంలో అవకాశం ఉన్న అన్ని మ్యాచ్‌లు ఆడాలని బోర్డు తేల్చి చెప్పింది. భారత్ తరఫున ప్రస్తుతం వన్డేలు మాత్రమే ఆడుతున్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలకే కాకుండా ఇతర రెగ్యులర్ క్రికెటర్లకు కూడా ఈ నిబంధన వర్తిస్తుంది. దక్షిణాఫ్రికాతో రెండో టి20 ముగియగానే ఆటగాళ్లకు ఈ విషయాన్ని బోర్డు వెల్లడించినట్లు సమాచారం. ఎవరైనా ఆటగాడు గాయంతో బాధపడుతూ ఆడలేని స్థితిలో ఉన్నట్లు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) అన్‌ఫిట్‌గా తేలిస్తేనే వారికి సడలింపు ఉంటుంది. జనవరి మొదటి వారంలో ఒకే రోజు న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్, టి20 వరల్డ్ కప్ జట్లను సెలక్టర్లు ప్రకటించే అవకాశం ఉంది. మరో వైపు కుటుంబ సన్నిహితులు ఒకరు అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరడంతోనే జస్‌ప్రీత్ బుమ్రా ధర్మశాలలో మూడో టి20 మ్యాచ్‌కు దూరమైనట్లు తెలిసింది. అంతా బాగుంటేనే అతను తర్వాతి మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటాడు.

అదితి, ఓజస్‌లకు టైటిల్స్

జాతీయ సీనియర్ ఆర్చరీ చాంపియన్‌షిప్

సాక్షి, హైదరాబాద్: ఎన్‌టీపీసీ జాతీయ సీనియర్ కాంపౌండ్ ఆర్చరీ చాంపియన్‌షిప్ వ్యక్తిగత విభాగంలో ప్రపంచ మాజీ చాంపియన్స్ అదితి గోపీచంద్ స్వామి (మహారాష్ట్ర), ఓజస్ ప్రవీణ్ దేవ్‌తలే (మహారాష్ట్ర) విజేతలుగా నిలిచారు. భారత ఆర్చరీ సంఘం (ఏఏఐ), తెలంగాణ ఆర్చరీ సంఘం ఆధ్వర్యంలో బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ఈ పోటీలు జరుగుతున్నాయి. మహిళల ఫైనల్లో 2023 ప్రపంచ చాంపియన్ అదితి 146–145తో సాక్షి చౌధరీ (ఉత్తరప్రదేశ్)పై, పురుషుల ఫైనల్లో 2023 వరల్డ్ చాంపియన్ ఓజస్ ప్రవీణ్ దేవ్‌తలే 150–148తో అభిషేక్ వర్మ (ఢిల్లీ)పై విజయం సాధించారు. సాహిల్ రాజేశ్ (ఆర్‌ఎస్‌పీబీ), మధుర (మహారాష్ట్ర)లకు కాంస్య పతకాలు లభించాయి. పురుషుల కాంపౌండ్ టీమ్ విభాగంలో అభిషేక్ వర్మ, ప్రియాంశ్, అమన్ సైని, రితిక్ చహల్‌లతో కూడిన ఢిల్లీ జట్టుకు స్వర్ణ పతకం దక్కింది. ఫైనల్లో ఢిల్లీ జట్టు 'షూట్ ఆఫ్'లో 30–29తో ఓజస్ ప్రవీణ్ దేవ్‌తలే, మిహిర్, ప్రథమేశ్ సమాధాన్, ప్రథమేశ్ బాలచంద్రలతో కూడిన మహారాష్ట్ర జట్టును ఓడించింది. నిర్ణీత 40 బాణాల తర్వాత రెండు జట్లు 237–237 పాయింట్లతో సమంగా ఉండటంతో విజేతను 'షూట్ ఆఫ్'లో నిర్ణయించారు. కాంస్య పతక మ్యాచ్‌లో హరియాణా 237–226తో పంజాబ్ జట్టును ఓడించింది. మహిళల కాంపౌండ్ టీమ్ విభాగంలో సమైనా, అన్షు, రాజ్ కౌర్, సుఖ్‌ప్రీత్ కౌర్ (ఆలిండియా పోలీస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు) చాంపియన్‌గా నిలిచింది. ఫైనల్లో ఆలిండియా పోలీస్ జట్టు 232–228తో ప్రగతి, కుముద్ సైని, అక్షిత, దృష్టిలతో కూడిన ఢిల్లీ జట్టును ఓడించింది. కాంస్య పతక మ్యాచ్‌లో మహారాష్ట్ర 230–218తో రాజస్తాన్ జట్టుపై గెలిచింది. విజేతలకు తెలంగాణ హైకోర్టు జస్టిస్ కె.లక్ష్మణ్ పతకాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పీఎస్ సొసైటీ అధ్యక్షుడు గుస్తీ నోరియా, రాష్ట్ర ఆర్చరీ సంఘం అధ్యక్షుడు టి.రాజు, ప్రధాన కార్యదర్శి అరవింద్, సీనియర్ సభ్యులు శంకరయ్య, అశ్విన్, పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

షఫాలీ వర్మకు ఐసీసీ అవార్డు

'ప్లేయర్ ఆఫ్ ద మంత్'గా ఎంపికైన భారత ఓపెనర్

దుబాయ్: మహిళల వన్డే వరల్డ్‌కప్ ఫైనల్లో ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబర్చిన భారత క్రికెటర్ షఫాలీ వర్మకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) పురస్కారం లభించింది. మహిళల విభాగంలో నవంబర్ నెలకుగాను షఫాలీ వర్మ 'ప్లేయర్ ఆఫ్ ద మంత్'గా ఎంపికైంది. ముంబైలో దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్లో షఫాలీ 78 బంతుల్లో 87 పరుగులు చేయడంతోపాటు 2 వికెట్లు పడగొట్టింది. ఓపెనర్ స్మృతి మంధానతో కలిసి తొలి వికెట్‌కు 104 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. 'నా తొలి టి20 ప్రపంచకప్ నేను ఊహించిన విధంగా గొప్ప అనుభవమైతే ఇవ్వలేదు. అయితే ముగింపు మాత్రం నేను అనుకున్నదానికంటే బాగా జరిగింది. ఫైనల్లో భారత విజయంలో నా వంతు పాత్ర పోషించినందుకు గర్వంగా ఉంది. నవంబర్ నెలకుగాను ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ద మంత్‌గా ఎంపికైనందుకు ఆనందంగా ఉంది' అని హరియాణాకు చెందిన షఫాలీ వ్యాఖ్యానించింది. పురుషుల విభాగంలో దక్షిణాఫ్రికా స్పిన్నర్ సైమన్ హార్మర్ 'ప్లేయర్ ఆఫ్ ద మంత్' అవార్డు గెల్చుకున్నాడు. భారత్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో హార్మర్ 17 వికెట్లు పడగొట్టి తమ జట్టు 2–0తో సిరీస్ దక్కించుకోవడంలో కీలకపాత్ర పోషించాడు.

4 ఐసీసీ 'ప్లేయర్ ఆఫ్ ద మంత్' అవార్డు గెల్చుకున్న నాలుగో భారతీయ మహిళా క్రికెటర్‌గా షఫాలీ గుర్తింపు పొందింది. గతంలో హర్మన్‌ప్రీత్ కౌర్ (2022 సెప్టెంబర్), దీప్తి శర్మ (2023 డిసెంబర్), స్మృతి మంధాన (2024 జూన్; 2025 సెప్టెంబర్) ఈ అవార్డు సొంతం చేసుకున్నారు.

టీపీఎల్ విజేత ఢిల్లీ ఏసెస్

అహ్మదాబాద్: టెన్నిస్ ప్రీమియర్ లీగ్ (టీపీఎల్) ఏడో సీజన్‌లో జీఎస్ ఢిల్లీ ఏసెస్ జట్టు తొలిసారి చాంపియన్‌గా అవతరించింది. యశ్ ముంబై ఈగల్స్ జట్టుతో ఇక్కడి గుజరాత్ యూనివర్సిటీ టెన్నిస్ స్టేడియంలో జరిగిన ఫైనల్లో ఢిల్లీ ఏసెస్ 51–36 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. సింగిల్స్ మ్యాచ్‌లో సోఫియా కాస్టులాస్ (ఢిల్లీ) 18–7తో రియా భాటియా (ముంబై)పై గెలిచింది. మిక్స్‌డ్ డబుల్స్ మ్యాచ్‌లో సోఫియా–జీవన్ నెడుంజెళియన్ (ఢిల్లీ) ద్వయం 16–9తో రియా భాటియా–నిక్కీ పునాచా (ముంబై) జోడీని ఓడించింది. పురుషుల సింగిల్స్‌లో దామిర్ జుమ్‌హుర్ (ముంబై) 16–9తో బిల్లీ హారిస్ (ఢిల్లీ)పై నెగ్గాడు. పురుషుల డబుల్స్ మ్యాచ్‌లో బిల్లీ హారిస్–జీవన్ నెడుంజెళియన్ జంట 8–4తో నిక్కీ పునాచా–జుమ్‌హుర్ జోడీని ఓడించడంతో ఢిల్లీ ఏసెస్ జట్టుకు టైటిల్ ఖరారైంది. సెమీఫైనల్స్‌లో ఢిల్లీ ఏసెస్ 51–28తో రాజస్తాన్ రేంజర్స్ జట్టుపై, ముంబై ఈగల్స్ 51–49తో ఎస్‌జీ పైపర్స్ బెంగళూరు జట్టుపై గెలుపొందాయి.

జర్మనీలోని ఫీల్డ్‌బర్గ్ పర్వతంపై నుంచి చూస్తే మంచుదుప్పటి కప్పుకున్న ఫ్రాంక్‌ఫర్ట్ నగరం సోమవారం కనిపించిందిలా..

యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో మంచు, చలి తీవ్రంగా ఉండటంతో ఒంటెకు మసాజ్ చేస్తున్న యజమాని

అమెరికాలోని న్యూయార్క్ సెంట్రల్ పార్కులోని చెట్లు మంచుతో శ్వేత వర్ణాన్ని సంతరించుకున్నాయి

దేవుడిని విశ్రాంతి కూడా తీసుకోనివ్వరా..?

డబ్బులిచ్చే ధనవంతులకు ప్రత్యేక పూజలంటూ అంతరాయం కల్గిస్తారా?

బృందావన్‌లోని బంకీ బిహారీ జీ ఆలయ నిర్వాహకులపై సుప్రీంకోర్టు ఆగ్రహం

న్యూఢిల్లీ: ఆలయాల్లో ధనవంతులిచ్చే డబ్బుల కోసం కక్కుర్తిపడి దేవుడి విశ్రాంతి వేళలోనూ ప్రత్యేక పూజలకు అనుమతించడంపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. దేవుడి విశ్రాంతికి అంతరాయం కల్గిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. బృందావన్‌లోని ప్రఖ్యాత బంకీ బిహారీ జీ ఆలయంలో దర్శన వేళలతోపాటు సంప్రదాయాల్లో తీసుకువచ్చిన మార్పులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సోమవారం ఈ మేరకు స్పందించింది. బంకీ బిహారీ జీ ఆలయంలో దర్శన వేళల్లో మార్పులు చేశారని, దెహ్రి పూజ వంటి పలు ముఖ్యమైన మతాచారాలను నిలిపివేశారని పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది శ్యామ్ దివాన్, తన్వి దుబేలు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం పంచోలీల ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. 'సంప్రదాయం, వేడుకల్లో దర్శన వేళలు కూడా ఒక భాగం. భక్తుల దర్శనాల కోసం ఆలయాన్ని తెరిచి ఉంచడం ఎప్పట్నుంచో వస్తున్న సంప్రదాయం. ఆలయ వేళలను మార్చితే, లోపల జరిగే పూజలు, వేడుకల వేళలు కూడా మారుతాయి. తదనుగుణంగా దేవుడి ఉదయం మేల్కొనే వేళ, రాత్రి నిద్రించే వేళలూ మారుతాయి. ఇలా జరగరాదు. తరాలుగా వస్తున్న సంప్రదాయాన్ని, పవిత్రతను తుచ తప్పక అనుసరించాలి'అని ఈ సందర్భంగా దివాన్ వాదించారు. సెప్టెంబర్‌లో జారీ అయిన ఆఫీసు మెమోరాండం ప్రకారం ఆలయంలో జరిగే ముఖ్యమైన పూజా సంప్రదాయాల్లో మార్పులు తెచ్చారని ఆయన తెలిపారు. ఆలయంలో దర్శన వేళలు పూర్తయ్యాక, ఒక ప్రత్యేక ప్రదేశంలో చేపట్టే దెహ్రి పూజను సైతం రద్దీని నివారించేందుకంటూ రద్దు చేస్తూ తరాలుగా వస్తున్న సంప్రదాయాన్ని పక్కనబెట్టారని పిటిషనర్లు తెలిపారు.

గురు–శిష్య పరంపరలో భాగంగా గోస్వామీలు మాత్రమే ఈ పూజా కార్యక్రమాన్ని జరపాల్సి ఉంటుందన్నారు. ఈ వాదనలపై సీజేఐ సూర్యకాంత్ మౌఖికంగా.. 'బంకీ బిహారీ జీ ఆలయంలో మధ్యాహ్నం 12 గంటలకు ఆలయాన్ని నామమాత్రంగా మూసివేస్తున్నారు. అయితే, ఆ వెంటనే దేవుడికి ఒక్క సెకను కాలం కూడా విశ్రాంతినివ్వకుండా, ఇతర విషయాల మాదిరిగానే దేవుడిని కూడా వాడేసుకుంటున్నారు. భారీగా డబ్బు ఇవ్వజూపే ధనవంతుల కోసం ప్రత్యేక పూజలకు అనుమతిస్తున్నారు'అంటూ వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంపై సమాధానమివ్వాలని ఆలయ నిర్వహణ కమిటీతోపాటు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. జనవరి మొదటి వారంలో తదుపరి విచారణ చేపడతామని ప్రకటించింది. వాస్తవానికి ఈ ఆలయంలో వేడుకలు, పూజలు, ఆర్థిక వ్యవహారాల నిర్వహణ 1939 నాటి నిబంధనల ప్రకారం జరుగుతోంది. అయితే, 2025లో తీసుకువచ్చిన ఉత్తరప్రదేశ్ శ్రీ బంకీ బిహారీ జీ ఆలయ ట్రస్ట్ ఆర్డినెన్స్‌తో రాష్ట్ర ప్రభుత్వం మత సంస్థల్లో జోక్యం చేసుకునేందుకు అవకాశ మేర్పడింది. తద్వారా అనాదిగా వస్తున్న ఆచార సంప్రదాయాలకు విఘాతం కలుగుతోందన్న వాదనలు ఉన్నాయి. దీనిపై ఈ ఏడాది ఆగస్ట్‌లో దాఖలైన పిటిషన్‌పై జోక్యం చేసుకునేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. వ్యవహారాన్ని అలహాబాద్ హైకోర్టుకే విడిచిపెట్టింది. అదే సమయంలో, హైకోర్టు స్పష్టత ఇచ్చే వరకు ఆర్డినెన్స్‌పై స్టే విధించింది. ఆలయ రోజువారీ వ్యవహారాల పర్యవేక్షణకు అలహాబాద్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి అశోక్ కుమార్ సారథ్యంలో కమిటీని నియమించింది.

లష్కరే ఉగ్రవాదులే పహల్గాం దాడి సూత్రధారులు

ఘటన జరిగిన 8 నెలలకు చార్జ్‌షీట్ దాఖలుచేసిన ఎన్‌ఐఏ

జమ్మూ: జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ లోయలో అమాయక పర్యాటకులపై ఉగ్రవాదుల పాశవిక దాడి ఘటనలో లష్కరే తోయిబా(ఎల్‌ఈటీ) సభ్యులను సూత్రధారులుగా పేర్కొంటూ జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్‌ఐఏ) తొలి చార్జ్‌షీట్ సోమవారం దాఖలుచేసింది. దారుణోదంతం జరిగిన దాదాపు 8 నెలలకు పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపాక బలమైన సాక్ష్యాధారాలతో సమగ్రస్థాయిలో ఎన్‌ఐఏ 1,597 పేజీల చార్జ్‌షీట్‌ను ప్రత్యేక న్యాయస్థానంలో సమర్పించింది. పాక్‌లో ఉంటున్న ఉగ్ర హ్యాండర్ హబీబుల్లాహ్ మాలిక్ అలియాస్ సాజిద్ జాట్‌ను ప్రధాన కుట్రదారుగా ఎన్‌ఐఏ పేర్కొంది. పహల్గాం దాడికి వ్యూహరచన, ఉగ్రవాదులను పాక్ ఆక్రమిత కశ్మీర్ మీదుగా భారత్‌లోకి పంపించడం, వారి రహస్య బస వంటివన్నీ జాట్ ప్లాన్ ప్రకారమే జరిగాయని చార్జ్‌షీట్‌లో ఎన్‌ఐఏ వెల్లడించింది. మొత్తంగా రెండు ఉగ్ర సంస్థలు, ఆరుగురు ఉగ్రవాదులను చార్జ్‌షీట్‌లో ఎన్‌ఐఏ పేర్కొంది. పహల్గాం పరిధిలోని ప్రఖ్యాత బైసారన్ లోయలో ఏప్రిల్ 22న దాడికి పాకిస్తాన్‌లోని లష్కరే తోయిబా, దాని అనుబంధ 'ది రెసిస్టెంట్ ఫ్రంట్'ఉగ్రవాదులు ఏ విధంగా వ్యూహం పన్నారు? దాడికుట్రను ఏ విధంగా అమలుపరిచారు? సూత్రధారులు ఎవరు? ఎవరెవరు దాడి చేశారు? దాడిలో పాక్ పాత్ర వంటి సమగ్ర అంశాలను అభియోగ పత్రంలో ఎన్‌ఐఏ సవివరంగా ప్రస్తావించింది. ముగ్గురు పాకిస్తానీ ఉగ్రవాదులు సులేమాన్ షా, హబీబ్ తాహిర్ అకా జిబ్రాన్, హమ్జా అఫ్గానీల పేర్లనూ చార్జ్‌షీట్‌లో చేర్చారు. ఆపరేషన్ మహదేవ్ పేరిట చేపట్టిన గాలింపు చర్యలవేళ భద్రతా బలగాలు ఈ ముగ్గురిని అంతమొందించడం తెల్సిందే. ఉగ్రవాదులకు స్థానిక బస, ఆహారం, రవాణా సదుపాయాలు కల్పించిన పర్వేజ్ అహ్మద్, బషీర్ అహ్మద్‌ల పేర్లనూ చార్జ్‌షీట్‌లో చేర్చారు. భారతీయ న్యాయసంహిత, ఆయుధాల చట్టం, చట్టవ్యతిరేక కార్యకలాపాల(నిరోధక)చట్టాల్లోని పలు సెక్షన్ల ప్రకారం 2 ఉగ్రసంస్థలు, పలువురు ఉగ్రవాదుల చార్జ్‌షీట్ వేశారు. ఏప్రిల్ 22నాటి అమానవీయ దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు.

హిజాబ్ పైకెత్తి.. వైద్యురాలి మోహంలోకి చూసి

బిహార్ సీఎం నితీశ్ వింత ప్రవర్తన

పట్నా: ఆయుష్ డాక్టర్లకు నియామక పత్రాలను పంపిణీ చేసిన సీఎం నితీశ్ కుమార్(75)..ఓ వైద్యురాలి హిజాబ్‌ను ఎత్తి ముఖంలోకి చూడటం వివాదాస్పదమైంది. సోమవారం రాష్ట్ర సెక్రటేరియట్ 'సంవాద్'లో ఆయుష్ డాక్టర్లకు నియామక పత్రాలను సీఎం నితీశ్ అందజేశారు. ఎత్తయిన వేదికపై ఉన్న నితీశ్.. నుస్రత్ పర్వీన్ అనే వైద్యురాలు అపాయింట్‌మెంట్ లెటర్ తీసుకునేందుకు ముందుకు వచ్చారు. సీఎం నితీశ్ ఆమె ధరించిన హిజాబ్‌ను చేతితో పైకెత్తి ముఖంలోకి చూశారు. ముఖం చిట్లించి..ఇదేమిటి అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ అనూహ్య చర్యతో షాకై చూస్తున్న డాక్టర్ నుస్రత్‌ను అక్కడే ఉన్న ఓ అధికారి పక్కకు లాగారు. కాగా, ఆ సమయంలో సీఎం నితీశ్ పక్కనే ఉన్న డిప్యూటీ సీఎం సమ్రాట్ చౌదరి వెంటనే అలెర్టయ్యారు. హిజాబ్‌ను ఎత్తి ముఖంలోకి చూస్తున్న నితీశ్ చొక్కా పట్టుకుని లాగి, వద్దంటూ వారించే ప్రయత్నం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరలవుతోంది.

మంచు పేరిట ముంచేశారు!

మనాలీలో 'స్నో స్కామ్' బట్టబయలు

- కృత్రిమ మంచుతో ఘరానా మోసం
- పర్యాటకుల నుంచి భారీ వసూళ్లు!



ట్రక్కుల్లో మంచును తరలించి..

మంచు అందాలను ఆస్వాదించడానికి మనాలీకి వెళ్లే పర్యాటకులకు షాకింగ్ నిజం బయటపడింది. అక్కడి గైడ్‌లు.. పర్యాటకుల నుంచి అధిక మొత్తంలో డబ్బు వసూలు చేసి, కృత్రిమ మంచుతో మోసం చేస్తున్నారని ఆరోపిస్తున్న ఒక పర్యాటకుడి వీడియో సోషల్ మీడియాలో వైరలైంది.

ట్రక్కుల్లో మంచును తరలించి, దానిని నేలపై పోసి, పర్యాటకులతో ఆటలు ఆడిస్తుండటాన్ని ఈ వీడియో బయటపెట్టింది. అతుల్ చౌహాన్ అనే పర్యాటకుడు ఇన్‌స్టాగామ్‌లో షేర్ చేసిన ఈ వీడియోలో, మనాలీలో జరుగుతున్న 'స్నో స్కామ్'ను బట్టబయలు చేశారు. 'చివరికి, మనాలీలో మంచు ఎలా కురుస్తుందో మీకు చూపిస్తాను. చూడండి.. ఈ వ్యక్తులు మంచును ట్రక్కుల్లో తీసుకువచ్చారు. ఇక్కడ కుమ్మరిస్తున్నారు. ఆ తర్వాత ఈ మంచుపై పర్యాటకులతో ఆడిస్తారు'.. అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ప్రాంతంలో సహజమైన మంచు ఏ మాత్రం లేదని, పరిసరాలు బీడు భూమిలా కనిపిస్తున్నాయని వీడియో స్పష్టం చేసింది. కొందరు వ్యక్తులు ట్రక్కుల నుంచి పారలతో కృత్రిమ మంచును దించి, నేలపై చల్లడం కనిపించింది. పర్యాటకులు కృత్రిమ మంచుపైనే స్కేటింగ్ చేస్తూ, ఆటలాడుతూ కనిపించారు.

గ్లోబల్ వార్మింగ్

ఈ వీడియో ఇంటర్నెట్‌లో కలకలం సృష్టించింది. చాలా మంది నెటిజన్లు దీనిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అధిక అడవుల నిర్మూలన, అనియంత్రిత నిర్మాణాల కారణంగా.. సహజంగా మంచు కురవడం తగ్గిపోయిందని, ఇది గ్లోబల్ వార్మింగ్ ప్రభావమని కొందరు వ్యాఖ్యానించారు. మరొకరు స్పందిస్తూ, 'పరిస్థితి చాలా దారుణంగా ఉంది. మంచు ఉంటుందని చెప్పి, స్నో సూట్‌ల కోసం అధిక రేట్లు వసూలు చేస్తున్నారు. కానీ పర్యాటకులు చివరకు చూసేది చిన్న మంచు ప్యాచ్ మాత్రమే. దానికి అంత డబ్బు, శ్రమ అవసరం లేదు'.. అని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ 'స్నో స్కామ్' ఘటన.. ఒకవైపు ప్రకృతి వైపరీత్యాన్ని, మరోవైపు పర్యాటక రంగంలో జరుగుతున్న మోసాలను బట్టబయలు చేసింది.

- సాక్షి, నేషనల్ డెస్క్

గోయెల్‌తో ప్రమాణం చేయిస్తున్న రాష్ట్రపతి ముర్ము

సీఐసీగా ఆర్‌కే గోయెల్ ప్రమాణ స్వీకారం

- మరో ఎనిమిది మంది కమిషనర్లు కూడా
- ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ముర్ము

న్యూఢిల్లీ: ప్రధాన సమాచార కమిషనర్(సీఐసీ)గా మాజీ ఐఏఎస్ అధికారి రాజ్ కుమార్ గోయెల్ మరో 8 మంది సమాచార కమిషనర్ల నియామకంతో కేంద్ర సమాచార కమిషన్(సీఐసీ) దాదాపు తొమ్మిదేళ్ల తర్వాత పూర్తి సామర్థ్యం సంతరించుకుంది. ప్రధాని మోదీ సారథ్యంలో హోం మంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీలతో కూడిన ముగ్గురు సభ్యుల ఉన్నత స్థాయి కమిటీ గత వారం వీరిని ఎంపిక చేసి, రాష్ట్రపతికి సిఫారసు చేయడం తెల్సిందే. సోమవారం రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము రాజ్ కుమార్ గోయెల్ తదితరులతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, సిబ్బంది వ్యవహారాల శాఖ సహాయ మంత్రి జితేంద్ర కుమార్ పాల్గొన్నారు. సీఐసీ సారథ్యంలోని ఈ కమిషన్‌లో గరిష్ఠంగా 10 మంది సమాచార కమిషనర్లకు గాను ప్రస్తుతం ఇద్దరు కమిషనర్లు మాత్రమే పని చేస్తున్నారు. తాజా నియామకాలతో దాదాపు తొమ్మిదేళ్లకు సీఐసీ పూర్తిస్థాయిలో పనిచేయనుంది. సోమవారం కమిషనర్లుగా ప్రమాణ స్వీకారం చేసిన వారిలో జయ వర్మ సిన్హా, స్వాగత్ దాస్, సంజీవ్ కుమార్ జిందాల్, సురేంద్ర సింగ్ మీనా, కుష్వంత్ సింగ్ సేథి, పీఆర్ రమేశ్, అశుతోష్ చతుర్వేది, సుధారాణి రేలంగి ఉన్నారు.

జిమ్మీ లాయ్ దోషే

- ప్రకటించిన హాంకాంగ్ కోర్టు
- జీవితకాల జైలు శిక్ష పడే అవకాశం
- ఖండించిన అమెరికా, యూకే



హాంకాంగ్: ప్రజాస్వామ్య అనుకూల మీడియా మాజీ అధిపతి, చైనా కమ్యూనిస్ట్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించే జిమ్మీ లాయ్(78)ను హాంకాంగ్‌లోని న్యాయస్థానం సోమవారం దోషిగా నిర్ధారించింది. దీంతో, జాతీయ భద్రతా చట్టం కింద ఆయనకు జీవితకాల జైలు శిక్ష పడే అవకాశాలున్నాయి. విదేశీ శక్తులతో కుమ్మక్కై దేశ భద్రతను ప్రమాదంలో పడేశారని, విద్రోహ కథనాలను ప్రచురించేందుకు కుట్ర పన్నారంటూ ముగ్గురు జడ్జీలు ఏకగ్రీవంగా ప్రకటించారు. అయితే, తానెలాంటి తప్పూ చేయలేదని లాయ్ వాదించారు. 2019లో చైనా వ్యతిరేక, ప్రజాస్వామ్య అనుకూల నిరసనలు హాంకాంగ్‌లో మిన్నంటాయి. జిమ్మీ లాయ్ సారథ్యంలోని యాపిల్ డైలీ ప్రజాస్వామ్య వాదులకు అనుకూలంగా పనిచేసింది. దీంతో, డ్రాగన్ ప్రభుత్వం 2020 ఆగస్ట్‌లో లాయ్‌ను, అందులోని కీలక ఉద్యోగులను అరెస్ట్ చేసింది. 2021లో యాపిల్ డైలీని మూసివేసింది. ఆ పత్రిక ఆస్తుల్ని సీజ్ చేసింది. అప్పటినుంచి ఆయన జైలులోనే మగ్గుతున్నారు. ఇందులో ఎక్కువ కాలం ఏకాంతవాసమే. దీంతో ఆయన ఆరోగ్యం క్షీణించింది. జిమ్మీ లాయ్‌పై హాంకాంగ్ అధికారులు పలు అవినీతి ఆరోపణలను కూడా మోపారు. చైనాలోని కమ్యూనిస్ట్ ప్రభుత్వానికి కూలదోసేందుకు అమెరికా, యూకే తదితర దేశాలతో కుట్ర పన్నారని పేర్కొన్నారు. మొత్తం 156 రోజులపాటు ఆయనపై విచారణ జరిపారు. అయితే, న్యాయమూర్తులు వెలువరించిన 855 పేజీల తీర్పులో తన తండ్రికి వ్యతిరేకంగా ప్రత్యేకించి ఎలాంటి నేరారోపణలు లేవని ఆయన కుమారుడు సెబాస్టియన్ లాయ్ చెప్పారు. లాయ్, తదితరులు తమ వాదనలను జనవరి 12వ తేదీ నుంచి వినిపించేందుకు అవకాశమిస్తారని భావిస్తున్నారు. అభియోగాల తీవ్రతను బట్టి గరిష్ఠంగా లాయ్‌కు జీవిత కాల జైలు శిక్ష పడే అవకాశాలున్నాయి. లాయ్‌కు జైలు శిక్ష విధించడంపై చైనా ప్రభుత్వంతో మాట్లాడుతానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తెలపగా, బ్రిటిష్ పౌరుడు కూడా అయిన లాయ్ విడుదలకు ప్రయత్నాలను కొనసాగిస్తామని యూకే ప్రధాని స్టార్మర్ చెప్పారు. లాయ్‌ను దోషిగా నిర్ధారించడాన్ని ఈయూ ఖండించింది.

జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు

దేశవ్యాప్త మార్గదర్శకాలు: సుప్రీం

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఉన్న ఎక్స్‌ప్రెస్ వేలు, జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణ కోసం తగు మార్గదర్శకాలను జారీ చేయనున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది రాజస్తాన్‌లోని ఫలోడిలో నవంబర్ 2న జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 15 మంది చనిపోవడంపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ చేపట్టడం తెల్సిందే. సోమవారం జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌ల ధర్మాసనం జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేల పొడవునా రెండు వైపులా అక్రమంగా లెక్కలేనని ధాబాలు నిర్మించడంపై ఆందోళన వ్యక్తం చేసింది. వీటివల్లే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయంది. వీటిపై చర్యలు తీసుకునేందుకు అవసరమైన నిబంధనలను తమకు అందజేయాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్ఏఐ) తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను ధర్మాసనం ఆదేశించింది. నవంబర్ 10వ తేదీన జారీ చేసిన ఆదేశాల అమలు ఎంత వరకు వచ్చింది, అడ్డంకులు ఏ అధికార పరిధిలోకి వస్తాయో కూడా తమకు స్పష్టత ఇవ్వాలని కోరింది.


నబీన్‌ను సన్మానిస్తున్న అమిత్ షా, నడ్డా

బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతల్లో నబీన్

సన్మానించిన జేపీ నడ్డా, అమిత్ షా

న్యూఢిల్లీ: బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నూతనంగా నియమితులైన నితిన్ నబీన్(45) సోమవారం కొత్త బాధ్యతలు చేపట్టారు. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యక్రమంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ చీఫ్ జేపీ నడ్డా, హోం మంత్రి అమిత్ షా, విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఢిల్లీ సీఎం రేఖా గుప్తా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఆయనకు అభినందనలు తెలిపి, సన్మానించారు. సంస్థాగత నిర్వహణలో నబీన్‌కు ఉన్న అనుభవం ప్రజా సేవ, దేశ నిర్మాణ ప్రయాణంలో పార్టీకి కొత్త దిశా నిర్దేశం చేస్తాయని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. బాధ్యతల నిర్వహణలో ఆయన విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం అమిత్ షా, జేపీ నడ్డా, ధర్మేంద్ర ప్రధానలు ఆయనతో కొద్దిసేపు చర్చలు జరిపారు. అంతకుముందు, బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన నబీన్ సోమవారం మధ్యాహ్నం పట్నా నుంచి ఢిల్లీకి చేరుకున్నారు. విమానాశ్రయంలో సీఎం గుప్తా తదితరులు ఆయనకు స్వాగతం పలికారు. ఆయన్ను పార్టీ ప్రధాన కార్యాలయానికి తీసుకెళ్లారు. కొత్త బాధ్యతలు చేపట్టిన నబీన్ బీజేపీ కురువృద్ధ నేత మురళీ మనోహర్ జోషి, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌లను కలుసుకుని, వారి ఆశీర్వాదాలు అందుకున్నారు. బిహార్ అసెంబ్లీకి అయిదు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికైన నబీన్ ప్రస్తుతం నితీశ్ కేబినెట్లో మంత్రిగా వ్యవహరిస్తున్నారు.

'ఇండిగో'పై విచారణకు సుప్రీం నో

న్యూఢిల్లీ: విమానయాన సంస్థ ఇండిగో ఇటీవల వందలాదిగా విమాన సర్వీసులను రద్దు చేయడంపై దాఖలైన పిల్‌పై విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఇందుకు సంబంధించిన సమస్యలపై ఢిల్లీ హైకోర్టుకు వెళ్లాలని పిటిషనర్‌కు సూచించింది. ఢిల్లీ హైకోర్టు ఇప్పటికే ఇలాంటి పిల్‌పై విచారణ చేపట్టినందుకు అక్కడికే వెళ్లాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం. పంచోలీ తెలిపింది. సమస్య అక్కడ పరిష్కారం కానిపక్షంలో తిరిగి తమ వద్దకు రావచ్చని కూడా పిటిషనర్ నరేంద్ర మిశ్రాకు చెప్పింది. ఈ పిల్‌ను కూడా విచారణకు అనుమతించాల్సిందిగా ఢిల్లీ హైకోర్టును ధర్మాసనం ఆదేశించింది. అంతకుముందు, ఇదే అంశంపై అత్యవసర విచారణ చేపట్టాలంటూ వచ్చిన పిటిషన్‌ను ధర్మాసనం తిరస్కరించింది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే దీనికి సంబంధించిన పలు చర్యలు తీసుకుంటున్నందున ఆ అవసరం లేదని తెలిపింది.

హైబ్రిడ్ విధానాన్ని ఉపయోగించుకోండి

ఢిల్లీలో అననుకూల వాతావరణం నేపథ్యంలో సీజేఐ సూచన

న్యూఢిల్లీ: ఢిల్లీలో ప్రస్తుతమున్న వాతావరణ పరిస్థితుల్లో లాయర్లు, వ్యక్తిగతంగా హాజరవ్వాల్సిన కక్షిదారులు వీడియో కాన్ఫరెన్సింగ్ విధానాన్ని ఉపయోగించుకోవాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ సలహా ఇచ్చారు. ఆదివారం సుప్రీంకోర్టు అధికార యంత్రాంగం ఈ మేరకు ఒక సర్క్యులర్ జారీ చేసింది. 'ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో వీలైతే బార్ సభ్యులు/ వ్యక్తిగతంగా హాజరవ్వాల్సిన కక్షిదారులు హైబ్రిడ్ విధానాన్ని ఉపయోగించుకుని వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా హాజరు కావాలని భారత ప్రధాన న్యాయమూర్తి సూచించారు'అని అందులో పేర్కొంది.

బిహార్ బీజేపీ చీఫ్‌గా సంజయ్ సరావగీ

న్యూఢిల్లీ/పట్నా: బిహార్ బీజేపీ అధ్యక్షుడిగా సంజయ్ సరావగీ(57) నియమితులయ్యారు. దాదాపు నెల రోజుల క్రితం రాష్ట్ర అసెంబ్లీ జరిగిన ఎన్నికల్లో గులాబీ దళం సారథ్యంలోని ఎన్డీయే ఘన విజయం సాధించడం తెల్సిందే. ఈ నేపథ్యంలోనే పార్టీ అధిష్టానం రాష్ట్ర విభాగం బాధ్యతలను ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన సరావగీని ఎంపిక చేసింది. మాజీ మంత్రి కూడా అయిన సరావగీ దర్భంగ నియోజకవర్గం నుంచి ఇటీవల ఎన్నికల్లో గెలుపొందారు. దాదాపు రెండేళ్ల క్రితం నియమితులైన దిలీప్ జైస్వాల్ స్థానంలో ఈయన బాధ్యతలు చేపట్టనున్నారు. 'భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా సోమవారం బిహార్ బీజేపీ అధ్యక్షుడిగా సంజయ్ సరావగీని నియమించారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వచ్చింది'అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ఒక నోటిఫికేషన్‌లో తెలిపారు. బీజేపీ మొదట్నుంచి మద్దతుగా నిలిచే వైశ్య వర్గానికి చెందిన సరావగీ మొదటిసారిగా 2005లో దర్భంగ నుంచి గెలుపొందారు. అప్పటి నుంచీ ఆయన వరుసగా విజయం సాధిస్తూ వస్తున్నారు.

25 లక్షలు దాటిన శబరిమల భక్తులు

పత్తనంతిట్ట: కేరళలోని ప్రఖ్యాత శబరిమల అయ్యప్ప స్వామి ఆలయానికి ఈ మండల మకరవిలక్కు సీజన్‌లో భక్తుల రద్దీ కొనసాగుతోంది. నవంబర్ 16వ తేదీ మొదలుకొని సోమవారం వరకు 25 లక్షల మందికి పైగా భక్తులు దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. గతేడాది ఇదే సమయానికి 21 లక్షల మంది మాత్రమే దర్శించుకున్నట్లు చెప్పారు. ఈ సీజన్ ఆరంభంలో భక్తుల తాకిడి ఎక్కువగానే ఉన్నా, పకడ్బందీ చర్యలతో దర్శనాలు సులభతరం అయ్యాయని, నిరాటంకంగా కొనసాగుతున్నాయని వివరించారు.

కెనడాలో ఇద్దరు పంజాబీల కాల్చివేత

భటిండా: పంజాబ్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులను కెనడాలోని ఎడ్మాంటన్‌లో దుండగుల కాల్పుల్లో చనిపోయారు. వీరిని గుర్దీప్ సింగ్(27), రణ్‌వీర్ సింగ్(17)గా గుర్తించారు. భటిండా జిల్లా బర్రే గ్రామానికి చెందిన గుర్దీప్, ఉద్దత్ సైదేవాలా గ్రామ వాసి రణ్‌వీర్ రెండేళ్ల క్రితం కెనడా వెళ్లారు. గుర్దీప్ వర్క్ పర్మిట్ అనుమతి కోసం ఎదురు చూస్తుండగా, రణ్‌వీర్ చదువుకునేందుకు వెళ్లాడని కుటుంబీకులు సోమవారం మీడియాకు తెలిపారు. బర్త్ డే వేడుకకు వెళ్లిన వీరిద్దరూ శుక్రవారం వేకువ జామున తిరిగి వచ్చేందుకు మరికొందరితో కలిసి కారులో కూర్చుని ఉన్న సమయంలో గుర్తు తెలియని దుండగులు కాల్పులు జరిపారు. దీంతో, ముందుసీట్లలో కూర్చున్న వీరిద్దరూ బుల్లెట్లు తగిలి ప్రాణాలు కోల్పోయారు. ఆ కారు వీరిది కాదని, పొరపాటున జరిపిన కాల్పుల్లో వీరు బలయ్యారని కుటుంబసభ్యులు అంటున్నారు.

మొరాకోలో ఆకస్మిక వరదలు.. 37 మంది మృతి

కాసాబ్లాంకా: మొరాకోలోని తీరప్రాంత నగరం సాఫిలో ఆదివారం రాత్రి సంభవించిన భారీ వర్షం, ఆకస్మిక వరదలతో కనీసం 37 మంది ప్రాణాలు కోల్పోయారు. నగరంలోని 70 నివాసాలు, వ్యాపార సంస్థలు నీట మునిగాయి. పది వాహనాలు వరదల్లో కొట్టుకుపోయాయని అధికారులు తెలిపారు. దీంతో, నగర యంత్రాంగం స్కూళ్లకు మూడు రోజులు సెలవు ప్రకటించింది. దేశంలోని టౌటోవాన్, టింఘిర్ తదితర నగరాలు సహా ఇతర ప్రాంతాల్లో సైతం వర్షాలు, ఆకస్మిక వరదల కారణంగా నష్టం సంభవించింది.

4సార్లు గెలిచా.. ఈవీఎంలపై అనుమానాల్లేవు: సుప్రియా

న్యూఢిల్లీ: ప్రతిపక్ష ఇండియా కూటమి భాగస్వామ్య ఎన్సీపీ(ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలే ఎల్రక్టానిక్ ఓటింగ్ యంత్రా(ఈవీఎం)లపై కీలక వ్యాఖ్యాలు చేశారు. ఈవీఎంల వల్లే తాను నాలుగుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యానని, అందుకే ఈవీఎంలు లేదా వీవీప్యాట్‌ల విశ్వసనీయతను ప్రశ్నించబోనని చెప్పారు. ఈవీఎంలతో కేంద్రం ఎన్నికల్లో మాయోపాయాలు పన్నుతో విజయం సాధిస్తోందని, మళ్లీ బ్యాలెట్ విధానం రావాలంటూ ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న వేళ సుప్రియ లోక్‌సభలో ఎన్నికల సంస్కరణలపై జరిగిన చర్చ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

జనవరి 15న మహారాష్ట్ర స్థానిక పోరు

ముంబై: మహారాష్ట్రలోని దేశ వాణిజ్య రాజధాని ముంబై సహా 29 మున్సిపాల్ కార్పొరేషన్లలో స్థానిక పోరుకు రంగం సిద్ధమైంది. జనవరి 15వ తేదీన జరిగే ఎన్నికల్లో అధికార మహాయుతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ(ఎంవీయే)మధ్య హోరాహోరీ పోరు జరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి. జనవరి 31వ తేదీలోగా ఎన్నికలు జరిపి తీరాల్సిందేనన్న సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. జనవరి 15వ తేదీన జరిగే పోలింగ్ 2,869 సీట్లకుగాను 3.48 కోట్ల మంది ఓటేయనున్నారు. 2022లో శివసేన, 2023లో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ రెండుగా చీలాక జరుగుతున్న మొదటి ఎన్నికలివి. ఓట్ల లెక్కింపు జనవరి 16న చేపడతారు. ఈ ఏడాది జనవరి ఒకటో తేదీనాటి ఓటరు జాబితానే పరిగణనలోకి తీసుకుంటామని ఈసీ తెలిపింది.

మాజీ ఎమ్మెల్యేను బహిష్కరించిన కాంగ్రెస్

భువనేశ్వర్: ఒడిశా కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే మహ్మద్ మొకుయింను అధిష్టానం పార్టీ నుంచి తొలగించింది. రాష్ట్ర కాంగ్రెస్ విభాగం నేతలతో ఢీ అంటే ఢీ అన్నందుకే ఆయనపై చర్యలు తీసుకున్నట్లు ఓ నేత తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న మొకుయింను ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగించామని ఒడిశా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(ఓపీసీసీ) అధ్యక్షుడు భక్త చరణ్ దాస్ చెప్పారు. మొకుయిం ఇటీవల పార్టీ నాయకత్వాన్ని ధిక్కరించడంతోపాటు, నేరుగా సోనియా గాంధీకి లేఖ రాశారు. ఆ లేఖను బహిరంగ పర్చడంతోపాటు టీవీ చానెల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. వీటిపై ఏఐసీసీ అనుమతి మేరకు మొకుయింపై చర్య తీసుకున్నట్లు దాస్ వివరించారు.

రామ్ విలాస్ వేదాంతి కన్నుమూత

అయోధ్య: రామ జన్మభూమి ఉద్యమ నేత, బీజేపీ మాజీ ఎంపీ రామ్ విలాస్ వేదాంతి(67)సోమవారం గుండెపోటుకు గురై కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన్ను ఈ నెల 14వ తేదీన మధ్యప్రదేశ్‌లోని రేవాలోని ఆస్పత్రిలో చేర్పించారు. రక్తం విషపూరితం కావడంతో కిడ్నీలు ఫెయిలయ్యాయని, ఆదివారం రాత్రి గుండెపోటుకు గురయ్యారని వైద్యులు తెలిపారు. వెంటిలేటర్ అమర్చిన కొద్ది గంటల్లోనే సోమవారం ఉదయం ఆయన తుదిశ్వాస విడిచారన్నారు. వేదాంతి అంత్యక్రియలను అయోధ్యలో నిర్వహిస్తామని ఆయన శిష్యుడు చోటె దాస్ మహారాజ్ చెప్పారు. ఈ నెల 10వ తేదీన రేవాలో జరిగే ఆధాత్మిక కార్యక్రమం కోసం వేదాంతి అయోధ్య నుంచి వెళ్లారని, అక్కడే అనారోగ్యానికి గురయ్యారని అయోధ్య మేయర్ గిరీశ్‌పతి త్రిపాఠీ చెప్పారు. 1958లో రేవాలో జన్మించిన వేదాంతి శ్రీరామ జన్మభూమి ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్‌గా వ్యవహరిస్తున్నారు. బీజేపీ తరఫున రెండుసార్లు ఎంపీ అయ్యారు. ఈయన అయోధ్యలోని ప్రముఖ హనుమాన్‌గఢి మహంత్ అభిరామ్ దాస్ శిష్యుడు. 1949లో బాబ్రీ మసీదులో రామ్‌లల్లా విగ్రహాన్ని ప్రతిష్ఠించింది అభిరామ్ దాసేనని ఆయన శిష్యులు చెప్పారు. వేదాంతి అయోధ్యలో వశిష్ట భవన్ పేరుతో ఆశ్రమం నిర్వహిస్తున్నారు.

రాజ్యాంగంలో అస్పృశ్యత నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్
ఇండియన్ పాలిటీ



స్థానిక ప్రభుత్వాలు

మండల పరిషత్

మూడు అంచెల పంచాయతీరాజ్ వ్యవస్థలో మండల పరిషత్ మధ్యస్థ అంచె. 1986లో ఎన్టీ రామారావు హయాంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని 330 పంచాయతీ సమితిల స్థానంలో 1104 మండలాలను ఏర్పాటు చేశారు. మండల పరిషత్‌లో సుమారు 15 నుంచి 18 గ్రామ పంచాయతీలు, 35 వేల నుంచి 55 వేల జనాభా ఉంటుంది. మండల పంచాయతీని ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పేరుతో పిలుస్తున్నారు. గుజరాత్, కర్ణాటకల్లో తాలుకా పంచాయతీ అని, మధ్యప్రదేశ్‌లో జన్‌పథ్ పంచాయతీ, తమిళనాడులో పంచాయతీ సంఘం, అరుణాచల్ ప్రదేశ్‌లో అంచల్ కమిటీ, ఉత్తరప్రదేశ్‌లో క్షేత్ర పంచాయతీ , ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో మండల పరిషత్ అని వ్యవహరిస్తారు.

మండల పరిషత్‌లోని సభ్యులు

- ప్రాదేశిక నియోజకవర్గాల నుంచి ఓటర్లతో ప్రత్యక్షంగా ఎన్నికైన సభ్యులు(ఎంపీటీసీ).
- స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, ఆ ప్రాంతంలో రిజిస్టర్ అయిన ఎమ్మెల్సీ, రాజ్యసభ మెంబర్ సభ్యులుగా ఉంటారు.
- ఎంపీటీసీ సభ్యులు అల్ప సంఖ్యాక వర్గాలకు చెందిన ఒకరిని కో ఆప్షన్ సభ్యుడిగా ఎన్నుకుంటారు.
- మండల పరిషత్ సమావేశాలకు గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు శాశ్వత ఆహ్వానితులుగా ఉంటారు. వీరికి ఓటు హక్కు ఉండదు.
- 3 నుంచి 4 వేల జనాభా ఉన్న ప్రాంతాన్ని ఒక ప్రాదేశిక నియోజకవర్గంగా ఏర్పాటు చేస్తారు.
- ప్రాదేశిక నియోజకవర్గాల సభ్యుల పదవీ కాలం అయిదేళ్లు.
- కలెక్టర్, వ్యవసాయ మార్కెట్ కమిటీల అధ్యక్షులు మండల పరిషత్‌లో శాశ్వత ఆహ్వానితులు. వీరికి ఓటు వేసే అధికారం లేదు.
- ఎంపీటీసీ సభ్యుల్లో ఒకరిని మండల పరిషత్ అధ్యక్షుడిగా, మరొకరిని ఉపాధ్యక్షుడిగా ఎన్నుకుంటారు.
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మండల వ్యవస్థను 1986 జూన్‌లో ఏర్పాటు చేశారు. 1987 జనవరి 7న నూతన సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

విధులు

గ్రామ పంచాయతీ, సహకార సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజల సహకారంతో మండల పరిషత్ సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంది. వ్యవసాయరంగ అభివృద్ధి కోసం విత్తనాలు, ఎరువుల సరఫరా, నీటి సౌకర్యం కల్పించి బీడు భూములను సాగులోకి తేవడం, అడవుల పెంపకం, పశుగణాభివృద్ధి, ఆరోగ్యం, పారిశుధ్య నిర్వహణ, ప్రసూతి కేంద్రాలు, టీకాలు, అంటు రోగాల నివారణ, ప్రాథమిక విద్యా సౌకర్యాల కల్పన, పర్యవేక్షణ.

ఆర్థిక వనరులు

- భూమి శిస్తు, రాష్ట్రం విధించే పన్నులు, ఫీజుల నుంచి వచ్చే వాటా.
- సామాజిక అభివృద్ధికి సంబంధించిన నిధులు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అఖిల భారత సంస్థలు ఇచ్చే గ్రాంట్లు.
- మండల పరిషత్ విధించే పన్నుల ద్వారా వచ్చే ఆదాయం
- దాతలు ఇచ్చే విరాళాలు
- మండల పరిషత్ కార్యనిర్వహణాధికారిగా మండల అభివృద్ధి అధికారి(ఎంపీడీవో)ని రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుంది.

జిల్లా పరిషత్

జిల్లా పరిషత్‌ను ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేస్తుంది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 9 జిల్లా పరిషత్‌లు ఉన్నాయి. హైదరాబాద్‌కు జిల్లా పరిషత్ లేదు.

జిల్లా పరిషత్‌లోని సభ్యులు

- ప్రాదేశిక నియోజక వర్గాల నుంచి ఓటర్లతో ఎన్నికైన సభ్యులు (జెడ్పీటీసీలు)
- జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపీలు.
- అల్ప సంఖ్యాక వర్గానికి చెందిన ఇద్దరు కో ఆప్షన్ సభ్యులు.
- జెడ్పీటీసీ సభ్యుల నుంచి ఒకరిని జిల్లా పరిషత్ చైర్మన్‌గా, మరొకరిని ఉపాధ్యక్షుడిగా ఎన్నుకుంటారు.
- ప్రతి జిల్లా పరిషత్‌లో జిల్లా మహాసభ ఉంటుంది. ఇందులో జిల్లాలోని మండల పరిషత్ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మన్, జెడ్పీటీసీలు సభ్యులుగా ఉంటారు.
- జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈవో)ని రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుంది. ఇతడు జిల్లా పరిషత్‌కు పాలనా పరమైన అధికారిగా విధులు నిర్వహిస్తాడు.

జిల్లా పరిషత్ స్థాయి సంఘాలు

1. ప్రణాళికా, ఆర్థిక స్టాండింగ్ కమిటీ
2. గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ
3. వ్యవసాయ స్టాండింగ్ కమిటీ
4. విద్య, వైద్య సేవల స్టాండింగ్ కమిటీ
5. స్త్రీ, సంక్షేమ స్టాండింగ్ కమిటీ
6. సాంఘిక సంక్షేమ స్టాండింగ్ కమిటీ
7. పన్నుల స్టాండింగ్ కమిటీ

- ప్రతి స్థాయి కమిటీలో జిల్లా పరిషత్ చైర్మన్ పదవీరీత్యా సభ్యుడిగా ఉంటాడు. కానీ అతడికి ఓటు వేసే అధికారం ఉండదు. ఇతర సభ్యులను నామినేట్ చేస్తాడు.
- జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీల సమావేశాలకు జిల్లా కలెక్టర్ హాజరు కావొచ్చు. కానీ ఓటు హక్కు ఉండదు.

జిల్లా పరిషత్ విధులు

- జిల్లా పరిషత్ జిల్లాలోని మండల పరిషత్‌ల వార్షిక బడ్జెట్లను ఆమోదిస్తుంది.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులను మండల పరిషత్‌లకు పంపిణీ చేస్తుంది.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల అమలు.
- గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌ల ఆర్థిక విషయాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాలు ఇస్తుంది.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అవసరమయ్యే గణాంక సమాచారాన్ని అందిస్తుంది.
- జిల్లాలో సెకండరీ పాఠశాలలు, వృత్తి విద్యా పాఠశాలలను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తుంది.
- జిల్లాలో వైద్య సౌకర్యాల నిర్వహణ.

ఆర్థిక వనరులు

1. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు.
2. అఖిల భారత సంస్థలు అందించే గ్రాంట్లు.
3. భూమి పన్ను.
4. ఎండోమెంట్స్,ట్రస్టుల ద్వారా వచ్చే ఆదాయం
5. ఫీజులు.
6. ప్రజలు, సంస్థలు ఇచ్చే విరాళాలు.
7. మండల పరిషత్‌ల నుంచి వచ్చే కంట్రి బ్యూషన్లు.
8. లాభసాటి సంస్థల నిర్వహణ ద్వారా వచ్చే ఆదాయం.

- 243 (జె) అధికరణం ద్వారా పంచాయతీల ఖర్చులను రికార్డ్ చేయడం. ఆడిటింగ్‌కు సంబంధించి తగిన శాసనాన్ని శాసనసభ చేయాలి.
- 243 (జెడ్‌డీ) అధికరణం ప్రకారం జిల్లా ప్రణాళికా అభివృద్ధి మండలిని ఏర్పాటు చేయాలి.
- ఎస్సీ, ఎస్టీలు నివసించే ప్రదేశాల్లో పంచాయతీ రాజ్ విధానం అమలు కోసం 1994 లో 'దిలీప్ సింగ్ బురియా' కమిటీని ఏర్పాటు చేశారు.
- దిలీప్‌సింగ్ బురియా కమిటీ మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను సిఫారసు చేసింది. ఈ సిఫారసులను కేంద్ర ప్రభుత్వం 1996 డిసెంబర్ 24న ఆమోదించింది.

ఈ కమిటీ ప్రతిపాదించిన మూడంచెలు

1. గ్రామసభ
2. గ్రామ పంచాయతీ
3. పంచాయతీ సమితి/ తాలుకా పంచాయతీ

మాదిరి ప్రశ్నలు

1. భారత రాజ్యాంగ పీఠికలోని 'భారత ప్రజలమైన మేము' అనే పదాలు ఏ విషయాన్ని తెలియజేస్తాయి?
ఎ) ప్రజలు స్వార్థపరులు
బి) ప్రజలే సార్వభౌములు
సి) ప్రజలు చేతకాని వారు
డి) ఏదీకాదు
2. సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు చెబుతూ రాజ్యాంగంలో 'మౌలిక లక్షణాలు' అనే అంశాన్ని స్పష్టీకరించింది?
ఎ) గోలక్‌నాథ్ కేసు
బి) మినర్వా మిల్స్ కేసు
సి) ఇందిరా సహానీ కేసు
డి) కేశవానంద భారతి కేసు
3. భారత రాజ్యాంగం మొదట కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) అయిదు బి) ఏడు
సి) ఆరు డి) తొమ్మిది
4. ఏ తరహా ప్రభుత్వ విధానాన్ని భారత రాజ్యాంగం అవలంబించింది?
ఎ) ఏక కేంద్ర ప్రభుత్వం
బి) పార్లమెంటరీ తరహా ప్రభుత్వం
సి) అధ్యక్ష తరహా ప్రభుత్వం
డి) నియంతృత్వ ప్రభుత్వం
5. రాజ్యాంగంలో అస్పృశ్యత నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?
ఎ) 14 బి) 15
సి) 16 డి) 17
6. ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీలకు రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించిన ఆర్టికల్?
ఎ) 17 బి) 16 (4)
సి) 18 డి) 18 (2)
7. భారత రాజ్యాంగం పౌరులకు ఎన్ని రకాల స్వేచ్ఛలను కల్పించింది?
ఎ) అయిదు బి) ఏడు
సి) ఆరు డి) ఎనిమిది
8. ప్రస్తుతం ఆస్తి హక్కు 300–ఎ ఆర్టికల్ కింద ఏ హక్కుగా మారింది?
ఎ) రాజకీయ హక్కు
బి) ఆర్థిక హక్కు సి) పౌర హక్కు
డి) నైతిక హక్కు
9. 2002లో ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రాథమిక విద్యను 21 (ఎ) ఆర్టికల్ కింద చేర్చారు?
ఎ) 80 బి) 81
సి) 87 డి) 86
10. భారత పౌరులకు రాజ్యాంగం ద్వారా లభించిన పౌరసత్వం?
ఎ) ద్వి పౌరసత్వం బి) ఏక పౌరసత్వం
సి) త్రి పౌరసత్వం డి) ఏదీకాదు
11. భారత రాజ్యాంగంలో ప్రస్తుతం ఉన్న ప్రాథమిక విధులు ఎన్ని?
ఎ) 9 బి) 10 సి) 11 డి) 12
12. ఒక వ్యక్తిని 24 గంటలకు మించి కస్టడీలో ఉంచడానికి వీలు లేదని తెలిపే ఆర్టికల్?
ఎ) 20 బి) 21
సి) 22 డి) 23
13. ప్రాథమిక విధులపై పరిశీలనకు ఏర్పాటు చేసిన కమిటీ?
ఎ) స్వరణ్‌సింగ్ కమిటీ
బి) సైమన్ కమిటీ
సి) సర్కారియా కమిటీ
డి) వెంకటాచలయ్య కమిటీ
14. భారత రాజ్యాంగం ప్రకారం దేశంలో ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం?
ఎ) సిక్కిం బి) తమిళనాడు
సి) గోవా డి) హర్యానా
15. ఏ ప్రధానమంత్రి హయాంలో ప్రాథమిక విధులను భారత రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) రాజీవ్‌గాంధీ బి) ఇందిరాగాంధీ
సి) చంద్రశేఖర్
డి) పి.వి.నరసింహారావు
16. ప్రపంచంలో ఆదేశిక సూత్రాలను మొదటిసారిగా ఏ దేశంలో రూపొందించారు?
ఎ) న్యూజిలాండ్ బి) స్పెయిన్
సి) ఐర్లాండ్ డి) రష్యా
17. న్యాయవ్యవస్థ నుంచి కార్యనిర్వాహక వర్గాన్ని వేరు చేయాలని సూచించే ఆర్టికల్?
ఎ) 49 బి) 50
సి) 51 డి) 52
18. ఆదేశిక సూత్రాల ప్రధాన లక్ష్యం 'ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని సాధించటం' అని పేర్కొన్నది ఎవరు?
ఎ) ఎం.ఎన్.రాయ్
బి) రాజేంద్రప్రసాద్
సి) బి.ఆర్.అంబేద్కర్
డి) హెచ్.జె. లాస్కీ
19. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక విధులను ఎన్నో భాగంలో పొందుపర్చారు?
ఎ) 4 బి) 5 సి) 6 డి) 4(ఎ)
20. ప్రపంచంలో మొదటిసారిగా సమాచార స్వేచ్ఛను చట్టం చేసిన దేశం?
ఎ) ఫ్రాన్స్ బి) స్వీడన్
సి) అమెరికా డి) చైనా

సమాధానాలు

1) బి; 2) డి; 3) బి; 4) బి; 5) డి; 6) బి; 7) సి; 8) సి; 9) డి; 10) బి; 11) సి; 12) సి; 13) ఎ; 14) సి; 15) బి; 16) బి; 17) బి; 18) సి; 19) డి; 20) బి.

విద్య, ఉద్యోగ సమాచారం

హాల్ నాసిక్‌లో 55 అప్రెంటిస్‌లు

నాసిక్‌లోని హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్(హెచ్ఏఎల్).. గ్రాడ్యుయేట్, డిప్లొమా, నాన్ టెక్నికల్ గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం ఖాళీల సంఖ్య:** 55.
» **ఖాళీల వివరాలు:** గ్రాడ్యుయేట్(టెక్నికల్) అప్రెంటిస్–29, గ్రాడ్యుయేట్(నాన్–టెక్నికల్) అప్రెంటిస్–25, డిప్లొమా అప్రెంటిస్–01.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో బీటెక్, డిగ్రీ, డిప్లొమాలో ఉత్తీర్ణులై ఉండాలి.
» **స్టైపెండ్:** నెలకు గ్రాడ్యుయేట్(టెక్నికల్–నాన్ టెక్నికల్) అప్రెంటిస్‌కు రూ.12,300, డిప్లొమా అప్రెంటిస్‌కు రూ.10,900
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా.
» **ఇంటర్వ్యూ తేది:** 15.12.2025, 17.12.2025
» **ఇంటర్వ్యూ వేదిక:** హాల్ ఎయిర్ క్రాఫ్ట్ డివిజన్ నాసిక్ మెయిన్ గేట్.
» **వెబ్‌సైట్:** www.hal-india.co.in

ఐఐటీ రోపర్‌లో పోస్ట్ డాక్టోరల్ రీసెర్చ్ ఫెలోలు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ) రోపర్ ఒప్పంద ప్రాతిపదికన పోస్ట్ డాక్టోరల్ రీసెర్చ్ ఫెలోల ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం ఖాళీల సంఖ్య:** 01.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ (ఇన్విరాన్‌మెంటల్/సాయిల్/వాటర్/అగ్రికల్చర్ ఇంజనీరింగ్)లో ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు పని అనుభవం ఉండాలి.
» **వయసు:** 38 ఏళ్లు ఉండాలి.
» **వేతనం:** నెలకు రూ.57,000.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 23.12.2025
» **వెబ్‌సైట్:** https://www.iitrpr.ac.in

ఆర్‌సీఎఫ్ఎల్, ముంబైలో మేనేజ్‌మెంట్ ట్రైనీ పోస్టులు

ముంబైలోని రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్(ఆర్‌సీఎఫ్ఎల్) మేనేజ్‌మెంట్ ట్రైనీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 08.
» **అర్హత:** గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి సంబంధిత విభాగంలో బీఈ/బీటెక్ ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు ఉద్యోగానుభవం ఉండాలి. » **వయసు:** 01.08.2025 నాటికి 27 ఏళ్లు మించకూడదు.
» **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 20.12.2025
» **వెబ్‌సైట్:** https://rcfltd.com

'రక్షాదక్ష! విపక్ష శిక్షా' ఏ అలంకారం?

కావ్య సరస్వతికి శోభను చేకూర్చేవి అలంకారాలు. 'అలం' శబ్దానికి 'కృ' ధాతువు చేరి 'అలంకారం' అనే రూపం సిద్ధించింది. అలంకారమంటే భూషణం అని అర్థం. ఇవి కావ్య సౌందర్యాన్ని పెంపొందించి, శోభను కలిగిస్తాయి. ఆలంకారకులు వీటిని ప్రధానంగా శబ్దాలంకారాలు, అర్థాలంకారాలని రెండు రకాలుగా విభజించారు. భోజుడు 'సరస్వతీ కంఠాభరణం'లో మూడు విధాలుగా పేర్కొన్నాడు. శబ్ద, అర్థాలంకాలతో పాటు ఉభయాలంకారాలను (శబ్దార్థ మిశ్రమాలు) వివరించాడు. ఆ తర్వాత మమ్మటుడు, రుయ్యకుడు, విశ్వనాథుడు, విద్యానాథుడు లాంటివారు మిశ్రాలంకారాల గురించి ప్రస్తావించారు.

అలంకారాలు

అలంకారాల్లో ప్రధానమైనవి శబ్దాలంకారాలు, అర్థాలంకారాలు.

శబ్దాలంకారాలు

శబ్ద వైచిత్రీ రామణీయకత వల్ల కావ్యానికి సౌందర్యాన్ని చేకూర్చేవి శబ్దాలంకారాలు. సంగీతానుగుణ్యమైన శ్రవణ పేయతతో పాఠకులకు ఆహ్లాదం కలిగించేవి శబ్దాలంకారాలు. ఇవి ఆరు రకాలు.

1. వృత్త్యనుప్రాసం 2. ఛేకానుప్రాసం
3. లాటాను ప్రాసం 4. యమకం
5. ముక్తపదగ్రస్తం 6. అంత్యానుప్రాసం

1. **వృత్త్యనుప్రాసం:** ఒకటి లేదా రెండు మూడు వర్ణాలు పునరుక్తాలై ఆహ్లాదం కలిగిస్తే అది వృత్త్యనుప్రాసం.
ఉదా: 'హరిహరి సిరియురమున గలహరి'
ఇందులో 'ర' కారం పునరుక్తమై ఆహ్లాదం కలిగిస్తోంది. అందువల్ల ఇది వృత్త్యనుప్రాసం.
2. **ఛేకానుప్రాసం:** అర్థ భేదం ఉన్న రెండేసి హల్లులు అవ్యవధానంగా పునరుక్తమై ఆహ్లాదాన్ని కలిగిస్తే అది ఛేకానుప్రాసం. ఛేకులంటే పండితులు అని అర్థం. ఛేకులకు ఆహ్లాదం కలిగించే అనుప్రాసం ఛేకానుప్రాసం.
ఉదా: 'కందర్పదర్పములగు సందర దరహాస రుచులు'. ఈ లక్ష్యంలో దర్ప–దర అనే రెండేసి హల్లులు అర్థభేదంతో పునరుక్తమయ్యాయి. కాబట్టి ఇది ఛేకానుప్రాసం.
3. **లాటాను ప్రాసం:** తాత్పర్య భేదం ఉన్న శబ్దాలు పునరుక్తాలై ఆహ్లాదాన్ని కలిగిస్తే అది లాటానుప్రాసం.
ఉదా: 'కమలాక్షునర్చించు **కరములు కరములు** శ్రీనాథు వర్ణించు **జిహ్వ జిహ్వ**' 'కరములు', 'జిహ్వ' శబ్దాలు తాత్పర్య భేదంతో పునరుక్తాలైనందువల్ల ఇది లాటానుప్రాసం.
4. **యమకం:** సమాన స్వరసహితాలైన వ్యంజనాలు అర్థభేదంతో అవ్యవహితంగా పునరుక్తాలైతే అది యమకం.
ఉదా: 'మన **సుభద్ర** మనసుభద్రమయ్యె' సుభద్ర అనే అక్షరాలు అర్థభేదంతో అవ్యవహితంగా వచ్చాయి. కాబట్టి ఇది యమకం.
5. **ముక్తపదగ్రస్తం:** మొదటి పాదం చివరి పదం రెండో పాదంలో మొదటి పదంగా రావడాన్ని ముక్తపదగ్రస్తం అంటారు. అంటే విడిచిన పదాన్ని గ్రహించడం అని అర్థం.
ఉదా: 'సుదతీ నూతన **మదనా**
మదనా గతురంగ పూర్ణ మణిమయసదనా'
మొదటి పాదం చివర ఉన్న 'మదనా' పదం రెండోపాదం మొదటిపదంగా వచ్చింది. అందువల్ల ఇది ముక్తపదగ్రస్తం.
6. **అంత్యానుప్రాసం:** ప్రతి పాదం చివరన ఒకే అక్షరం లేదా పదం రావడాన్ని అంత్యాను ప్రాసం అంటారు.
ఉదా: కమనీయశుభగా**త్రు** – కంజాతదళనే**త్రు**
వసుధాకళ**త్రు** – పావన చరి**త్రు** 'త్రు' అనే అక్షరం పాదాల చివర వచ్చినందువల్ల ఇది అంత్యానుప్రాసం.

అర్థాలంకారాలు

అర్థ సౌందర్యం వల్ల కావ్య శోభను ద్విగుణీకృతం చేసేవి అర్థాలంకారాలు. అర్థం లేని శబ్ద సౌందర్యం ఆహ్లాదకరం కాదు. అర్థ ప్రధానమైన అలంకారాలు అర్థాలం కారాలు. వీటిలో ప్రధానమైనవి..

1. **ఉపమాలంకారం:** ఉపమాన, ఉపమేయా లకు మనోహరమైన సాదృశ్యాన్ని చెప్పడాన్ని ఉపమాలంకారం అంటారు. ఇందులో ఉపమేయం (ప్రస్తుతం), ఉపమానం (అప్రస్తుతం), సమాన ధర్మం (ఉపమేయ, ఉపమానాల్లో సమానంగా ఉండేది), ఉపమావాచకం (ఉపమేయ, ఉపమానాలకు సమాన ధర్మాన్ని సూచించేది) ఉంటాయి. వలెన్, పోలెన్, ఎంతయున్, కైవడి, భంశి, అట్లు, అనంగ మొదలైనవి ఉపమావాచకాలు. పైన పేర్కొన్న నాలుగు అంశాలుంటే దాన్ని పూర్ణోపమాలంకారం అంటారు. ఏదైనా ఒక అంశం లోపిస్తే దాన్ని లుప్తోపమాలంకారం అంటారు.
భరతుడు ఉపమాలంకారంలో ఐదు భేదాలను చెప్పాడు. మమ్మటుడు లాంటి ఆలంకారకులు 25 భేదాలను పేర్కొన్నారు. దండి 32 భేదాలను చెప్పాడు. చంద్రాలోకకర్త చెప్పిన ఏడు భేదాలు ప్రాచుర్యంలో ఉన్నాయి.
అలంకారాల్లో ప్రసిద్ధమైంది, ప్రాచీన మైంది ఉపమాలంకారం. దీన్ని ప్రయోగించని కవులు లేరు. కాళిదాసు లాంటి సంస్కృత కవులు విరివిగా ఉపయోగించారు. అందుకే 'ఉపమా కాళిదాసస్య' అనే నానుడి ప్రసిద్ధమైంది.
లక్ష్యం:
ఓ కృష్ణా! నీ కీర్తి హంసవలె ఆకాశ
గంగయందు మునుగుచున్నది
ఉపమేయం = కీర్తి, ఉపమానం = హంస, 'ఆకాశగంగయందు మునుగుట' ఉపమేయ ఉపమానాలు రెండింటిలో ఉన్నందువల్ల ఇది సమాన ధర్మం. ఉపమావాచకంలా ఇందులో నాలుగు అంశాలున్నందువల్ల ఇది 'పూర్ణోపమ అలంకారం'.
2. **ఉత్ప్రేక్షాలంకారం:** జాతి, గుణ, ధర్మ సామ్యం వల్ల ఉపమేయాన్ని ఉపమానంగా ఊహిస్తే అది ఉత్ప్రేక్షాలంకారం. ఇందులో ఉపమేయ ఉపమానాలతోపాటు ఉత్ప్రేక్షా వాచకం ఉంటుంది. తలంచెదన్, ఎంచెదన్, భావించెదన్, ఊహించెదన్, అనన్ మొదలైనవి ఉత్ప్రేక్షా వాచకాలు.
లక్ష్యం: ''ఈ చీకటిని చక్రవాక విరహాగ్ని నుండి పుట్టిన ధూమమో అని తలంతును''
ఇందులో చీకటి ఉపమేయం, ధూమం ఉపమానం. ధూమం నల్లనిది, దృష్టిని ఆపుచేసేది. ఈ గుణసామ్యం వల్ల ఉపమేయమైన చీకటిని ఉపమానమైన ధూమంగా ఊహించారు. కాబట్టి ఇది ఉత్ప్రేక్షాలంకారం.
రూపకాలంకారం: ఉపమేయంలో ఉపమాన ధర్మాన్ని ఆరోపించడం లేదా ఉపమేయ ఉపమానాలకు భేదం లేనట్లుగా వర్ణించడం రూపకాలంకారం. ఇందులో రూపక సమాసం కూడా ఉంటుంది.
లక్ష్యం: రాజుపై **లతాలలనలు కుసుమాక్షతలు** చల్లిరి. ఇందులో ఉపమేయమైన లతల్లో ఉపమానమైన లలనల ధర్మం ఆరోపించారు. ఉపమేయమైన కుసుమాల్లో ఉపమానమైన అక్షతల ధర్మాన్ని ఆరోపించారు.కాబట్టి ఇది రూపకాలంకారం.
4. **అనన్వయాలంకారం:** ఒక వస్తువు సాటి లేనిది అని చెప్పడానికి అదే వస్తువుతో పోల్చడాన్ని అనన్వయాలంకారం అంటారు. ఇందులో ఉపమేయమే ఉపమానంగా ఉంటుంది.
లక్ష్యం:
'మేరునగానికి సాటి మేరునగమే
సముద్రానికి సాటి సముద్రమే'
ఇందులో ఉపమేయమైన మేరునగమే ఉపమానంగా ఉంది. ఉపమేయమైన సముద్రమే ఉపమానంగా ఉంది. అందువల్ల ఇది అనన్వయాలంకారం.
5. **స్వభావోక్తి:** జాతి, గుణక్రియాదులను సహజసిద్ధంగా, మనోహరంగా వర్ణించడాన్ని స్వభావోక్తి అలంకారం అంటారు.
లక్ష్యం: ''ఉద్యానవనంలో జింకలు చెవులు రిక్కించి చంచల నేత్రాలతో సరోవరంలో నీళ్లు త్రాగుచున్నవి'' ఇందులో జింకల స్థితిని మనోహరంగా, సహజసిద్ధంగా వర్ణించారు. అందువల్ల ఇది స్వభావోక్తి.
6. **అర్థాంతరన్యాసాలంకారం:**
విశేషాన్ని సామాన్యంతో లేదా సామాన్యాన్ని విశేషంతో సమర్థించి వర్ణిస్తే.. అది అర్థాంతరన్యాసాలంకారం.
లక్ష్యం: 1
''ఆంజనేయుడు సముద్రాన్ని దాటాడు మహాత్ములకు అసాధ్యమైంది లేదు కదా!''
ఆంజనేయుడు సముద్రాన్ని దాటడం విశేష విషయం. మహాత్ములకు సాధ్యం కానిది లేదు అనే సామాన్య విషయంతో సమర్థించినందువల్ల ఇది అర్థాంతరన్యాస అలంకారం.
లక్ష్యం: 2
పూలతో కూడిన నారకు వాసన కలిగినట్లు సజ్జన సాంగత్యం వల్ల సర్వశ్రేయాలు కలుగుతాయి.
పూలతో కూడిన నారకు వాసన కలగడం సామాన్య విషయం. సజ్జన సాంగత్యం వల్ల సర్వశ్రేయాలు కలుగుతాయి అనే విశేష విషయంతో దీన్ని సమర్థించడం వల్ల ఇది అర్థాంతరన్యాస అలంకారం.
7. **అతిశయోక్తి అలంకారం:** లోకస్థితిని మించి అతిశయించి వర్ణిస్తే అది అతిశయోక్తి అలంకారం.
లక్ష్యం: ఆ పట్టణమందలి సౌధాలు చంద్ర మండలాన్ని తాకుచున్నవి. సహజస్థితిని మించి వర్ణించడం వల్ల ఇది అతిశయోక్తి.
8. **శ్లేషాలంకారం:** అనేక అర్థాలకు ఆశ్రయ మైంది శ్లేషాలంకారం. చమత్కారమైన పదాల విరుపులతో అనేక అర్థాల వల్ల అహ్లాదం కలిగించేది శ్లేష.
లక్ష్యం: 'రాజు కువల యానందకరుడు'
ఇందులో రాజు శబ్దానికి పాలకుడు, చంద్రుడు అని; 'కువలయం' పదానికి భూమి, కలువ అనే అర్థాలున్నాయి. రాజు భూ ప్రజలకు సుపరిపాలనతో ఆనందం కలిగించేవాడని ఒక అర్థం. చంద్రుడు కలువలను వికసింపజేసి ఆనందం కలిగించే వాడని మరో అర్థం ఉన్నందువల్ల ఇది శ్లేషాలంకారం.
9. **సమాసోక్తి అలంకారం:** ప్రస్తుత వర్ణన వల్ల అప్రస్తుత విషయం స్ఫురిస్తే అది సమాసోక్తి అలంకారం.
లక్ష్యం: చంద్రుడు రక్తుడై ఐంద్రీముఖమును ముద్దిడుచున్నాడు. ప్రస్తుత వర్ణన వల్ల పరకాంతా చుంబనాభిలాషియైన కాముకుడు స్ఫురిస్తున్నందువల్ల ఇది సమాసోక్తి అలంకారం.
10. **దీపకాలంకారం:** ఉపమేయ ఉపమా నాలకు (ప్రకృత, అప్రకృతాలకు) సాధారణ ధర్మంతో ఒకే అన్వయాన్ని కలిగిస్తే అది దీపకాలంకారం.
లక్ష్యం: ''బ్రహ్మ రాత, విష్ణు చక్రం, ఇంద్రుడి వజ్రాయుధం, పండిత వాక్యం వ్యర్థం కాబోవు''
పండిత వాక్యం వ్యర్థం కాదు అనే ఉపమేయంతో బ్రహ్మ రాత, విష్ణు చక్రం, ఇంద్రుడి వజ్రాయుధం లాంటి ఉపమే యాలను అన్వయించి చెప్పారు. అందువల్ల ఇది దీపకాలంకారం.

డీఎస్సీ -2012లో అడిగిన ప్రశ్నలు

1. విశేషాంశం–సామాన్యం అనే రెండింటితో ప్రవర్తించే అలంకారం?
1) రూపకం 2) వ్యాజస్తుతి
3) ఉత్ప్రేక్ష 4) అర్థాంతరన్యాసం
2. 'రాజ బింబాస్య రుక్మిణి తేజరిల్లె సానబట్టిన మకరాంకు శస్త్రమనగ'లోని అలంకారం?
1) ఉపమ 2) ఉత్ప్రేక్ష
3) రూపకం 4) అర్థాంతరన్యాసం
3. 'కనుల కొలనులో దాగిన నీ రూపం' అనేది?
1) యమకాలంకారం 2) అతిశయోక్తి
3) రూపకాలంకారం 4) ఉత్ప్రేక్ష

సమాధానాలు
1) 4; 2) 1; 3) 3.

మాదిరి ప్రశ్నలు

1. 'రక్షాదక్ష! విపక్ష శిక్షా' ఏ అలంకారం?
1) ఛేకానుప్రాసం 2) వృత్త్యనుప్రాసం
3) లాటానుప్రాసం 4) యమకం
2. 'మన సుభద్ర మనసుభద్రమయ్యె' ఇందులోని అలంకారం?
1) ముక్తపదగ్రస్థం 2) లాటానుప్రాసం
3) యమకం 4) అంత్యానుప్రాసం
3. 'శేషశాయికి మ్రొక్కు శిరముశిరము'లోని అలంకారం?
1) లాటానుప్రాసం 2) యమకం
3) ఛేకానుప్రాసం 4) వృత్త్యనుప్రాసం
4. 'కమనీయ శుభగాత్రు – కంజాత దళనేత్రు వసుధాకళత్రు – పావన చరిత్రు' లోని అలంకారం?
1) వృత్త్యనుప్రాసం 2) లాటానుప్రాసం
3) అంత్యానుప్రాసం 4) యమకం
5. యమకాలంకార లక్షణం?
1) అచ్చులు మారతాయి, హల్లులు మారవు
2) అచ్చులు మారవు, హల్లులు మారవు
3) అచ్చులు మారకూడదు, హల్లులు మారతాయి
4) అచ్చులు మారవచ్చు, హల్లులు మారవచ్చు
6. ఉభయాలంకారాలను మొదటగా పేర్కొన్న లాక్షణికుడు?
1) మమ్మటుడు 2) విశ్వనాథుడు
3) భోజుడు 4) విద్యానాథుడు

సమాధానాలు
1) 2; 2) 3; 3) 1; 4) 3; 5) 2; 6) 3.

వైషమ్యాలు వదిలి.. సామరస్యం సాధించారు

తెలంగాణలో శైవంతోపాటు వైష్ణవ మతం కూడా అభివృద్ధి చెందింది. కాకతీయులు శైవ మతాన్నే అనుసరించినప్పటికీ వారి రాజచిహ్నాలైన వరాహం, గరుడ.. రెండూ వైష్ణవ చిహ్నాలే. ప్రతాపరుద్రుడి భార్య లకుమాదేవి కరీంనగర్‌లో రామనాథ ఆలయం నిర్మించారు. ప్రజలు వైష్ణవానికి సంబంధించిన వ్రతాలను జరుపుకున్నారు. రామాయణం, మహాభారతం ఎక్కువగా ప్రచారంలోకి వచ్చాయి. భాస్కర రామాయణం, రంగనాథ రామాయణం, కృష్ణ చరిత్ర, బాలభారతం లాంటి రచనలు చేశారు.

తెలంగాణలో శైవమతం

కాలాముఖ శాఖ

తెలంగాణలో మొదట 'కాలాముఖ' శైవం వ్యాప్తిలో ఉంది. వీరు శ్రీశైలాన్ని ప్రధాన కేంద్రంగా చేసుకున్నారు. కల్యాణి చాళుక్యరాజైన సోమేశ్వరుడు, కాకతీయులు ఈ మతశాఖను ఆదరించారు. ఆ తర్వాత వేములవాడ (కరీంనగర్ జిల్లా), అలంపూర్(మహబూబ్‌నగర్ జిల్లా) ప్రాంతాల్లో కాలాముఖ శైవం విస్తరించింది. ఇక్కడ వీరి మఠాలున్నాయి. వీరి క్షేత్రాల్లో 'సింహపరిషత్', 'శక్తి పరిషత్'లను ఏర్పాటు చేసి విద్య నేర్పించేవారు. వీటిని వీరశైవుల అనుభవ మండపాలు, గోళకీ మఠస్థుల విద్యా మండపాలతో పోల్చవచ్చు. వీరు మఠాలతోపాటు సత్రాలను కూడా నెలకొల్పి చదువులు చెప్పారు. అన్నదానం చేశారు. వీరి పాండిత్యం, తపఃసిద్ధి కాకతీయులను ఆకర్షించింది. వీరు కాకతీయ రాజులకు గురువులుగా శైవదీక్షలను ఇచ్చారు. శ్రీశైలంలోని మల్లికార్జున మఠాధిపతి రామేశ్వర పండితులు.. బేతరాజు దుగ్గరాజు, రెండో ప్రోలరాజుకు శివదీక్ష ఇచ్చారు. కాలాముఖాచార్యులు కూడా అనేక మందికి శివదీక్ష ఇచ్చారు. కాకతీయులు మొదట జైన మతాన్ని అనుసరించారని ప్రతీతి. ఆ తర్వాత కాలాముఖ శైవమతాన్ని ఆదరించారు.

ప్రతి కాలాముఖ మఠం ఒక గొప్ప విద్యాకేంద్రంగా వర్ధిల్లింది. ఇందులో తర్కం, వ్యాకరణం, జ్యోతిషం, మీమాంస శాస్త్రాలను బోధించేవారు. అలంపూర్‌లో 'బ్రహ్మపురి' అనే ఘటిక (వైదిక పాఠశాల) ఉన్నట్లు అక్కడ వేయించిన శాసనం ద్వారా తెలుస్తోంది. ఇది కాలాముఖ శాఖకు చెందిన ఘటికగా నిర్ధారించారు. ఈ శాసనంలో 'ఘటిక అధిపతి' అనే అర్థంతో 'గదాశశి' పదాన్ని ఉపయోగించారు. 1119 కాలం నాటి పేరూర్ శాసనంలో ప్రజలందరూ సమావేశమై చదువుకునే వారని, ప్రతి పిల్లవాడికి హెర్జుంక (నాణెం) చొప్పున దానం చేయాలని, ఆ ధనాన్ని కుప్పన భట్టోపాధ్యాయునికి చెల్లించాలని తీర్మానించినట్లు పేర్కొన్నారు.

ఘటికలో 14 రకాల విద్యలు నేర్పేవారు. వీటిలో వేద వేదాంగాలు, ధర్మసూత్రాలు, న్యాయ, వైశేషికాలు, పురాణాలు ముఖ్యమైనవి. ఈ కాలానికి చెందిన పండితులందరూ చతుర్థ కులస్థులు (శూద్రులు)గా తెలుస్తోంది. కల్యాణి చాళుక్య రాజైన మూడో సోమేశ్వరుడు, కాకతీరుద్రుడు రాజనీతి గ్రంథాలు రాశారు. బద్వేల్ ప్రాంతానికి చెందిన కాకతీయ సామంతుడు బద్దెన కూడా రాజనీతి గ్రంథం, సుమతీ శతకం రాశాడు. గోనబుద్ధారెడ్డి, భాస్కరుడు, నన్నెచోడుడు మొదలైన వారందరూ చతుర్థ కులస్థులేనని తెలుస్తోంది. భీమయ పాండ్య 'మార్గదేశీ' కవితలు రాశాడు. కాలాముఖులు తెలంగాణా ప్రాంతంలో అనేక చోట్ల 'బ్రహ్మపురి' పేరుతో ఘటికలు నడిపినట్లుగా ఆధారాలున్నాయి.

కర్ణాటకలో కల్యాణి చాళుక్యుల పతనం తర్వాత కాలాముఖ శైవం ప్రాభవం కోల్పోయింది. దీని స్థానంలో బసవేశ్వరుడు వీరశైవాన్ని అభివృద్ధి చేశాడు. తెలంగాణలో కాకతీయులు బలపడిన తర్వాత గణపతి దేవుడి కాలం నుంచి 'గోళకీ మఠం' ప్రాచుర్యంలోకి వచ్చింది. 13వ శతాబ్దంలో కాలాముఖ మఠం క్షీణించింది.

పాశుపత శైవం

గణపతి దేవుడి కాలంలో పాశుపతం ప్రాచుర్యంలోకి వచ్చింది. దాహల దేశానికి చెందిన గోళకీ మఠ శైవాచార్యులు కాకతీయుల కాలంలో పాశుపత శైవం (శైవ మతంలోని ప్రాచీన శాఖ) వ్యాప్తికి పాటుపడ్డారు. ఈ మఠాధిపతి 'విశ్వేశ్వర శంభు' మొదట గణపతి దేవుడికి శివదీక్ష ఇచ్చారు. ఆ తర్వాత రుద్రమదేవి, రెండో ప్రతాపరుద్రుడు కూడా ఈయన ద్వారా శివదీక్ష తీసుకున్నారు. కాకతీయుల ఆదరణతో విశ్వేశ్వరుడు తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల్లో గోళకీ మఠాలు స్థాపించాడు. అనేక శివాలయాలు నిర్మించాడు. వీటికి అనుబంధంగా విద్యాలయాలు, సత్రాలను ఏర్పాటు చేసి పాశుపత మతాన్ని ప్రచారం చేశాడు. ఏలేశ్వరం (నల్గొండ), వేములవాడ (కరీంనగర్), కాళేశ్వరం (కరీంనగర్), శ్రీశైలం (కర్నూలు), భట్టిప్రోలు (గుంటూరు)

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

తెలంగాణ హిస్టరీ

తదితర ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేశారు.

రుద్రమదేవి వేయించిన 'మల్కాపురం' శాసనంలో గోళకీ మఠాల చరిత్ర, ఏడు తరాల పీఠాధిపతుల గురించి పేర్కొన్నారు.

గోళకీ మఠ చరిత్ర: 'మల్కాపురం' శాసనం ప్రకారం గోళకీ మఠాధిపతులు భగీరథి, నర్మదా నదుల మధ్య ఉన్న దాహల దేశానికి చెందినవారు. ఈ వంశానికి చెందిన సద్భావన శంభు 'శైవ సిద్ధాంతాన్ని' ప్రతిపాదించి గోళకీ మఠాన్ని స్థాపించాడు. ఇతడికి కాలచూరి యువరాజు 'దేవుడు' మూడు లక్షల గ్రామాలున్న ఒక రాష్ట్రాన్ని బహూకరించాడు. సద్భావన శంభు గోళకీ వంశస్థుడనీ, భిక్షు మఠ సంతతికి చెందినవాడని శాసనాల ద్వారా తెలుస్తోంది. అందువల్ల ఈ మఠానికి 'గోళకీ మఠం'గా పేరు వచ్చింది. సోమ శంభు, నామ శంభు, ధర్మ శంభు అనేవారు గురువులుగా మారారు. ధర్మ శంభు కుమారుడే విశ్వేశ్వరశంభు. ఇతడు గొప్ప వేద పండితుడు. ఈ గురువులందరూ లక్ష గ్రామాలను భిక్షగా పొందిన గురువుల వారసులుగా ప్రసిద్ధి చెందారు. వీరు కాకతీయులతో పాటు ఛేది (ఒడిశా), మాళ్వా (మధ్యప్రదేశ్), చోళ (తమిళనాడు) వంశ రాజులకు కూడా రాజగురువులుగా ఉన్నట్లు ఆధారాలున్నాయి.

గణపతి దేవుడి కుమార్తె రుద్రమదేవి 1261 మార్చి 25న విశ్వేశ్వర శంభుకు గుంటూరు జిల్లాలోని మందడంతో పాటు కృష్ణలంకను దానం చేసి మల్కాపురం శాసనం వేయించారు. అక్కడ విశ్వేశ్వర శంభు శుద్ధ శైవ మఠం స్థాపించి శివాలయాన్ని నిర్మించాడు. దీనికి అనుబంధంగా వేదశాస్త్ర ఆగమ విద్యాలయం, సత్రం, ప్రసూతి వైద్యశాల (దేశంలోనే తొలి ప్రసూతి వైద్యకేంద్రం)ను ఏర్పాటు చేశాడు. ఇతడు గొప్ప ప్రజ్ఞాశాలి అని, పాశుపత శాఖకు చెందినవాడని 'త్రిపురాంతక శాసనం'లో పేర్కొన్నారు. ఈ మఠానికి చెందిన శైవాచార్యులు గొప్ప పండితులనీ, పవిత్ర జీవితం గడిపేవారనీ ఈ శాసనం ద్వారా తెలుస్తోంది.

గోళకీ మఠ శాఖలు: కాళేశ్వరం, త్రిపురాంతకం, శ్రీశైలం, వేములవాడ, ఏలేశ్వరం మొదలైన ప్రదేశాల్లో గోళకీ మఠ శాఖలు ఉండేవి. వీటి పోషణకు కాకతీయులు 'పొన్న' గ్రామాన్ని దానం చేశారు. గణపతి దేవుడు విశ్వేశ్వర శంభుకు గురుదక్షిణగా 'తాంద్రకోట' గ్రామాన్ని ఇచ్చాడు. కాకతీయుల పతనానంతరం తెలంగాణ తురుష్కుల వశమైంది. దీంతో గోళకీ మఠాలు పోషణకర్తలు లేక అంతరించి పోయాయి.

ఆరాధ్యశైవం

పాశుపతంతోపాటు కాకతీయుల కాలంలో తెలంగాణలో ఆరాధ్యశైవం కూడా ప్రాచుర్యంలో ఉంది. ఈ మతం అతి ప్రాచీన కాలం నుంచే ప్రచారంలో ఉన్నట్లు ఆరాధ్య శైవుల నమ్మకం. ఈ మత స్థాపకులుగా ద్వాదశాచార్యులను పేర్కొంటారు.

ద్వాదశాచార్యులు:

సిద్ధత్రయం: మరళ, ఏకోరామ, రేవణను 'సిద్ధ త్రయం' అని పిలుస్తారు.

ఆరాధ్యత్రయం: ఉద్దటారాధ్య, వేమారాధ్య, విశ్వ ఆరాధ్య అనే ముగ్గుర్ని 'ఆరాధ్య త్రయం'గా పేర్కొంటారు.

ఆచార్యత్రయం: నీలకంఠ, హరదత్త, భాస్కరాచార్యను 'ఆచార్యత్రయం' అంటారు.

పండితత్రయం: శ్రీపతి పండితుడు, మల్లికార్జున పండితుడు, మంచెన పండితుడు 'పండిత త్రయం'గా ప్రసిద్ధి.

పైన పేర్కొన్న 12 మంది 'ద్వాదశ ఆచార్యులు' అని, ఆరాధ్య శైవాన్ని వీరే అభివృద్ధి చేశారని ఆరాధ్యశైవుల నమ్మకం.

వీరశైవం

వీరశైవాన్ని కన్నడ దేశంలో బసవేశ్వరుడు స్థాపించాడు. గణపతి దేవుడు వీరశైవులను అదుపులో పెట్టాడు. ప్రతాపరుద్రుడి కాలంలో ఇది కొద్దిగా ప్రాచుర్యం పొందింది. దీనికి కారణం ప్రతాపరుద్రుడి మంత్రి ఇందులూరి అన్నయ. ఇతడు వరంగల్‌లోని పాలకుర్తి గ్రామానికి చెందినవాడిగా తెలుస్తోంది.

వీరశైవులు అవైదికులు. అంటే కర్మకాండలు, వర్ణ వ్యవస్థ, ఉపనయనం, బ్రాహ్మణ ఆధిక్యత లాంటివాటిని అంగీకరించరు. కానీ పండితారాధ్యుడు భక్తితోపాటు బ్రాహ్మణాన్ని అంగీకరించాడు. ఇతడు 'భక్తి మీద వలపు, బ్రాహ్మణ్యంబుతో పొత్తు వదలలేను బసవలింగా' అని చెప్పుకున్నాడు. పండితారాధ్యుడు శైవ మతాన్ని వీరశైవానికి భిన్నంగా తీర్చిదిద్దాడు. కాబట్టి దీన్ని 'స్మార్త శైవం'గా పేర్కొంటారు. బసవేశ్వరుని వీరశైవ మతాన్ని జంగాలు, సాలె, వీరబలిజ కులస్థులు ఆదరించారు.

స్మార్తశైవం

రామానుజాచార్యులు, బ్రహ్మనాయుడు వల్ల తెలంగాణలో వైష్ణవ మతం అభివృద్ధి చెందిన తర్వాత శైవ, వైష్ణవుల మధ్య సంఘర్షణ ఏర్పడింది. కానీ తిక్కన సోమయాజీ హరిహరనాథుని ఆరాధనను ప్రచారం చేసి మతసామరస్యానికి పాటుపడటం వల్ల వీరి మధ్య వైషమ్యాలు తగ్గి అద్వైత సిద్ధాంతం, స్మార్త విధానం ప్రాచుర్యంలోకి వచ్చాయి.

కాలక్రమంలో బసవేశ్వరుడి వీరశైవం, బ్రహ్మనాయుడి వీరవైష్ణం, పండితారాధ్యుడి వీర శైవ (స్మార్త) ఉద్యమం.. మూడూ పూర్తిగా అంతరించాయి. ఈ ఉద్యమాల పర్యవసానాన్ని గ్రహించిన గణపతిదేవుడు వీరశైవులనుగానీ, వీర వైష్ణవులనుగానీ ప్రత్యేకంగా ఆదరించలేదు. దీంతో తెలంగాణలో మతసామరస్యం నెలకొంది. ప్రజలు అన్ని మతాలను ఆదరిస్తూ, అన్ని క్షేత్రాలను దర్శించారు. అలంపురం, కొల్లాపురం, వేములవాడ, కొలనుపాక, హన్మకొండ గొప్ప పుణ్యక్షేత్రాలుగా వర్ధిల్లాయి. ఈ క్షేత్రాలను లక్షలాది భక్తులు దర్శించేవారు.

జైనమత పతనం..



తెలంగాణలో జైనమతం పతనం కావడానికి అనేక కారణాలున్నాయి. శైవులతో వీరికి వైషమ్యాలు పెరిగాయి. 'కాలముఖులు' కాళేశ్వరాన్ని కేంద్రంగా చేసుకున్నారు. శైవులు జైనులతో వాదన చేసి వారిని ఓడించారు. తమ మహిమలతో శైవులు సామాన్య ప్రజలను ఆకర్షించారు. వీరశైవ స్థాపకుడైన బసవేశ్వరుడు జైనమతాన్ని బాగా దెబ్బతీశాడు. జైన, శైవ సంఘర్షణల వల్ల జైనులు పతనమయ్యారు. ఈ సంఘర్షణ ఎక్కువగా కాకతీయుల కాలంలోనే జరిగింది. దేవదాసయ్య అనే శైవ నాయకుడు తన మహిమలతో పొట్ల చెరువు (పటాన్ చెరువు)లో 500 జైన కేంద్రాలను నాశనం చేసినట్లుగా కథనం ప్రచారంలో ఉంది. కాకతీయ రాజైన 'గణపతిదేవుడు' అనేక జైనపండితులను శిక్షించి వారి గ్రామాలను తగులబెట్టినట్లు గద్వాలలోని పూడూరు శాసనంలో పేర్కొన్నారు.

జైన శిల్పకళ: జైనమతం వాస్తుకళాభివృద్ధిలో ప్రముఖపాత్ర పోషించింది. వాస్తు, శిల్ప కళలకు సంబంధించి జైనమతం తెలంగాణ ప్రజలకు అమోఘమైన సేవలందించింది.

జైనమత ప్రాధాన్యం: ఇటీవల భారత ప్రభుత్వం జైనమతానికి మైనార్టీ హోదా కల్పించింది. ప్రస్తుతం దేశంలో మైనార్టీ గుర్తింపు పొందిన మతాలు ఆరు ఉన్నాయి. అవి.. ఇస్లాం, క్రైస్తవం, పార్శీ, సిక్కు, బౌద్ధం, జైనం. జైనమతం రాకతో సామాన్యులందరికీ విద్యావకాశాలు లభించాయి. వీరి ఆరాధ్య విద్యాదేవతనే హిందువులు సరస్వతీదేవిగా పూజిస్తున్నారు. అంటే విద్యాదేవతను గుర్తించింది మొదట జైనులేనని గమనించవచ్చు. ప్రతి సమావేశంలో దీపారాధన లేదా జ్యోతి ప్రజ్వలన చేయడం వీరి ఆచారం. ఇప్పటికీ భారతీయ సమాజంలో ఈ విధానం సజీవంగానే ఉంది. ప్రస్తుతం దీన్ని అనేక దేశాల్లో చూడవచ్చు.

జైనులు విదేశీ వ్యాపారాన్ని ప్రోత్సహించడం ద్వారా వైశ్యులను తమవైపు తిప్పుకున్నారు. జంతు బలులు, జీవహింసను నిషేధించారు. శూద్రులకు యజ్ఞయాగాదులు నిష్ప్రయోజనం అని చెప్పారు. బ్రాహ్మణులకు వ్యతిరేకులయ్యారు.

మాదిరి ప్రశ్నలు

1. కింద పేర్కొన్నవారిలో 'ఆరాధ్యత్రయం' లోని వారెవరు?
1. ఉద్దట 2. వేమా
3. విశ్వ 4. హరదత్త
ఎ) 1, 2, 3 బి) 1, 3, 4
సి) 2, 3, 4 డి) 3, 4

2. హరిహరనాథుని ఆరాధనను ప్రచారం చేసి మతసామరస్యానికి పాటుపడ్డవారెవరు?
ఎ) తిక్కన సోమయాజి
బి) బసవేశ్వరుడు
సి) బ్రహ్మనాయుడు
డి) పాల్కురికి సోమనాథుడు

3. కిందివాటిలో సరైన జత ఏది?
1. లకులీస – శైవమత స్థాపకుడు
2. కౌండిన్య – పాంచరాత్ర స్థాపకుడు
3. బ్రహ్మనాయుడు – వీరవైష్ణవ స్థాపకుడు
ఎ) 1 మాత్రమే బి) 1, 2
సి) 1, 3 డి) 1, 2, 3

4. గణపతి దేవుడికి శైవమతం ఇప్పించిన గురువు?
ఎ) గంగభట్టు
బి) విశ్వేశ్వర శంభు
సి) మల్లికార్జునుడు
డి) పైన పేర్కొన్న వారందరూ

సమాధానాలు

1) ఎ; 2) ఎ; 3) డి; 4) బి.

A minor is admitted to the partnership firm as?

Model Questions

1. The payment of a lost demand draft is made to the ______?
a) Purchaser b) Payee
c) Nominee d) Any of the above
e) None of these

2. In the case of granting loan against a life insurance policy, the banker should see ______?
a) The existence of insurable interest
b) The surrender value
c) The admission of age
d) All of the above
e) None of the above

3. When a debtor owes several debts to a banker and makes a payment, the right to appropriation lies with ______?
a) The banker b) The debtor
c) The court d) All of the above
e) None of the above

4. In terms of Section 31 of the Reserve Bank of India Act, 1934 a demand draft payable to bearer may be issued only by ______?
a) Nationalized Banks
b) Scheduled Commercial Banks
c) Reserve Bank of India
d) Foreign Banks
e) None of the Above

5. Unsigned demand draft is presented for payment, the drawee branch will ______?
a) Honour it
b) Dishonour it since it does not have a mandate of the drawer bank to pay it.
c) Honour it after seeking confirmation from the collecting bank
d) Honour it if it is for small amount
e) None of the above

6. When was SBI established?
a) 1st April 1935
b) 31st July 1969
c) 5th May 1955
d) 1st July 1955
e) None of the above

7. The maximum number of partners in a non-banking partnership firm is ______?
a) 20 b) 10 c) 25 d) 11
e) None of the above

8. Which of the following agencies /organizations has recently decided that all the Stock Exchanges would introduce physical settlement of Equity Derivatives?
a) Reserve Bank of India
b) Bombay Stock Exchange
c) Registrar of Companies
d) Securities & Exchange Board of India
e) All of the above

9. How much bad loans was accumulated with the public sector banks as on 31st March 2015 as disclosed by the Finance Ministry on 21st July 2015?
a) Rs. 2.76 lakh crore
b) Rs. 2.54 lakh crore
c) Rs. 2.67 lakh crore
d) Rs. 2.27 lakh crore
e) None of the above

10. In Mutual Funds, NAV is the price of ______?
a) Entire fund value
b) One unit of a fund
c) Surrender value
d) Average value of shares
e) Dividends paid in a year

11. Presently which Indian Bank has the largest number of foreign branches?
a) SBI b) Canara Bank
c) Bank of Baroda
d) Bank of India
e) None of the above

12. Cash deposit ratio means____?
a) The percentage of cash-in-hand-balance with the Central Bank to the aggregate deposits
b) The percentage of total deposits received by Banks
c) The percentage of total cash money received as deposits by banks
d) All the above
e) None of the above

13. Central Government has appointed Sriram Kalyanaraman as the Managing Director (MD) and Chief Executive Officer (CEO) of which of the following organisations:
a) NABARD
b) National Housing Bank (NHB)
c) I.F.C d) IDRBT e) B.I.R.D

14. In case of a usance bill a grace period of...... Will be allowed to calculate due date of payment.
a) 3 days b) 2 days
c) 1 day d) 4 days
e) None of the above

15. In the case of FCNR accounts the payment of interest is effected in ____?
a) Indian Rupee
b) Only in Pound (£)
c) Same currency in which deposit stands
d) Yen e) None

16. Working capital requirement depends upon ______?
a) Level of activity
b) Types of business carried
c) Nature of Production cycle
d) All the above e) None

17. In which of the Acts, specimen of the cheque, bill, promissory note is given?
a) Negotiable Instruments Act
b) Banking Regulation Act
c) Mercantile Law
d) All of the above e) None

18. RBI permitted CBS-enabled Co-operative Banks to issue ATM cards in tie-up with:
a) State Bank of India
b) Any Nationalised Bank
c) a sponsor bank.
d) NABARD e) b &c

BANK EXAMS

BANKING AWARENESS

19. Who headed the RBI panel that has submitted its report titled 'Data Format for Furnishing of Credit Information to Credit Information Companies'.
a) Urjit Patel b) A.K.Sharma
c) Aditya Puri d) R.Gandhi
e) None of these

20. India's first post office savings bank ATM facility has been recently inaugurated in which of the following places?
a) Chennai b) Bengaluru
c) Mumbai d) Delhi
e) None of these

21. The main function of an Asset Management Company is to:
a) hold the securities of various schemes
b) manage the funds by making investments in various types of securities
c) hold its property for the benefit of the unit holders
d) act on behalf of SEBI
e) All the above

22. Which country on 30 June 2015 became the first-ever developed economy to default on a loan with the International Monetary Fund (IMF)?
a) Afganisthan b) Australia
c) Bangaladesh d) Greece
e) Canada

23. The minimum period under which a term deposit under Reinvestment Plan can be issued is____?
a) 24 months b) 12 months
c) 6 months d) 9 months
e) None

24. A minor is admitted to the partnership firm as ______?
a) Agent b) Partner
c) Minor d) Beneficiary
e) None

25. Which bank on 4th July 2015 became the first in the country to launch the MUDRA Card, under the Pradhan Mantri MUDRA Yojana (PMMY) scheme?
a) Andhra Bank
b) Bank of Baroda
c) Central Bank
d) Corporation Bank
e) Union Bank of India

26. Who was named as the first Chairman of the to be opened Bandhan Bank, which announced its Board of Directors on 9th July 2015?
a) Ashok K. Lahiri
b) Subir Gokaran
c) S.S.Mundra
d) Pratik Choudhary
e) T.S.Vijayan

27. What is the limitation of the number of persons in a joint savings bank account?
a) Two b) Four c) Five
d) Twenty e) No limit

28. After acceptance of a bill, the primary liability on a Bill of Exchange is that of ______?
a) Payee b) Acceptor
c) Drawee d) Endorsee
e) All of the above

29. The full form of SREP used in Basel framework is :
a) Standard Review and Evaluation Process
b) Supervisory Review and evaluation Process
c) Standardised Revision and Evaluation Practice
d) Supervisory Review and Electronic Process e) None

30. In order to enable private sector banks to attract and retain professional directors, the Reserve Bank has issued guidelines on compensation for non-executive Directors for implementation by private sector banks, that will reflect market realities and will be within the parameters specified in the:
a) Banking Regulation Act, 1949
b) The Indian Companies Act, 2013 (Amended)
c) RBI Act 1934
d) As per the directives of Indian Banks Association
e) Both a&b

31. An executor of deceased account is appointed under ______?
a) Trust b) Court c) Will
d) Family tradition
e) None of the above

32. Relationship between the RBI and the bank maintaining currency chest will be of ______?
a) Trustee and beneficiary
b) Principal and agent
c) Licensor and licensee
d) Creditor and debtor
e) None of the above

33. The Reserve Bank has advised all public sector banks and select private sector and foreign banks to appoint an internal Ombudsman. The internal Ombudsman would be designated as ______:
a) Chief Ombudsman Service Officer
b) Chief Customer Ombudsman Officer
c) Internal Ombudsman Customer Service Officer
d) Chief Customer Service Officer
e) Chief Transaction Audit Officer

Answers

1) a; 2) d; 3) b; 4) c; 5) b; 6) d; 7) a; 8) d; 9) c; 10) b; 11) a; 12) a; 13) b; 14) a; 15) c; 16) d; 17) e; 18) c; 19) c; 20) a; 21) b; 22) d; 23) c; 24) d; 25) d; 26) a; 27) e; 28) b; 29) b; 30) e; 31) c; 32) b; 33) d.